శ్రీరస్తు.

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.

నూతనముగా వ్రాయబడిన,

# వ్యాసప్రోక్త వైద్యశాస్త్రము.

ఈ గ్రంథము.

పెద్దలవలన అనుభవమునకువచ్చినది,

ఇయ్యది,

## కామాక్షయ్యగారిచే,

వ్రాయబడినది.

## ప - ఎతిరాజులు నాయుని

అనుమతివలన,

## రెండవ కూర్పు అచ్చువేయబడినది.

శూళై అష్టభుజం వీధి (39)నెంబరు

మైలాపూరు - మాణిక్య మొదలారివల్ల

సమ్మి - అరుణాచలం శెట్టివారి స్వకీయ,

శ్రీ వెంకటేశ్వర ముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపబడెను.

*MADRAS.*

**1914.**

*Registered Copy Right.*

దీనిధర గ్రంథము 1-కి, రూ 1-8-0

ఇందువలన సకలమైనవారికిన్ని తెలియజేయునది యేమనగా!

ఇదివరలో యెవరున్ను అచ్చువేయనిదిన్ని పూర్వీకమైనదిన్ని మిక్కిలి సకలౌషధ భరితమైనదిన్ని మిక్కిలి శ్లాఘనీయమైనదిన్ని వ్యాసప్రోక్తములైన ఈవైద్యశాస్త్రము పెద్దలవలన సంపాదించబడినదై అనుభవమునకు వచ్చిన ఈగ్రంథము వలయువారు చెన్నపురి శూంళ అష్టభుజంవీధి 39 నెంబరుగల గృహమునందు మైలాపూరు మాణిక్యమొదలారికి వ్రాశి తెప్పించుకొనవచ్చును.

## వీటిలోగల ముఖ్యాంశములు.

నాడినిదానమున్ను, రసగంధక నేపాళ పాషాణ శుద్ధులున్ను, చూర్ణ ప్రకరణములున్ను, లేహ్యప్రకరణములున్ను, రసాయనములున్ను, తైలవర్గములున్ను, ఘృతములున్ను, ఆముదములున్ను, ధృతులున్ను, ద్రావకములున్ను, మైనవర్గములున్ను, భస్మప్రకరణములున్ను, సింధూరములున్ను, సున్నవర్గములున్ను, గురుసున్నములున్ను, గురుసింధూరములున్ను, పిళాస్త్రివర్గములున్ను, కుప్పెకట్లున్ను, లోహాదుల భస్మములున్ను, లోహాదుల సింధూరములున్ను, వ్యాధులనామములున్ను, ఆయావ్యాధులకు తగిన అవుషధములున్ను, అందుకు తగిన పత్యములున్ను, రోగలక్షణములున్ను, రోగముల సాధ్యాసాధ్యములున్ను, సర్పవృశ్చిక విషహారమైన ఔషధములున్ను, ముప్ప మొదలైన సున్నమున్ను, అరువైనాలుగు జ్వరములకు ఔషధములున్ను, కషాయవర్గములున్ను, వస్తువులకు యిరుగుడు వస్తువులున్ను, కలికములున్ను, వాతపిత్తశ్లేష్మ మేహజాడ్యములను త్వరలో హరించ జేశేటి దివ్యౌషధమున్ను చెప్పంబడియున్నది. వైద్యశాస్త్రాదికోవిదులు మరిన్ని సకలమైనవారలకు కరతలామలకము వలె నుండును.

దీనిని చదివిచూచినంతలో మిక్కిలి మనోహరముగా నుండును. ఈగ్రంథము చూచినవారలు వైద్యులతో నిమిత్తములేకనే సునాయాసముగా అవుషధములు చేసుకుని వుపయోగపరచుకొనవచ్చును. ఈశాస్త్రమహిమ గ్రంథము చూచినంతలో మనస్సునకే యిందులగల తేట తెలియవచ్చును,

పూర్వీకులైన జనకమహామునులు కుంభసంభవ మీననాధ సారంగ ధన్వంత్రి అశ్వని మొదలయిన ఋష్యాదులు నిర్మించిన ఆయుర్వేద వైద్య సూత్రములకంటె హెచ్చైన దివ్యౌషధములు వాటినిచేయుటకు సులభోపాయముగా వుండేమార్గములు చెప్పంబడియున్నది.

# నాడి లక్షణములు.

నాడి అంగుష్ఠమూలము నాశ్రయించి మూడువ్రేళ్ళవరకు యవప్రమాణముగలిగి దేహ మాద్యంతము వ్యాపించియుండును.

అంగుష్ఠమూలమనగా చెయ్యి మణికట్టుయందు నాడియనునది యవప్రమాణము గలిగి కదులును.

రోగములేకుండుట, రోగమువుండుట తెలియజేసును.

కుడిచెయ్యి బొటనవ్రేలు వకఅంగుళము విడిపించి మూడువ్రేళ్ళతో పట్టుకొనిచూచేది.

మూడువ్రేళ్ళయందు వడ్లగింజపట్టెప్రమాణముసందువిడచిచూడవలెను.

వకవ్రేలు మీటినడచిన పక్షయనకు వాతనాడి అని యెరిగేది.

రెండవవ్రేలు మీటి నడిచినట్లుతైతే పైత్యనాడి అని యెరిగేది.

మూడవవ్రేలుమీటి నడిచినపక్షమునకు శ్లేష్మనాడిఅని యెరిగేది.

శ్లో॥ నాలీనాం వామభాగేచ,
పుంసాందక్షిణ హస్తయోహా. అను శాస్త్రప్రకారము,

స్త్రీలకు వామహస్తము చూడవలెను, అనగా యెడమచెయ్యి పురుషులకు దక్షిణహస్తము చూడవలెను,

కుడిచెయ్యి మూడునాళ్ళున్ను నిలకడలేకుండా రేపరేపలేచి నడిచినపక్షమునకు సన్నిపాతనాడియని యెరిగేది,

వాతనాడి హంసవలెనున్ను, కోడివలెనున్ను, నెమలివలె నడచును పిత్తనాడి, తాబేలువలెనున్ను, జలగవలెనున్న నడచును, శ్లేష్మనాడి కప్పవలె సర్పమువలెనున్ను నడుచును,

నాడి మెల్ల మెల్లగానడిచినా శిధిలముగానిలచినిలచి మందముగానడిచినా చపలముగాకనుపడి కనుబడక యీరీతిగానడిచితే సన్నిపాతక రోగము అసాధ్యలక్షణమని యెరిగేది,

శ్లేష్మంప్రకాశమైనప్పుడు నాలుక తీపు గలిగియుండును
పిత్తం ప్రకాశమైతే నాలుక పులుపుగలిగియుండును,
వాతం ప్రకాశమైతే నాలుక పులుపుగలిగియుండును,



శ్లేష్మఅంశము, నీరు, పిత్తహంశం, నిప్పు, అగ్ని వాతహంశముగాలిఅని యెరిగేది.

వాతములో వాతము హెచ్చినట్లైతే, హంసవలెనాడినడిచిశరీరమంతా నొప్పులు గలిగి బిగుసుకొని దేహము యావత్తువణుకుకలిగిభక్షణ తక్కువై యుండును. అనగా అన్నద్వేషమౌను.

వాతములో పిత్తము మిశ్రమమైతే తబ్బిబ్బు మాటలున్నకాళ్ళుచలివిరిన్ని కాళ్లువాపున్ను, బుద్ధిస్వాధీనంతప్పి కడుపు వుబ్బరముగలిగి పేగులు పొర్లించును,

వాతములో శ్లేష్మము మిశ్రమమైతే నొప్పులున్ను, వాపున్న, తలనొచ్చుట బుద్ధిస్వాధీనములేకుండా శరీరము తెల్లగించి అన్నము సహించకతబ్బిబ్బుమాటలున్న జ్వరమున్న కలిగియుండును,

పిత్తములోపిత్తము మిశ్రమమైతే శరీరము తిరగడమున్నతలతిరగడమున్న వాంతిన్ని. ఆయాసమున్న, శ్వాసకలిగి రూపుమారిదేహముసన్నగించి శరీరముతెల్లబారి వాపుగలుగును

పిత్తములో వాతము మిశ్రమమైతే మెడలు, కాళ్ళు, చేతులు, పోట్లుగలిగిబిగుసుకొని శరీరము దడగలిగి శరీరముచిక్కి జ్వరంగలిగి, బుద్ధిక్షీణమై కోపంగలిగియుండును,

పిత్తములో శ్లేష్మము మిశ్రమమైతే తబ్బిబ్బుమాటలున్న, వాంతిన్ని, నోటనీరున్న తలద్రిప్పటయున్న కడుపునొప్పిన్ని మెడలునొచ్చుటయున్న గలుగును,

శ్లేష్మములో వాతము మిశ్రమమైతే శరీరమందు నరాలు యావత్తు నొప్పిగలిగి పైచూపున్న గలిగి తబ్బిబ్బుమాటలు కలుగును,

శ్లేష్మములో పిత్తము మిశ్రమమైతే యేవస్తువులు భక్షణజేశినప్పటికిన్ని చేదుగలిగి మరిన్ని నాలుకయందు పులుసుగాతీపుగా పరిపరి విధములుగానున్న తెమడగలిగి కంఠధ్వని, మారుశబ్దము గలిగియుండును,

శ్లేష్మములోశ్లేష్మము మిశ్రమమైతే దేహము స్వాధీనముతప్పి త్వరలో పరలోకము చూచును,

ఉదయకాలము శ్లేష్మనాడిన్ని మధ్యాహ్నమందుపైత్యనాడిన్ని, సాయంత్రము వాతనాడిన్ని వాటివాటినడకలు వరుసతప్పినడచిన పక్షమునకు నాలుగు అయిదు దినములలో మరణము నిశ్చయమని తెలుసుకొనవలయును.

నాడి చూచేయెడల మూడుకాలముల యందున్ను అతివడికలిగి మీటినడిచినట్టులైతే యీరోగము నెలదినములలో నివారణ కానియెడల యీరోగి పదినెలలకు మరణమౌనని యెరిగేది,

నాడి చూచేటప్పుడు శ్లేష్మనాడి గుఱ్ఱముపరుగెత్తినట్టునడిచినట్టులైతే నెలదినములకు మరణమౌను అనియెరిగేది,

నాడి చూచేయెడల ఉదయకాలము శ్లేష్మనాడి మీటుగలిగి మధ్యాహ్నకాలమందు పిత్తనాడి మీటుగలిగి వాతనాడి క్షీణించి పోయినట్టులైతే సాయంత్రానకు మరణమౌనని యెరిగేది,

శ్లేష్మనాడి పూచరిల్లివలెనున్ను, జలగరీతిగానున్న వణుకు గలిగినడిచినట్టులైతే యేడుఘడియలలో మరణమౌనని యెరిగేది,

నాడి దీపకోడివలె నిదానంగా నడిచినట్టులైతేయీరోగికి ఔషధం చేశేయెడల యమధర్మరాజుకు చోటులేదని తెలియవలెననో అనగా రోగి బ్రతుకును అని తెలియవలెను,

కన్నులు నల్లగించినా, దంతములునల్లగించినా, ఆయాసముగా నోటిగుండాశ్వాసవచ్చినా, గర్భములో శ్లేష్మనాడి ఆయాసముగా యెగరవేశినా చేశేఅవుషధము ఫలించదు, అంతకంతకు శ్వాసమిక్కిలి ప్రకాశించును గనుకమరణమునిశ్చయమనియెరిగేది,

ఎడమతొడ, యెడమపక్క, రొమ్ము-క్రిందికాళ్లు-అదరినడిచినా- వాపుగలిగినా-మూడునాడులలో వకనాడిమట్టుకు నడిచినా అతిదాహము గలిగినా-నోరున్ను-కన్నులున్ను-దూదివలె తెల్లగించినా యీలాటిగుణములుకలిగినపక్షమునకు మరణము నిశ్చయమని యెరిగేది,

లేవడమున్ను, పడుకోవడమున్ను, కలిగినఆయాసముగా, శ్వాసకలిగివున్న పైచూపుగలిగిన కంఠమందు శ్లేష్మముకట్టినా యిట్టిగుణములు గలిగినట్టులైతే మరణమునిశ్చయమని తెలుసుకోనవలయును,

సూదివలె ముఖముగలిగి శరీరమందున్న నాడులు చర్మానికిపైనలేచినా సన్నగా దూదికమ్మినట్లు నేత్రములు సూక్ష్మముగా తెల్లగించినా, మబ్బుకమ్మినట్లున్ను, తబ్బిబ్బుమాటలుకలిగినా యిట్టిగుణములు సంభవించితే మరణము నిశ్చయమనియెరిగేది,

మరిన్ని నాడిచూచేయెడల పూర్వీకులై బురుషులు చెప్పినశాస్త్రము గురిగుణములుగుర్తెరిగి శరీరముఛాయగుర్తెరిగి మలమూత్రవర్ణములుగుర్తె



రిగి వీటివలనరోగములను సూటిగాగుర్తెరిగిచెప్పవలెను,

నాడిచూచేవిధము యేలాగంటిశరీరముయావత్తుముడుకొని వున్నడము, ముఖమున్ను, ముక్కు, చెవులు, నేత్రములు, నాభియందుమొదలయిన దశస్థానములనాడినిపరీక్షించి గురిగుణములు యెరుగవలయును,

వైద్యులైనవారు వ్యాధిగ్రస్థులనాడిచూచేయెడల చిత్తచలినము లేకుండా పరిపరివిచారములువదిలి మనోనిశ్చయముగలిగి గురిగుణములు యీరోగి గర్భమందు యీలాటివ్యాధిగుణములుఅని వారివారిభక్షణలు యిటువంటివి వీటివలన యిట్టిరోగములు సంభవించినవి అని తెలుసుకునేది, నాభిని అనుసరించి డెబ్బై రెండువేలనాళ్ళునడుచును, యిందున దశవాయువులు యీదశవాయువులను మూడునాడులగా చూచుకునేది,

నాడిచూచేయెడల చలిమిరి గలిగినప్పుడు వాతనాడిఅని తెలిశేది, వాతవస్తువులు, చేపలు, నెయ్యి, మాంసాదులు యివి విశేషభక్షణ కలిగిన వారికి వాతంహెచ్చును,

కుక్కుటములు, కోళ్లు భక్షణచేశినవారికి పిత్తముహెచ్చును, అరటిఫలములుమొదలైనవిభక్షించినవారికి వాతమని తెలుసుకునేది,

యెక్కువగా నీరుటెంకాయనీళ్ళు పుచ్చుకున్నవారికి వాతము గలుగున్ను కోపముగలిగినవారికి పైత్యనాడిఅని యెరుగవలయును,

స్త్రీపురుషులకు నాడిచూచేయెడల చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢం, ఆశ్వయుజం కార్తికం, యీనాలుగు మాసములయందు మధ్యాహ్నకాలము చూడవలయును, మార్గశీర్షం, పుష్యం, మాఘమాసములయందు సూర్యాస్తమానకాలంచూడవలెను,

ఫాల్గుణం, శ్రావణం, భాద్రపదమాసములయందు అర్ధరాత్రికాలమందుచూడవలయును, ఈప్రకారము పరీక్షించితే నాడి తేటగా కనబడుచున్నది.

ఇంతవరకు సకలశాస్త్రసంగ్రహముగా త్వరలో నాడి తెలుసుకొనేవిదాయకము,

మరిన్ని నాడిగర్భమందు, అజీర్ణముజేశితే అనగా భుజించినపదార్థములు జీర్ణముకాకుండా వుండినట్టులైతే అజీర్ణమని పేరు,

అందులోజీర్ణించి, కొత్తజీర్ణముకాక పోయినప్పటికిన్ని, అజీర్ణము యిదియే పదార్థములంతాజీర్ణించి కొద్దిజీర్ణించకపోతే అజీర్ణము,

యిదియేమందము, పదార్థముజీర్ణముకానిదే మందముఅనగా పేగులయందు భుజియించినపదార్థము యేమాత్రమైనా మిగిలివున్నట్టులైతే దీనికిఅజీర్ణముయిదే మందము,

ఇది జ్వరము, జలుబు, శీతళము, జన్ని, దోషము, సన్నిపాతకము కలుగజేసును, అన్ని భోగములకు ప్రధానమైనకారణము అజీర్ణము యిది యే ప్రధానమైన జ్వరము,

నాడిలక్షణములు.

సంపూర్ణము.

శ్రీరామజయం.

అవిఘ్నమస్తు.

# వ్యాసప్రోక్తవైద్యశాస్త్రము.



## జ్వరపణిగరుడం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాదరసం | పాలు | ౧ | ఇంగ్లికం | పాలు | ౪ |
| నెల్లికాయగంధకం | పాలు | ౧ | శుద్ధిజేసిననేపాళపప్పు. | | ౮ |
| నాభి | పాలు | ౧ | | | |

ఈసరుకులుకల్వములో వుమెత్తంవెళ్ళకషాయముతో- ౮ ఝాములుమర్దించిమిర్యాలు ప్రమాణంమాత్రలుజేశి నీడను యెండించి వకమాత్ర అల్లపురసంపొంగించి కొంచెము తేనెవిడిచి. వకమాత్రచాది పుచ్చుకునేది మూడుపూటలు మూడుయాత్రలుపుచ్చుకునేది పిత్తవాతజ్వరములుమానును తేనెలోపుచ్చుకుంటె పైత్యజ్వరములుమానును మిర్యాలుపొంగించివకమాత్రచాదిపుచ్చుకుంటె వాతజ్వరములుమానును సంనరాష్ట ౧౦, మిర్యాలుచిత్రమూలం,విష్ణుక్రాంతం. నెలవేము, యివినలియగొట్టికషాయంబెట్టియిందులోవకమాత్రచాదియిచ్చితేదోష జ్వరములన్ని పాతజ్వరములుమానును గుంటగలగరవేళ్లు. నీరుగొబ్బివేళ్ళుదొండవేరు.నూగుదోశవేళ్ళుముగలింగ చకర్,సొంటి.పిప్పళ్లు, మిర్యాలుఇవినలియగొట్టికషాయంబెట్టియిందులో మాత్రయిచ్చినట్లయితెవిషపాండుజ్వరములు,విషజ్వరములుహరించును.ఒకర-సాత్రిప్రవర్తియారు కంధిగింజప్రమాణంమాత్రచాదిచనుబాలుతోగాని తేనెతోగానిచాదికన్నులకుకలికంవేశేది జన్నిదోషంజ్వరదోషములయొక్క పైకముహరించునువిడువనిజ్వరములకుమూడుదినములుఆరుపూటలు౬- దలములుపదిపూటలుయిచ్చేది.

ఇందుకు పత్యము,

కందిపప్పు, లేతవంకాయపిందెలు, మునగపిందెలు, కాచినవరుగులు వుస్తివరుగులు, ఆర్ద్రొండవరుగులు, పెద్దచిక్కుడికాయ, కొద్దిగాపులుసు. వేశినచారుకండగడ్డ, వేనీళ్లు. దాహం, వంకాయవరుగులుయివిచేర్చుకొనేది. గోధుమరొట్టె, గోధుమరవగంజి, ఆవుపాలు, చిరాచక్కెరయివిచేర్చుకునేది మరియేమికూడదు.

6 మాసములు వకసంవత్సరం3 సంవత్సరములుబిడ్డలుకుకందిగింజప్రమాణంమాత్రయివ్వవచ్చును, పెద్దవాండ్లకు మిరపగింజప్రమాణంగురిగింజప్రమాణం మాత్రలుయిచ్చేది,

జర్వాంకుశ మాత్రలు, దీనిపేరు, జ్వరాకుశం,

| | | | |
|---|---|---|---|
| పాదరసం | పలం | నాభి | పలం |
| నెల్లికాయగంథకం | ,, | తాళకం | ,, |
| ఇంగ్లీకం | ,, | శుద్ధిజేశిననేపాళములు | ,, |
| వెలిగారం | ,, | | |

ఇవి 8 వస్తువులుకల్వములోవేశిమదించి,

| | | | |
|---|---|---|---|
| సొంటి | పలం | నెల్లిగాయులు | పలం |
| మిర్యాలు | ,, | కరకాయలు | ,, |
| సన్నపిప్పళ్ళు | ,, | తాడికాయ | ,, |

ఇవిఆరున్ను చూర్నించివస్త్రకాళితంచేసికల్వములోపైనమందులతో కూడా వేశిగుంటగలకరాకు రసంతో4 ఝామములుబాగామర్దించి కాటుకవలెమర్దించి కందిగింజలేక మిర్యాలుప్రమాణం గురిగింజప్రమాణంమాత్రలుజేసినీడలో యెండనిచ్చి బుడ్డిలోవుంచుకునేది తర్వాతతుళశి, ఆకువాడ్చివకతులంరసంతోశి పెద్దవాండ్లకున్ను. చిన్నవాండ్లకున్ను వకమాత్రచాదియిచ్చేది.

రేపుమాపు రెండుపూటలుమూడుదినములు6 పూటలుయిచ్చేది, జ్వరములుహరించును మిర్యాలునూరిపొంగించిన రసముతో చాదియిచ్చితేవాతములునొప్పులు. చలిశీతళజ్వరములు, పిత్తవాతజ్వరములువిషవాతజ్వరములు మహావాతజ్వరములుహరించును, చిత్రమూలంవేరుపట్ట, గంటుభారంగి. చేదుపొల్లనెలవేమువిష్ణుక్రాంత, సుగంధపాలవేళ్ళు, అతిమధురం. అక్కలకర్ర త్రికటుకంత్రిఫలాలుతిప్పతీగె. ఖర్జూరపుకాయ, తాళిశపత్రివట్టివేళ్లుశ్రీగంధ



పుచక్క దేవదారిచక్క, పులిమికిచక్క తామరగడ్డగొలిమిడి వేళ్ళుయివిటిన్నిఒకొక్కటివకపలంయివి నలియగొట్టిపూటవకటింటికి రెండుతులాలు వకచట్టిలోవేశి, అరపడిశెళ్ళుబోశివకపలిమెడుగాకాచిలేక అరఆళాకుగా కాచియీకషాయములలో వకమాత్రచాది పుచ్చుకునేది రేపుమాపుపదిదినములుపుచ్చుకుంటెవాయువులు వాతజ్వరములు, పిత్తజ్వరములుశ్లేష్మజ్వరములు, ద్వందజ్వరములు, ఆహికజ్వరములు, అజీర్నజ్వరములుమొదలైనవిహరించును 6 మాసములు 3 మాసములు, వకసంవత్సరం 3 సంవత్సరములుబిడ్డలుమొదలు వృద్ధులవరకు పుచ్చుకునేది కేవలంచిన్నబిడ్డలకు, పెసలుగింజకందిగింజప్రమాణం 3-4-10,12 సంవత్సరముల వారలకున్నపెద్దవార్లకు ముసలివాండ్లకు మిరపగింజ గురిగింజప్రమాణం మాత్రలువేహతత్వం తెలుసుకొనివకటిరెండు మాత్రలుపూటవకటింటికిపుచ్చుకునేది,

ఇచ్చాపత్యము.

కందిపప్పువంకాయ, మునగకాయలేతబెండకాయ, పొట్లకాయ, పెద్దచిక్కుడికాయకందగడ్డ. కొయ్యతోటకూరఅత్తికాయ. వుస్తికాయలుపాతనిమ్మపూరగాయ, వోసవరుగులు వుస్తివరుగులు, దొండవరుగులుకాచివరుగులు నెల్లికాయపచ్చడి, పాతచింతాకుపచ్చడి, కందిపచ్చడిచారు, కందిపప్పుచారు, గోధుమరొట్టిగోధుమగంజి, చింతపండు పులుసు వేనీళ్ళదాహంయివిఅనుకూలంమరేమికోడదు.

తాళకం, రసంనాభినేపాళములనుసుద్ధిజేసును నేది యీజ్వరాంకుశముదివ్యమైనఅవుషధం, యెవరుయేమైనాతప్పుఅపథ్యములుచేసినా అన్నిటినిహరించి జ్వరవాయువులనుహరించి దేహాన్ని, ఆరోగ్యపెట్టుచున్నదిబాలురుఅప్పుడుపుట్టినచిన్నశిశువుమొదలువృద్ధులవరకు సంజీవిగాకాపాడును యింకాజలుబువళ్ళుభారము, గర్భములోనొప్పులువీటికివకటి-2-తై-మాత్ర రెండులవుంగములుమాత్రలుపంటితోనమలిపుచ్చుకుంటె 1-2-తే పూటలలోఆరోగ్యమవుతున్నది జ్వరములు యెండుగా కాగేటప్పుడుపెరుగునెయ్యిమజ్జిగ. శీతళపదార్ధములుకూడదుకడనుప్పుడు. ఇచ్చాపత్యః

మరివక జ్వరాంకుశం దీనిపేరు భైరవం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాదరసం. | పలం | ౧ | జాదికాయ, | పలం | ౪ |
| నాభి | ,, | ౧ | పిప్పళ్ళచూర్ణము. | ,, | ౧౪ |
| గంధకం | | ౧ | | | |

పాదరసం, పాషాణి శుద్ధిచేసుకొని ఈ వస్తువులున్ను కల్వంలోవేశిక మ్మెరాకులరసంతో 2 ఝాములుమర్దించి, అల్లపురసంతో వకఝాముమ ర్దించిగురుగంజప్రమాణంమాత్రలుంచేశి నీడనయెండించి అల్లపురసంతోవక మాత్రపుచ్చుకునేది రేపుమాపుదినం రెండుదినములు. మూడుదినములుపుచ్చు కుంటెవాతజ్వరములు, పిత్తజ్వరములు శ్లేష్మజ్వరములుమానును వోమరసము లో గానివోమ్మద్రావకములో గానియిస్తేశీతలజ్వరములు, జ్వరాతిసారములు అగ్గాఅజీర్ణజ్వరములమీద కలిగినమందభేదులు, మాంధ్యములుజలుబువల్ల కంఠమందు కలిగినకఫము, రొమ్మునొప్పులు కడుపునొప్పులు, వాయువులు మొదలైనవిమానును.

జ్వరముమీద కలిగినభేదులు గ్రహణి భేదులుమాంధ్యభేదులు శీతభేదులకు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అతివస | పలం | ꠰ | తాళిశపత్రి | పలం | ꠰ |
| మిర్యాలు | ,, | ꠰ | పోస్తుకాయ | ,, | ꠰ |
| సొంటి | ,, | ꠰ | | | |

ఇవిఅన్నినలియగొట్టివకపాత్రలోవేశి కాలుంపడినీళ్లుబోశి, అరఆశా కుగాకాచియీఅరఆశౌకుకషాయం రెండుపూటలున్ను వకొకభైరవిమా త్రతోకూడాపుచ్చుకునేది 3 దినములు 6 పూటలు.

| | |
|---|---|
| జాధికాయ | లవంగపత్రి. |
| జాపత్రి | సొంటి |
| యేలకులు. | మిర్యాలు. |
| పోస్తు. | లవంగచక్క. |
| అతివస | కరకంటు. |
| గొబ్బివిత్తులు. | |

ఇవిఅన్నిపాలుకాలుపలం చూర్నంజేశిగంమెత్తు వకవరహామెత్తు చూర్నములోభైరవిమాత్రలు రెండుమాత్రలుపొడిజేశి కలిపి 4 బొట్లుతేనెబోశి



కలిపిపుచ్చుకునేది పైనవ్యాధులు తీరును. సొంటి కషాయములోపుచ్చుకుం టెసకల జ్వరములు మానును.

పులుపు దాదింబపండ్ల రసములో యిస్తేవాంతులు
యెక్కిళ్ళు తీరును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అశ్వగంధి | పలం | ౧ | భూచక్రగడ్డ | పలం | ౧ |
| సుగంధపాల | ,, | ౧ | కన్యకుమారిగడ్డ | ,, | ౧ |
| పరంగిచక్క | ,, | ౧ | | | |

ఈచూర్నముపయినమాత్రలో 20 దినములు యిస్తేఅస్తిగత జ్వ రములుగణకాక, పురాణ జ్వరములు, ఒళ్లుచిక్కడము, అన్నిద్వేషములు అగ్నిమాంధ్యములు మొదలయినవిమానును.

ఇచ్ఛా పత్యము.

జ్వరములకు శీతళ పదార్ధములు కూడదు.

కందిపప్పు, వంకాయ, అరటికచ్చెలు, అరటిపువ్వు, కంతగడ్డలు చిక్కుడికాయ, అత్తికాయ పుల్సు మొదలయినవి అనుకూలము రేగువ డియమువుశిరికె వడియము వడ్లపేలాలు వడియం వుస్తివరుగులు, కాచి వరుగులు యివిఅనుకూలముమరేమి కూడదు.

మరివక భైరవం దీనికి ఆనందభైరవమనే పేరు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఇంగ్లీకము | పలం | ౧ | సన్నపిప్పళ్ళు | పలం | ౧ |
| వాఛి | ,, | ౧ | మిర్యాలు | ,, | ౧ |
| సొంటి | ,, | ౧ | వెలిగారం | ,, | ౧ |

ఇవి అన్ని కల్వములోవేశి నిమ్మపండ్ల రసముతో నాలుగు ఝాము లుమర్దించి మిర్యాలంత లేక గురిగింజప్రమాణం మాత్రలుచేశి నీడలో యెండనిచ్చి వకమాత్ర మిర్యాలుకషాయముతో చాదియిస్తే జలుబుజ్వర

ములు మందజ్వరములు, వాయువులు హరించును, లవుంగమొగ్గలుమూడు యీభైరవిమాత్రవకటి తమలపాకునచుట్టి నమలిమ్రింగేది యీప్రకారము మూడుపూటలు పుచ్చుకుంటేకంఠరావు, పళ్లునొప్పులు జలుబు మానును.

(ఈమాత్ర) సన్నరాష్టం అక్కలకర్ర

మిర్యాలు

నలియగొట్టి కషాయముబెట్టి వకమాత్రచాదిపుచ్చుకుంటె జ్వరములుశిరోభారములు మానును.

యీభైరవమాత్ర కందిగింజప్రమాణం చనుపాలుతోచాది కంటికి కలికముచేశితే శిరోభారము, మైకము- నేత్రదోషము, జ్వరదోషములు, నివారణమవును,

ఇందుకు ఇచ్చా పత్యము.

కందిపప్పు, వంకాయపిండెలు, దురదకందా, తియ్యకంద, చామకూర, పెద్దచిక్కుడికాయ, పందిటిబీరకాయ, వుశిరికెవడియం, పాతనిమ్మవూరగాయ మొదలయినవి అనుకూలము వాతప దార్ధములు శీతళజలుబుపదార్ధములు కూడదు మరిన్ని చిన్నబిడ్డలకు చిన్నమాత్రలు పెద్దవాలకు వకటి, రెండు, మాత్రలు పుచ్చుకోవచ్చును, వాతదేహము, మందగర్భము గలవారికిన్ని పిత్తవాతమువలన బలిసినదేహము గలవారికిన్ని 3 మాత్రలుకూడా పుచ్చుకునేది, మించినవాయువులకు మించిన జ్వరములకు అనుపానములు గుర్తెరిగి యీగ్రంధములో ఉదహరించిన అనుపానములలో యిచ్చేది. దివ్యమైన రోగహరమై అవుషధములకు అనుకూలమై ఆయుర్వేదమందు ముఖ్యమై విలసిల్లుచుండెఅనుపానములుయీగ్రంథమందు ఉదహరించివున్నదిగనుక ఆయాఅనుపానములయందు అవుషములుప్రయోగించవలెను.

జ్వర కుఠారము.

గౌరిపాషాణం వకపలం సన్నపగుడ్డనుమూటగట్టి, అరపడిసున్నపురాళ్లు వకకుండలోబోశి నీళ్ళుబోశికలిపి దీనిలో గౌరిమూటనువుంచి రెండుఝాములు వుడకబెట్టితె శుద్ధియవును.



త్రికంటిక గుళిగె.

| | | | | | |
|---|---|---|---|---|---|
| రసం. | పలం | ౧ | కరకాయ | పలం | ౧ |
| ఇంగ్లీకం | ,, | ౧ | తాడికాయ | ,, | ౧ |
| రసకర్పూరం | ,, | ౧ | వుశిరికాయ | ,, | ౧ |
| నాబి | ,, | ౧ | మోడి | ,, | ౧ |
| సవ్వీరం | ,, | ౧ | సంనరాష్టం | ,, | ౧ |
| తాళికం | ,, | ౧ | చారంగిపలం | ,, | ౧ |
| శొంటి | ,, | ౧ | కటుకరోహిణి | ,, | ౧ |
| మిరియాలు | ,, | ౧ | గందకం | ,, | ౧ |
| పిప్పలి | ,, | ౧ | గౌరి | ,, | ౧ |

శుద్ధిచేయవలశిన సరుకులు శుద్ధిచేసుకుని తేరిమెసరుకులు చూర్నముచేశి కలువంలోవేశి గందపచెక్క కషాయమున నాలుగుజాములు తిప్పతీగె రసమున నాలుగుజాములు అల్లంరసమున నాలుగుజాములు జిల్లేడుపట్ట కషాయములో నాలుగజాములు నిమ్మపండ్లరసమున నాలుగజాములుమర్దించి పెసలుగింజలు ప్రమాణం మాత్రలుచేశి నీడనుయెండించి కరాటమునందు యుంచును విష్టుకాంతీ కోలపొన్న నెలవేముముళ్ళ వెప్పలిసొంటిమిరియాలు కషాయమున 1 మాత్రకలిపి యివ్వను 2-3 పూటలు ఉదయం సాయంత్రం యివ్వను వాతజ్వరం మేహజ్వరం శీతజ్వరం పయిత్యజ్వరం వికాహికత్రియాయి కచాతుది 1 కసంనిపాతములు మానును, దూసరివేరు కషాయమున యిస్తె మేహజ్వరములుమానును శొంటి ఇంగువ వెల్లవుప్పి మిరియాలుకషాయమున 1 మాత్రయిచ్చిన కడుపుకుట్టు మానును నల్లదురదగొంజిరసమున యిచ్చిన స్వాసకాసములు మానును చిన్నపల్లేరు రసమునయిచ్చిన పక్కసూలలు మానును స్వల్ప రోగములుక 3-7 పూటలుయిచ్చేది తీగమోసముల్లు అరమండలం తీసుకొనవలయును ఇత్యాపత్యం స్త్రీసంభోగంలాహిరి వస్తువులుకూడదు నూనె ఆవాలు అవిసాకు గుమ్మిడికాయ వులవపొప్పు మొదలగు చెలిందివస్తువులు కూడదు మండలము పుచ్చుకొనువారికి 8 దినములుకు వాకతూరి, నూనె-ప 1 ఆవుపాలు-ప 1 అల్లం క

సం-ప 1 యీమూడు 3 ఒకటిగాకల్పిచిటచిటలుఅనగ కాంచిస్తానం చేయ నుస్తానంచేయుదినం ఔషదం తీసుకొన కూడదు.

మహాజ్వరాంకుసం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గోరోజనం | ,, | ౧ | రససింధూరం | ,, | ౧ |
| పచ్చకర్పూరం | ,, | ౧ | రసకర్పూరం | ,, | ౧ |
| చలవమిరియాలు | ,, | ౧ | ఇంగ్లీకం | ,, | ౧ |
| చంగల్వాగోష్టి | ,, | ౧ | తెల్లవుప్పిపట్టి | ,, | ౧ |
| మిరియాలు | ,, | ౧ | జిల్లెడుపట్టి | ,, | ౧ |
| శొంటి | ,, | ౧ | కాంతశిందూరం | ,, | ౧ |
| పిప్పలి | ,, | ౧ | ఏలకలు | ,, | ౧ |
| తానికాయ | ,, | ౧ | లవంగములు | ,, | ౧ |
| సుకందపాల | ,, | ౧ | జాజికాయ | ,, | ౧ |
| అకలాలకర్ర | ,, | ౧ | నెవ్వాళం | ,, | x |
| చిత్రమూలం | ,, | ౧ | పచ్చకర్పూరం | ,, | ౧ |
| జెగడ | ,, | ౧ | | | |
| అతిమదురం | ,, | ౧ | | | |

ఇదిఅన్నియు చూర్నముచేసి అల్లంరసంలొ 4 జాములుగుంటగల గరఆకురసంలొ 4 జాములు నిమ్మపులుసున 4 జాములుమర్దించి గురిగింజ ప్రమాణం మాత్రలుచేసి నీడనుయెండించి కరాటమునందు యుంచనుఅల్లం మిరియాలు తయిలపువ్వులు సమం కషాయం యుంచి ఆకషాయములో 1 మాత్రకల్వ 3-5 పూటలు ఉదయం సాయంత్రంయివ్వను జ్వరములుమా నును 6 నెలలు బిడ్డలు మొదలు పెద్దలు వృదునిలుకున్న ఇవ్వవచ్చును అ నుపానకి సేషములచె అనేకవ్యేదులు మానును చిత్రమూలం మునగ పట్ట మావిలింగచెక్క- మిరపకాండ్ర నెలవేము కోలపొన్న తిప్పతీగసొంటి బా రంగి సన్నరాష్టం అకలాలకర్ర ఇదిదినుస్సు 1-కి కాలుపలంవంతున తూ చినలయోగొట్టి ఒకపడి నీళ్ళుబోశి ఆళొకు నీళ్ళుపుండకాచి ఆకషాయము లో 1-2 మాత్రలుయుండి పుచ్చుకొను సన్ని పాతములుమానును.



పిత్తజ్వరమువిషమజ్వరాలకు నిమ్మపులుసుతోఅనగానిమ్మపండ్లరసముతో యిస్తే సప్తజ్వరాలుమానును రేపుమాపుమూడుపూటలుగాని ఆరుపూటలు గానియిచ్చేది.

ఇందుకుపత్యము.

ళ్ళ వేసీఅన్నము వేంచినవుప్పుయివిఅనుకూలముమరియేమికూడదు పాషా ణవర్గములు కలిశినఔషధములు 7-8 సంవత్సరములవయస్సుకుమించినవా రలకుఉపయోగించవలెను లేతప్రాయముగలవారలకుప్రయోగించకూడదుమ రిన్ని మహావాయువులుకఠినదోషములుమహాసన్నులు కంఠగతకఫవాతములు సంభవించినప్పుడువిషసంభందమైన ఔషధములుఉపయోగపరచవలెను.

పదమూడుసన్ని పాతకములకున్ను సర్వజ్వర ములకున్ను ఇంగ్లీకకట్టు రసకర్పూరకట్టు.

ఇంగ్లీకం పలం ౮ కోపురసకర్పూరము పలం ౮

ఇవిరెండున్ను వకచానికలోబెట్టి పొయ్యిమీదవుంచి తెల్లవుప్పిఆకురస ముతో 4ఝాములున్ను తెల్లవుల్లిబాయలరసముతో 4 ఝాములున్ను సన్నగా మంటవేస్తూ చురుకిచ్చేది.

తర్వాత.

ఆరతికర్పూరము పలం x సాంబ్రాణి పలం x

ఇవిరెండున్ను నూరితె నీరునీరుగామైనమౌను యీమైనము యినుప పెనుములోకరగబెట్టియిందులో పైనరసకర్పూరముయింగ్లీకపెల్లలు వేశిబా గాసరిగాపొరిటియెత్తుకునికరుచుకున్న సాంబ్రాణికర్పూరమునుకత్తితోచి వ్వివేశిశుద్ధముజేసుకునిడబ్బిలోవుంచుకునేది.

తర్వాత.

ఈఇంగ్లీక రసకర్పూరకట్టు అనుపాన విశేషములతో చిన్న బిడ్డలు మొదలుకొనిపెద్దవాండ్లు ముసలివాండ్లవరకు వుపయోగించేదిగ

వాయువులు,యిశువువాయువులు, కఫవాయువులువీటితోకూడినజ్వరములు, మాంధ్యములు,అజీర్ణవాయువులు,శూలవాయువులు,దోషములు.సన్నిపాత వాయువులు,ధనుర్వాయువులు,అపుర్వాయువులు, తిరుగుడువాయువులు, వుదరవాయువులు పేగులరిచేవాతములు ఘనవాతములుపక్షవాతములుకీలువాయువులు, శిరోవాయువులు, ముడకుర్రవాయువులు, డమరకవాయువులు, సర్వాంగకంతవాయువులు వీటితోకూడిన వికారములు. హరించిదేహము ఆరోగ్యమౌను.

ఇందుకుపత్యము.

దేహబలాబలముచూచుకొనిరోగబలముయెరిగి అనుపానములుయెరిగి యీయింగ్లీకకట్టురసకర్పూరకట్టుప్రయోగించేదితగినపత్యముపెట్టేది,

సకలజ్వరములకున్నుమహా సన్నిపాతనములకున్నుసకల

దోషములకున్ను మహావాయువులకున్ను

అమృతసంజీవిగుళిగె,

| | | | | | |
|---|---|---|---|---|---|
| శుద్ధిజేసినకోవురసకర్పూరం | ప, | ౧ | శుద్ధిజేశిననీరం | పలం | ౧ |
| శుద్ధిజేసినరససింధూరం | ,, | ౧ | శుద్ధినాభి | ,, | ౧ |
| శుద్ధిఇంగ్లీకం | ,, | ౧ | | | |

ఇవిఅయిదుసరుకులున్నుకల్వములోవేశి ముందుగాఅల్లపురసముతో వకదినము మర్దించేది,

వావిలాకు రసముతోవకదినము మర్దించేది

నల్లజొళశిఆకురసముతో వకదినముమర్దించేది,

తేనెతోవకఝాముమర్దనడబ్బిలోవుంచుకుని తర్వాతమనిషిబలాబలముచూచిరోగబలముచూచిమిరపగింజప్రమాణము సూత్రతొాటిబెల్లములో గానిద్రాక్షపండుచీల్చి యిందులోవుంచివుంటజేశిగానివుచ్చుకునేది మహాజన్నిసన్ని



పాతకములకు 4 ఝాములునాలుగుమాత్రలుయిచ్చినట్లయితేదోషములుజ్వర భేదిజ్వరాతిసారములుశిరోదోషములుజ్వరశూలలు మహావాతములువాయువులుద్వంద్వజ్వరదోషములువాతపిత్తమశ్లేష్మజ్వరములవలనకలిగినమహాసన్ని పాతకములు మొదలయినవిహరించును.

పత్యము.

దేహబలముచూచుకొనికందిపప్పు,వంకాయలేతబెండకాయకందలు గోధుమగంజి. వేణీళ్ల అన్నముయివిబెట్టేది, కొద్దిగాపులుసువేసుకునేది.

ఈ అవుషధము తొాటిబెల్లములో పుచ్చుకుంటేపొదిగి 5 దినములు 10పూటలుగాని 12 పూటలుగాని పుచ్చుకుంటే కరిమేహములు, మేహపుండ్లుకొరుకుజాడ్యములు,ప్రకిరశూలలు,లూటీలు,వడిశెగడ్డలు,మేహగ్రంధులుపటాపంచలైపోవును చెయ్యికాళ్లుపట్లుపోవును,

ఇందుకుపత్యము.

| | |
|---|---|
| మేకవుప్పంచులు | గోధుమరవ |
| పొరిటినమైమాకూర | చీనాచకెర్ర |
| కొయ్యతోటకూర | మునగకాయ |
| లేతబెండకాయ | చిక్కుడికాయ |
| అరటికాయ | పొట్లకాయ |
| అత్తికాయ | పొన్నగంటికూర |
| కందిపప్పు | చారుపులుసు |
| అటికిమామిడికూర | |

ఇవిపైనచెప్పిన రోగములకువాడుకునేది.

జ్వరజన్నిదోషములకుపత్యంవుంచేది.

చెయ్యికాళ్లుపట్ల స్త్రీలరోగములన్నిమానును.

కొంతమందికినోరుసున్నంతిన్నట్టునోరుపుక్కుర్రవుంటే తుమ్మచక్కకషాయము పుక్కిలింపజేసేది.

64 జ్వరములకున్ను సకలజ్వరములకున్ను 13 సన్ని పాతకములకున్ను సప్తదోషములకున్ను

ఆనందభైరవం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గౌరిపాషాణం | పలం | ౧ | నాభి | పలం | ౧ |
| ఇంగ్లీకం | ,, | ౧ | నెల్లికాయగంధకం | ,, | ౧ |
| మనశిల | ,, | ౧ | సవ్వీరం | ,, | ౧ |
| తాళకం | ,, | ౧ | మృదారుశింగి | ,, | ౧ |
| వెలిగారం | ,, | ౧ | తొట్టిపాషాణం | ,, | ౧ |

ఇవి పదిదినుస్సులుపీంగానిజాడిలోవేసిజాడినిండాఆడపిల్ల కాయల మూత్రము రెండుశేర్లుపోశిపైనపీంగానిమూతమూశి శీలమట్టిజేశిగుంటత్రొవ్విగుంటలోవుంచిపూడ్చి 40దినములుఅయినతర్వాత జాడిలోవున్నమందునుయెత్తుకొనికల్వములోవుంచిమంచికలబదంపాలువిడిచి 8 ఝాములుమర్దనజేశిబిళ్లజేశియెండలోయెండబెట్టి యీబిళ్ల పెంకులోబెట్టిపెంకుమూశిశీలమట్టియిచ్చిభూమిపుఠము గావేశేది,భూమిపుఠమనగాచదరమైనభూమియందుబెత్తెడుంలోతుత్రొవ్విఅందులోపైనమందును పెంకునువుంచిఈపెంకుపైన మన్నుముద్దగాకలిపరెండువేళ్లమందుగాభూమికిచదురముగాపెంకుపైనపూశివాగాఅతికివేశి దీనిపైనవేలెడుమందు యిసుకబోశిపదిపిడకలుతుంచిపెట్టి నిప్పువేశేదియెత్తుతక్కువగాకుండా అవుషధంపుఠములుతీరునతర్వాతకల్వములోవుంచి

| | | | | |
|---|---|---|---|---|
| మైల్తుత్తభస్మం | పలం | ౧ | గురుభస్మం వరహాయెత్తు | ౧ |
| పాదరసం | ,, | ౧ | | |

ఈమూడువస్తువులున్నుపైనపుఠంవేశిన అవుషథమున్నుపసుపుపూలువూశేవుమెత్తాకురసముతోవకఝాముమర్దనజేసికందిగింజలంతమాత్రలుజేశినీడలోయండబెట్టియీమాత్రలుకొంచము చెమ్మవుండగానేతడియీడ్చుకునేటటుసాంబ్రాణిపొగవేశి వెండిడబ్బిలోయెత్తివుంచేదిశక్తిశాపంనివర్తిజేశి



భైరవపూజజేశి వకగుళిగెఅనుపానవిశేషములతోయిచ్చినట్లయితే 13 సన్నిపాతకములు పటాపంచలైపోవును సమస్తజ్వరదోషములున్ను మహావాయువులున్ను 64 జ్వరములున్ను హరించును.

ఇందుకు పత్యము.

| | |
|---|---|
| కందిపప్పు | వేంచినపప్పు |
| లేతవంకాయ | తియ్యకూరలు |
| పెద్దచిక్కుడికాయ | తియ్యచారులు |
| లేతబెండకాయ | కరకాక్కాయపచ్చడి |
| మునగకాయ | నెల్లికాయవడియము |
| అత్తికాయ | ఆగ్గొండవరుగులు |
| ముండ్లవంకాయలు | వంగవరుగు |
| కొయ్యతోటకూర | కందగడ్డలు |
| పొన్నగంటకూర | గోధుమరొట్టె |
| మునగకూర | గోధుమగంజి |
| వుస్తికాయలు | వేనీళ్ళ అన్నము |
| బుడమదోసవరుగులు | ఆవుపాలు చక్కెర అన్నము |
| బియ్యపువరుగులు | |

ఇవి అన్ని తియ్యటి పదార్థములు యివి అన్ని అనుకూలము మరియేమికూడదు నూనె ఆవాలు కూడదువేడినీళ్ళుదాహము రోగము అభినుఖమైన తర్వాతఅన్నివస్తువులు వుపయోగ పరుచు కోవలెను.

64 జ్వరములకున్నుజన్యంకుశము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాదరసము | పలం | ౧ | తాంమ్రభస్మము | ,, | ౧ |
| నెల్లికాయగంధకము | ,, | ౧ | అభ్రిక సింధూరము | ,, | ౧ |
| పత్రతాళకము | ,, | ౧ | సద్యక్షారము | ,, | ౧ |
| నాబి | ,, | ౧ | శెంకుభస్మము | ,, | ౧ |
| హేమమాక్షికము. | ,, | ౧ | నవాచ్చారము | ,, | ౧ |
| మాక్షికము | ,, | ౧ | కర్కాటకశృంగి | ,, | ౧ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| యింగువ | ,, | ౧ | శొంటి | ,, | ౧ |
| వస | పలం | ౧ | బంగిపత్రి | ,, | ౧ |
| చేమపాట్లు | ,, | ౧ | నేలతాటిగడ్డలు | పలం | ౧ |
| పొడపత్రి | ,, | ౧ | వేపబంక | ,, | ౧ |
| కరకాకాయలు | ,, | ౧ | | | |

ఈవినుస్సులు అన్ని కల్వానవేశి కాచాకు రసముతో రెండుదినములుమర్దించి నిమ్మపండ్లరసమున రెండునదిములు మర్దించి శనగగింజల ప్రమాణముమాత్రలుజేసి దశమూల కషాయముతో వకమాత్రయిచ్చేది యింకా అనుపానములు అల్లపురసముతో నున్ను పంచమూల కసాయములోనున్ను మొగలింగచక్క-మునగచక్క-తేనెడల్లిపాయలరిసము-చన్నుబాలుయివి అన్ని మిశ్రమముచేశి యిందులో వకమాత్రయిస్తె 13 సన్నిపాతకములుమానును సన్నిపాతకముమీద కలిగినవెక్కిళ్ళున్ను వాంతిన్ని జ్వరములున్ను భ్రమలున్ను మైకములున్ను దోషగతవికారములున్ను నివారణమౌను.

13 సన్నిపాతకములకు అనుపానములు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మునగచక్క-రసము | పలం | ౧ | మొగలింగచక్క-రసము | పలం | ౧ |
| జిల్లేడివేరుచక్క-రసము | ,, | ౧ | వావిలిచక్క-రసము | ,, | ౧ |
| వామిటివేళ్ళరసము | ,, | ౧ | అల్లపురసము | ,, | ౧ |
| వేపనూనె | ,, | ౧ | కోడిగుడ్ల తైలము | ,, | ౧ |
| వుల్లిఛాయలరసము | ,, | ౧ | తేనె | ,, | ౧ |
| చనుబాలు | ,, | ౧ | | | |

ఇవి అన్ని వకబాండువలోబోశి వేపనూనెమట్టుకుయినుప గరిటెలోబోసుకొని బాగాకాంగించి బాండువలో వుంచిన రసములో జాగ్రతగా పోశేది యీరసములో వకపలిమెడు యెత్తుకొని పైన చెప్పిన మాత్రలు యివ్వవలశినదియింకా యీరసములో సన్నిపాతభైరవము యింగ్లీకకట్టుపూరకట్టు పాషాణకట్టువాతాగ్నికుమారకము వాతగజాంకుశముమహాజ్వరాంకుశముమొదలైన ఔషధములు చాది యివ్వ వలయును, ఆయారోగములను గుర్తెరిగి రోగబలము చూచుకొని పత్యములుపెట్టవలయు గెంజి యివ్వవలయునుసమయము గుర్తెరిగి లంఘనముపుంచవలయునుకలికములువేయవలెను.



పుష్పమణిగుళిగె.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఇప్పపూలు | పలం | ౧ | సుద్దిజేసిన నేపాళములు | పలం | ౩ |
| కటుకరోహిణి | ,, | ౧ | | | |

ఇవి కల్వములోవేశి మంచికలబంద రసముతో నాలుగు ఝాములు మర్దనచేశి ముండ్లముష్టికాయ ప్రమాణముమాత్రలుజేశిఅల్లపురసము తేనెతోయిస్తేమానే వ్యాధులు జన్ని- విషజ్వరము- దోషము యివిమానును తెల్లచాయల రసము లోయిస్తెసోజెలు-నంజులుమానును ఆముదములోయిస్తె వాయువులన్నినివర్తించును.

అర్ధనారీశ్వరము మాత్రలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాదరసము | పలం | ౧ | నాభి | పలం | ౧ |
| నెల్లికాయ గంధకము | ,, | ౧ | వెలిగారము | ,, | ౧ |

ఇవి నాలుగున్ను కల్వములోవేసి వావిలాకురసముతో 2 ఝాములుమర్దన చేశి మూసలోబెట్టి 7 శీల మన్నులుచేశి వక బాండువులో నాలుగుచేరులు వుప్పుబోసి యీవుప్పునడుమ మూసబెట్టి ఆవుప్పులోగసము వుప్పుమూసపైనకప్పిపైన మూతమూశి ఘట్టిగా శీలమట్టిజేశి యేడుశీల మన్నులుజేశి పొయ్యిమీదబెట్టికమలాగ్నిగా 4 ఝాములుమంటవేశేది.

పాంగశీతలమైన తర్వాత మూసలోవున్న అవుషధము తీసుకొనికల్వములోవేశి వావిలాకు రసముతో 4 ఝాములు మర్దన.

పొట్టికాకర ఆకురసముతో 4 ఝాములు మర్దనజేసి గురిగింజప్రమాణముమాత్రలుచేశి పూటకు వకమాత్రచొప్పున వావిలాకు రసముతో యిచ్చేది వకముక్కలో వావిలాకురసమునశ్యము చేశేది వక పాశ్వాము జ్వరముపిడుచును.

సాయంత్రము వకమాత్ర అదేప్రకారము యిచ్చిమరుపటిదినమువకమాత్రయిచ్చి రెండోభాగము ముక్కున నశ్యము చేశేది మేకపాలుతో గంజికాచిపుచ్చుకునేది యిరుపాశ్వాముల జ్వరమువిడుచును.

దీనికిఅర్ధనారీశ్వరమునిఆయుర్వేదమందు పొగడతగిన దివ్యౌషము.

## వీరభద్ర కలికము.

| | | | |
|---|---|---|---|
| శొంటి | పలం \| | సైంధవలవణము | పలం \| |
| సన్నపిప్పళ్లు | ,, \| | శుద్ధిజేశిననేపాళము | ,, \| |
| మిర్యాలు | ,, \| | లవంగాలు | ,, \| |
| యింగువ | ,, \| | యేలకులు | ,, \| |

ఇవి కల్వములోబెట్టి తమలపాకుల రసముతో 4 ఝాములు మర్దన చేశివేలెడు పొడుగు మాత్రగట్టి నీడలో యెండబెట్టి తమలపాకుల రసముతో కందిగింజప్రమాణముచాది కలికము వేశినట్టులయితె 13 సన్నిపాతకములుసప్తదోషములున్ను దోషజ్వరములున్ను హరించును.

### సన్నిపాతకములకునశ్యము

వుస్తివేళ్ళు పలం ౧ తుమ్మివేళ్ళు వరహాయెత్తు ౧
ఇప్పపిండి వరహాయెత్తు ౧

ఇప్పపిండి వెచ్చజేశి యీమూడుసరుకులున్ను కాటుకవలెచూర్ణముజేశి టెంకాయబుర్రలో వుంచుకునేదిగోగులకు నశ్యంజేశి నట్లయితెదోషములు సన్నిపాతకములున్నుహరించును.

## గండౌషథము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అపరంజికుందనపురేకు | వరహా | ౧ | రుద్రాక్షు | వరహా | ౧ |
| సరిగవెండి | ,, | ౧ | చంగల్వగోష్టము | ,, | ౧ |
| మంచిముత్యములు | ,, | ౧ | అకరాలకర్ర | ,, | ౧ |
| మంచిపగడములు | ,, | ౧ | దుప్పికొమ్ము | ,, | ౧ |
| అతిమధురము | ,, | ౧ | రససింధూరము | ,, | ౧ |
| లవంగాలు | ,, | ౧ | ఆద్దసరంవేరు | ,, | ౧ |
| సన్నపిప్పళ్లు | ,, | ౧ | | | |

ఈదినుస్సులు చనుబాలలోవకఝామమర్దనచేసి తేనెబోశినలియబెట్టి నాలుకయందుమర్దనజేశినట్లయితెయిందుకుమానేరోగములునాలుకముండ్లు పరస్త్రీదోషము- వాంతివెకిళ్లు 13సన్నిపాతకముల్వల్లపుట్టినదోషములున్నుసప్తదోషములవలనపుట్టిన వికారములున్నుమానును.
ఈగండౌషధము పుక్కిటవుంచుకునియెడతెగుతేకుండా మ్రింగవలసినది.



## గోరోజనం గుళిగె,

| | | | | | |
|---|---|---|---|---|---|
| గోరోజనము | పలం | ౧ | అభ్రకసింధూరము | పలం | ౧ |
| కుంకుమపువ్వు | ,, | ౧ | లవంగాలు | ,, | ౧ |
| రసకర్పూరము | ,, | ౧ | చంగల్వకోష్ఠము | ,, | ౧ |
| రససింధూరము | ,, | ౧ | జాజికాయ | ,, | ౧ |
| పచ్చకర్పూరము | ,, | ౧ | అకరాలకర్ర. | ,, | ౧ |
| ఏలకులు | ,, | ౧ | | ,, | ౧ |

ఈదినుస్సులు కల్వానవేశి చూర్ణించి మంచిగంథపుచకర 10 ఫలాలునలియగొట్టి కుండలోవేశి రెండుపళ్లునీళ్లుబోశి ఆశౌకుకషాయముగా కాచిదించుకొనికల్వములోబోశి నాలుగుఝాములుమర్దనచేసితర్వాత 5 పలాలు లవంగములునలియగొట్టికుండలోవేశి 2 పళ్లునీళ్లుబోశిఅష్టభాగముగా కాచియీకషాయముచాతను 2 ఝాములుమర్దించిపన్నీరుమొగ్గలు 5 పలాలుకుండలోవేశి రెండుపళ్ళునీళ్ళు 8 భాగములుగా కాచిదించుకొని యీకషాయములో పైనచెప్పినమందును రెండుఝాములు మర్దనజేశి గురుగింజప్రమాణము మాత్రలుచేశి చనుబాలుతోయిస్తే,

### తీరే వ్యాధులు,

కంఠకుబ్జజన్ని, శ్లేష్మజన్ని మొదలైనవితీరును మరిన్ని తలనొప్పలు శ్లేష్మజ్వరములు, శీతలరోగములు, వికారమైనదోషములు, వాతసన్నిదోషములు మానును ధర్నువాయువులు, సర్వాంగశూలలు మానును బాలురు మొదలుకొని పెద్దవాండ్రు మొదలైనవారికి వాడుకునేది.

### పిత్తజ్వరములకు ఏలాది మాత్రలు.

ఇవి దీనుస్సు వకటింటికి పలం |

| | |
|---|---|
| యేలకులు | కటుకరోహిణి |
| అతిమధురము | చంగల్వగోష్టం |
| శొంటి | యిప్పపూలు |
| జాజికాయ | వట్టివేళ్లు |



*

| | |
|---|---|
| లవంగచెక్క | ద్రాక్షపండు |
| గంధపుచెక్క | కర్జూరపుకాయ |
| దేవదారిచెక్క | జటామాంసి |
| సుగంధపాలవేళ్లు | సన్నపిప్పళ్లు |
| తుంగగడ్డలు | పచ్చాకు. |
| గోరోజనము | |

ఈదినుసు లన్నిటిని కల్వములో వేశి గుంటగలగరాకు రసముతో వకఝాముమర్దన.

నీరుటెంకాయనీళ్ళతో వకఝాముమర్దన జేశి ఉసిరికాయ ప్రమాణము మాత్రలు జేశి యెళనీరుటెంకాయను కాల్చి యీకాల్చిన టెంకాయనీళ్ళలో వకతులం చీనాచక్కెర కల్పుకొని దీనితోకూడా వకమాత్రపుచ్చుకునేది.

ఇందుకు మానే రోగములు.

పైత్యరోగములున్ను. పైత్యములున్ను, వాంతులు, యెక్కిళ్లున్ను, పైత్యజ్వరములున్ను మానును.

ఇందుకు పత్యము.

ఉప్పు సూక్ష్మముగా వేసుకునేది చీనాచక్కెర, ఆవుపాలు, అన్నము పుచ్చుకునేది. కందిపప్పు, ఆవుపాలు యివి అనుకూలము. అతిప్రాణ్ణములన్ని శాంతిపడును. వెర్రిమాటలాడేవారలకుయీఔషధం గాడిదెపాలుతో కలిపియిచ్చేది.

64 జ్వరాలకుహింగుళాది మాత్రలు.

ఇవి దినుస్సు వకటింటికి పలం |

| | |
|---|---|
| లోహభస్మము | తెల్లతెగడవేళ్ళు |
| కర్పూరభస్మము | లెల్లగెంటినవేళ్ళు |
| గంధకం | సొంటి |
| పాదరసం | పిప్పళ్ళు |
| కటుకరోహిణి | మిర్యాలు |



| | |
|---|---|
| వెర్రిసారవిత్తులు | వసనాభి |
| శుద్ధిజేశిననేపాళం | తాళకం |
| పసుపుపూలుపూచే | శంఖుపాషాణం |
| ఉమ్మెత్తవిత్తులు | కరకకాయ. |

ఇవి కల్వములో వేశి కమ్మేరు ఆకులరసముతో 7 దినములుమర్దించేది 1 పలం మిర్యాలు-చూర్ణముచేశి వీటితోకూడా వేశి వేనీళ్ళతోమర్దించిమిర్యాలుగింజప్రమాణము మాత్రలుజేశి నీడలోనెండనిచ్చి బుడ్డిలో ఉంచుకునేది జ్వరాలకు వకమాత్ర వేడినీళ్ళతో పుచ్చుకుంటె వకసారివిరోచనమౌను, విరోచనముకాగానే వేనీళ్ళ అన్నము పుచ్చుకునేది యీమాత్రము రేపుమాపు మూడుపూటలు పుచ్చుకునేది పైనజ్వరములకుచెప్పిన పత్యము ఉంచవలెను.

64 జ్వరాలకున్ను మహాహింగుళాది మాత్రలు.

| | |
|---|---|
| ఇంగ్లీకం | పిప్పళ్లు |
| వసనాభి | మిర్యాలు |
| సైంధలవణం | కరకకాయ |
| పాదరసం | శుద్ధిజేశిననేపాళం |
| గంధకం | తెల్లతెగడవేళ్లు |
| వెలిగారము | ముష్టివిత్తనాలు |
| సొంటి | పచ్చిచిత్రమూలము వేళ్ళచెక్క |

ఇవి దినుస్సు వకటింటికి పలం | చొప్పున యీ పదునాలుగు దినుస్సులున్ను కల్వములోవుంచి బొంతజముడుపాలుతో మర్దించి మిర్యాలు ప్రమాణము మాత్రలుజేశి నీడలోయెండించి వకమాత్ర వేడినీళ్ళతో యిచ్చినట్లయితే శూలజ్వరాలు, వాయువుజ్వరాలు, వేనీళ్ళ అన్నము పుచ్చుకునేది. మరియేమికూడదు.

64 జ్వరాలకు మాలికాప్రయోగం కషాయము.

| | |
|---|---|
| ముండ్లముష్టి | నేలవేము |
| సన్నరాష్టం | శేవ్యం |
| దురదగొండివేళ్ళు | నీరుగొబ్బివేళ్లు |

| | |
|---|---|
| విష్ణుక్రాంత | పిప్పళ్లు |
| కరక్కాయలు | తాడికాయలు |
| లవంగచక్క | తుంగముస్తెలు |
| వాకుడు | తిప్పతీగ |
| ధనియాలు | అద్దసరపు ఆకు |
| సుగంధపాలవేళ్ళు | మిర్యాలు |
| శొంటి | చేదుపొట్ల |
| నెల్లివరుగులు | |

ఇవి దినుస్సు వకటింటికి వక్కొక్క పలంచొప్పున అన్నివస్తువులు నలియగొట్టి చూర్ణముజేశి అయిదుపాళ్ళుజేశి వకపాలు చాండువలో వేశి రెండు శేర్లనీళ్ళుబోశి పావుశేరుగా కషాయముగాకాచి నవటాకు కషాయములో దుగ్గాణియెత్తు తేనెబోశి పుచ్చుకునేది ఉదయకాలము సాయంకాలము పుచ్చుకునేది యీ ప్రకారం పదిపూటలు పుచ్చుకునేది. పులుసువజించవలెను.

అదేశాస్త్రప్రకారము జ్వరాలకు కషాయము.

| | |
|---|---|
| దురదగొండివేరు | తుంగముస్తెలు |
| ములక్కాయవేరు | తిప్పతీగ |
| పర్పాటకం | చేదుపొట్ల. |

ఇవి దినుస్సు వకటింటికి వక్కొక్కపలం చొప్పున పైనచెప్పిన ప్రకారము కషాయముబెట్టి యీకషాయములో ఇంగ్లీకకట్టు, పన్నిపాతభైరవము, ఆనందభైరవము వీటిలో యేదైనా వకటిచాది యిచ్చేది రేపుమాపు యీకషాయము పదిపూటలు యిచ్చేది. పులుసు వర్జించేది.

అదేశాస్త్రప్రకారము సమస్త

జ్వరాలకు కషాయము.

| | |
|---|---|
| సుగంధపాలవేరు | తుంగముస్తెలు |
| త్రికటుకాలు | ధనియాలు |
| వట్టివేరు | పర్పాటకం. |



ఇవి దినుస్సువకటింటికి వకపలంచొప్పునకొట్టి చూర్ణముచేశి 5పాల్లుజేసివకపాలు కుండలోవేసి రెండుశేర్లు నీళ్ళుబోసి పావుశేరుగా యినుకకాచి నవటాకుకషాయములో వకవరహాయెత్తుతేనెబోసి సన్నపిప్పళ్లువేయించి చూర్ణముచేసియీ చూర్ణము వకవరహాయెత్తు చూర్ణము కషాయములోవేసి రేపుమాపుపది పూటలు పుచ్చుకునేది సకలజ్వరాలు మానును.

ఇందుకు పత్యము.

| | |
|---|---|
| కందిపప్పు | ముండ్లముష్టికాయలు |
| మునగకూర | మునగకాయ |
| మెంతికూర | చిర్రికూర |
| ఆద్దొండవరుగులు | గొయ్యతోటకూర |
| ములక్కాయలు | పొన్నగంటికూర |
| వంకాయ | కాచివరుగులు |
| కలగూర | అల్లం । అత్తికాయ |
| ఉస్తివరుగులు | వాకుడుకాయలు |
| ఆవుపాలు | |

ఇవి అన్ని పైనవ్రాసిన జ్వరాలకున్ను కషాయములకున్ను చేర్చుకునేది. యివిఅనుకూలము.

మరిన్ని పైత్యశరీరమైన రోగులకు

| | |
|---|---|
| వుసిరికెవడియము | శీకాయాకు |
| కరక్కాయవడియము | కిచ్చిలికాయపూరగాయ |
| పుల్లమామిడిఆకు | పులిచింతాకు |
| అల్లంపచ్చడి | |

ఈవస్తువులు చేర్చుకునేది. చింతపండు పులుసుకూడదు, పొగాకు కూడదు, వేడినీళ్ళదాహము పుచ్చుకునేది.

జ్వరమునిల్చిన 5 దోనాము 3-పలాలు వోమముపుడకబెట్టితలకురాసుకొనిస్నానము చాయవలయును.

## సకలజ్వరాలకుకషాయము.

| | | |
|---|---|---|
| శనగవేళ్లు | ముండ్లముష్టి | వాకుడువేళ్లు |
| సుగంధపాల | దురదగండివేళ్లు | అడ్డసరపుఆకు |
| ములకవేళ్లు | చేదుపొట్ల | |

ఇవి దినుస్సు 1-కి పలం నలియగొట్టి 5 పాళ్లుజేసి వకపాలుకుండలోవేసి రెండుశేర్లనీళ్లుబోసి పావుశేరుగా యినుకగాచి.

## తర్వాత.

| | | | | | |
|---|---|---|---|---|---|
| శొంఠి | పలం | 4 | లవంగచక్క | పలం | 4 |
| పిప్పళ్లు | ,, | 4 | అతిమధురము | ,, | 4 |
| మిర్యాలు | ,, | 4 | సన్నరాష్టం | ,, | 4 |

ఇవి వెచ్చజేసి, చూర్ణముజేసి, వస్త్రకాళితముజేసి యీచూర్ణము వరహాయెత్తున్ను తేనెవరహాయెత్తున్ను కషాయములోకలిపి పుచ్చుకునేది. పూటకునవటాకు కషాయము రేపుమాపు పైనచెప్పిన ప్రకారముపుచ్చుకునేది. దినదినమున్ను క్రొత్తగా కషాయము కాచేది. ఈచూర్ణము పైనచెప్పినఅన్ని కషాయములలో మిశ్రమముచేసి యివ్వవచ్చును పత్యము పైనచెప్పిన ప్రకారముఆయావస్తువులు పుచ్చుకునేది.

## సమస్త జ్వరాలకు కషాయము.

| | | |
|---|---|---|
| తిప్పతీగె | మోడి | తుంగముస్తెలు |
| ముండ్లముష్టి | అడ్డసరపువేరు | త్రికటుకాలు |
| పేరాముట్టివేరు | వాకుడు | శెవ్యము |
| చేదుపొట్ల | పర్పాటకము | ధనియాలు |

దినుస్సు 1-కి పలం చొప్పున పైనచెప్పిన ప్రకారము కషాయము దింపుకొని రేపుమాపు పదిపూటలు పుచ్చుకునేది.

పైనవ్రాసిన ప్రకారము పత్యంగా నడుచు కునేది.



## వాతజ్వరాలకున్ను పురాణ జ్వరాలకున్ను కషాయము.

| | | |
|---|---|---|
| త్రికటుకాలు | త్రిఫలములు | శెవ్యము |
| తుంగముస్తెలు | సన్నరాష్టము | ధనియాలు |
| చిత్రమూలము | మాగుదోసాకు | వెలిగారము |
| అక్కలకర్ర | చిట్టాముట్టివేరు | పేరాముట్టివేరు |
| అడ్డసరపువేరు | యర్రములకాకాయవేరు | సన్నపల్లేరువేరు |
| పెన్నేరుగడ్డ | నూరేడివేరు | వట్టివేరు |
| గుంటగలగరవేరు | చేదుపొట్ల | వాకుడువేరు |
| యిప్పపూలు | పిండిదొండకొతు | నీరుగొబ్బివేరు |
| సుగంధపాలవేరు | కలబందవరుగు | కలిశవేరు |
| మంగవేరు | నేలవేము | విష్ణుక్రాంతి |
| కరకంటు | లవంగాలు | గంటుభారంగి |
| చంగల్వకోష్టం | ద్రాక్ష | ఖర్జూరపుకాయ |
| అతిమధురము | మోడి | శ్రీగంధపుచక్క |
| దేవదారిచక్క | కటుకరోహిణి | పర్పాటకము |
| చేకొణతివేరు | తామరతుండ్లు | లవంగపుచక్క |

ఇవి దినుస్సు 1-కి పలంచొప్పునఅన్నిదినుసులుచూర్ణముచేసిపదిపాలుజేసి వకపాలుకుండలోవేసి పైనచెప్పినప్రకారము 2 శేర్లనీలుబోసిపావుశేరుకషాయముగా యినుగగాచి పూటకు నవటాకు కషాయములోవక వరహాయెత్తుపిప్పలిచూర్ణము వరహాయెత్తు తేనెకల్పుకొనిపుచ్చుకునేది. రేపుమాపు పదిపూటలు పుచ్చుకునేది యిందునవాతజ్వరాలు, పురాణజ్వరాలు, పాండుజ్వరాలు, అస్తిగతజ్వరాలు, పిత్తవాతజ్వరాలు, ద్వందజ్వరాలు, మాంసగతజ్వరములు, రక్తగతజ్వరములు, కఫజ్వరములు, వగసజ్వరములు, చలిజ్వరములు మొదలైనజ్వరములు హరించును, పైనచెప్పినప్రకారముపత్యముజరుపుకునేది.

## అడేశాస్త్ర ప్రకారము వరసజ్వరాలు.

| | | |
|---|---|---|
| ఇప్పపూలు | సుగంధపాల | తుంగముస్తెలు |
| ద్రాక్షపండు | తామరతుండ్లు | దురదగొండివేళ్లు |

| | | |
|---|---|---|
| ముంగవేళ్ళు | దుష్టపవేరు | వుసిరికెపప్పు |
| అతిమధురము | చిత్రమూలంవేరు | |

ఇవి దినుస్సు 1-కి పలంచొప్పున తెచ్చి నలియగొట్టి పైనచెప్పిన ప్రకారముతేనెమాత్రముబోసి కషాయము యిచ్చేది. వరుసజ్వరములు, జ్వరవాతములుచలిజ్వరములు నిలుచును.

అదేశాస్త్రప్రకారము వాతజ్వరానకు కషాయము.

| | | |
|---|---|---|
| వావిలివేరు | నేలవేము | మొగలింగచెట్టుఆకుపీనెలు |
| తుంగముస్తెలు | సన్నపల్లేరువేరు | త్రికటుకాలు |
| ముండ్లముష్టివేరు | అద్ధసరపువేరు | కాచిపీనెలు |
| వాకుడు | నెల్లిఆకుపీనెలు | |
| పర్పాటకము | వేపపీనెలు | |

ఇవి దినుస్సు 1-కి పలం చొప్పున తెచ్చి నలియగొట్టిపైనచెప్పినప్రకారము కషాయముబెట్టి పైనచెప్పిన చూర్ణమువేసి తేనెవేసి యిచ్చేదియీ ప్రకారము పదిపూటలు యిచ్చేది. పైనచెప్పిన ప్రకారము జ్వరములు మానును.

విషపాండుజ్వరాలకు కషాయము.

| | | |
|---|---|---|
| నీరుగొబ్బివేరు | బాదంవేరు | చిట్టాముదపువేరు |
| సన్నపిండిదొండవేరు | లవంగచక్క | కలబందవరుగు |
| వట్టివేరు | చేకొణతివేరు | పర్పాటకము |
| పెన్నేరుగడ్డ | తామరతుండ్లు | అటికిమామిడివేరు |
| సుగంధపాలవేరు | సన్నపల్లేరువేరు | అడ్డసరపువేరు |
| పెద్దనుంగవేరు | తుంగముస్తెలు | చిట్టాముట్టి |
| తిప్పతీగె | వాకుడువేరు | పేరాముట్టి |
| కలిశవేరు | దురదగండివేరు | త్రికటుకాలు |

అశ్వగంధి చూర్ణము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| లవంగాలు | పాలు | ౧ | పిప్పళ్ళు | పాలు | ౧౬ |
| నాగకేసరాలు | ,, | ౨ | సొంటి | ,, | ౩౨ |
| యేలకులు | ,, | ౪ | అశ్వగంధి | ,, | ౬౪ |
| మిర్యాలు | ,, | ౮ | చీనాచక్కెర | ,, | ౧౨౮ |



అశ్వగంధిని ఆవుపాలుతోశుద్ధిజేసుకుని నీడలోయెండబెట్టి పైనవస్తువులువెచ్చజేసుకుని అశ్వగంధినిచేర్చుకొని రోటిలోవేశిదంచి చూర్ణముజేశివస్త్రకాళితంజేశి యీ చూర్ణమునకు సరియెత్తుచీనాచక్కెర కలుపుకొని పూటకుమూడువేళ్ళు పట్టెచూర్ణము పుచ్చుకునేది రేపుమాపుమండలందినములుపుచ్చుకుంటె,

మేహములు, మేహవాయువులు, పిత్తవాయువులు, వుష్ణవాయువులు, మూలవాయువులు, గ్రహణిభేదులు, అస్తిగతజ్వరములువళ్ళుచిక్కడం మానును, వుదయకాలముఅప్పుడుపిండిన ఆవుపాలుతో పుచ్చుకుంటె పురాణజ్వరములు, అస్తిగతజ్వరములుగణకాకలు యివి నివారణమానుపిత్తములకు తేనెతోకూడయిచ్చేదియివ్వవచ్చును.

**5-6-7-8-10-16-** సంవత్సరములవయస్సుగలవార్లకు దేహముచిక్కడము, అస్తిగతకాకలు, అస్తిగతజ్వరములు, వుష్ణభేదులు యివి హరించును. యిచ్చాపథ్యము,అశ్వగంధిఅనగాపెన్నేరుగడ్డ.

తాళిశపత్రి చూర్ణము,

| | | | | | |
|---|---|---|---|---|---|
| తాళిసపత్రి | పం | ౧౦ | నాగకేసరాలు | పలం | ౧ |
| సొంటి | ,, | ౧ | యేలకులు | ,, | ౧ |
| సన్నపిప్పళ్లు | ,, | ౧ | చల్వమిర్యాలు | ,, | ౧ |
| మిర్యాలు | ,, | ౧ | అతిమధురము | ,, | ౧ |
| కరక్కాయలు | ,, | ౧ | జాజికాయ | ,, | ౧ |
| నెల్లికాయలు | ,, | ౧ | జాపత్రి | ,, | ౧ |
| తాడికాయలు | ,, | ౧ | లవంగాలు | ,, | ౧ |
| అక్కలక్కర | ,, | ౧ | సోంపు | ,, | ౧ |
| ధనియాలు | ,, | ౧ | చంగల్వగోష్టం | ,, | ౧ |
| జిలకర | ,, | ౧ | గసగసాలు | ,, | ౧ |
| వోమం | ,, | ౧ | లవంగపత్రి. | ,, | ౧ |
| కురాసానివోమం | ,, | ౧ | | | |

ఈదినుస్సులన్ని యెండబెట్టి దంచి వస్త్రకాళితముచేశి యిందుకు సమముచీనాచక్కెర కలుపుకొని పూటకుమూడువేళ్ళుపట్టె చూర్ణమూపుచ్చుకునేది.

గ్రహణి, అతిసారభేదులు, పూర్ణవాతభేదులు, పూర్ణము, పిత్తవాయువుకడుపులోమంట, పిత్తవికారములు, నోటనీరు, అరోచకము, అన్నద్వేషములువాంతులు, అరికాళ్లు, అరచేతులుమంటలుమొదలైనవితీరును.

### ఖండాద్రి చూర్ణము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అల్లం | వీశె | ౧ | లవంగాలు | పలం | । |
| సొంటి | పలం | । | తాళిశపత్రి | ,, | । |
| పిప్పళ్లు | ,, | । | వెలగవేరు | ,, | । |
| మిర్యాలు | ,, | । | బిల్వంవేరు | ,, | । |
| అతిమధురము | ,, | । | వట్టివేరు | ,, | । |
| యేలకులు | ,, | । | నెల్లివరుగులు | ,, | । |
| నేలవెలగవేరు | ,, | । | ద్రాక్ష | ,, | । |
| జాజికాయ | ,, | । | ఖర్జూరము | ,, | । |
| జాపత్రి | ,, | । | రేలచక్కె. | ,, | । |

ఇవిదినుస్సులన్ని యెండబెట్టిచూర్ణించి వస్త్రకాళితంచేశిపైనవకవీశెఅల్లాన్ని పైబొరుదుతీశివేశి సన్నగా చిన్నచిన్న తునకలుజేశి బాగాకడిగివేశిసీడలోయెండనిచ్చి బాణలిలోనెయ్యిచరిమి యీఅల్లపుతునకలను వేంచిరోటిలోవేశి కాటుకవలెచూర్ణముజేశిపైనచూర్ణములో కల్పుకొని సమముచీనాచక్కెర కల్పుకొనిపూటకు మూడువేళ్లుపట్టెచూర్ణము రేపుమాపు రెండుపూటలున్ను పుచ్చుకునేది.

పిత్తరోగములు, పిత్తవికారములు, పిత్తపుమంటలు, నవనములునోటనీరుతలపోట్లు, పిత్తశూలలు, గూడ్రింపులు, మైకములు, పిత్తవాంతనొప్పులు, చెవుపోట్లుమొదలైనవాయువులుతీరును, ఇచ్ఛాపత్యము.



### తాళీశకటుకాలు.

| | |
|---|---|
| తాళిసపత్రి పలం ౧ | వోమం |
| త్రికటుకాలు | ఖురాసానివోమం |
| త్రిఫలాలు | నాగకేసరాలు |
| యేలకులు | జీలకర |
| జాజికాయ | సన్నరాష్ట్రం |
| జాపత్రి | దుంపరాష్ట్రం |
| లవంగాలు | చల్వమిర్యాలు |
| శెవ్యం | అక్కలకర్ర |
| లవంగపుచెక్క | చంగల్వకోష్టం |
| అతిమధురము | మోడి |
| వాయిలవంగాలు | పెన్నేరుగడ్డ |
| ధనియాలు | ద్రాక్ష |
| తవాక్షురి | ఖర్జూరపుకాయ. |
| గంటుభారంగి | |

ఇవిదినుస్సు 1-కి పలం। చొప్పునయివిఅన్ని చూర్ణముజేసి వస్త్రకాళితంచేశి వకముంతెడు ఆవుపాలు కుండలోబోశి కుండనువాశినగట్టి దానిపైనయీచూర్ణముబోశిపైనమూకుడుమూశియీకుండపొయ్యిమీదబెట్టి ఆవిరిలోప్పిస్తుగావుడికిన తర్వాతఅనగా, పొయ్యిమీదఘటసేపుఉడకనిచ్చి దించియీచూర్ణముసదును అయ్యేంత తేనెబోశిమర్దనజేశి నెల్లికాయంత మాత్రలుజేశి రెండుపూటలున్నుపుచ్చుకునేది.

శ్వాసకాసకాసలు, క్షయలు, అతిసారములు, దగ్గులు, మలంనీరుబద్ధకం, వాంతి, దేహముసర్వదాశెగలున్ను, రొమ్ములోమంటలున్ను అతిదాహంపైత్యరూక్షు, మేహరోగాక్షులున్ను, అగ్నిమాంద్యములున్ను, వాతపిత్తశ్లేష్మములవల్లగలిగిన ద్వంద్వములున్ను, గ్రహణిమూలాతిశారములున్నుయివిమొదలైనజాడ్యములుమానును, ఇచ్ఛాపత్యము.

జల్రగహణి రక్తగ్రహణి
మూలగ్రహణిఅతిసార
గ్రహణిఆమగ్రహణులకు.

## దాడింబ చూర్నము.

| | |
|---|---|
| దానిమ్మపండుచక్క | పత్తివిత్తులపప్పు |
| మామిడిపప్పు. | పుశిరికెపప్పు |
| జిలకర | కోడిశపాలు |
| జాజికాయ | చింతవిత్తులబొబ్బర |
| జాపత్రి | అతివస |
| శొంఠి | పాటపత్రం |
| మిర్యాలు | కురాసానివోమం |
| పిప్పళ్లు | మారేడుపప్పు |
| జటామాంసి | వెలగబంక. |

ఈదినుస్సులువెచ్చజేసిచూర్నముజేసి వస్త్రకాళితంజేసి పూటకు౨ వరహాలయెత్తు చూర్నము తేనుతోకలిపి పుచ్చికునేది, పైనచెప్పిన వ్యాధులు మానునునేతితోకూడా పుచ్చుకునేది వకప్పుడు చీనాచక్కెరతోపుచ్చుకునేది, ఇందుకు ఇచ్చాపత్యము.

## సకల పిత్తములకున్ను ధనియాలచూర్నము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| జిలకర | పలం | ౧ | సన్నలవంగచక్క | పలం | ౧ |
| నల్లజిలకర | ,, | ౧ | సోపు | ,, | ౧ |
| సతకుప్పి | ,, | ౧ | ధనియాలు | ,, | ౬ |
| అతిమధురము | ,, | ౧ | చీనాకలకండ. | ,, | ౧౨ |

ఈదినుస్సులన్నిచూర్నించి వస్త్రకాళితంజేసి పూటకు రెండు వరహాయెత్తుచూర్నము నోటిలోపోసుకోని వేడినీరు పుచ్చుకునేది.

రొమ్మునొప్పి,నోరుకోతుకు,గుండెలయందుమంటగలుగుట, చెవ్వునొప్పిశిరస్సునొప్పి,వమనము, నోటనీరు, కంటినీరు,గూర్రింపులు, నడుము



నొప్పి, నీరుడుస్థానమందు కల్లుకట్టడము,ఆస్థానమందె మాంసంపెరగడము, చురుకు,నోరువంకర యిట్టిరోగములన్ని మానును. గర్భిణి స్త్రీలకున్ను యివ్వవచ్చునుగుబుల్పయిత్యములున్ను మానును. ఇచ్చాపత్యము.

## వాశాది చూర్ణము.

అడ్డసరపాకు యెండలోయెండించి చూర్ణముచేశినచూర్ణము 10 పలాలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మిర్యాలు | పలం | ౧ | చంగల్వకోష్టం | పలం | ౧ |
| ధనియాలు | ,, | ౧ | నల్లజిలకర | ,, | ౧ |
| సన్నరాష్టం | ,, | ౧ | కటుకరోహిణి | ,, | ౧ |
| శొంటి | ,, | ౧ | అతివస | ,, | ౧ |
| అతిమధురము | ,, | ౧ | నాగకేసరాలు | ,, | ౧ |
| తాళిశపత్రి | ,, | ౧ | లవంగాలు | ,, | ౧ |
| సైంధలవణం | ,, | ౧ | గంటుభారంగి | ,, | ౧ |
| దుంపరాష్టం | ,, | ౧ | | | |

ఇవి అన్నిచూర్ణించి వస్త్రకాళితంజేశి, యీ చూర్ణానికి నాలుగవపాలుచీనాచక్కెర కల్పుకొని ఆవునెయ్యితోగాని, తేనెతోగాని పుశిరికాయప్రమాణం మాత్రకట్టుకొని పుచ్చుకునేది.

క్షయదగ్గులు, శ్వాసకాసలు, మానును, మేహదగ్గులు మొదలయినవి మానును, పులుసుకూడదు యిచ్చాపత్యము. రేపుమాపు మండలందినములు పుచ్చుకునేది.

## శ్వేతవహ్నిమూల చూర్నము.

| | |
|---|---|
| చిత్రమూలం | గంటుభారంగి |
| సొంటి | గజిపిప్పళ్లు |
| పిప్పళ్లు | కోష్టం |
| మిర్యాలు | యిందుప్పు |
| వోమం | |

ఇదిదినుసు ౧-కి పలం|

| | | | |
|---|---|---|---|
| ఇంగువ | పలం \| | ఆవాలుపొడి | పలం ౪ |
| వస | ,, \| | | |

ఇవిలేసుగా లేతపదంగా వెచ్చజేసి దీనితో సమం చీనాచక్కెర కూర్చిమూడువేళ్లు పట్టేచూర్ణము వేడిజలముతో పుచ్చుకుంటె గ్రహణి రోగములు, వుదరవాయువులు, శ్వాసంబంధించె వాయువులు, వాతములు అన్ని పటాపంచలయి పోవును.

వాతకుఠార చూర్ణము.

| | | |
|---|---|---|
| ద్రాక్షపండు | వడ్లపేలాలు | అతిమధురం |
| ఖర్జూరపుకాయ | సొంటి | చిత్రమూలంపట్ట |
| వావిటివేళ్ళు | మిర్యాలు | సన్నపిప్పళ్ళు |
| సన్నరాష్టం | | |

పూటకు 1- వరహాయెత్తు చూర్ణము రెండుపూటలున్ను పుచ్చుకుంటెవాతం, వాయువులు మొదలయినవి మానును.

సుగంధపాల చూర్ణం.

| | |
|---|---|
| సుగంధపాలవేరుపట్ట పలం ౧౦ | మర్రిచెక్క |
| శ్రీగంధపుచెక్క | ముదిరినవేపచెక్క |
| మునగచెక్క | నేరెడువేళ్ళు |
| బాడిశచెక్క | బిల్వంవేళ్ళు |

ఇవి వకొక్కపలం యివి అన్ని చూర్ణించి వస్త్రకాళితముచేశిపూటకు దుగ్గాణియెత్తుచూర్ణము వెన్నతో నేతిలోగాని చక్కెరతోగానిపుచ్చుకునేది,

నీరుచురుకులు, తెలుపురోగములు, పళిమిరోగములు, దేహవ్రాణములు, వ్రాణవాయువులు, మేహవ్రణములు, తీరును. చెడ్డివస్తువులు కూడదు. ఇచ్ఛాపత్యము.

పంచదీపాగ్ని చూర్ణము.

| | |
|---|---|
| త్రికటుకం | యేలకులు |
| జీలకర | |



ఇవిదినుస్సు వకటింటికి 1-పలం చొప్పున లేతగా వేంచుకొని చూర్ణముచేశి వస్త్రకాళితం చేశి యిందుకు సమముగా చీనాచక్కెర కల్పుకొని మూడువేళ్ళనుపట్టె చూర్ణము నెయ్యి తేనెతో గాని పుచ్చుకుంటె వ్రాణరోగము, శూలవాయువు, పిత్తవాయువు, శ్లేష్మం, అజీర్ణం, మందు, మయికం, భ్రమ, అస్తిజ్వరం, అస్తివెట్ట, మూలవాయువులు తీరును, ఉప్పు, పులుసు, పొగాకుతోశివేశేది. ఇచ్ఛాపత్యము.

నేలదిరిశన చూర్ణము.

| | |
|---|---|
| నేలదిరిశనపువేళ్ళు | శొంఠి |
| మిర్యాలు | వాయులవంగాలు |

ఇవి దినుస్సు వకొక్కటి వకపలిమెడు యెండబెట్టి చూర్ణించి వస్త్రకాళితముచేశి దీనికి సమము చీనాచక్కెర కల్పుకొని రెండుపూటలు పుచ్చుకుంటె వాయువురోగములు హరించును, పిత్తరోగము, శ్లేష్మరోగములు సివ హరించును. వ్రాణరోగము. వాంతి, వెక్కిళ్ళు, దేహమంటలు. శ్వాస, నీరుకట్టు, మలబంధకం, కడుపుఉబ్బరము, గుల్మరోగము, మహోదరము, గర్భకుట్టు, గర్భరోగం, నులిపురుగులు మొదలయినవి హరించును వేడినీళ్ళతో పుచ్చుకుంటె గర్భములోవుండేవ్యాధులన్ని హరించును.

వల్లారాకు చూర్ణము.

వల్లారం సమూలందెచ్చి ఆవుపాలలో వుడకబెట్టి తర్వాతయెండబెట్టిచూర్ణముజేశేది.

| | | | |
|---|---|---|---|
| వల్లారాకుచూర్ణము | పలం ౧౦ | మాచికాయ | పలం ౧ |
| లవంగాలు | ,, ౧ | తాళిశపత్రి | ,, ౧ |
| యేలకులు | ,, ౧ | కరకకాయ | ,, ౧ |
| జాజికాయ | ,, ౧ | నెల్లికాయ | ,, ౧ |
| జాపత్రి | ,, ౧ | తాండికాయలు | ,, ౧ |

ఇవి అన్ని లేతశగలోవేంచుకొని చూర్ణముచేశి వస్త్రకాళితం చేశి పదిపలాలు వల్లార చూర్ణముతో కల్పుకొని దీనికి సరియెత్తు చీనాచక్కెరకల్పుకొని నెయ్యిఅనుపానముతో రెండుపూటలున్ను పుచ్చుకుంటె మేహజాడ్యములు నివారణమౌను, దేహవ్రాణములు శాంతించును,

ప్రమేహములు, గ్రంధి, వృష్ణరోగములు హరించును, నేత్రములుమంట కండ్లు పొగకమ్మినట్లుండము, శరీరమంటలు, మూలకాకలు, నీరుచురుకు లు యివి అన్ని చల్లారును. దేహంచల్లనౌను, తంతిమేహం, క్షయరోగ ములు మొదలయినవి గతిచెడి పారిపోవును. దేహంచల్లబడును. దీనితో కూడా అభ్రకసింధూరం కలువుకొని పుచ్చుకునేది.

### అమృతవల్లి చూర్ణము

తిప్పతీగె, మధ్యఅడుగునవుండె దంటుతీసుకొని దీనిపయిన వుండె బొరడుకత్తితోచివ్వివేశి శుద్ధముజేసుకొని చిన్నచిన్న తునకలుజేశి యెం డలోవేశి యెండినతర్వాతరోటిలోవేశిదంచి చూర్ణముచేశి వస్త్రకాళి తంచేశి యీచూర్ణముపడిశోకొలిచి వకపడిచూర్ణము 8 పళ్ళ మంచి నీళ్ళలోపోశియెనిమిది ఝాములునాటబెట్టి చూర్ణముపడకుండ పైతేటనీ ళ్ళువంచివేశేది. ఈప్రకారంతీరుగాయెనిమిదిపళ్లునీళ్లుబోశి 8 ఝాములు వూరనిచ్చినీళ్లువంచివేశేది. యీప్రకారముపదిమారులుశుద్ధిజేశి,

ఈలాగునశుద్ధిచేశినతర్వాత.

యెనిమిదిశేర్ల వుల్లనీళ్ళలోఅర్ధశేరు నిమ్మపండ్లరసంపోశి 8 ఝా ములువూరనిచ్చివంచివేశేది.

అవుమజ్జిగశేర్లుయెనిమిది.

నిమ్మపండ్లరసం అర్ధశేరుయిందులో 8 ఝాములు వూరనిచ్చిను రునాడువంచివేశేది నీళ్లుబాగావడియగట్టినీళ్లుకలువనిఆవుపాలు 2 శేలు బంగాళాచక్కెర అరవీశె కలిపి 2-3- చానికెలలోపోశి బాగాయెండ బెట్టియెత్తుకునేది.

యీలాగున శుద్ధిచేశినతిప్పసత్తు.

| | |
|---|---|
| జాజికాయ | లవంగాలు |
| జాపత్రి | గసగసాలు |
| చల్వమిర్యాలు | తాళిశపత్రి |
| యేలకులు | మాచికాయ |

ఇవిదినుసు వకొక్కకపలం అన్ని, చూర్ణించి పైన అమృతవల్లి చూర్ణముతోకూడా కలువుకొని దీనితోగూడా 6 పలాలు చీనాచక్కె రకలువుకొనిమూడువేళ్ళుపట్టెచూర్ణము రేపుమాపు నెయ్యితోపుచ్చుకుంటె.



తీరేవ్యాధులు.

౨౧ మేహం మేహనీరున్ను, ప్రమేహములు, యెండిపోయినదేహం పుంజీకరించును, అస్తిజ్వరము, అస్తివెట్ట, మూలరోగములున్ను, పిత్తరోగ ములున్ను, కండ్లమంటలు, చేతులుకాళ్లు మంటలు మొదలైనరోగములన్ని హరించి శరీరముచల్లబడి రక్తవృద్ధిగలిగి దేహకాంతిగల్గును.

పాలరస సింధూరమున్ను, అభ్రకసింధూరమున్ను పైనచూర్ణము తోకల్పుకొనిపుచ్చుకునేది పైనచెప్పినవ్యాధులుహరించును.

### ఏలాదిచూర్ణము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| లవంగ | పాలు | ౧ | కూగ్గినీరు | పాలు | ౧౬ |
| మిర్యాలు | ,, | ౨ | సొంటి | ,, | ౩౨ |
| నాగకేసరాలు | ,, | ౪ | యేలకులు | ,, | ౬౪ |
| తాళిశపత్రి | ,, | ౮ | | | |

ఇందుకుసమంచీనాచక్కెర ఈచూర్ణముతోకూడా చక్కెరచేర్చు కొని వక కొత్తదుత్తలోభద్రపరచి మూడువేళ్లపట్టెచూర్ణము రెండుపూ టలున్ను మండలంపుచ్చుకుంటూవస్తె పిత్తములున్ను, వాతమున్ను, వాయువు లున్ను, గ్రంధులు, వ్రణములు, మేహకురుపులు, దురదలు, గజ్జిపుండ్లు, వి షరోగములన్ని సూర్యునిజూచినమంచువలెపారును. ఇత్యానపత్యం.

కుష్టురోగములు, పాండురోగములు, పైత్యపాండువు, పిత్తవాయు వులుహరించును.

### స్వర్ణగలగరలేహ్యము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| స్వర్ణగలగరరసం | పడి | ౨ | బొక్కెనాకురసం | పడి | ౧ |
| పల్లేరాకురసం | ,, | ౨ | నేలవుశిరికెరసం | ,, | ౧ |
| చిర్రికూరరసం | ,, | ౧ | చెప్పతట్టాకురసం | ,, | ౧ |

| | |
|---|---|
| నేరేడుపట్ట | టెంకాయపువ్వు |
| అత్తిపట్ట | మామిడిచక్క |

ఇవి దినుసు ౧కి వక్కొక పలంవంతున నలయకొట్టి రెండుపళ్ళనీళ్ళలో వేశి పొయ్యిమీదబెట్టి పావు శేరుగాకాచి పైనరసములతోకలియబోశిచీనాచక్కెర పదిపలాలుతో యీరసములుబోశిపాకంబెట్టి పక్వముగాదించుకుని పూటకు గచ్చకాయప్రమాణం ఉదయం సాయంత్రం ౧ మండలంసేవించేది. మేహములు, పాండువులు నివారణమౌను ఇత్సాపత్యం.

## బిల్వాది లేహ్యము.

| | |
|---|---|
| బిల్వంవేళ్లు ౧౦౦ పలాలు | చిత్తాముట్టివేరు |
| వెలగవేరు | పేరాముట్టివేరు |
| పాదిరివేరు | నేలదిరిశనపువేరు |
| సుగంధపాలవేరు | కలిశవేరు |
| నేలవెలగవేరు | నాగుదోసవేరు |
| చిల్లగింజలు | చిత్రమూలవేరు. |

ఇవి దినుస్సు వక్కటి ౩ పలాలు యివి గోటియందుదంచి ౧౬ పళ్ళజలములోవేశి ౮ భాగముగాకాచి అనగా, రెండుపళ్ళకషాయముగాజేసుకొని మాదీఫలరసం వకపడి, అల్లపురసం వకపడి, చీనాచక్కెర ౫ వీశెలువేశి ఆవుపాలు రెండుపళ్ళు పైనరసములు ఇవిఅన్నివకటిగాచేర్చి.

| | | |
|---|---|---|
| సొంటి | యేలకులు | సహస్రిభేది |
| పిప్పళ్లు | చంగల్వకోష్టం | చంపకపుష్పం |
| మిర్యాలు | అతిమధురం | తాళీశపత్రి |
| కరక్కాయ | శ్రీగంధపుచక్కపొడి | అక్కలకర్ర |
| నెల్లికాయలు | జిలకర | ధనియాలు |
| తాడికాయలు | నల్లజిలకర | గంటుభారంగి |
| లవంగాలు | వాయులవంగాలు. | |



ఇవిదినుస్సు 13వక్కొక పలంవంతున అన్నికొట్టి చూర్ణముజేశి వస్త్రకాశితంచేసి చక్కెర వకపాత్రలోవేసి పైన కషాయముబోసి మాదీఫలంరసం అల్లపురసంబోసి పాగుపదంగావండి యీచూర్ణబోసి లేహ్యపక్వముగా వండి దించుకుని పూటకు గచ్చకాయప్రమాణం రేపుమాపుమండలందినములు పుచ్చుకుంటె పిత్తపాండువులు, పిత్తమేహములు, అరోచక అన్నద్వేషములు, అస్తిగతమేహములు, కడుపులోమంటలు మొదలయినవిహరించి రక్తవృద్ధిగలుగును యిందులో మండూరసింధూరము, అయసింధూరము, కాంతము, యిందుసింధూరములతో పుచ్చుకునేది. రోగబలాబలముగు తెఱిగి పత్యము బెట్టవలెను.

## పాదరస శుద్ధి.

| | | |
|---|---|---|
| పాదరసము | పసుపు | నల్లేరు |
| కందగడ్డరసం | కరధూపం | చిర్రికూరాకురసం |
| దొగ్గలిఆకురసం | బర్రెపెరుగు | కలబందరసం |
| పూడుగఆకురసం | గలిజేరాకురసం | జిల్లేడురసం |
| చిత్రమూలరసం | కరక్కాయ | నెల్లికాయ |
| తాడికాయ | నిమ్మపులుసు | ఉమ్మెత్తఆకురసం |
| సున్నపునీరు. | | |

ఈరసములతోవక్కొకఝాము మర్దించితె దివ్యరసమౌను. మిక్కిలిమంచిశుద్ధి

## మరివక శుద్ధి.

| | | |
|---|---|---|
| పాదరసము | కూటివుప్పు | కరధూపము |
| పసుపు | ఇటికెరాయిపొడి | |

ఇవిచేర్చి రెండుఝాములు మర్దించి మంచిజలముతో కడిగి వేశేది. మంచిశుద్ధిలఘువుగా జేసుకునేది.

మరిన్ని పాదరసమును కల్వమందుంచి పెట్లుప్పు జయనీరుతోమర్దనజేశితెమహత్తైనశుద్ధి

## గంధక శుద్ధి.

పెద్దచట్టిలో వకపడిఆవుపాలుబోసిచట్టిగుడ్డముమూతగాగట్టియీగుడ్డమీద గంధకముపొడిజేసి వుంచి పైనచట్టిమూసి శీలమన్నుజేసిగుంటత్రొవ్వి

యీచట్టిని గుంటలోవుంచి పిడకలతో పుటంబెట్టేది. గంధకంకరిగిపాలలో మణిమణిగా దిగివుండును, దీనియెత్తియెండలోవుంచి అవుషధములకు ఉపయోగించుకునేది.

### మరిన్ని గంధక శుద్ధి.

గంధకము కావలసినంత తెచ్చి గరిటెలోకరిగించి నేతిలోబోశేది 2 మార్లుపోశేది, శుద్ధియౌను. ఔషధములలో ప్రయోగించేది.

### మరిన్ని నెల్లికాయ గంధకశుద్ధి.

వక పెద్దచట్టిలో ఆవుపాలుబోసి చట్టికి గుడ్డనమూతగట్టి గుడ్డమీద గంధకము పొడిజేసివుంచి పైన చట్టిమూసి శీలమట్టిజేసి యెండబెట్టి తగుమైన గుంటత్రొవ్వి అందులోవుంచి యేడుపిడకలతో పుటంబెట్టేది.

పాల్లలో మణిమణులుగా దిగివుండును
తిరుగా యెత్తుకుని ఆవుపెరుగుతో వకపుటం బెట్టేది.
చెరుకుపాలుతో వకపుటంబెట్టేది.
చిత్రికూరాకు రసముతో వకపుటం.
అంతర్ దామరాకు రసముతో వకపుటం
బూడిదె గుమ్మిడికాయలరసముతో వకపుటం.
చిన్నిఆకురసముతో వకపుటం.
కలిశకూర రసముతో వకపుటం.

ఈప్రకారం గంధకాని అష్టశుద్ధులుజేసి అవుషధములలో వుపయోగించుకునేది. యీఅష్టశుద్ధులుతీరినగంధకముపొడిజేశి పూటకుయెనిమిది గురిగింజలయెత్తు నేతిలోగాని చక్కెరలోగాని రెండుపూటలు 20 దినములుగాని మండలందినములుగాని పుచ్చుకుంటె మేహప్రణములు, మేహచల్దులు, కరిమేహములు, మేహపొడలు, దురదలు, సర్వాయిరోగములు, కుష్ఠప్రణములు మొదలైనవితీరును, యిచ్చాపత్యము.

### నాభిశుద్ధి.

కరకాయ నెల్లికాయ
తాడికాయ.



ఇవిమూడున్ను కషాయముబెట్టియీకషాయములో నాభిని 7 దినములు వూరనిచ్చి తర్వాత గోమూత్రంబున పది దినములువుంచి యెత్తుకుంటె మంచిశుద్ధి.

### నాభి శుద్ధి.

నాభిని మూడుదినములుమట్టుకుగోపంచితములోవూరనిచ్చి యెత్తుకొని యెండబెట్టి ఔషధములకు వాడుకునేది యీశుద్ధిని కావలసినప్పుడు జేసుకునేది.

మరిన్ని నాభిని తెచ్చి మేకమూత్రములో మూడుదినములుగాని లేశ వకదినముగానివూరవేశియెత్తుకునేది. మందులకువాడుకునేది.

### ఇంగ్లీక శుద్ధి.

ఇంగ్లీకము నిమ్మపండ్లరసముతో వకఝామముమర్దించి బిళ్లజేసియెండబెట్టిగుడ్డను మూటగట్టి మేకమూత్రము కుండలోబోశిడోలాయంత్రమునవకఝాముపండితర్వాత, ఔషధములకువుపయోగించుకొనవలయును.

### ఇంగ్లీక శుద్ధి.

ఇంగ్లీకము వకపలిమెడు చానికెలోవుంచిపొయ్యిమీదబెట్టి నిమ్మపండ్లరసముతో 1 ఝాము చురుకియిచ్చేది. ఆవలచనుబాలుతో వకఝాము చురుకుయిచ్చిమంచి తేనెతోవకఝాముచురుకిచ్చేది, శుద్ధియౌను.

ఇంగ్లీకము చానికెలోవుంచి పొయ్యిమీదవుంచి మునుగుచామెరపసురుతో 4 ఝాములుచురుకిచ్చితేమంచిశుద్ధియౌను.

మరిన్ని లింగదొండాకు రసముతో చురుకిచ్చితెశుద్ధియైకట్టును కుప్పింటిఆకురసముతోశుద్ధియౌను ఉప్పిపండ్లరసముతోశుద్ధియౌను.

మరిన్నివలాంచా యింగ్లీకము చానికెలోవుంచి పొయ్యిమీదబెట్టి యర్రఅవిశపట్టరసముతో 4 ఝాములు చురుకిచ్చితె దివ్యతరముగా శుద్ధియైకట్టును.

### మనశిలశుద్ధి.

మనశిలను కల్వములోవుంచి ములుకరసముతో వకఝాము మర్దించి అవిశపూలరసం వకకుండలోబోశిమనశిలబిళ్లను గుడ్డనగట్టివకఝామొమంటవేశేది, శుద్ధియౌను.

### తాళకశుద్ధి.

అయిదుపలాలుగాని రెండుపలాలుగానిపత్రతాళకాన్ని దెచ్చిముతక గుడ్డను మూటగట్టి వకచట్టిలో సున్నపురాళ్ళుబోశి తాళకంమూటనుబెట్టియీమూటమునిగెటట్టు పైనసున్నపురాళ్ళునుబోసి నీళ్ళుబోశేది మరునటిదినంయెత్తుకొనికడిగివేశేదిదీనిమష్టుబోవును. తిరుగాయీతాళకాన్ని గుడ్డను మూటగట్టిచట్టిలోసున్నపురాళ్ళుబోశితాళకం మూటబెట్టిసున్నపురాళ్లును మునుగబోశినీళ్లుబోశేది తర్వాతయెత్తుకొనిమష్టునుకడిగివేశేది. యీప్రకారం7మార్లుసున్నపురాళ్ళలోశుద్ధిజేసుకునేదివాడుకునేది తాళకం రేకులు రేకులుగావలిచిగుడ్డనుమూటగట్టిశుద్ధిజేసుకునేది.

### మరివక యోగం.

### తాళకశుద్ధి మనశిలశుద్ధి,

మరిన్ని మనశిలనుగాని తాళకాన్ని గాని గుడ్డనుమూటగట్టిసున్నపురాళ్లలోబెట్టతాటికల్లుపోశేది. తర్వాతకడిగివేశేది మష్టుబోవునుయీప్రకారం 5మార్లు సున్నపురాళ్లు తాటికల్లులోశుద్ధిచేసుకునేది, యిదిఅమోఖమైనశుద్ధి, యీప్రకారంశుద్ధిఅయినతాళకముభస్మముచేయుటకుగురుసున్నములుజేయుటకు సింధూరంమైనవర్గములకు అనుకూలమైనది.

### మరిన్ని తాళకశుద్ధి.

తాళకాన్ని సన్నటిరేకులుగావాలిచి రెండుమడతలుగలవస్త్రమున మూటగట్టిడోలాయంత్రమునవైచి గోమూత్రముతోగానికలితోనిగానిసూక్ష్మాగ్నిచాత మూడుదినములు వండినశుద్ధియగును.

### సవ్వీర సుద్ధి.

యెర్రగడ్డలరసం చాతనుసవ్వీరాన్ని వకఛాముచురుకిచ్చితర్వాత తేనెతో 4 ఘడియలు చురుకిచ్చేదిశుద్ధియౌను,

### గౌరిపాషాణ శుద్ధి.

రసదాళిఅరటిపండ్లుపదిపండ్లుతోపకలువలిచివేశిముద్దగాపిశికి యీముద్దలోఒకపలం గౌరిపాషాణమునువుంచి రెండుమడతలుమడిచిన గుడ్డను మూటగట్టి పడినీళ్లలోడోలాయంత్రానమండిఆవలఆకట్టునుతీసుకునేది.



### దొడ్డిపాషాణ శుద్ధి.

దొడ్డిపాషాణమును కల్వములోవుంచి పొడిజేసి నిమ్మపండ్ల రసముతోమర్దించిబిళ్ళజేసి యెండబెట్టి మడత గుడ్డనుగట్టి ఆవుపంచితమున డోలాయంత్రానమూడుదినములు సన్నటి శిఖనపిండి తెశుద్ధియౌను.

### ఉల్లిపాషాణ శుద్ధి.

తెల్లగడ్డలరసమును వకకుండలోబోసి ఉల్లిపాషాణమును గుడ్డనుగట్టిదోలాయంత్రమున వకఝాము వండను శుద్ధియౌను.

### మైల్‌తుత్తము శుద్ధి.

మైల్‌తుత్తమును గుడ్డనుమూటగట్టి వకడుత్తలో మేకపాలుబోసిడోలాయంత్రముగా రెండుఝాములు వండితేశుద్ధియగును.

### ఉమెత్త విత్తనాల శుద్ధి.

ఉమెత్తవిత్తనాలునిమ్మపులుసులో వకఝామునానబెట్టితే శుద్ధియగును.

### విషముష్టిగింజలశుద్ధి

విషముష్టివిత్తులనుగుర్రివేళ్ళరసములోవండితెశుద్ధియౌను,

### నేపాళ శుద్ధి.

నేపాళములుదెచ్చి పొట్టువలిచిపప్పులనువలిచిపప్పులోనికానుమములనుతీశివేశియెనుముపేడలో రెండుఘంటలుసేపువుడకబెట్టినీళ్లుబోశిశుద్ధముగాకడిగివేశి ఆరనిచ్చివకచట్టిలోనెయ్యిచరిమితఆనేతిలో అరఘడియసేపువేయించుకునియెత్తుకునేది, మంచిశుద్ధి

### హరిదళ శుద్ధి.

ఉలవలుగుమ్మడివేళ్లుయివిరెండున్నుకషాయముబెట్టి హరిదళాన్ని పచ్చితాటాకునచుట్టికట్టివకఝాముడోలాయంత్రానవండి తెశుద్ధి.

### కర్పూర శిలాసత్తుశుద్ధి

ఉలవలు-సూర్నముచేశి, గుమ్మడివేళ్లరసములోకలిపివకదుత్తలోబోసిశిలాసత్తునుమూటగట్టిడోలాయంత్రమున వకఝామువండను శుద్ధి,

మండూర శుద్ధి,

ఇనుపపాతచిట్టమును తాటిబొగ్గులునిప్పులు జేశికొలిమిలో 7 మార్లు కాచికాచియెఱ్ఱగాకాచికాచి ఆవుపంచితములో చల్లార్చితేశుద్ధి,

పాల్తుత్తము శుద్ధి.

కఫరిదెచ్చిపలుకులుగా జేశి వస్త్రమందు మూటగట్టిడోలాయంత్ర మందుంచికుండలోఆవుపంచితముబోశియేడుఝాములువండి తేశుద్ధియగును,

మరిన్ని గంధకశుద్ధి.

ఇనుపచిప్పలో గంధకమువుంచిఆముదముబోశికొధిసేపువుడికించితే శుధియాను,

అభ్రకశుద్ధి

కృష్ణాభ్రకము వకచట్టిలోవుంచికొలిమిలోబెట్టి యెఱ్ఱగాకాలేవర కువూదితిప్పతీగె, రసమునవేశి నాల్గుఝాములు వూదితెశుధి,

నల్లశీసశుధి

నల్లశీసముకొలిమిలోకరిగించియిప్పనూనెలో 11 మార్లుచల్లార్చితే శుధియవును,

లోహశుద్ధి,

ఉక్కుపొడినిగానిఇనుమురాపొడినిగాని నువ్వులనూనెలోబాగావుడి కించి శీకాయపూటలో పూరివేశి పూరినతర్వాతకడిగివేశి నూనెమెరుగు లేకుండాకడిగితుమ్మచెక్కరసములోవకఝాముపండిబాగుగాకడిగివేశియెం డబెట్టియెత్తుకుంటెమంచిశుద్ధి,

లోహములోవుండెచిలుము తెగిదివ్యమైనశుద్ధియాలోహముసిందూర ములకున్ను భస్మములకున్నుయితరమందులయందుచేర్చుకోవడమునకున్ను మిక్కిలివుపయోగకరమైనది,

కాంతశుద్ధి.

సూది అంటురాయినినిమ్మపులుసు, కాడియీరెండున్నుకలియబోశి సూదిఅంటురాయినికాచికాచిపైనరసముతోవేశేది యీప్రకారముయేడు మార్లుచేశేది, శుద్ధియవును,



తాంమ్రశుద్ధి.

పుల్లబచ్చలిఆకురసము పుల్లటిమజ్జిగె.
పులిచింతాకురసము

ఈమూడురసములు కలియబోశి తాంమ్రదుడ్లను కరిగియారసము లో 30మార్లుబోశినదివ్యమైనశుద్ధియగును.

తాంమ్రశుద్ధి.

పెట్లుప్పు నవాచారము,

ఉవిరెండున్ను సున్నముజేసుకొని యీసున్నమును జయనీరుచేసు కొనితాంమ్రదుడ్లనుకరిగించి21 మార్లుజయనీరులోబోశినట్లయితే తాంమ్రు కాసులుచిలుము తెగిశుద్ధముగానుండును

గుగ్గిలముశుద్ధి

గుగ్గిలమునుగుడ్డను మూటగట్టిత్రిఫలరసముతో వండి తేశుద్ధియగును.

వెలిగారశుద్ధి.

వెలిగారమునిప్పుపొంగించి తెశుద్ధియాను.మరిన్ని సూరకారజయనీరు లోముంచిముంచినిప్పునవాడ్చి తెశుద్ధియగును.

శిలాసత్తు శుద్ధి.

కర్పూరశిలాసత్తున్ను గుడ్డనుమూటగట్టి గోపంచితములో డోలా యంత్రానవండనుశుద్ధి మంచికలబందరసమువకదుత్తలోబోశిదోలాయంత్ర ములోవండనుశుద్ధియగును.

మరిన్ని శిలాసత్తు శుద్ధి.

కర్పూరశిలాసత్తు గుడ్డనుమూటగట్టివకకుండలోసున్నపునీళ్ళు,కలు బందరసము,తుత్తిఆకురసం నిమ్మపండ్లరసంయివినాలుగున్ను కలియబోశి డోలాయంత్రముననాలుగుఝాములువండనుశుద్ధియగును.

శిలాసత్తు శుద్ధి.

శిలాసత్తును తామరపువ్వులరసముతో మర్దించిబిళ్ల జేసి యెండలోవుంచియెత్తుకుంటె శుద్ధి. మరిన్ని పూనీరుసున్నమును జిల్లేడి పాలుతో మర్దించి శిలాసత్తుకుకవచమిచ్చి పదిపిడకలతో పుటంవేశితే శుద్ధిమై భస్మీకరించునువీన్ని వ్యాధులకువాడుకునేది.

ఇంగువశుద్ధి.

ఇంగువను తామరాకు రసమునవూరనిచ్చి యెండబెట్టితే శుద్ధియగును

పిప్పళ్లశుద్ధి.

గజపిప్పళ్లను గాని సన్నపిప్పళ్లనుగాని కలితో నానబెట్టి యెండలో యెండించియెత్తుకుంటె శుద్ధిమరిన్ని పాత్రయందునిచి పొగపొయ్యేలాగున వెచ్చ జేసియెత్తుకుంటె శుద్ధియౌను.

మరీచిఅనగా మిర్యాలశుద్ధి

పులిమజ్జిగలో మిర్యాలను వకదినంవూరవేశిమరునటిదినం యెండబెట్టి యెత్తుకుంటె శుద్ధియౌను.

సన్నటిపొగపొయ్యేటట్టు వెచ్చ జేసుకుంటె శుద్ధియౌను.

ప్రవాళ శుద్ధి,

పగడములు దెచ్చిపలుకులు గాగొట్టివకదుత్తలో వేశి దుత్తనిండుగా నిమ్మపులుబోశిమూడుదినములు పూరనితర్వాత బాగుగాకడిగి వేశి యెండబెట్టియెత్తుకునేది, శుద్ధియగును,

శెంకుపాషాణ శుద్ధి.

శెంకుపాషాణ ముళకగుడ్డను మూటగట్టి వేళ్ళావిలో బెట్టితర్వాత కడిగియెత్తుకునేది, శుద్ధియౌను

శెంకుపాషాణ శుధి.

వకదుత్తలో చవిటిప్పూటబోశిసగము దుత్తవరకునీళ్ళుబోశిబాగా కలిపి శెంకుపాషాణమును మూడుమడతలుగల గుడ్డనుగట్టిపైను త్తకుడోలా



యంత్రంగాకట్టిపొయ్యిమీద బెట్టి సన్నమంటజేశి రెండుఝాములువంటయెత్తుకునినీళ్ళలోకడిగి ఔషధములకువాడుకునేది.

మరిన్ని శెంకుపాషాణశుద్ధి

వకదుత్తలో ౧ పలాలు ఏర్యాలు పొడిజేశివేశివకపడి చిన్నపిల్లకాయలమూత్రముబోశిఆవల శెంకుపాషాణాని వకపలిమెదు ముతకగుడ్డను మూటగాగట్టిదీన్ని డోలాయంత్రముగాగట్టి పొయ్యిమీదబెట్టి రెండుఝాములుదీపాగ్నిగామంటవేశి కడిగియెత్తుకుంటెమంచిశుద్ధి, సకలమైనఅవుషధపనులకుచక్కగావుపయోగించుకునేది.

రాతినార శుద్ధి,

రాతినారను గుడ్డనుమూటగట్టిగాడిదెమూత్రములో మూడుదినములువూరనిచ్చికడిగివేశియెత్తుకునేది.

రాతినార శుద్ధి.

రాతినారను నిమ్మపండ్లరసం మంచికలబందరసం యీరసములువకదుత్తలోబోశిరాతినారను గుడ్డనుమూటగట్టియీరసములో వేశి మూడుదినములైనతర్వాతకడిగియెత్తుకునేది.

గరుడపచ్చ శుద్ధి.

గరుడపచ్చలుసన్నటిపలుకులుజేసి వకచట్టిలో కలుబందరసంబోశిగరుడపచ్చలపొడిబోశిపొయ్యిమీదబెట్టి 30 ఘడియలువుడకించియెత్తుకునేది.

వెలిగారశుధి.

వెలిగారమును వకగుడ్డనుమూటగట్టి డోలాయంత్రముగాగట్టివకపాత్రలో యెనుముపేడకలిపి పొయ్యిమీదబెట్టియెనుముపేడరసం యినికేవలమంటవేశితర్వాతను కడిగియెత్తుకునేది, శుధియౌను,

మరిన్ని గౌరిశుధి,

గౌరిపాషాణమునువస్త్రమున మూటగట్టివకపాత్రలో పందిపాలుబోశిపైనమూటను డోలాయంత్రముగాగట్టిపొయ్యిమీదబెట్టి రెండుఘడియలువుడకించి యెత్తుకునేది.

ఇదిదివ్యమైనశుధి, సకలౌషధములకున్ను వాడుకునేది.

పటికార శుధి.

పటికారమునుఆవుపాల్లలో వూరబెట్టితేమంచిశుధి,

ప్రవాళ శుధి.

పగడములుగుఱ్ఱపాలులో వూరవేశితేశుధి.

తాళక శుధి.

పత్రతాళకాన్ని, గుడ్డనుమూటగట్టివకటిన్నరిపడి సున్నపురాళ్ళను కుండలోవేశి బాలులమూత్రమువక శేరుకుప్పింటాకురసం నిమ్మపండ్లరసం యివికాలుకాలుపడిపైనకుండలోబోశి డోలాయంత్రంగాగట్టి రెండుఘడియలసేపువండితేశుధియగును.

నాగ శుధి.

నాగం 10 పలాలునరమూత్ర, సున్నము, కలబందగుంజు, నవాచ్చారంయివిఅన్నివకటిగాకలిపి నాగాన్నికరిగిఫదిమార్లు పైనరసములో బోశితేశుధియగును.

నాగంవకపలంమూతలోకరిగి ఊంకనెయ్యితోఫదిమార్లుబోశితేశుద్ధి

సహస్రభేదిశుధి,

సహశ్రభేదినినిమ్మపులుసులో వూరబెట్టితేశుధియౌను.

అన్నభేది శుధి.

అన్నభేదిని, నిమ్మపులుసును,పుల్లటిపెరుగు రెండున్నవకపాత్రలో బోశిఅన్నభేదినివుంచియెండలోబెట్టి యెత్తుకుంటెశుధి.

స్వర్ణ శుధి,

అపరంజిబంగారును పలచటిరేకుగా కొట్టించికావిరాయిని నిమ్మపులుసుతోమర్దించిపైనరేకునకుపూశి నిప్పులోవాడ్చేదియీప్రకారం7మార్లువాడ్చేది,శుధియౌను.

మరిన్నిహేమమాక్షికమునుపొడిజేశి నిమ్మపండ్లపులునులోకలిపిఅపరంజిరేకును నిప్పునకాచికాచి7మార్లుపైననిమ్మపులుసులోవేశేది,శుధియవును,



రజిత శుద్ధి.

వెండిని రేకుగా కొట్టించి రజితమాక్షికముగాని, కావిమాక్షికముగాని, నమ్మపండ్లరసముతోమదిఀంచిపైనరేకులకుపట్టించి నిప్పులోవాడ్చను శుద్ధియౌను.

మృదారుశింగి శుద్ధి.

మృదారుశింగిని మేకమూత్రములోవుంచి పొయ్యిమీదబెట్టి రెండుఘడియలు కాచితే శుద్ధియౌను.

మైసాక్షిశుద్ధి.

మైసాక్షిని యెనుము పెరుగులో వూరవేశితేశుద్ధియగును.

మైల్తుత్త శుద్ధి.

మైలతుత్తమును సారాయిలో వూరవేశితే శుద్ధియగును.

గంధక శుద్ధి.

నెల్లికాయ గంధకమును గరిటెలోవేశి ఆవునెయ్యిబోశినిప్పమీదబెట్టికరిగించి ఆవుపాల్లలో 7 మార్లుబోశితె మంచిశుద్ధి.

అంజనరాయి శుద్ధి.

అంజనరాయిని పులిచింతాకు రసములో వూరవేశితే శుద్ధియౌను.

లోహశుద్ధి.

లోహం మంచినువ్వులచూనెలో వకదినంవూరనిచ్చి తర్వాత,నిమ్మపండ్లరసములో 60 ఘడియలు వూరనిచ్చి కడిగియెత్తుకొని యెండబెట్టితె తెల్లవించును.

తాంమ్రశుద్ధి.

రాగిదుప్పుగాని రాగిపొడిగాని వకపాత్రలోవేశి నరమూత్రం నిమ్మపండ్లరసం, నవాచ్చారం, తాళకం యివిపాత్రలోవేశి పదిదినములు యెండలోబెట్టితేమంచిశుద్ధి.

### సమస్త విషపాషాణముల శుద్ధి.

చిర్రికూరరసం ప్రత్తిఆకురసం ప్రత్తివేళ్ళరసం
నీలివేళ్ళరసం నీలిఆకురసం మిర్యాలకషాయం
కరకతాడికాయలరసం.

ఈరసములువకటిగాకలిపి వకకుండలోబోశి విషపాషాణాదులను గుడ్డనుమూటగట్టి డోలాయంత్రగాకట్టి వండినట్లయితే బాగాశుద్ధియౌను.

### గ్రహణి కవాటం.

| | |
|---|---|
| ఇంగ్లీకం | వెలిగారం |
| నెల్లికాయగంధకం | నాభి |
| మిర్యాలు | ఉమెత్తవిత్తులు |

ఇవి సమంబంగి ఆకుకషాయముతోమర్దించి గురిగింజప్రమాణంమాత్రలుజేశి అతివస వేయించి పొడిజేశి యీపొడిలో వకమాత్ర కలుపుకొని రేపుమాపు రెండుపూటలున్ను పుచ్చుకునేది. గ్రహణిభేదులుమానును.

### మరిన్ని గ్రహణికవాటం.

| | |
|---|---|
| జాజికాయ | వోమం |
| సొంటి | బూరుగపిసును. |

ఇవి సమంబంగి ఆకురసముతో మర్దించి శనగగింజప్రమాణం మాత్రలుజేశిపెరుగులో వకమాత్రకలిపి పుచ్చుకునేది, మంచితీర్థముతో పుచ్చుకొనవచ్చును, గ్రహణి, శీతభేదులుమానును.

### ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| మెంతికూర | పచ్చపెసలపప్పు | అరటిపువ్వు |
| అరటిపండెలు | అత్తికాయ | కాచివరుగులు |
| రేగుపండ్లపచ్చడి | మెంతిపులుసు | కరివేపాకుపొడి |

ఇవి అనుకూలము. ఇచ్చాపత్యము.



### చండమార్తాండ గుళిగ.

| | | | | | |
|---|---|---|---|---|---|
| తాళిశపత్రి | వరహాలయెత్తు | ౧౦ | యేలకులు | వరహాలయెత్తు | ౫ |
| మిర్యాలు | ,, | ౧౦ | లవంగాలు | ,, | ౫ |
| శెవ్యం | ,, | ౧౦ | లవంగపత్రి | ,, | ౫ |
| సన్నపిప్పళ్లు | ,, | ౨౦ | నాగకేసరాలు | ,, | ౫ |
| పిప్పలిమూలం | ,, | ౨౦ | వెలగవేళ్ళు | ,, | ౫ |
| శొంఠి | ,, | ౩౦ | | | |

ఇవి అన్ని చూర్ణముచేశి యీచూర్ణము సరియెత్తు చీనాచక్కెరకల్పుకొని వకపాత్రలోపాలుబోశి పాత్రకు గుడ్డను మూతగాకట్టి యీగుడ్డమీదచూర్ణముబెట్టి పాతికెఘడియ పొయ్యిమంటనువుంచి యెత్తుకొని నెల్లికాయ:ప్రమాణం వుంటలుజేశి పుచ్చుకుంటె క్షయరోగములు, పైత్యవాయువులు మానును, రోగముగుతేరిగి పత్యము బెట్టవలెను.

### ఏలాది గుళిగ.

| | |
|---|---|
| ఏలకులు | మిర్యాలు |
| జాజికాయ | అతివస |
| లవంగచక్క | వెలగపిసును |
| జిలకర | చింతవిత్తులబొబ్బర |
| శొంఠి | మామిడిపప్పు |

ఇవిదినుస్సు 1-కి పరకప్పలం.

| | | | | |
|---|---|---|---|---|
| అఫీని | వరహాయెత్తు | ౧। | ధనియాలు | ౪ |

ఇవి అన్ని వకటిగాచేర్చి జడగెంజాఆకురసంపిడిచి మర్దించచిల్లవిత్తుప్రమాణం మాత్రలుజేశి జ్వరంమీద కలిగిన జ్వరభేదులకు తేనెతో పుచ్చుకునేది. నేతిలోగాని ధనియాలు కషాయములో యిస్తే రక్తభేదులు, గ్రహణిభేదులుకు యెనుము పాలుకాచి యిందులో యిచ్చేది శీతభేదులకు యెనుముపెరుగు వడియగట్టి ఘట్టిముద్దగాజేశి యీముద్దలో అఫ్ఫీనధంకలిపి యిచ్చేది.

## మహాకామేశ్వర చూర్ణము.

జాజికాయ
జాపత్రి
మొగ్గలుతీశినలవంగం
అతిమధురం
సన్నరాష్టం
యేలకుకాయలలోని విత్తనములు
సన్నటిలవంగచెక్క
తులసివిత్తులు
రావివిత్తులు
మర్రివిత్తులు
అత్తివిత్తనాలు
ప్రత్తివిత్తులపప్పు
నీరుగొబ్బివిత్తులు
చిల్లవిత్తులు
రుద్రజడవిత్తులు
సోంపు
ముల్లంగివిత్తులు
గసగసాలు
చల్వమిర్యాలు
పరంగిచెక్క
నేలగుమ్మడివేళ్లు

దినుస్సు 1-కి పలం 1 లెక్కను.

అన్ని యెండలోవుంచి చూర్ణించి వస్త్రకాళితం చేశి యీ చూర్ణమునకు.

| | | | |
|---|---|---|---|
| కుంకుమపువ్వు | పలం \| | నేలతాటిగడ్డలు | పలం \| |
| అఫీని | ,, \| | పచ్చకర్పూరం | ,, \| |

చూర్ణించి యిందులోకలిపి చీనాకలకండ పలం 5 మిశ్రమముజేశి పూటకుదుగ్గానియెత్తు అనగా రెండు దమ్మిడిలయెత్తు చూర్ణము పుచ్చుకుని తోడనే నవటాకుపాలు పుచ్చునేది, రేపుమాపు మండలం దినములు పుచ్చుకుంటె సచ్చువాయువులు, కాకరోగములు, మేహరోగములు, శల్లిరోగములు హరించి మిక్కిలిధాతువృద్ధిగలిగి నపుంసకత్వం మానును, వడతునకలు, మాంసం, పాలు మొదలయినవి పుచ్చుకునేది. పులుసువర్జం, నిమ్మపులుసు, నెల్లికాయపులుసు. యెండు చింతాకుపులుసు చేర్చుకునేది.

## పరంగ్యాది చూర్ణము.

పరంగిచెక్క పలం 10
నల్లపుప్పివేరు
తెల్లపుప్పివేరు
తాళిశపత్రి
ధనియాలు
యేలకులు



చిత్రమూలం
రేలచెక్క
నేలగొలిమిడి
అశ్వగంధి
పులిమిరిచెక్క
సొంఠి
సన్నపిప్పళ్ళు
లవంగాలు
అతిమధురం
జీలకర
చల్వమిర్యాలు
తక్కోలం
జటామాంసి
మిర్యాలు.

ఇవి దినుస్సు 1-కి ౪ పలం చొప్పున అన్నిదినుస్సులు యెండలోబెట్టి కొట్టి చూర్ణముజేసి పరంగిచెక్క కషాయములతో శుద్ధిజేసుకొని యెండబెట్టి చూర్ణముజేసి వస్త్రకాళితంజేసి పైనచూర్ణముతో కల్పుకొని యిందుకు సమం చీనాచక్కెరకల్పుకొని పూటవకటింటికి వకతులం చూర్ణముపుచ్చుకునేది. పగలు, సాయంత్రం రెండుపూటలున్ను 40 దినములు పుచ్చుకుంటె మేహవ్యాధులు, మేహవ్రణములు, చెయ్యికాళ్లుపట్టు, మేహనొప్పులు, వృష్ణవాయువులు తీరును,

ఇందుకు పత్యము,

| | | |
|---|---|---|
| కందిపప్పు | వంకాయ | మునగకాయ |
| కొయ్యతోటకూర | మేకమాంసం | పచ్చపెసలపప్పు. |

ఇవి అనుకూలం వేసేళ్ళదాహం, పులుసువర్జం.

## వజ్రవల్లి చూర్ణము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| నల్లేరు-యెండబెట్టిచూర్ణము | పలా | ౫ | నేలములకాయలు | పలం | ౧ |
| శొంఠి | ,, | ౧ | పుష్టివేళ్లు | ,, | ౧ |
| సన్నపిప్పళ్లు | ,, | ౧ | నాకుడువేళ్ళు | ,, | ౧ |
| మిర్యాలు | ,, | ౧ | దుష్టపువేళ్ళు | ,, | ౧ |
| కరకాయలు | ,, | ౧ | అష్టసరపువేళ్లు | ,, | ౧ |
| నెల్లికాయలు | ,, | ౧ | ధనియాలు | ,, | ౧ |
| తాడికాయలు | ,, | ౧ | జీలకర | ,, | ౧ |

అల్లపురసముతో నూరి పుటంబెట్టిన,

| | | | |
|---|---|---|---|
| వుప్పుభస్మం | పలం ౧ | ఇందుప్పు | పలం ౧ |

ఈ దినుస్సులన్ని వకటిగా కొట్టి చూర్ణముచేశి వస్త్రకాళితంజేశి యీచూర్ణముతో కూడా పైన వుప్పుభస్మం, యిందుప్పు, చూర్ణించి కల్పుకొని పూటకు అరతులం చూర్ణము పుచ్చుకునేది.

ఇందున తీరేవ్యాధులు.

దగ్గులు, కఫంకట్టినదగ్గులు, వాతక్షయలు, పిత్తక్షయలు, కడుపువొప్పులు శూలవుబ్బసరోగములు, అజీర్ణములు, మాంధ్యములు, గుల్మరోగములు మొదలైనవితీరును.

ఇచ్ఛాపత్యము. రోగముకుదిరిగి పత్యము పెట్టవలెను.

వుప్పు భస్మం.

కూటివుప్పు పలం ౫ అయిదు పలాలు కల్వములోవుంచి కుప్పింటాకురసముతో నూరి వకఝాము నూరి బిళ్ళజేశి యెండబెట్టి ఫదిపిడకలతో పుటంబెట్టేది కుప్పింటాకు రసముతో రెండుపుటాలుతర్వాత అల్లపురసముతో వకపుటంబెట్టేది. భస్మమౌను ఈభస్మమును ఔషధములలో చేర్చుకునేది.

తెల్లతెగడ చూర్ణము.

| | |
|---|---|
| తెల్లతెగడవేళ్ళు ౬0 పలాలు | కురాసానివోమం |
| నేలవుశిరికెవేళ్లు | చంగల్వకోష్టం |
| గుంటగలగరవేళ్లు | జాజికాయ |
| ఆద్గొండవేళ్ళు | జాపత్రి |
| దిరిశపువేళ్లు | లవంగపట్ట |
| అతిమధురం | దేవదారిచక్క |
| జిలకర | లవంగం |
| నల్లజిలకర | తాళిశపత్రి |
| వోమం. | |

ఇవిదినుస్సు 1-కి ౪ పలంచొప్పున తీసుకవచ్చి యెండబెట్టి తెగడవేళ్లుఆవుపాలుతో శుద్ధిజేసుకుని యెండబెట్టియెండినతర్వాత పైనదినుస్సులతోకూడా



కల్పుకొని రోటియందువుంచికొట్టిచూర్ణముజేశి వస్త్రకాళితంజేసుకొనిదీనికిసరియెత్తుచీనాచక్కెరమిళితపరచిపూటకు అరతులంచూర్ణముపుచ్చుకునేది. భేదులౌను, గర్భరోగములున్నా, వాతరోగములున్నా, మూలవాయువులున్నా, పేగులుఅరవడమున్నానివహరించును, గర్భములోనినులిపురుగులనుహరించును, కడుపుకుట్టు, రొమ్మునొప్పి, పైత్యవాయువులు, ఉదరరోగములు, శూలనొప్పులు మొదలైనవితీరును.

ఇందుకుపత్యములేదు వాతవస్తువులు, చేపలుకూడదు.

ఖండాద్రి లేహ్యము.

| | | | |
|---|---|---|---|
| అల్లపురసం | శేర్లు ౨ | నిమ్మపండ్లరసం | శేర్లు ౧౪ |
| వాకుడురసం | ,, ౧౪ | ఆవుపాలు | ,, ౧౪ |
| పల్లేరుసమూలరసం | ,, ౧౪ | తాటిబెల్లం | ,, ౨౦ |
| ముల్లంగిరసం | ,, ౧౪ | | |

ఇవి అన్నివకకుండలో వేశికలియబెట్టిపొయ్యిమీదబెట్టిమండేది. వండేటప్పుడు.

| | | |
|---|---|---|
| శొంఠి | యేలకులు | అతిమధురం |
| పిప్పళ్లు | లవంగాలు | గసగసాలు |
| మిర్యాలు | వాయులవంగాలు | చల్వమిర్యాలు |
| జిలకర | తాళిసపత్రి | లవంగచెక్క |

ఇవి దినుస్సు 1కి- వకొక్కపలంచొప్పునకొట్టిచూర్ణమువస్త్రకాళితంచేశి పైనపాకములో యీచూర్ణముబోశి ౫ పలాలు నెయ్యిబోసి చక్కగా పక్వముగావండి పూటకుగచ్చకాయప్రమాణం రేపుమాపుమండలందినములు పుచ్చుకుంటె.

ఇందున తీరేవ్యాధులు.

పిత్తమైకములు, పడిసములు, పిత్తశూలలు, కడుపులోమంటలుగొంతుకవుండేమంట, కాళ్ళుచేతులుమంటలు, అన్నద్వేషములు, అరోచకములు, చెవిపోటుపిత్తగుల్మములు మొదలైనరోగములుతీరును, యీలేహ్యములోఅయసిం

ధూరం, కాంతసింధూరం, మిశ్రమముచేసి పుచ్చుకుంటె పిత్తపాండువులు, మేహపైత్యవాతరోగములుతీరును.

ఈ ఔషధంపుచ్చుకునేటప్పుడు క్షమాతైలంస్నానంచేసేది. ఇచ్ఛాపత్యము.

చింతామణిలేహ్యము.

| | |
|---|---|
| గుంటగలగరాకురసం | చెప్పుతట్టాకురసం |
| స్వర్ణగలగరరసం | బిల్వంవేళ్ళరసం |
| పల్లేరాకురసం | నీరుగొబ్బిఆకురసం |
| నేలవుసిరికెరసం. | |

ఈ రసములు దినుస్సు 1-కి ౧౪ శేరుచొప్పునన్ని వకబానలోవేసి,

| | |
|---|---|
| నేరేడుపట్ట | వెంకాయపువ్వు |
| అత్తిచక్క. | |

ఇవిదినుస్సు వకటింటికి రెండున్నరపలంనలియగొట్టి రెండు శేర్లనీళ్ళుబోసి పాతికశేరుగా కాచి పైరసములోబోసి.

| | | |
|---|---|---|
| మిర్యాలు | చిట్టామల్లి | మిరపగుంత్రవేళ్ళు |
| నీలివేళ్ళు | పేరామల్లి | వెలగవేళ్ళు |

ఇవి దినుస్సు 1-కి 3పలాలునలియగొట్టి 8 శేర్లనీళ్ళుబోసి 8పలాలు తాటిబెల్లం అందులోకలిపి ఆవుపాలు 4 శేర్లుబోసి పొయ్యిమీదపెట్టి గురకాచి

| | | |
|---|---|---|
| జీలకర్ర | జాజికాయ | నాగకేసరములు |
| యేలకులు | జాపత్రి | కరకంటు |
| లవంగాలు | వోమం | చంగల్వకోష్టం |
| త్రిఫలములు | కురాసానివోమం | అక్కలకర్ర |
| అతిమధురం | తాళిశపత్రి | శొంఠి |
| మిర్యాలు. | | |



ఇవి దినుస్సు 1-కి వకొక్కకపలం. అన్ని చూర్ణించివస్త్రకాళితంజేసి సాగుపదంలోబోసి కలియబెట్టేటప్పుడు కాలుపడి ఆవునెయ్యిబోసి తేనెవకశేరుబోసి.

ఇందులో లోహసింధూరం పలం ౨ మండూరసింధూరముపలం ౧

అందులోవేసి బాగా కలియబెట్టి మైనపక్వంగా లేహ్యముగాచేసి గచ్చకాయప్రమాణం లేహ్యము రెండుపూటలున్ను కాలుమండలం, అర్థమండలం, వకమండలం రోగబలాబలముచూచి పుచ్చుకుంటె.

శరీరం తెల్లబారియుండే పాండువులు, పటాపంచలయి శరీర రక్తవృద్ధికలిగి యాగ్రగించును. మైకం, మబ్బునంబారోగములు, అరోచకములు, వాంతులు, అన్నద్వేషములు, మహాపాండువులు, శోఫల, అగ్నిమాంద్యములు. పాండుజనితమైనశిలో, మైకము, నీరుచురుకు, గ్రహణి, అతిసారము మొదలయినవి హరించి దేహారోగ్యము గలిగి దేహకాంతి గలుగును. రోగపదార్థములు తప్పయిచ్ఛాపత్యము.

బిల్వాది లేహ్యము.

| | |
|---|---|
| బిల్వంవేళ్లు | వాకుడువేళ్ళు |
| పెన్నేరుగడ్డ | వెలగవేళ్ళు |
| తెల్లపుప్పివేళ్లు | చిత్రమూలం |
| చిట్టాముట్టివేళ్లు | పచ్చపూలపూచేబొడ్డివేళ్లు |
| పేరాముట్టివేళ్లు | సుగంధపాలవేళ్ళు |
| గొలిమిడివేళ్లు | తిప్పతీగ. |
| తెల్లగలిజేరువేళ్లు | |

ఇవిదినుస్సు 1-కి ౫ పలాలు.

ఈ వేళ్ళ దినుస్సులన్ని చిన్న చిన్న తునకలుగాచేసి వకపెద్దబానలోవేసి 23 శేర్లు నీళ్ళుబోసి అష్టభాగముగా కాచుకొని వడియగట్టుకొని యీవడియగట్టిన కషాయములో తాటిబెల్లం 32 పలాలు మూడు శేర్ల ఆవుపాలు పయినకుండలోబోసి కలిపి పొయిమీదబెట్టి పాకంచేసేది.

ఈపాకములో.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గంటుభారంగి | పలం | ౧ | జాపత్రి | పలం | ౧ |
| శొంఠి | ,, | ౧ | యేలకులు | ,, | ౧ |
| సన్నపిప్పళ్ళు | ,, | ౧ | జిలకర | ,, | ౧ |
| మిర్యాలు | ,, | ౧ | నల్లజిలకర | ,, | ౧ |
| కరకాయ | ,, | ౧ | అతిమధురం | ,, | ౧ |
| నెల్లికాయలు | ,, | ౧ | గజపిప్పళ్లు | ,, | ౧ |
| తాడికాయలు | ,, | ౧ | చంగల్వకోష్టం | ,, | ౧ |
| లవంగాలు | ,, | ౧ | తాళిసపత్రి | ,, | ౧ |
| వామం | ,, | ౧ | ధనియాలు | ,, | ౧ |
| కురాసానివామం | ,, | ౧ | లవంగచక్క | ,, | ౧ |
| సన్నరాష్టం | ,, | ౧ | లవంగపట్ట | ,, | ౧ |
| దుంపరాష్టం | ,, | ౧ | అక్కలకర్ర | ,, | ౧ |
| జాజికాయ | ,, | ౧ | చల్వమిర్యాలు. | ,, | ౧ |

ఈ దినుసులన్ని వేయించుకొని చూర్ణముచేసి వస్త్రకాళితంచేసినయిన పాకములోబోసి కలియబెట్టుతూ తేనె, 30 పలాలు నెయ్యి, 1 వీశె పాకములో బోసి ద్రవంగా పాకమువండి పూటవకటింటికి అర తులం లేహ్యము పుచ్చునేది. యిరుపూటలున్ను వకమండలం అర్ధమండలం పుచ్చుకుంటువస్తె పయిత్యరాతములున్ను, పాండువులును, 8 క్షయ రోగములున్ను, అష్టగుల్మములున్ను, గ్రిహణిభేదులు ఆరున్ను, టినోచేదు వెక్కిళ్లు, వాంతులు, నోటనీరూరడం. అగ్నిమాంద్యములు. శూలరోగములు కాళ్ళుచేతులుమంటలున్ను. 40 పిత్తరోగములున్ను, పటాపంచలయి పోవును పుల్సు, పొగ, స్త్రీని, వర్జించవలెను.

ఈ బిల్వాది లేహ్యముతో కూడా త్రిలోహసింధూరము, లోహ మండూరములు మొదలయిన ఘన అవుషధములున్ను పుచ్చుకునేది. ఇచ్చా పత్యము.

దేహారోగ్యము గలిగి రక్తవృద్ధి గలుగును, బలము గలుగును.

ఆమలక లేహ్యము.

నెల్లికాయవరుగులు ఆవుపాల్లలో వుడికించి యెండబెట్టి పదిపలాలు తూచుకొని.



| | | | | | |
|---|---|---|---|---|---|
| ధనియాలు | తులం | ౧ | సాంబ్రాణి | తులం | ౧ |
| రూమమస్తకి | ,, | ౧ | ముత్యపుచిప్ప | ,, | ౧ |
| తామరవిత్తులపప్పు | ,, | ౧ | నేలవెలగవేరు | ,, | ౧ |
| యేలకులు | ,, | ౧ | నేలవుసిరికెవేళ్లు | ,, | ౧ |

ఇవి అన్ని చూర్ణించి వస్త్రకాళితం చేసి చీనాచక్కెర 15 పలాలు పన్నీరు వకపడి చట్టిలోవేశి చక్కెరబోసి పాకముగా కాచి పాకమువచ్చినసమయమందు చూర్ణము అందులోబోసి కలిపి బాగా కలియబెట్టినెయ్యి 5 పలంబోసి లేహ్య పక్వముగావండి పూటకు కుంకుడికాయ ప్రమాణం పుచ్చునేది. రేపుమాపు ౪౧ దినములు పుచ్చుకునేది. బలమయిన వ్యాధికి యెక్కువ దినములు పుచ్చుకునేది.

ఇందుకు తీరేవ్యాధులు.

జ్ఞానపైత్యము, గుబులుపైత్యము, అగ్నిమాంధ్యము, పిత్తవాయువులువాంతులు, పైత్యభ్రమలు మొదలయినవి నివారణమై హృదయమునకుబలనుయిచ్చును. దీపనము కలుగును.

ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | పచ్చపెసలపప్పు | వుస్తికాయవరుగలు |
| కాచిపరుగులు | అత్తిపిందెలు | అల్లంపచ్చడి |
| పుల్లటిమజ్జిగె | | |

అవి అనుకూలం యుండుకు బిల్వాదితైలం మునుగుతూ రావలెను.

మరీచి లేహ్యము.

మిర్యాలు 30 పలాలు మూడున్నరశేరు నీళ్ళలోబోశి అష్టభాగముగా కాచి యీ కషాయములో చీనాచక్కెర 4 పలాలు వేసి.

| | | |
|---|---|---|
| అక్కలకర్ర | అతిమధురం | గంటుభారంగి |
| జీలకర | వాయిలవంగాలు | లవంగపట్ట |
| లవంగం | మోడి | కోడిశపాలు |
| యేలకులు | సన్నపిప్పళ్ళు | చంపకపుష్పం |
| చంగల్వకోష్టం | శొంఠి | |

ఇవి దినుస్సు వకటింటికి కాలుపలం చొప్పన చూర్ణించి వస్త్ర కాళితంచేశిపయిన కషాయములోబోసి పొయ్యిమీదబెట్టి పాగుపదములో నెయ్యి పావుశేరు తేనె వకటిన్నర ఆళాకు పాకలోముబోసీ బాగా లేహ పక్వముగా జేసి రేపుమాపు రెండువేళలో పుచ్చుకునేది.

ఇందుకు తీరేవ్యాధులు.

శీతళవాయులు, ఉదర వాయువులు, మూలవాయువులు, శ్లేష్మములు, కఫరోగములు, నీరురోగములు, కొన్నివిషరోగములు, శీతపయిత్యములు, మారుజ్వరములు, వాతం, వాయువులు యివితీరును. వ్యాధి బలము చూచుకొని పత్యములుంచవలెను.

పిప్పల్యాది లేహ్యము.

పిప్పళ్ళు **30** పలాలు నాలుగుపళ్ళజలములోవేసి అష్టభాగముగా కాచియీ కషాయములో వకశేరు కలకండ పొడిజేసివేసి.

| | | |
|---|---|---|
| శొంఠి | కరకకాయ | అక్కలకర్ర |
| దుంపరాష్టం | వోమం | జీలకర |
| ధనియాలు | కోష్టం | చంపకపుష్పం |

ఇవిదినుస్సు ౧-కి వకపలం యివిఅన్ని రోటిలోవెసి చూర్ణముచేసివస్త్ర కాళితంచేశిపైసకషాయము కలకండ పాగుపదం వచ్చేటప్పుడు యీచూర్ణము అందులోవేశి కలియబెట్టి యిందులోనెయ్యి **4** పలాలు తేనె **8** పలం



బోశిపక్వముగాచేశిడబ్బియందుంచుకొని పూటకునెల్లికాయప్రమాణంమండలంపుచ్చుకుంటె శ్లేష్మరోగములు, వాతం, వాయువులు, దగ్గులు, గుల్మములు ఉబ్బసములు, మాంద్యములు. శ్వాసకాసలు, కాసజ్వరములు హరించును.

ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| కందులు | లేతవంగపిందెలు | మునగపిందెలు |
| కొయ్యతోటకూర | పుస్తివరుగులు | కందగడ్డ |
| వాకుడుకాయలు | చారు | తియ్యచారు |

ఇవిఅనుకూలం పులుసు, పోగాకులాగిరివస్తువులుకూడదు, పులుసుకొద్దిగా వేసుకోవచ్చును.

తాడికాయ లేహ్యము.

తాడికాయలు 3౦ పలాలువక్కపలుకులుగాకొట్టి నాలుగుశేర్లునీళ్ళలోవూరనిచ్చి యెనిమిదవభాగముగా కాచి యీకషాయము వడియగట్టి యిందులో.

| | | |
|---|---|---|
| జాజికాయ | అతివస | లవంగం |
| అభిని | తాళిశపత్రి | జాపత్రి. |
| గెంజాలు | జీలకర | |
| అతిమధురం | కరకపువ్వు | |

ఇవి దినుస్సు వకటింటికికాలుపలంచొప్పన యివిఅన్నిచూర్ణించిపైనకషాయములో అయిదు పలాలు చీనాచక్కెరవేశి పొయ్యిమీదవుంచిపాకంవచ్చేవరకు కలియబెట్టుతూ పాకంవచ్చిన తర్వాత పైనచూర్ణమును వేశిబాగాలేహ్యపక్వముగాకెలికి పూటకు గచ్చకాయ ప్రమాణంఉదయం సాయంత్రంమండలంపుచ్చుకునేది, యిందునకడుపుబ్బసములు, వాయువులు, రక్తభేది, అతిసారంగ్రహణి, శీతభేది మొదలైనవితీరును.

శొంఠిలేహ్యము.

శొంఠి 3౦ పలాలు 5 శేర్లు జలములోశొంఠిని పలుకులుగాజేశివేశివూరనిచ్చి తర్వాత పొయ్యిమీదబెట్టి నుంటవేశిఅష్టభాగముగా కాచుకొనియీకషాయములో తాటిబెల్లము షదివిశేర్లువేశికరగనిచ్చిపొయ్యిమీదబెట్టి

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఓమం పొట్టుతోకూడా | పలం | ౧\| | జాజికాయ | వరహాయెత్తు | ౧\| |
| యేలకులు | వరహాయెత్తు | ౧\| | కరకంటు | ,, | ౧\| |
| అతిమధురం | ,, | ౧\| | నీరుగొబ్బివిత్తనాలు | ,, | ౧\| |
| కరివేపాకు | ,, | ౫ | | | |

ఇదిదినుస్సులుఅన్నిపొడుమువేశి యిందులో ౩౦ పలాలునెయ్యిబోశికలియబెట్టిచిన్నపొన్నకాయప్రమాణంఉదయంసాయంత్రం4౦ దినములుపుచ్చుకుంటె గ్రహణిభేదులు, మూలం, అతిసారము, వాయువు, ఆసనంపోటు. రక్తంపడడం, వాపు, పార్శ్వవాయువు.మందం, పులితేపులు మొదలైనవివిమానును, జీర్ణశక్తికలుగును ఆరోగ్యమౌను.

## పత్యం.

| | | |
|---|---|---|
| అరటిపిందెలు | అరటిపువ్వు | మామిడిముట్టెలపులుసు |
| అత్తిపిందెలు | మెంతికూర | పచ్చపెసలపప్పు |
| కాచికూర | అల్లంపచ్చడి | కిచ్చిలికాయవూరకాయ |
| మజ్జిగపులుసు | కందగడ్డ | మెంతులపులుసు |
| బీరకాయ | సొరకాయ | యర్రగడ్డలపులుసు |
| ధనియాలపొడి | కందిపప్పు | బూడిదగుమ్మిడికాయ |

ఈపదార్థములునెయ్యిచేర్చుకునేది, ఈలేహ్యములోనాగభస్మంమిళితంజేశి పుచ్చుకుంటె మూలరోగములు,మూలాతిసారములు, రక్తాతిసారములు, మాంసగ్రహణిఅతిసారములుమొదలైనవితీరును.

## ద్రాక్షాది లేహ్యము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ద్రాక్షపండు | పలం | ౮౦ | జాపత్రి | పలం | ౧ |
| తుంగముస్తెలు | ,, | ౧ | ధనియాలు | ,, | ౧ |
| అతిమధురం | ,, | ౧ | మిర్యాలు | ,, | ౧ |
| యేలకులు | ,, | ౧ | శొంఠి | ,, | ౧ |
| లవంగం | ,, | ౧ | సన్నపిప్పళ్లు | ,, | ౧ |



| | | | |
|---|---|---|---|
| గసగసాలు | ౧ | చలువమిర్యాలు | ౧ |
| జాజికాయ | ౧ | చీనాచక్కెర | ౧ |
| తాళిశపత్రి | ౧ | | |

వకపాత్రలోచీనాచక్కెరబోశివకటిన్నరశేరు జలముపోశిపొయ్యిమీదబెట్టిపాకంవచ్చేవరకుకలియబెట్టి విత్తనములేనిద్రాక్షపండునుముద్దగానూరిపాకములోవేశిబాగాకలియబెట్టిపైనదినుస్సులనుచూర్ణించి యిందులోవేశినెయ్యి 5 పలాలుతేనె 5 పలాలుపోశి లేహ్యపక్వముగాచేసుకొనిపూటకుపొన్నకాయప్రమాణంరెండుపూటలు40దినములుపుచ్చుకుంటె పిత్తవాయువులు,పిత్తములు,పిత్తవూష్ణములు,వూష్ణరోగములు,పిత్తమంటలు మొదలైనవిహరించిదేహమునకుబలముకలుగునుకాంతికలుగును. ఇత్సాపత్యం.

## ఖర్జూరాది లేహ్యము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఖర్జూరపుకాయలు | పలం | ౧౦ | చిత్రమూలంవేరుపట్ట | పలం | ౪ |
| శొంఠి | | ౪ | సన్నటిలవంగచక్క | | ౪ |
| పిప్పళ్లు | | ౪ | దేవదారిచక్క | | ౪ |
| మిర్యాలు | | ౪. | శ్రీగంధపుచక్క | | ౪ |
| కోష్టం | | ౪ | జటామాంసి | | ౪ |
| నల్లవుప్పివేరు | | ౪ | ద్రాక్షు | | ౪ |

ఇవిఅన్నికొట్టిచూర్ణముజేశివకపాత్రలో1 5 పలాలుచీనాచక్కెరవేశి ఆవుపాలువకశేరుబోశి పాకంపదములో యీచూర్ణముబోశి లేహ్యపక్వముగావండి పూటకువకతులం లేహ్యము రెండుపూటలుమండలంపుచ్చుకునేది.

## ఇందున తీరేవ్యాధులు.

మేహకాకలు,వూష్ణభేదులు,నీరుచురుకు,పిత్తవూష్ణములు మొదలైనవితీరును. దేహముపుష్టియిచ్చును. ఇందుకు యిచ్చాపత్యము.

## చందనాది లేహ్యము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| శ్రీగంధపుచక్క | పలం | ౧౫ | వెలగవేళ్లు | పలం | ౫ |
| సుగంధపాలవేళ్లు | | ౫ | తిప్పతీగ | | ౫ |
| సీమవట్టివేళ్లు | | ౫ | | | |

ఇవి అన్ని చిన్నతునకలుగాకొట్టి వకబాండువలో వేశి కుంచెడు నీళ్లుబోశి పదహారవభాగంగా కషాయముకాచి వడియగట్టుకొని యిందులో గుంటగరాకురసం, పొన్నగంటిఆకురసం, నూగుదోసాకురసం, కామంచి ఆకురసం,బిల్వంఆకురసం, మంచికలబందరసం, యీరసములుపైనకషాయములో బోశిరసమువకటింటికిపావుశేరుచొప్పున పైనకషాయముతో కలిపిపొయ్యమీదవుంచి చీనాచక్కెర నలుబైపలాలు కషాయములో వేశి పాకుపదంగా వచ్చేవరకు కలియబెట్టుతూ,

| | | |
|---|---|---|
| అతిమధురం | త్రికటుకం | లవంగచక్క |
| లవంగం | త్రిఫలాలు | చంగల్వకోష్టం |
| జాజికాయ | లవంగపట్ట | కుంకుమపువ్వు |
| జాపత్రి | వోమం | పెన్నేరుగడ్డ |
| చల్వమిర్యాలు | కురాసానివోమం | నేలతాటిగడ్డలు |
| పరంగిచక్క. | ఇది దినుస్సు 1 కి 1పలం | |

అన్నిచూర్ణముచేశివస్త్రకాళితంచేశి పైనపాకములో వేశికలియబెట్టుతూనెయ్యి వకశేరు, తేనె అర్థశేరుబోశి లేహ్యపక్వముగావండి దించుకొనిగణపతిపూజ దేవిపూజచేశి పూటకు రూపాయియెత్తు లేహ్యముతెందుపూటలు మండలందినములు. పుచ్చుకుంటె.

తీరె, వ్యాధులు.

మేహవెట్టలు, మేహపురుగులు, మేహచల్దిరోగములు, కాళ్లుచేతులు మంటలు, విదాహములు,నోరుయెండుట, పిత్తపూర్ణములు, నీరుచురుకు ఆసన మంటలు మొదలైనరోగములు తీరును. రోగములుయెరిగి పత్యముచెప్పవలెను.

ధాతువృద్ధి లేహ్యము.

| | | |
|---|---|---|
| భూచక్కరగడ్డ | సొంఠి | అతిమధురం |
| తామరగడ్డ | పిప్పళ్లు | చిల్లవిత్తునాలు |



| | | |
|---|---|---|
| పెన్నేరుగడ్డ | నాగకేసరాలు | నేలతాటిగడ్డలు |
| తుంగగడ్డ | గంబుభారంగి | మంజిష్టి |
| తక్కోలం | లవంగపట్ట | వట్టివేరు |
| లవంగపత్రి | జాజికాయ | దేవదారు |
| జిలకర్ర | జాపత్రి | సోంపు |
| యేలకులు | అతివస | చెవ్యం |
| మిర్యాలు | సాలామిసిరి | కూరత్తుకరక్కాయ. |

ఇవిదినుస్సు ౧-కి ౧ పలంవంతున.

| | | | |
|---|---|---|---|
| రామస్తకి | పలం ౪ | తామరగడ్డ | పలం అర |
| కాశినివిత్తులు | అర | మరాటిమొగ్గలు | అర |
| కోడిశపాలవిత్తులు | అర | దురదగండివిత్తులు | అర |
| చల్వమిర్యాలు | అర | ముల్లంగివిత్తులు | అర |
| కలువగడ్డ | అర | వుల్లిగడ్డవిత్తనాలు | అర |
| గొలిమిడివిత్తులు | పలం ౧అర | కుంకుమపువ్వు వరహాయెత్తు | ౨ |
| తామరవిత్తులపప్పు | ౧అర | పచ్చకర్పూరం | ౨ |
| మదనకామేశ్వరపూలు | ౧అర | గోరోజనం | ౨ |
| అభిని | ౧అర | | |

| | | |
|---|---|---|
| కుంకుమపువ్వు | గోరోజనం | పచ్చకర్పూరం |
| అభిని | మదనకామేశ్వరపూలు. | |

ఇవి వేరేవుంచికడమదినుస్సులన్ని చూర్ణముగాకొట్టి వస్త్రకాళితంచేశి,

| | | | |
|---|---|---|---|
| చీనాకలకండ | పలం ౧-౪ | అక్రూట్ పప్పు | పలం ౮ |
| తాటికలకండ | ౧-౪ | సారపప్పు | ౮ |
| బాదంపప్పు | ౧-౪ | | |

వకపాత్రలో ౨ శేర్లు ఆవుపాలుబోశి రెండుశేర్లుంకలకండపొడిజేశి పాల్లలోవేశి పాకంగా కలియబెట్టి బాదం అక్రూట్ సారపప్పులు ఆవుపాలుతో నూరి ఆపాకములోవేశి చూర్ణముబోశి కలియబెట్టుతూ అభిని నెయ్యిగరిటెలో కరిగించి పచ్చకర్పూరాదులు పొడిజేసి నెతిలోవేశి

నెయ్యి ౧౫ పలాలు తేనె వకశేరుబోశి లేహ్యపాకంగా వండి యీలే హ్యమును నలభై దినములు పుచ్చుకుంటె యింద్రియనష్టము, బలహీనము నివర్తించును రక్తవృద్ధి. ధాతువృద్ధికలిగి దేహముపుష్టికరించును. దేహము దృఢముగలిగి కాంతిగలుగును.

## గంధకర సాయనం.

ఆవుపాలులోశుద్ధిజేసిన పరంగిచక్క చూర్ణము ౪ పలాలు శుద్ధిచేశిన నెల్లికాయగంధకం ౮ పలాలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కారుభోగవిఱ్యం | పలం | ౧ | పెన్నేరుగడ్డ | పలం | ౧ |
| చిత్రమూలంవేరుపట్ట | | ౧ | గంగిరావిచక్క | | ౧ |
| సన్నరాష్టం | | ౧ | బాడిశచక్క | | ౧ |
| పుప్పివేరు | | ౧ | చంపకపుప్వు | | ౧ |
| తాళిశపత్రి | | ౧ | | | |

ఈదినుస్సులు చూర్ణముజేసి ముందుగా గంధకమును కల్వములో వుంచి కాటుకవలె మర్దించి చీనాచక్కెర మూడుపలాలు పరంగిచక్క చూర్ణముబోశి పయిన దినుస్సుల చూర్ణముబోశి తేనెబోశి ౮ ఝాములు మర్దించి పింగానిలోవుంచుకోనేది లేహ్యముగా వుండును. పూటకు వకటింటికి గచ్చకాయప్రమాణం రేపుమాపు పుచ్చుకునేది.

ఈప్రకారము యీగంధకరసాయనము ౧౦ దినములు ౨౦ దినములు ౪౦ దినములు రోగబలముకొద్ది దినములు హెచ్చించి పుచ్చుకునేది.

## ఇందున తీరేవ్యాధులు.

మేహవుండ్లు, గజ్జి, కరిమేహములు, మేహవాయువులు, మేహనొప్పలు, కొరుకురోగములు, లింగపుట్లులు, యోనిపుట్లులు, సవ్వాయిరోగములు, చెయ్యికాళ్ళుపట్లు, శూలలు, పశిమి, తెలుపురోగములు మొదలైనవిహరించి దేహ్యబంగారుఛాయగా ప్రకాశించును.

## ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | మునగకూర | కందగడ్డ |
| లేతబెండకాయ | బీరకాయ | పెద్దచిక్కుడుకాయ |
| మేకమాంసం | వుప్పుంచులు | ఆవుపాలు |
| ఆవుపెరుగు | మజ్జిగె | నెయ్యి |
| అరటికాయ | కాశికూర | బూడిదెగుమ్మిడికాయ |

ఇవిఅనుకూలం పులుసు, హెగాకుకూడదు, స్త్రీవిషయంకూడదు వేనీళ్ళదాహం, నెయ్యిలో, చక్కెరతోచేశి అతిరసములు పుచ్చుకోవచ్చును.



## సన్నిపాతక జ్వరవిధాయకం,

జలుబుజేశి స్త్రీభోగంచేశినా రాత్రినిద్రమేలుకొని అనగా హెచ్చుగా రాత్రికాలమునిద్రలేకుండా వుండినా మిక్కిలిసంతోష కార్యమువలన నిద్రలేకుండినా చావు దుఃఖతురములయందువుండినా దారినడిచిఅలసటబెద్దినా, కష్టమైనపనులుజేశినా పరుగెత్తికష్టముజేశినా, క్రోధ, వైరం, తలంపులుతలచి మనసుచెలన క్రోధముగావుండినా, తలంటుకొనిస్నానముజేశి తృప్తిగాభుజించి శయ్యావిలాసముగా యిట్టివారలకు దోషగతమహత్తైన సన్నిపాతకములుసంభవించుచున్నవిఅని ఆయుర్వేదంబులుతెలుపుచున్నవి.

## సన్నిపాత జ్వరలక్షణము.

వికారమగు మాటలు మాట్లాడుట, వకప్పుడు మంచిమాటలాడి తిరుగామారు మాటలాడుట.

ఆయాసము, దగ్గు, ఎగరొప్పులుగలుగుట, దేహము మంటలుగా, తాపమునొందుట, అప్పటప్పటికిఎక్కిళ్ళు, మూర్ఛగలుగుట, దేహమాద్యంతరల నొప్పులుగల్గి పుండువలెయుండుట, మనోవికారమగుట, కంఠం, ముఖము, చెమటగలుగుట, శరీరమాద్యంతరము కొద్దిగాలేక మిక్కిలిచెమటగలిగి యుండుట కండ్లుమజ్జిగగలుగుట, నేత్ర విరోధముగలుగుట. కన్నులు నీరుగారుట, యీలక్షణములు సన్నిపాతకమని యెరిగేది.

## సన్నిపాతకములపేర్లు.

తంద్రికము, స్థాంద్రికము, హృదాహము, శీతాలగము, చిత్తవిభ్రమ, కంఠకుబ్జము, రుద్గాహము, రక్తోష్టి, భగ్ననేత్రము, అంతకము, ప్రలాపము, జిహ్వాకము, అభిన్యాసము, ఇవి పదుమూడుసన్నిపాతకములు.

ఈపదుమూడు సన్నిపాతకములలో సాధ్యములు, అసాధ్యములు.

అనగా, సాధ్యములు. 6

అసాధ్యములు. 7

సంధి సన్నిపాత లక్షణము.

గర్భమందునొప్పిగలుగుట, శరీరము వేదనగలుగుట- దేహముబునీట- శరీరమయెప్పటివలెనుండుట- సంతాపించుట- యిందులోనే శరీరము వాడుట- దేహమాంధ్యంతులు నొప్పుల గలిగియుండుట- నిద్రలేకుండుట- పారుట- లేకమలబద్ధమగుట- చింతించుట- వచ్చినవారిని పుణక పుణకిచూచుట యీలక్షణములు వుండిన సన్నిపాతకమని యెరిగేది.

తాంద్రిక సన్నిపాత లక్షణములు.

కల్లలాడుట, పారుట- ఆయాసముగానుండుట - నేత్రములయందు రుగారుట-వాతపిత్తాదులు ప్రకోపించినదుచుట- తాపముగలుగుట- నాలుకనల్లనైములుదాకి గరుకుగాయుండుట- అప్పటప్పటికి భ్రమగలిగి తగుచుగామాటలు మాటలాడుట- నాలుకయందు ద్రవములేకుండుట- ఉబ్బస-ఆయాసములు వకప్పుడు గలిగియుండుట- వచ్చినవారినివురిమిచూచుట మూర్ఛగలుగుట- యిట్టిగుణములు తాంద్రిక లక్షణమని యెరిగేది.

హృద్దాహ సన్నిపాత లక్షణములు,

పెదవులెండుట- తాపముగలుగుట- రొతికెనొప్పిగలిగియుండుట-మనోవేదననుచంచలముగానుండుట-తరుచుగాపొరలుట-డగ్గుత్తికెబడుట- నుదురుకంఠము-రొమ్ముబొద్దు చమటగలిగియుండుట- పరితాపించుట యిట్టి లక్షణములు గలిగిన హృద్దాహ సన్నిలక్షణమని యెరిగేది.

చిత్తవిభ్రమ సన్నిలక్షణములు.

తీవ్రజ్వరముగలిగియుండుట- వాతపిత్తాదులుప్రకోపించినదుచుట- దేహమాధ్యంతకమునొప్పులుగలిగియుండుట- గగుర్పాటునొందుట- ఉరిమిఉరిమిచూపులుచూచుటఆడుట-పాద్టుకచుబొమ్మలుముడిబడుట-ప్రలాపించుట నవ్వుట- హాస్యముజేసుట- చింతించుట యేదోవకటితలచుకొని యేడ్చుట, తరచుగ మాటలాడుట- యిట్టి గుణములు గలిగినచిత్తవిభ్రమ యెరిగేది-



కంఠకుబ్జ సన్నిపాతలక్షణము.

దేహము వణుకుట, శరీరమునొచ్చుట, సంతాపముగలుగుట, కల్లలాడుట, వెక్కిళ్ళుగలుగుట, మూర్ఛనొందుట, శిరోవేదనగలుగుట, ఒకటింతలు, వాంతిగలుగుట, డగ్గుత్తికబడుట, మిక్కిలి స్మృతిదప్పియుండుట, ఇట్టిలక్షణములు గలిగినట్లయితే కంఠకుబ్జసన్నిపాతమనియెఱుగునది.

ప్రలాపసన్ని లక్షణము.

వాతపిత్తాదులుప్రకోపించినదుచుట, జ్వరముగలిగియుండుట, దేహమునంటలుగానుండుట, ప్రలాపించుట, వాంతి వెక్కిళ్లుగలుగుట, దగ్గుట, పొర్లుటయీలాటిగుణములు గలిగినట్లులయితే ప్రలాపసన్ని పాతలక్షణమని యెఱుగునది.

కర్ణికసన్నిలక్షణము.

జ్వరముగలిగియుండుట, వణుకుట, నాలుకపగిలియుండుట, ఎక్కిళ్లుగలుగుట, దగ్గుట, చెవికొనలు వాపుగలిగియుండుట, తరుచుమాటలాడుట, నాభినుంచిఆయాసముగా నూపిరివిడుచుట యిట్టిలక్షణములు గలిగెనేనికర్ణికసన్నిపాపమనియెఱుగునది.

జింహ్వాకసన్నిపాత లక్షణము.

జ్వరముగలిగియుండుట, నాలుకద్రవము లేక ములుదాకియుండుట మౌనముగా నుండుట, ఎగయూపిరి విడుచుట, నాలుకనల్లనై లోపలికిసీడ్చుకొనుట, దేహముమంటలుగలుగుట, చెవుడుగలుగుట, స్మృతిదప్పియుండుటయిట్టి గుణములుగలిగెనేనిజింహ్వాకసన్నిలక్షణమని యెఱుగునది,

అభిన్యాస సన్నిలక్షణము.

జ్వరముసూక్ష్మముగా ఒకప్పుడు హెచ్చుగానుండుట, శరీరమునొప్పులుగలిగియుండుట, ముఖము నునుపుగా మెరుగుబారియుండుట, వాతపిత్తశ్లేష్మాదులుప్రకోపించుట, యీనాడుతే ఒకప్పుడు,ఏకీభవించియు ఉం

ట, విదాహించుటచెమటగలుగుట, దాహముగలుగుట, బలహీన మగుట, అతినిద్రగలుగుట, ఇవిఅభిన్యాససన్నిలక్షణము.

అంతకసన్నిలక్షణము.

జ్వరముగలిగియుండుట, విదాహించుట, శిరఃకంపమునొందుట' వాంతిగలుగుట, తరుచుమాటలాడుట, ఎక్కిళ్లుగలుగుట, బుద్ధిచాంచల్యము వుట ఇట్టిగుణములు గలిగి గలిగినట్లయితేఅంతకసన్నిపాత, లక్షణము.

శీతాంగసన్నిలక్షణము.

శరీరముకొచ్చుట, వాతపిత్తములుప్రకోపించుట, శరీరముచల్లగానుండుట, ఉబ్బసముగలుగుట, ఎక్కిళ్లుగలుగుట, కీళ్ళుసంధులు నొచ్చుట మూర్ఛగలుగుట, పొరుట, వాతపిత్తనాడులు తీవ్రముగానడుచుట, యీప్రకారముగవికారగుణములునట్లుఇతేశీతాంగ సన్నిపాతము.

భగ్ననేత్రసన్నిపాత లక్షణము.

కన్నులు ఎఱ్ఱనై పగిలినీరుగారుట, ఉలికిపడుట, వణుకుట, ఆడుట, మూర్ఛనొందుట, గప్పడుచుట యిట్టి గుణములు గలిగినేనిభగ్ననేత్రసన్నిది.

రక్తోష్టిసన్నిలక్షణము.

నాలుక పెదవులుపగిలి నెత్తురుగారుచుండుట, నాలుకములుడాకినల్లనైయుండుట, తలవణుకుట, దగ్గుట, మూర్ఛనొందుట, శరీరముకంపించుట, గగుర్పొడుచుటయీలాగునగుణములు గలిగినరక్తోష్టి సన్నిపాతకము.

ఇవి పదుమూడు సన్నిపాతకములు, యీపదుమూడింటిలోసాధ్యాసాధ్యములు తెలుసుకొనవలయును.

సంధికము, తాంద్రికము, జింహ్వాకము ప్రలాపము, చిత్తవిభ్రమము, కర్ణికము, ఈ 6సన్నిపాతకములుసాధ్యములు అనిఋరుగవలయును.



అసాధ్యసన్నిపాతకనామములు.

భగ్ననేత్రము,హృద్దాహము, కంఠకుబ్జము,అంతకమురక్తోష్టము,శీతాంగము, అభిన్యాసము, యీయేడు సన్నిపాతకములు అసాధ్యములు.

ఈసన్నిపాతకములకు కాలప్రమాణములు.

సంధిక సన్నిపాతకమునకు. 7 దినములు
అంతక సన్నిపాతకమునకు. 10 దినములు.
హృద్దాహసన్నిపాతకమునకు. 20 దినములు.
చిత్తవిభ్రమ సన్నిపాతకమునకు. 21 దినములు.
శీతాంగ సన్నిపాతకమునకు. 15 దినములు,
కంఠకుబ్జ సన్నిపాతకమునకు 13 దినములు.
తాంద్రిక సన్నిపాతకమునకు. 25 దినములు. లేక 7 దినములు.
కర్ణిక సన్నిపాతకమునకు. 3 నెలలు.
భగ్ననేత్ర సన్నికి. 8 దినములు.
ప్రలాప సన్నిపాతకమునకు. 14 దినములు.
రక్తోష్టి సన్నిపాతకమునకు. 10 దినములు.
జింహ్వాక సన్నిపాతకమునకు. 16 దినములు.
అభిన్యాస సన్నిపాతకమునకు. 15 దినములు.
ఈపదుమూడు సన్నిపాతకములకు ఇవికాలప్రమాణములు.

సన్నిపాతకములకు దశావస్థలు.

మొదటిఅవస్థజ్వరము తొందరతో కూడుకొనిమబ్బు మాంద్యముగానుండును.

రెండవఅవస్థలో వికారించుకొని బ్రతుకననుమాటలాడును.

మూడవ అవస్థయందు కలువరములు జ్వరతీవ్రము లో. వరలుగలిగియుండును.

నాలుగవ అవస్థయందు ఆయాసము గలిగియుండును,

అయిదవ అవస్థయందు పైచూపు గలుగును.

ఆరవ అవస్థను కాళ్లు చేతులు కదలకుండాఉండును.

ఏడవ అవస్థయందు శరీరమంతా తాపము గలుగును.

ఎనిమిదవ అవస్థయందు బలహీనమైయోచి తోచకుండును.

తొమ్మిదవ అవస్థయందు చెమటగలిగి దేహమంతా చలిమిరిగానుండును.నోరు తెరచుకొనును.

పదియవ అవస్థయందు మిక్కిలి శ్వాసగలిగిన మరణము గలుగును. ఈసన్నిపాతకములకు మిక్కిలి భయంకరమైన గుర్తులు.

అసాధ్యమైన సన్నిపాతకములకు కంఠగత ప్రాణమగునంతవరకుఔషధచికిత్స చేయవలెను.

కాలగతియెవ్వరికిని తెలియదు గనుక ప్రాణము బొందిలోనుంచి వెడలువరకు ఔషధచికిత్సలుజేసి జాగ్రతగా చూడవలయును. ఈశ్వర సంకల్పముఏలాగో యెవ్వరికిని తెలియదు గనుక రోగములను పరీక్షించి ఔషధములనుప్రయోగించి రోగులను కాపాడవలెను.

జ్వరములమీద మహత్తగుసన్నిపాతక దోషములు పుట్టుచున్నవి. మరియును ఈసన్నిపాతకములకు తగుమైన ఘనౌషధములు. కలికములు. చక్కగా వాడవలయును.

నవాక్షారజయనీరు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కల్లురివిబూడిదె | పలం | ౮ | చింతచెట్టుబొబ్బర | పలం | ౮ |
| కోడిగుడ్లపెంకులసన్నము | ,, | ౮ | | | |

ఈమూడువస్తువులకు సమముగా నవాక్షారముచేర్చుకొని యివిఅన్నికల్వములోనుంచి 6 ఝాములు నిమ్మపండ్లరసముతో మర్దించి బిళ్ళజేసి యెండబెట్టిబిళ్ళయెండిన,



తర్వాత.

ఈబిళ్లనుఅపామార్గ భస్మములోవుంచిమంటవేయునది, సున్నమాను, దీనిపింగానిలోనుంచి రాత్రికాలమందు మంచులో బెట్టేది, ప్రవాహంగా జయనీరుదిగును, సూర్యోదయము కాకముందుగానే యీజయనీరును గ్లాసుబుడ్డిలో నింపుకునేది, మరునాడు యీపింగానిమంచులో బెట్టేది,యీ ప్రకారము అయిదుదినములు మంచులోబెట్టి యిందులోవచ్చిన జయనీరునుయెత్తుకొని గ్లాసుబుడ్డిలోనుంచుకొనిబుడ్డికి గ్లాసుకారకుమూతవేసిబద్రంచేసిఉంచుకొనునది.

సవ్వీరం వరహాయెత్తు ౧ శంబుపాషాణం వరహాయెత్తు ౧
కోపురసకర్పూరం

ఈవీరం, పూరం,శంఖుపొడిజేసి పైనజయనీరులోకలిపి ఉంచుకొనునది.

తర్వాత.

నాగముఅనగా, సత్తు,సత్తు 8 పలాలు కరిగించి యుప్పనెయ్యిలోబోశేదిపదకొండుమార్లు కరిగించిపోశేది.

ఆవల.

పైనజయనీరులోయీనాగాన్ని 21 సారికరిగించి పోశేది.

తర్వాత.

నువ్వులచెట్టు సమూలంకాల్చిభస్మంజేసిన యీభస్మంమూడుశేర్లు.
నీరుగొబ్బి సమూలం కాల్చినభస్మంమూడుశేర్లు.
వజ్రవల్లిసమూలం కాల్చినభస్మంమూడుశేర్లు.

ఈమూడు భస్మములుఒకపెద్దకుండలో బోసి 36 శేర్లు ఆవుపంచితముబోసి బాగా ఆభస్మములు పిసరి పిసరి కలిపి నాలుగు దినములుతానిచ్చి,తేటవంచుకొని పొయ్యిమీదఉంచి నెనిమిదిపలాలు పాదరసం, అందులోవేసిదీపాగ్నిగా మంటవేసి కొద్దిసీరుండగానే పాదరసమునుయెత్తుకొని కడిగివేసి భద్రపరచుకునేది.

ఈరసము-దివ్యమైన రసము మందులకు వాడుకునేది.

ఈనవాత్సార జయనీరులో 64 సరుకులను చురుకిచ్చినట్లయితేకట్టును. నవలోహములుచిలుముతెగికట్టును.

రసమహాపతి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాదరసం | పలం | ౧ | రససింధూరం | పలం | ౧ |
| నెల్లికాయగంధకం | ,, | ౨ | తామ్రభస్మం | ,, | ౧ |
| ఇంగ్లీకం | ,, | ౧ | అయభస్మం | ,, | ౧ |

ఈభస్మములతో కూడా అన్ని నల్లతులశి ఆకురసముతో నాలుగు ఝాములు మర్దించి యెండబెట్టి పొడిగా చేసుకుని కాసికుప్పెలోబోసిశీల మన్నుజేసికుండలో యిసుకబోసి కుప్పెను అందులోఉంచి పొయ్యిమీదనుంచి నాలుగుఝాములు కమలాగ్నిగా మంటవేశేది. సాంగశీతలమైనతర్వాత యెత్తుకొనిభైరవపూజ, శివపూజ, దేవీపూజజేసి పూటవకటింటికిరెండు బియ్యపు గింజలప్రమాణం తేనెలోపుచ్చుకుంటె మహావాయువులు, మేహావాయువులు, రుద్రవాయువులు, డమరుకవాయువులు, జన్నిదోషములు, జ్వరదోషములు మొదలైనవిపటాపంచలైపోవును.

వాతాగ్ని కుమారం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాదరసం | పలం | ౧ | ఇంగ్లీకము | పలం | ౧ |
| నెల్లికాయగంధకం | ,, | ౨ | తాళకము | ,, | ౪ |
| రసకర్పూరము | ,, | ౧ | | | |

ఇవి అన్ని కల్వములో పొడిజేసి కాశికుప్పెలో సగంవరకు బోసి ఒకకుండలో యిసుకబోసి యీకుప్పెను ఆయిసుకలో గ్రుచ్చి పొయ్యిమీద ఉంచిదీపాగ్నిగా నాలుగుఝాములు మంటవేశి యెత్తుకునేది. కుప్పెపగలగొట్టిఅందులోఉండే మందుయెత్తుకొని పూటకు గురిగింజయెత్తు తేనెలో పుచ్చుకునేది. సకల జ్వరవాయువులు హరించును, అల్లపురసం తేనెలో పుచ్చుకుంటె పిత్తవాయువులువాంతులుమానును.

మరియును.

| | | |
|---|---|---|
| నేలవేము | విష్ణుక్రాంత | పరంగిచెక్క |
| మిర్యాలు | చిత్రమూలం | నెల్లబాడిశెషట్ట |



ఇవిదినుసు 1-కి ఒకపలం చొప్పునకొట్టి పొడిజేసి యీ చూర్ణము పూట ఒకటింటికి ఒకతులం చూర్ణము కషాయముగాపెట్టి యిందులోఒక గురిగింజయెత్తు వాతాగ్ని కుమారం చాది యిచ్చినట్లయితే సకల వాయువులు, వాతములు, మేహవాయువులు, జ్వరసన్నిపాతములు, దోషములు, అజీర్ణములు, మాంధ్యములు, శూలలు మొదలైనవిహరించి, దేహారోగ్యముజేయును.

చిత్తానంద భైరవము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఇంగ్లీకము | పలం | ౧ | పిప్పళ్లు | పలం | ౧ |
| శుద్ధిజేసిననాభి | ,, | ౧ | మిర్యాలు | ,, | ౧ |
| వెలిగారము | ,, | ౧ | శుద్ధిజేసిననేపాళములు | ,, | ౧ |
| శొంఠి | ,, | ౧ | | | |

ఈదినుసులన్ని కల్వమందునిచి నిమ్మపండ్లరసముతో నాలుగుఝాములుమర్దించి గురిగింజ ప్రమాణము మాత్రలుజేసి ఒకమాత్ర అల్లపురసం తేనెలోయిచ్చినట్లయితే 13 సన్నిపాతకములుమానును.

సన్నిపాత భైరవం.

ఇవిదినుసు వకటింటికి 1 పలం

| | | |
|---|---|---|
| పాదరసం | తాళకం | నెల్లకాయ |
| నాభి | సొంటి | తాటికాయ |
| గంధకం | సన్నపిప్పళ్ళు | కరకాయలు |
| వెలిగారం | మిర్యాలు | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఇంగ్లీకము | పలం | ౮ | శుద్ధిజేసిననేపాళములు | పలం | ౧ |

ఇవి అన్ని కల్వములోవేసి కమ్మేరాకుల రసముతో నాలుగు ఝాములుమర్దన.

అల్లపురసముతో నాలుగుఝాములు మర్దించి మిరపగింజ ప్రమాణముమాత్రలు జేసి ఒకమాత్రతీసి ఆకురసముతో యిచ్చిన జ్వరములు మానును. చనుబాలతో యిచ్చినవిషజ్వరములు మానును. తేనెతోపుచ్చు

కుంటె పైత్యదోషములు మానును. మిర్యాలకషాయముతో యినచ్చినవాతజ్వరములు, వాయువులు, మానును, అల్లపురసం తేనెతో యిస్తే పిత్తవాయువులు, వాతులు, కడుపులో మంటలు, శూలలు, గుల్మరోగములు, మబ్బుమాంధ్యములు, హరించును.

సన్నిపాతక దోషములు, సంభవించినప్పుడు యీమాత్ర పెసలగింజ ప్రమాణం చనుబాలుతోనైనా తేనెలోనైనా తమలపాకు రసాననైనా నీళ్ళతోనైనా చాదికంటికి కలికము వేయునది.

మొగలింగచక్కెరముగాని, మునగపట్ట రసములోగాని వకమాత్ర చాదియిచ్చిన సన్నిపాతకములు, దోషములు హరించును.

తెల్లగడ్డలతైలముతో యిచ్చినట్లయితే మహాజన్నులు సప్తదోషములు నివారణమౌను, యీమాత్రను కందిగింజ ప్రమాణము తమలపాకు రసానగాని చనుబాలుతోగాని చాది కలికము వేసితె దోషములు నివారణమౌను. అనుపానములు గుర్తెరిగి యిచ్చితె రోగములు హరించును,

## రసానంద భైరవము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఇంగ్లీకము | పలం | ౪ | నాభి | పలం | ౧౬ |
| వెలిగారము | ,, | ౮ | పిప్పళ్ళు | ,, | ౧౨ |

ఇవి అన్ని కల్వములో వుంచి అల్లపురసముతో నాలుగు ఝాములు మర్దించి మిర్యాలు ప్రమాణం మాత్రలు జేసి డబ్బిలో ఉంచుకుని అనుపానములు గుర్తెరిగి యిచ్చినట్లైతే సన్నిపాతకములు దోషములు మొదలయిన విహరించును,

## వాత రాక్షస గుళిగె.

| | |
|---|---|
| పాదరసం | కాంతం |
| గంధకం | తామ్రభస్మం |
| అభ్రకభస్మం | |

ఇవి అయిదును కల్వమందుంచి తెల్లగలిజేరు రసముతో నాలుగు ఝాములు మర్దించి

## తర్వాత.

తిప్పతీగె కషాయముతో నాలుగుఝాములు మర్దించి చిత్రమూలకషాయముతో రెండు ఝాములు త్రిఫలముల కషాయముతో రెండు ఝాములు



మర్దించి యీమందును ముద్దగా జేసి తెల్లగలిజేరు ఆకునూరి కవచమిచ్చి యీఆకు కాలేటట్టు తగుమైన పుటంవేయునది దానిని ఎత్తుకుని కల్వమునుంచి చిత్రమూల కషాయముతో నాలుగుఝాములు మర్దించి కుప్పెగా మాత్రకట్టి అనుపాన విశేషములతో చాదియిచ్చినట్లైతే జన్ని, జ్వరము, దోషములు మొదలైనవి హరించును.

## స్వయమగ్ని కుమారము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాదరసం | పాళ్లు | 3 | మనశిల | పాళ్లు | ౨ |
| నెల్లికాయగంధకం | ,, | ౨ | ఇంగ్లీకం | ,, | ౨ |
| కాంతసింధూరం | ,, | ౪ | ఉక్కుపొడి | ,, | ౧ |

ఇవి అన్ని కలబంద రసముతో 15 దినములు మర్దించి యీఅవుషధమును అల్లపురసములో త్రికటుక చూర్ణములో తేనె మిశ్రమము జేసి అర్థగురిగింజ ప్రమాణం పొడి జేసి యిచ్చినట్లయితే మండలందినములు పుచ్చుకుంటె,

## ఇందున తీరేవ్యాధులు.

అగ్ని మాంధ్యములు, బల్లలు, గుల్మములు, వాయువులు, కడుపుఉబ్బరములు, పాండువులు, జ్వరము, వుబ్బసరోగములు, నంజురోగములు తీరును

## ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | పచ్చపెసలు | కందగడ్డలు |
| వంకాయ | మునగకాయలు | లేత బెండకాయలు |
| పెద్దచిక్కుడిపందెలు | కాచివరుగులు | ఉస్తివరుగులు |
| ఆవునెయ్యి | ఆవుపాలు. | |

ఇవి అనుకూలము పులుసు పొగాకుకూడదు, రోగముఎరిగి పత్యము బెట్టవలయును.

## మేహరోగములకు ఆముదము.

ఇవి దినుస్సు 1-కి ముక్కాలు శేరు.

| | |
|---|---|
| దొండాకురసం | ఏనుగపల్లేరాకురసం |
| గుంటగలగరాకురసం | తిప్పతీగెరసం |

| | | | |
|---|---|---|---|
| పల్లారాకురసం | | రాలిచెక్క-రసం. | |
| చెప్పతట్టాకురసం | | | |
| చిట్టాముదము | పలం ౩౦ | నువ్వులనూనె | పలం ౩౦ |

పైన రసములును నూనెలునుఒకకుండలోబోసి పొయ్యిమీదబెట్టిమంటవేయునది.

ఇందులో.

ఇవి దినుస్సు 1-కి పలం 1.

| | | |
|---|---|---|
| జాజికాయ | కరకంటు | కురాసానివోమం |
| జాపత్రి | చంపకపుష్పం | మాచికాయ |
| నాగకేసరాలు. | | |

ఇవి అన్నిటిని ఆవుపాలుతోమర్దించి పైననూనెలోవేసి చిత్రమూలం వేరుచెక్క-ఒకపలం నూరివేసి పాకం పదంచూచిదించుకొని రెండుపలాలు చీనాకలకండ పొడిజేసి ఆముదములోకలిపి కలశములో పుచ్చుకునేది. ఒక మెళ్ళిగరిసెఆముదం పుచ్చుకునేది. మండలందినములు పుచ్చుకుంటె.

ఇందున తీరేవ్యాధులు.

మేహరోగములన్ని శాంతిపడును, మేహవ్రణములు, లింగపుట్టయోనిపుట్టశూలలు; రక్తకుసుమరోగములు, ప్రమేహముమొదలయినవితీరును,

చేకోణతి నూనె.

| | | | |
|---|---|---|---|
| చిట్టాముదం | వీశె ౧ | చేకోణతిసమూలంరసం | శేరు ౧౪ |
| ఆవునెయ్యి | ,, ౧ | | |

ఇవి దినుస్సు 1-కి పలం 1.

| | |
|---|---|
| సొంటి | చెంగల్వకోష్టం |
| పిప్పళ్ళు | లవంగాలు |
| మిర్యాలు | ఏలకులు |
| వస | తెల్లగడ్డలు |



ఇవి అన్ని ఆవుపాలుతోనూరి పైననేతిలోకలిపి పొయ్యిమీద బెట్టి మంటవేయునది, మైనపక్వంచూచి దించుకొని మూడుదినములు లేక ఆరు దినములుపుచ్చుకొనినను లేక ఉదయమునమాత్రము మూడుదినములుగాని ఆరుదినములుగాని పుచ్చుకొనినను.

ఇందున తీరేవ్యాధులు.

గర్భవాయువులు, గర్భములోఉండు పురుగులు, సూతికావాయువులుమొదలయినవి నివారణమై గర్భముధరించును.

గుల్మరోగములకు కళింగాదినూనె.

| | | | |
|---|---|---|---|
| ఏటిపుచ్చకాయలరసం | శేరు ౩ | మేకమూత్రం | శేరు ౧౪ |
| గోమూత్రం | ,, ౩ | వంటాముదం | శే ౨ |

ఇవి అన్నిదినుస్సు 1-కిపలం ౪.

| | | |
|---|---|---|
| కరకాయలు | కురాసానివోమం | వాయువంగాలు |
| త్రికటుకం | యేలకులు | కల్లుప్పు |
| గాజుప్పు | చవిటిఉప్పు | వెలిగారం |
| నవాక్షారం | యవాక్షారం | వెలిగారం |
| అప్లాకారం | చలవమిర్యాలు | గజపిప్పళ్లు |
| పొట్టుతీసిన తెల్లగడ్డలు | నేలదిరిశనపువేరు | వాకుడువేరు |
| తెల్లగలిజేరువేరు. | | |

| | | | |
|---|---|---|---|
| వావిలాకురసం | శేరు ౪ | అల్లపురసం | శేరు ౪ |
| పచ్చిపసుపురసం | ,, ౪ | | |

ఇవి అన్నిపైన ఆముదములోగలిపి పొయ్యిమీదబెట్టి మంటవేసి పాకంగాకాచి కలశములో భద్రపరచుకొని పదిదినములు పుచ్చుకొన్న గుల్మరోగములుమహోదరము, నీరుబల్లలు, మాంసబల్లలు, వాతములు, ప్లీహములు, శూలరోగములు, సమస్తగర్భవాయువులు, అన్ని పటాపంచలై పోవును.

పగడభస్మము.

| | |
|---|---|
| పగడములుపలం | పలం ౧ |

పలుకులుగాకొట్టి వకపీంగానిలోవేసి పగడములు మునుగునట్లునిమ్మ పండ్లరసముబోశి ఒకదినం ఊరిన తర్వాత నీళ్లుబోసి కడిగివేసి యెత్తుకొని యీపగడములకు సరియెత్తు కప్పూరశిలాసత్తు గూర్చి కల్వములోనుంచి నల్లేరు రసముతో నాలుగు ఝాములు మర్దించి బిళ్ళజేసిఎండబెట్టి ప్రమిదలో బెట్టిశీలమట్టిజేసిమూరెడుపుటంవేసి యెత్తుకొని కల్వములోనుంచి తిరుగాన ల్లేరురసముతోమర్దించిబిళ్ళజేసి యెండబెట్టి పుటంవేయునది.

తిరుగా కల్వములోనుంచి పులియారెప్పుచింతఆకురసముతో మర్దించి రెండుఝాములు మర్దించి బిళ్ళజేసి ప్రమిదెలోనుంచి శీలమట్టిజేసి పుటంవేయునది, దివ్యతరముగా భస్మీకరించును

ఈభస్మం వెన్నలో పుచ్చుకొన్న తీరని మేహరోగములు తీరును. నీరుమరుకు, తంతిమేహము, మంధమేహము, మేహఉష్ణము, అస్తిమేహము, మేహవ్రణములు మొదలయినవి తీరును.

మేహదగ్గులు, ఉబ్బసరోగము, కాకదగ్గులు మొదలయినవి హరించునువ్యాధిగుర్తెరిగి పథ్యములు పెట్టవలెను, తేనెలోపుచ్చుకుంటె అనుపానచూర్ణములు, లేహ్యములుచేసి యీభస్మముపుచ్చుకొనునది.

## ప్రవాళభస్మము మరియొకయోగం.

పగడములుదెచ్చి కల్వములోనుంచి తెల్లజిల్లేడి పాలుతో నాలుగు ఝాములుమర్దించి బిళ్ళజేసి యెండబెట్టి బాగా యెండిన తర్వాత ప్రమిదెలోబెట్టి కుక్కుటపుటంవేయునది. తర్వాత యెత్తుకొని వాకుడురసముతో మర్దించిబిళ్ళజేసి యెండనిచ్చిప్రమిదెలోనుంచి శీలమన్నుజేసి పుటంవేయునది. భస్మీకరించును.

ఈభస్మము గురిగింజయెత్తువాకుడుచూర్ణములోగాని లేహ్యములోగాని పుచ్చుకొన్న వాతక్షయలు, మేహక్షయలు, కఫక్షయలు హరించును, తేనెలోపుచ్చుకోవచ్చును.

## సవ్వీర భస్మము.

ఒక పలిమెడుసవ్వీరమునుకల్వములోనుంచిఅడవిఆముదపుచెట్టుఅనగా తెల్లగావుండె ఆముదపుచెట్టుపాలుతోనాలుగుఝాములుమర్దించికమ్మేరాకుల



రసముతో రెండుఝాములుమర్దించిబిళ్ళజేసి బాగాయెండనిచ్చి ప్రమిదెలో నుంచిఘట్టిశీలమన్నునుఇచ్చి రెండుపిడకలపుటంవేశేది, భస్మమౌను.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సవ్వీరభస్మం | వరహాయెత్తు | ౨ | మిర్యాలు | వరహాయెత్తు | ౧ |
| శొంఠి | ,, | ౧ | లవంగాలు | ,, | ౧ |
| సన్నపిప్పళ్లు | ,, | ౧ | చిత్రమూలంవేరుపట్ట ,, | | ౪ |

ఈదినుస్సులనువెచ్చజేసి చూర్ణముజేసి ముందుగా సవ్వీరభస్మమునుకల్వములోనుంచి యీచూర్ణముబోసిచనుబాలుతో ఒకఝామువర్దన, కమ్మేరాకులరసముతో వకఝాముమర్దనజేసి మిర్యాలప్రమాణంలేకకందిగింజ ప్రమాణంమాత్రలుజేసి సన్నిపాతము తగిలినవార్లకును, దోషజ్వరములు, దోషములుపుట్టినవార్లకు మహాజ్వరములు, వాతములు, వాయువులు,పుట్టినవార్లకు ఒకమాత్రవీర్లకు వకమాత్రమింగించి.

మునగచెక్క జిల్లేడివేరుచెక్క
వులిమిరిచెక్క

ఇవికషాయముబెట్టి వకపలిమెడుకషాయముత్రాగించేది. సన్నిపాతములుమానును.

అక్కలకర్ర వామిటివేరు
విషబొద్దివేరు

వీటికషాయములోఇచ్చిన జ్వరములు, దోషములు మొదలైన వాతములుహరించును, తేనెలో చనుబాలుతోయిచ్చేది, దాహములు నాలుక ముండ్లుఇవిహరించును.

రోగబలముచూచుకొని ఔషధములుఅనుపానములు గుర్తెరిగివాడవలెను. రోగముకొలదిపత్యముబెట్టవలయును.

## సకల నంజులు, పాండువలు.

### మొదలైనవానికి మండూర వటుజము.

ఆవుపంచితము ౧౦ శేర్లు వక పెద్దకుండలోబోసి
కిరకాయలు నెల్లికాయలు
తాడికాయలు మానిపసపు

ఇవి దినుస్సు ౧-కి ౪ పలాలునలియకొట్టి చూర్ణించి పైనపంచిత ములో వేసి.

| | | | |
|---|---|---|---|
| పాతయినుపచిట్టెము | పలం ౩౦ | సూదిఅంటురాయి | పలం ౧౫ |
| ఇనుమురాపొడి | ,, ౩౦ | | |

ఇవిపొడిగాజేసి పైనపంచితములో వేసి పొయ్యిమీదబెట్టి మంటవేసి యింకకాచి.

తర్వాత.

ఇవి దినుస్సు ౧-కి పలం |.

| | | |
|---|---|---|
| వాయులవంగాలు | చిత్రమూలవేరుచెక్క | ఏలకులు |
| శొంఠి | పిప్పళ్లు | మిర్యాలు |
| గుంటగలగరవేరు | | |

ఇవిఅన్నినలియగొట్టికషాయముబెట్టిపైనమందులోబోసి బాగామర్దనజేసిగచ్చకాయప్రమాణముమాత్రలుజేసిపెరుగులోకలిపిపుచ్చుకొనినయెడల,

ఇందున తీరువ్యాధులు.

పాండువులు, మేహనంజులు, వాయువులు, గర్భములో ఉండుబల్లలు, గుల్మములు, నంజుతోజేరినకడుపుబ్బరములు, మోగాళ్లు, చేతులవాపు, దేహమునెత్తురులేక తెల్లబారియుండడము ఇవిఅన్ని మానును పులుసుకూడదు పొగాకుకూడదు.

ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | మునగపిందెలు | తియ్యతోటకూర |
| వాకుడుకాయలు | వంగపిందెలు | తియ్యకందిపప్పు చారు |
| దొండవరుగులు | పుస్తివరుగులు | |

వేనీళ్లు దాహంయివిపుచ్చుకునునది, తేనెతోకూడా పుచ్చుకొనవచ్చును, పెరుగుతోపుచ్చుకుంటె గ్రహణి, అతిసారములు, మూలరోగములను హరించును.

*



మరియును

జన్ని, జ్వరములు, దోషములు, మహావాయువులు,

సన్నిపాతములు మొదలైనవానికి.

కస్తూరిమాత్రలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కస్తూరి | వరహాయెత్తు | ౧ | కోపురసకర్పూరం | వరహాయెత్తు | ౨ |
| గోరోజనం | ,, | ౧ | రససింధూరం | ,, | ౧ |
| కుంకుమపువ్వు | ,, | ౧ | ఇంగ్లీకం | ,, | ౯ |
| పచ్చకర్పూరం | ,, | ౧ | చిత్రమూలంవేరుపట్ట | ,, | ౧ |
| అతిమధురం | ,, | ౧ | తెల్లగంటినవేరుపట్ట | ,, | ౪ |
| లవంగాలు | ,, | ౧ | | | |

వీటిని కల్వములో వేసి సతాపాకురసముతో వకఝాముమర్దన.

| | |
|---|---|
| చిత్రమూలంవేర్లు | వాకుడువేర్లు |
| మిర్యాలు | పిప్పళ్లు |
| అక్కలకర్ర | |

ఈఅయిదును కషాయముబెట్టి యీకషాయముతో నాలుగుఝాములుమర్దించి గురిగింజప్రమాణంమాత్రలుచేసి యీమాత్రలకు సాంబ్రాణిపొగవేసి డబ్బిలోవుంచుకొనునది, వకమాత్రచనుబాలుతోపుచ్చుకొన్న జన్నులు దోషములుహరించును, తేనెతోయిచ్చిన వాయువులు వాతములు హరించును.

మరియును

| | | |
|---|---|---|
| నేలవేము | విష్ణుక్రాంత | తిప్పతీగె |
| పర్పాటకం | చేదుపొట్ల | చిత్రమూలం |
| అడ్డసరపువేళ్లు | అక్కలకర్ర | గంటుభారంగి |
| కోష్టం | త్రికటుకం | |

ఇవిదినుస్సు ౧-కి ఒకపలంచొప్పున నలియగొట్టి యెనిమిదిపాళ్లుజేసి ఒకపాలుకుండలోవేసి ఒక శేరునీళ్లుబోసి నవటాకుకషాయముగా కాచి ఈ కషాయములో వకమాత్రకస్తూరిమాత్రచాది దంమిడియెత్తు తేనెబోసి శేపుమాపుపుచ్చుకొనునది. దోషములు, జ్వరములు మొదలైనవితీరును.

ఇందుకుపత్యము.

తియ్యతోటకూర　　వంకాయ　　మునగకాయ
తియ్యకందిపప్పుచారు

ఇవిపుచ్చుకొనునది. పులుసు పొగాకుకూడదు, దోషగతం జన్నిమెుదలైనవారివ్యాధియెరిగి లంఘణవలపెట్టవలెను గంజిపోయవలెను.

సన్నిపాతములకు సప్తదోషములకు.

ఇవి దినుస్సు ౧-కి సమభాగాలు.

| | |
|---|---|
| సవ్వీరభస్మము | పచ్చకర్పూరము |
| రసభస్మము | కుంకుమపువ్వు |
| ఇంగ్లీకము | గోరోజనం |
| కాంతసింధూరము | కస్తూరి |

కల్వములోఉంచి చనుబాలుతో నాలుగుఝాములు, తేనెతో నాలుగుఝాములుమర్దించి గాజుబుడ్డిలోఉంచుకునిదోషజ్వరములు, సన్నిజ్వరములు, కంఠవాయువులు మొదలైనవాటికి తేనెతోయిచ్చేది చనుబాలులో యిచ్చేది యింకాఅనుపానములతోయిచ్చేది.

సప్తదోషములకు త్రినేత్రమైనము.

| | | |
|---|---|---|
| టెంకాయచిప్పలు కాల్చినబొగ్గులు | వరహా | ౨ |
| పాదరసము | ,, | ౨ |
| శుద్ధిజేసిననేపాళం | ,, | ౨ |
| తాటిబెల్లం | ,, | ౨ |

ఈనాలుగువస్తువులు కల్వములోఉంచి టెంకాయ తురిమిన పాలుబోసి వకఝాముచాగామర్దించి మైనపక్వములో డబ్బిలోఉంచుకొని యీమైనం బేడయెత్తు నాలుకలోమర్దించి కొంచెమువేనీళ్ళదాహము ఇచ్చునది.

ఇందుకు తీరేవ్యాధులు.

జ్వరదోషములును, ఎక్కిళ్లు, వాంతి, ఎగశ్వాసయు, మాంద్యమును, మబ్బును, మూర్ఛాపనయును, విషములున్ను, పైత్యములున్ను, త్రిదోష





ములును, బ్రహ్మదోషములును, శ్లేష్మదోషములును, సర్వదోషములును, విషములుభక్షించినదోషములును, ఉదరదోషములును, నంజుదోషములును, నంజువిషదోషములును, సుఖజన్నిదోషములును, జింహదోషములును పటాపంచలైపోవును

సన్నిపాతదోషములకు నశ్యము.

| | | | |
|---|---|---|---|
| ఉస్తివేళ్ళు | పలం ౧ | వెచ్చజేసినయిప్పపిండి | వరహా ౧ |
| తుమ్మివేళ్ళు | వరహా ౧ | | |

ఈమూడున్ను కాటుకవలెమర్దనజేసి టెంకాయగుడకలోబోసుకొని నశ్యంజేసినట్టులైతేదోషములుసన్నిపాతములుమానును.

13 సన్నిపాతకములకున్నుసప్తదోషములకున్ను

భూపతిగుళిగ.

| | | | | | |
|---|---|---|---|---|---|
| స్వర్ణము | వరహాయెత్తు | ౨ | గంధకము | వరహాయెత్తు | ౨ |
| వెండిభస్మము | ,, | ౨ | ఇంగ్లీకము | ,, | ౨ |
| సత్తుభస్మము | ,, | ౨ | మనశిల | ,, | ౨ |
| అయభస్మము | ,, | ౨ | తాళకం | ,, | ౨ |
| ముత్యములు | ,, | ౨ | వ్యాఘ్రారుశింగు | ,, | ౨ |
| ఎఱ్ఱవిరత్నములు | ,, | ౨ | నాభి | ,, | ౨ |
| రసభస్మము | ,, | ౨ | | | |

యీ13వస్తువులున్ను కల్వములోవుంచినిమ్మపండ్లరసముతో నాలుగుఝాములుమర్దించబిళ్ళజేసియెండలోబెట్టిప్రమిదెలోబెట్టి పైనప్రమిదెమూసిఘట్టిగాశీలమన్నులుయిచ్చిమూడుజాలనలయెత్తుపిడకలతోపుటంవేసియెత్తుకొనేది విస్తరించియుండునుయీమందుకు సరియెత్తు శుద్ధిజేసినయింగ్లీకంజేర్చి కల్వములోవేసిచన్నుపాలతోనాలుగుజాములుమర్దనజేసిసవెలెదప్రమాణం మాత్రలుకట్టినీడలోయెండబెట్టిడబ్బిలోభద్రపరచుకొనునది.

ఈఔషధంవొకబియ్యపుగింజప్రమాణం చనుబాలుతోపుచ్చుకుంటెపదుమూడుసన్నిపాతకములును సప్తదోషములును శిరస్సులోనుండుదోషములును మానును. మరియుసన్నిజ్వరములునుమానును.

ఈఔషధంఅల్లపురసం, తేనెతో పుచ్చుకొంటె శవమైనప్పటికిని ఆనగా ప్రాణముపోయినప్పటికినిమాట్లాడునని తెలుసుకునేది. ఇది శాస్త్రనిశ్చయము ♦

సకలరోగములకును సన్నిపాతం

జ్వరములకును ప్రభాకరరసము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఇంగువ | వరహాయెత్తు | ౧ | శొంఠి | వరహాయెత్తు | ౧ |
| పాదరసం | ,, | ౧ | మిర్యాలు | ,, | ౧ |
| వోమం | ,, | ౧ | పిప్పళ్ళు | ,, | ౧ |
| గంధకం | ,, | ౧ | ఆవాలు | ,, | ౧ |
| వెలిగారం | ,, | ౧ | మనశిల | ,, | ౧ |
| తాళకం | ,, | ౧ | నల్లజీలకర | ,, | ౧ |
| నాభి | ,, | ౧ | ఇంగ్లీకం | ,, | |
| సైంధలవణం | ,, | ౧ | కరక్కాయ | ,, | |
| శుద్ధిజేసిననేపాళపప్పు | ,, | ౧౬ | | | |

ముందుగాదినుస్సులుచూర్ణముగానూరుకొని యీవలతీసిపెట్టుకొని తర్వాతనేపాళములనుకల్వములోవేసి కాటుకవలెమైనముపదునుగా నూరుకొని పైచూర్ణముకల్పుకొని చేయివిడువకుండామూడుఝాములుమర్దనజేసి రొమ్ముడబ్బిలోనైననుపింగాణిడబ్బిలోనైనను మెత్తివుంచుకొనునది♦

గురిగింజప్రమాణంఅవుషధము శొంఠికషాయములోయిచ్చినజ్వరములు మానును♦

కరక్కాయలకషాయములోయిచ్చినదగ్గులుమానును♦

నేతిలోయిచ్చినరక్తమూలమువానును♦

ఆవుపాలుతోయిచ్చినమూలముమానును♦

బల్లులు, ఉదరబల్లులు, గెండెచాపసలెఖ్ఖండుబల్లులు, మహోదరములు, బ్బసములు, గర్భపాపలు, సన్నిపాతము వీనికిఅనుపానములు।

అల్లపురసం తేనె

తెల్లగడ్డలతైలము



యీఅనుపానములలోగురిగింజప్రమాణముఅవుషధంయిచ్చిన పయిన జెప్పినవ్యాధులుమానును♦

విషాలమట్టుకునిమ్మపండ్లరసముతోయిచ్చునది♦

విషమెక్కినవారికిఆవగింజప్రమాణంఅవుషధంవేపనూనెలోకలిపి రెండుకండ్లనువేయునది. ఒకానొకరికికండ్లుబాచినట్లైతే మంచికలబందగుంజుకడిగివేసికండ్లకవొత్తడంకట్టవలయును♦

మరియునుదుర్మాంసముపెరిగినపుండ్లకు, తొడవాళకురుపులకు, రాజపుండులయినాసరే, వడిశగడ్డలు, పుండ్లుసకలపౌరలపుండ్లకు, యీమందునువుమినీరులోకలిపిగడ్డకుపట్టించివత్తిజేడిపుండ్లలోయెరికించినపశుమందుమానును♦

భూపతిమాత్ర.

| | | | | | |
|---|---|---|---|---|---|
| నాభి | పలం | ౧ | మిర్యాలు | పలం | ౧ |
| పాదరసం | ,, | ౧ | నెల్లికాయగంధకం | ,, | ౧ |
| శొంఠి | ,, | ౧ | ఇంగువ | ,, | ౧ |
| పిప్పళ్ళు | ,, | ౧ | శుద్ధిజేసిననేపాళం | ,, | ౧ |

వీనినికల్వములోవేసిచిత్రమూలకషాయముచేతను యేడుదినములుమర్దనజేసిమిర్యాలప్రమాణంమాత్రలుజేసితేనె, అల్లపురసంవీటిఅనుపానములతోయిచ్చినట్లైనసుఖజన్మదోషం, వాతం, వాయువు, గుల్మం, నాలుకముండ్లు, క్షయ, కాసశ్వాస, మేహముతీరును. రోగమెరిగిపత్యముబెట్టవలయును.

వాతకుఠారము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాదరసం | పలం | ౧ | పిప్పళ్ళు | పలం | ౧ |
| నాభి | ,, | ౧ | మిర్యాలు | ,, | ౧ |
| గంధకం | ,, | ౧ | కరక్కాయలు | ,, | ౧ |
| వెలిగారం | ,, | ౧ | నెల్లికాయలు | ,, | ౧ |
| తాళకం | ,, | ౧ | తాడికాయలు | ,, | ౧ |
| లవంగం | ,, | ౧ | శుద్ధిజేసిననేపాళపప్పు | ,, | ౧ |
| శొంఠి | ,, | ౧ | | | |

వీటినికల్వములో వుంచిగుంటగలగరాకురిసముతో నాలుగఝాములు మర్దించి అల్లపురసాననాలుగుఝాములు మర్దించి వొకమాత్ర అల్లపురసానయిచ్చినవాయువులు మానును, తేనెలో యిచ్చినజ్వరములు మానును. అల్లపురసం తేనె మిశ్రము జేసిపుచ్చుకొంటె పిత్తములు, పిత్తవాయువులు, జ్వరములు, పిత్తజ్వరములు మానును. వాతము హరించును, శొంఠికషాయముతో యిచ్చినపిత్తవికారములు, మైకములు హరించును.

## ఇచ్ఛాపత్యము.

వాతవస్తువులు, శీతళ, జలుబువస్తువులు కూడదు.

## సన్నిపాతదోషములకు మృతసంజీవనరసము.

| | |
|---|---|
| పాదరసం | నాభి |
| గంధకం | |

ఈమూడింటికిసమం, వుమ్మెత్తపిత్తరాలు యీనాలుగింటికిసమం త్రికటుకం వీటిని నిమ్మపండ్లరసముతో రెండుదినములు మర్దించి అల్లపురసముతో వొకదినం మర్దించి, బిళ్ల జేసి ప్రమిదెలో నుంచి శీలమన్ను జేసి ఘుపుటం వేయవలెను. ఎత్తుకు నికందిగింజయెత్తు చొప్పున ప్రమాణం అనుపానవిశేషములు యిచ్చినట్టయితే సన్నిజ్వరము, మదనజ్వరము, దోషజ్వరము, జ్వరములు, అస్థిజ్వరములతో కూడా తీరును.

ముందుచెప్పినఅనుపానములుగూడ తేజోగి ప్రయోగించవలెను.

## జ్వరంజ్వరదోషముకు,

| | | | | |
|---|---|---|---|---|
| పాదరసం | వరహాయెత్తు | ౨ | కాంపురం | వరహాయెత్తు |
| నెల్లికాయగంధకం | ,, | ౧౦ | నాభి | |
| శుద్ధిజేసినరాపాడి | ,, | ౧౨ | | |

వీటినిమంచికలుబండపాలతో నాలుగుఝాములు మర్దించి పిండిగాచేసి లో నుంచి 5 దినములు యెండలో బెట్టిన భస్మమౌను. యీభస్మం రెండుగురిగింజలయెత్తు మరీచి వావకములో పుచ్చుకుంటె శీతళాన్ని హరించి జ్వరం జన్నిదోషములను



విదళించి శరీరమందు వుష్ణము గలుగజేయును. అల్లపురసం, తేనెవీటిలో మిశ్రముగాపుచ్చుకొనిన, మూర్చరోగములు మానును.

## తాళకమాత్ర.

| | | |
|---|---|---|
| రసం | నాభి | తామ్రభస్మం |
| గంధకం | ఇంగ్లీకం | తాళకం |
| మనశిల | అభ్రకభస్మం | హేమాకం |

ఈవస్తువులు కల్వమందుంచి వులిచింతాకురసముతో వొకదినం మర్దన, నిమ్మపులుసుతో వొకదినం మర్దన పులుసుదానిమ్మపండురసములో వొకదినము మర్దించి చిత్రమూలరసముతో వొకదినం మర్దించి బిళ్ల జేసి యెండబెట్టవలెయును.

## నల్లసీసభస్మము.

వావిలాకు వొక పెద్దమోపెడు ఆకు, పెద్దదిగా వెడల్పుగా వుండు గోనెపట్టలో పరచినల్లసీసపుతునకలు వరహాయెత్తు, అర్ధవరహాయెత్తు చిన్నచిన్నతునకలు పరచి పైన వావిలాకుపరచి దానిపైన వంగముతునకలు పరచునది.

ఈప్రకారం కావలసినమట్టుకు పరచి గోనెపట్టను ఘట్టిగా చుట్టి యేడుపిడకలతో పుటంబెట్టి చల్లారినతర్వాత యెత్తి మెల్లమెల్లగా బూడిదెనంతా తోసి కత్తితో సీసపుతునకలను మెల్లగా యెత్తుకొనునది. యీభస్మము తెల్లగానుండును. అనుపానములతో పుచ్చుకుంటె పైనచెప్పబడ్డవ్యాధులు మానును.

## త్రివంగభస్మము.

| | | | |
|---|---|---|---|
| శుద్ధిజేసిననల్లసీసము | పలం ౧ | శుద్ధిజేసినతగరము | పలం ౧ |
| శుద్ధిజేసిననాగము | ,, ౧ | | |

ఇవిమూడును వొకచట్టిలో వేసికరిగించి కరుగుము ఖనులో కొద్దిగా బంగిఆకు కొంచముకొంచము వేసికలియబెట్టేది. మూడుఝాములు మర్దించి బంగిఆకు వేయుచు రుద్దుచువచ్చేది. బంగారుచాయగా భస్మమౌను.

ఈత్రివంగభస్మము అగ్నిమాంద్యములకు వాడుకునేది. మిక్కిలి సంకరరోగములు హరించును.

వంగభస్మము.

| | | |
|---|---|---|
| వంగం | పలం | ౧ |

ఇప్పనూనెలో శుద్ధి జేసుకొని చట్టిలో వుంచి కరిగించి మూత్రకొని బిళ్ళగా తట్టి పెద్దచట్టిలో వుప్పు బోసి దానిమీద మఱ్ఱిఆకులు పరచి సన్నగా తట్టిన యీబిళ్ళ అందులో పెట్టి పైన మఱ్ఱిఆకులు పరచి పైన వుప్పు పరచి మూకుడు మూసి శీలచన్ను చేసి గా జేసి పొయ్యిమీద నుంచి వాతాగ్నిగా రెండు జాములు వేయవలెను. బిళ్ళ భస్మమగును. దీనియెత్తు కొనవలసిన అవుషధములు ప్రయోగము లలో రోగములయందు వాడుకొనునది.

మరియును ప్రత్యేకముగా అన్ని రోగములకు నెయ్యి, తేనె యిత్యాది అనుపానములలో వాడుకొనునది.

నల్లసీసభస్మము.

నల్లసీసము కరిగించి యిప్పనూనెలో 11 మాలు బోసిన శుద్ధి యగును.

అవల.

ఈ వంగాన్ని చింతాకు పలచనగా రేకు తట్టి పలం వంగ రేకునకు వొక వరహా యెత్తు మీరం నల్లతులసి ఆకురసముతో మర్దించి వంగరేకునకు దళముగా పోసి ఆనిచ్చి చిన్న ప్రమిదెలో బెట్టి పైన మూతమూసి శీలమన్ను జేసి 100 పిడకలపుటం వేయునది. భస్మమగును. యీభస్మము కల్వమందు నిచ్చి,

| | | |
|---|---|---|
| నిమ్మపుప్పులు | వరహాయెత్తు | ౧ |

పెట్టి వుప్పు వేసి మర్దించి బిళ్ళ జేసి యెండబెట్టి ప్రమిదెలో నుంచి శీలమన్ను జేసి 20 పిడకల పుటం వేసేది. భస్మమగును.

నాగభస్మము.

శుద్ధి జేసిన నాగం పలచగా రేకు గా తట్టి.

| | |
|---|---|
| సప్పోరం | శంఖపాషాణం |
| పూరం | |



ఇవి వుమ్మెత్తరసముతో మర్దించి నాగానికి కవచమిచ్చి ప్రమిదెలో వుంచి శీల జేసి ఘనపుటం వేయునది.

నాగభస్మము.

తాళకము నల్లద్రోండాకు రసముతో మర్దించి వొక పలం నాగానికి లేపనము చేసి యెండించి ప్రమిదెలో నుంచి శీలజేసి యెండించి 50 పిడకల పుటం వేయునది భస్మీకరించును.

ఈభస్మము నెయ్యి, తేనె, వెన్న యీ అనుపానములతో పుచ్చుకొనన మూలరోగములు, నాభిపుండ్లు, పసిమి రోగములు మొదలైనవి పోవును.

నాగము యిప్పనూనెలో పదునొకండుమార్లు కరిగించి పోసి శుద్ధి చేసి బిళ్ళగా తట్టి రావి ఆగ్నేరు పెళ్ళ ట్టతో కవచమిచ్చి ప్రమిదె యందుంచి 30 పిడకలతో పుటం వేయునది. భస్మమగును.

ఈభస్మం సకలపనులకు ప్రయోగపడును.

కాలకంఠ మహా నారాయణ సింధూరము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| రసభస్మం | పలం | ౨ | తెల్లసీసభస్మం | పలం | \| |
| నేల్లి కాయగంధకం | ,, | ౧ | సత్తుభస్మం | ,, | ౪ |
| పత్రితాళకం | ,, | ౧ | నల్లసీసభస్మం | ,, | \| |
| మనసిల | ,, | ౪ | తామ్రభస్మం | ,, | \| |
| రససింధూరం | ,, | ౪ | అపరంజి రేకు | వర | ౧\| |
| ఇంగ్లీకం | ,, | \| | నాభి | పలం | ౧ |
| సరిగ వెండి | ,, | \| | | | |

ఇవి అన్నికల్వములో నుంచి పొడిజేసి స్వర్ణ కలగర రసములో అనగా పసుపు పచ్చ పూలు పూసే గుంటగలగరాకు రసముతో నాలుగు ఝాములు మర్దించి మంచి కలుబంద పూలరసముతో నాలుగు ఝాములు మర్దన, మోదుగపూల రసముతో 2 ఝాములు మర్దన, షావిరి పూల రసముతో రెండు ఝాములు మర్దన,

తర్వాత,

నిమ్మపండ్లరసములో మెట్టప్రత్తిపూలు వేసి వూరనిచ్చి నిమ్మఫలులను తెల్లగించి పిమ్మట ఆపూలు మెత్తివేసి వంచుకొని రెండు ఝాములు మర్దించి యెండలో యెండించి కుప్పెలో బోసి కుప్పెనోరు మూసి శీల చేసి వాలుకాయంత్రములో బెట్టి దీపాగ్నిగా 8 ఝాములు కామలాగ్నిగా 8 ఝాములు గాఢాగ్నిగా 8 ఝాములు మంట వేసి చల్లార్చి యీకుప్పెను విప్పి చూచి తెలుపు, యెరుపు గలిసిన చాయగా వుండును. అనగా యీసింధూరము పూచావర్ణముగా వుండును.

ఈసింధూరము అర్ధగురిగింజప్రమాణం తేనెలో పుచ్చుకుంటె తీరనిగుల్మరోగములు 8 ను కడుపులో వుండేబల్లలను, మహోదరములును, శూలరోగములును, పాండురోగములును, నంజురోగములను, అగ్నిమాంద్యములును, అతిసారరోగములు, మూలగ్రహణులును నివారణమౌను.

ఈఔషధము తిప్పసత్తులో మిశ్రమముగా 40 దినములు పుచ్చుకొంటె అశ్రిస్త్రీగత మేహములు, నాశిగత, మాంసగత వ్రణములను, మేహవెట్టలును, గర్భకారకములును, బిందుస్ఖలితములును, నోటిపుండ్లును, కపాలవ్రణములును, విదాహములును, నేత్రరోగములును హరించి దేహమునందు రక్తవృద్ధిగలిగి దేహము మిక్కిలి బంగారుచాయగా వుండును. బలము గలుగును.

ఇందుకు పత్యము లేదు.

మిక్కిలి వ్యాధిబలముగా వున్నవారలకు తగునైన పత్యము బెట్టవలెను.

నల్లసీససింధూరము.

నల్లసీసము మూసలో నుంచి కొలిమి నిప్పులయందు బెట్టి కరిగించి నిమ్మపండ్ల రసములో బోసేది 7 మార్లు పోయువది.

తిరుగా కరిగించి నువ్వులనూనె 7 మార్లు బోయువది.

ఆవుపేడలో 7 మార్లు కరిగించి పోయవలెను.

ఆవుపంచితములో 7 మార్లు కరిగించి పోయునది.

ఉలవకట్టులో 7 మార్లు కరిగించి పోయునది.

తిరుగా కాడిలో 7 మార్లు కరిగించి పోయవలెను.



ఈప్రకారం వాకొక్కకరసములో 7 సిమార్లు కరిగించి పోసి తేబాగా శుద్ధియౌను.

ఈప్రకారము శుద్ధి చేసిన నల్లసీసము 4 పలాలు.

ఒకచట్టిలో వేసి శుద్ధి చేసిన పాదరసం పలం 1 అందులో వేసి కరిగించి పైడితంగేడు పంచాంగం సమూలం చిన్నచిన్నతునకలుగా జేసుకొని చట్టిలో వేసి నాలుగు ఝాములు చిన్నదిగా వుండే యినుప గడ్డపారతో గాని తంగేడి కట్టె మొద్దుకట్టెతో రుద్దుతూ వచ్చేది సింధూరించును. నాలుగు ఝాములును తంగేడి సమూలం కొద్దికొద్ది వేసి రుద్దుతూ వచ్చేది.

తర్వాత.

కాలుఝాము పూరికె రుద్ది వేంశేది. సింధూరమౌను.

ఈసింధూరము నెయ్యి, తేనె, వెన్న యీలాటి అనుపానములో పుచ్చుకుంటె శుక్లమేహములు, రక్తకుసుమరోగములు, మూత్రకృచ్ఛ్రాలు, బహుమూత్రములు, నీరుకట్టు, శుద్ధకట్టు, కల్లుకట్టు మొదలైనవి మానును.

నల్లసీసభస్మం.

శుద్ధిజేసిన నల్లసీసము పలం ౧౦

ఒకొక్క వరహా యెత్తు తునకలుగా జేసిన నల్లతుమ్మచక్క పదిపీశలు రోటియందు బాగా దంచి గడ్డపారతో మెత్తగా దంచి గోనెపట్టలో కొద్దిగా పరచి కొని సీసపుతునకలు పరచి పైన కొంచెము తుమ్మచక్క పొడి పరచి తిరుగా సీసము తునకలు పరచి పైని తుమ్మచెక్క పరిచేది. యీప్రకారము యావత్తు తుమ్మపట్టయందు గుచ్చి గోనెపట్టయందు గట్టిగా చుట్టి కట్టి గంజిగుంటలో వేసి పిటకలతో పుటం బెట్టేది. భస్మీకరించును. యీసీసపుతునకలు పైన ఆకుపచ్చవర్ణముగా వుండును. బియ్యపుగింజప్రమాణము నేతితో గాని, వెన్నతో గాని పుచ్చుకుంటె మేహవెట్టలు, పశిమి తెలుపురోగములు, బహుమూత్రములు మొదలైనవి హరించును. మిక్కిలి దీపనము గలుగును.

అభ్రకసింధూరము.

కృష్ణాభ్రకం శుద్ధి జేసినది పలం 1

తెల్లజిల్లేడివేళ్ళరసముతో 4ఝాములుమర్దనజేసిబిళ్లజేసి యెండబెట్టిబాగాయెండినతర్వాతప్రమిదెలోవుంచిచీలమట్టిజేసి100పిడకలతోపుటంవేసేది. తిరుగాయీప్రకారము5పుటములువేసేది.

మొదటిపుటంనూరుపిడకలుకడమనాలుగుపుటములు30పిడకలతోపుటించవలయును.

ఆవల.

వామిటిఆకురసముతోవొకపుటం, స్వర్ణగలగరరసముతో వొకపుటంవేసేది. సింధూరించును.

కాంత సింధూరము.

సూదిఅంటురాయిపొడి ౫ పలాలు.

కొలిమినిప్పులలోయెఱ్ఱగాకాచికాచిగోమూత్రంబులో7మార్లువేసి.

తర్వాత,

ముగిలిచండ్లరసముతో నాలుగుఝాములుమర్దనజేసి యెండబెట్టిబిళ్ళజేసి పెద్దప్రమిదెలోబెట్టిపైనపెంకుమూసిశీలమట్టిజేసియాభైపిడకలతో పుటంవేసేది. మెత్తుకొనికల్వములోవుంచితిరుగాపైనరసంవిడిచి40పిడకలతోపుటంవేసేది.

మరల,

కల్వమందునిచ్చిపైనరసంవిడిచిమర్దించి25పిడకలతో పుటంవేసి సంగదురదగండిఆకురసముతోవొకపుటం.

ఆవల,

గొలిమిడిఆకురసములోవొకపుటంవేసేది. సింధూరించును. యీసింధూరముపూచావర్ణములోమెరుపువర్ణముగావుండును. యీసింధూరముగురిగింజప్రమాణంతేనెలోపుచ్చుకొంటెమేహజ్వరములుమానును.



అనుపానములు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| గుంటగలగరాకుచూర్ణము | పలం | ౧ | మిర్యాలు | పలం | ౧ |
| నీరుగొబ్బివేళ్ళు | ,, | ౧ | పిప్పళ్ళు | ,, | ౧ |
| దురదగొండివేళ్ళు | ,, | ౧ | కరక్కాయలు | ,, | ౧ |
| గుంటగలగరవేళ్ళు | ,, | ౧ | నెల్లికాయలు | ,, | ౧ |
| ఆగ్దొండవేళ్ళు | ,, | ౧ | తాడికాయలు | ,, | ౧ |
| నూగుదోసవేళ్ళు | ,, | ౧ | చిత్రమూలం | ,, | ౧ |
| కలుబందవేళ్ళు | ,, | ౧ | తామరగడ్డ | ,, | ౧ |
| కూరపసుపు | ,, | ౧ | అతివసధురం | ,, | ౧ |
| యేలకులు | ,, | ౧ | భారంగి | ,, | ౧ |
| శొంఠి | ,, | ౧ | | | |

ఈదినుసులుయెండబెట్టికొట్టి చూర్ణముజేసి వస్త్రఘాళితముచేసిపదిపలాలుచీనాచక్కెరపాకంచేసియీచూర్ణముయిందులోకలియబోసి కొద్దిగాతేనెవిడిచిలేహ్యభాగముగాజేసిపూటకు1-కి నెల్లికాయప్రమాణంలేహ్యముమెత్తుకొనియిందులో కాంతసింధూరంరోగబలాబలముచూచుకొనివొకటి రెండుగురిగింజలప్రమాణముమిశ్రమముచేసుకొనియిరువైదినములు మండలందినములుపుచ్చుకుంటె

ఇందునతీరేవ్యాధులు.

మేహానంజులు, మేహవాయువులు, పిత్తవాయువులు, శ్వేతమేహములు, గ్రహణి, అతిసారపాండువలు, కరిమేహములు, పుష్టములు పాండుజన్నితమైన గుల్మములు, బల్లలు ఉదరబల్లలు, మాంసబల్లలు మేహజ్వరములు మొదలైనవి తీరును.

ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | వంకాయ | మునగకాయ |
| కందగడ్డ | పెద్దచిక్కుడికాయ | పందిలిలోచినబీరకాయ |
| కాచివరుగులు | పుస్తివరుగులు | దొండవరుగులు |
| బుడమదోసవరుగులు | వానుదుకాయవరుగులు | పుప్పులోపూరినఅల్లం |
| వడతునకలు | ఆవుపాలు | |

ఇవిఅనుకూలంవులుసుపాగాకులాహారిపస్తువులుకూడదు. రోగములు హారించిఆరోగ్యములు♦

అయసింధూరం, ఇదేఇనుమపొడితోఅయ్యేసింధూరము.

| | | | |
|---|---|---|---|
| ఇనుమురాపొడి | పలం ౧ | శుద్ధిజేసిననెల్లికాయగంధకం | పలం ౧ |

ఇవిరెండునుకల్వములోవేసికలబందపాలుతో నాలుగఝాములుమర్దనజేసి, బిళ్ళజేసియెండబెట్టిప్రమిదెలోవుంచిశీలమన్నుజేసియెండబెట్టి40పిడకలతోపుతంబెట్టితిరుగాకల్వమందువుంచికలబందపాలుతోమర్దించి15పిడకలపుతం♦

తర్వాత,

కల్వములోవేసిపసుపుపూలుపూచేగుంటగలగరఆకురసముతోమర్దించి బిళ్ళజేసియెండబెట్టిప్రమిదెలోవుంచిశీలమట్టిజేసియెండనిచ్చి40పిడకలతో పుతంబెట్టేది. అరుణోదయంవలెసింధూరించివుండును♦

ఈసింధూరంఅర్ధగురిగింజలేకగురిగింజప్రమాణంతేనెలోపుచ్చుకుంటే- వున్నములు నంజులు, పాండువలు, మేహవాయువులు, కామెర్లుహారించిదేహమందుండేనరములకుబలముకలుగజేసును. అనుపానములయందు అన్నిరోగములు హారించును. ఇచ్చాపత్యము♦

మరిన్నిఅయసింధూరము.

| | | | |
|---|---|---|---|
| అయరాపొడిశుద్ధిజేసినది | పలం [illegible] | కాంతం | పలం ౧ |
| పాదరసం | ,, ౧ | తాళకం | ,, |
| నెల్లికాయగంధకం | ,, ౧ | వలాందయింగ్లీకం | ,, |

ఇవికల్వములోవుంచిదొండాకురసముతో నాలుగుఝాములుమర్దనజేసి బిళ్ళజేసిప్రమిదెలోవుంచిశీలమన్నుజేసినూరుపిడకలతోపుతంవేసియెత్తుకొనిగుంటగలగరాకురసముతోనాలుగుఝాములునీరుగొబ్బిరసముతో నాలుగుఝాములుయీరాసములతోమర్దించిపుతంబెట్టేది. ఒక్కొక్కరసముతోమర్దించివొక్కొక్కపుతంసింధూరించును. మిక్కిలికారముగలిగియుండును



ప్రమిదెలోవుంచిపైనప్రమిదెమూసిశీలమన్నుజేసిగజపుతంబెట్టి సాంగశీతలమైనతర్వాతయెత్తుకొనికల్వములోవుంచిచిత్రమూలకషాయాన రెండుదినములుమర్దించిమినపగింజలప్రమాణంమాత్రలుజేసిడబ్బియందుభద్రపరచి♦

| | | |
|---|---|---|
| యింగువ | శొంఠి | పిప్పళ్ళు |
| మిర్యాలు | కర్పూరం | |

సమంకూర్చియిందులోవొకమాత్రయిచ్చినట్టయితే మహాసన్నిపాతం, వాయువులుతీరును. అనుపానములెరిగియిచ్చినట్టులయితే క్షయలు, శ్వాసకాసలు పాండువలు, మేహజ్వరములు, గుల్మరోగము, బల్లలుమొదలైనరోగములుతీరును

ఈఅవుషధములువుపయోగపరచినయెడలచక్కగాగురిగుణములెరిగిఆయారోగమునకుతగినఅవుషధముచ్చిన్నవయస్సుగలవారికిపెద్దవయస్సుగలవారికిబలవంతులకుదుర్బలులకుయెంతెంతప్రమాణమువాడవలెనోఅంతంతప్రమాణముతెలుసుకొనివాడవలెను. ఎవరెవరియేయేపత్యములుపెట్టవలెనో యెరిగిపత్యములుచెప్పవలెను. ఇట్లనివైద్యశాస్త్రపద్ధతి♦

సకలమేహములకున్నుకారం.

| | | | |
|---|---|---|---|
| పాదరసభస్మం | పలం ౧ | నాభి | పలం ౧ |
| గంధకభస్మం | ,, ౧ | పగడపట్టభస్మం | ,, ౧ |
| తాళకభస్మం | ,, ౧ | ముత్యపుచిప్పలభస్మం | ,, ౧ |
| వెలిగారభస్మం | ,, ౧ | పటికారభస్మం | ,, ౧ |
| శెంకుభస్మం | ,, ౧ | | |

వీటెనికల్వమందువుంచికలుబందరసముతోవొకదినంమర్దన, నిమ్మపండ్లరసముతోవకదినంమర్దించిబిళ్ళజేసి8దినములు యెండలోబెట్టి బాగాయెండనిచ్చి మంచిపరవుటట్లఘట్టిచట్లగాతీసుకవచ్చిఅడుగుచట్టలోగుంజుతీసివేసిన కలబందమట్టలతునకలుపరచిదీనిపైనపైనబిళ్ళబెట్టిబిళ్ళపైనకలుబందతునకలుపరచిపైనచట్టిసందులేకుండామూసిఘట్టిగాయెల్లమన్నుతోగుడ్డలుపన్నెండుశీలవన్నులుజేసియెండబెట్టిబాగాయెండినతర్వాతపొయ్యిమీదనాలుగు బీరకఱ్ఱలతోదీపాగ్ని

గాఢాగ్నిగా గాఢా ౨ గా ౮ ఝాములు మంట వేసి వొకదినం చల్లారనిచ్చి శీలమన్ను తీసి వేసి అందులో వున్న ఔషధమును యెత్తుకొని కల్వములో వుంచి,

| | | | | | |
|---|---|---|---|---|---|
| కుందనపు రేకు | వరహాయెత్తు | ౧ | కస్తూరి | వరహాయెత్తు | ౧ |
| ముత్యములు | ,, | ౧ | రుద్రాక్ష | ,, | ౧ |
| పగడములు | ,, | ౧ | అక్కలకర్ర | ,, | ౧ |
| పచ్చకర్పూరం | ,, | ౧ | సరిగె వెండి | ,, | ౧ |

ఇవి కల్వములో వుంచి పొడిగా నూరుకొని పైన మందును యిందులో కలుపుకొని చనుబాలుతో నాలుగు ఝాములు మర్దన, నల్లతుళసి ఆకురసముతో నాలుగు ఝాములు మర్దన, దానిమ్మపండ్లరసములో నాలుగు ఝాములు మర్దన జేసి కజలికుప్పెలుగా గట్టి సాంబ్రాణి పొగ వేసి దేవిపూజ, భైరవిపూజ, వినాయకమూర్తి పూజలు జేసి కర్తకొలదీ అన్నదానము జేసి అర్ధగురిగింజ ప్రమాణం తేనెలో గాని చనుబాలలో గాని యిచ్చినట్లయితే జన్నిదోషములు, జ్వరములు మానును.

వాకుడు చూర్ణములో గాని, వాకుడు లేహ్యముగాని యీ ఔషధం పుచ్చుకొంటె మేహక్షయలు, రక్తక్షయలు, శ్వాసకాసలు, వుబ్బసములు, కఫవాతరోగములు హరించును.

అశ్వగంధి లేహ్యములో గాని, అశ్వగంధి చూర్ణములో గాని పైని ఔషధము మిశ్రమము చేసి పుచ్చుకొంటె అస్థిగతజ్వరములు, శల్యగతజ్వరములు, పురాణజ్వరములు మానును. తేనెలో పుచ్చుకోనేది.

దేహతత్వమును తెలిసి అనుపానములును తెలిసి కషాయములలో యిస్తే 64 జ్వరాలు హరించును.

కాలుమండలం, అరమండలం, వొకమండలం యీ ప్రకారము రోగబలముకొద్ది ఔషధము సేవించితే సకలరోగములున్ను హరించును. ఇందుకు రోగములకు తెలిసి పథ్యములు బెట్టవలయును.

చక్కెర, అడ్డసరపు ఆకురసమునగాని లేక తమాలపత్రం దాల్చిని యేలకులు అగరు చందనము వీటి చూర్ణములో సేవించితే తుష్టిపుష్టి కామోద్దీపనము గలుగజేయును.



మరిన్ని.

శంఖపుష్పరసముతో పుచ్చుకొంటె వాంతులు మానును.

గంధపుచెక్క కషాయముతో చక్కెర కలుపుకొని సేవించిన రక్తపిత్తము మానును.

మానిపసుపుచూర్ణము, తేనె, చక్కెర కలుపుకొని సేవించిన మేహరోగములు, ప్రమేహములు మానును.

పిల్లపీచర రసమున చక్కెర జేర్చి తేనె జేర్చి పుచ్చుకొంటె అమ్లపిత్తము నివర్తించును.

మరిన్ని

మిర్యాలు చూర్ణము చక్కెర మిశ్రమముగా పుచ్చుకుంటె అజీర్ణములు, మాంద్యములు, మేహవాయువులు మానును.

నిత్యమున్ను చనుబాలులో సేవించిన యేనుగకు కలిగినబలము కలుగును. ఎర్రటెంకాయనీళ్లతో పుచ్చుకొంటె దేహశోషలు మానును. ఈదివ్యౌషధమువలన అనేకరోగములు హరించును.

తాళకభస్మము.

| | |
|---|---|
| తాళకం | పలం ౧ |

దానికలో వుంచి పొయ్యిమీద బెట్టి వేపాకుదంచి రసంతీసి ౮ ఝాములు చురుకిచ్చేది.

తర్వాత,

నిమ్మపండ్లరసముతో మర్దించి బిళ్ల జేసి యెండలో బెట్టి యెండినతర్వాత ప్రమిదెలో వుంచి శీలమన్ను జేసి పుటం వేసి యెత్తుకొని వేపాకు నూరి కవచమిచ్చి యెండబెట్టి శీలమన్ను జేసి గజపిడకలపుటం వేసేది. భస్మమౌను. ఈభస్మం సకలమందులకు వుపయోగించుకోనేది.

వంగసున్నము.

| | | | |
|---|---|---|---|
| నల్లసీసం | పలం ౧ | పాదరసం | పలం ౧ |

ఇవి రెండున్ను ద్వందించుకొని కల్వములో పోడి జేసి దీనిలో అయిదు మార్లు కాచిన పెట్లుప్పు రెండు పలాలు పైన దానిలో వేసి నిమ్మ పండ్లరసముతో నాలుగు జాములు మర్దన జేసి బిళ్ళ జేసి యెండలో బెట్టేది. బాగా ఘణేల్ అని శబ్దించేవరకు యెండ నిచ్చి చిన్న పిడకలలో యీ బిళ్ళ వుంచి పైన మూత సందు లేకుండా అమర్చి ఘనమైన శీల మట్టి జేసి యెండించి 8 పిడకలతో పుటం వేసేది. సున్నమౌను. శివశక్తిపూజ, భైరవ పూజ, గణపతి పూజ జేసేది॥

ఆవల,

| | |
|---|---|
| తురుసుగడ్డ | వరహాయెత్తు ౧ |

ఈ సున్నము 3 వరహాల యెత్తు చిన్న పింగాణిలో వుంచి నోటి అమృతము బోసి మర్దించి తురుసుగడ్డకు కవచమిచ్చి పింగాణిలో బెట్టి తీవ్రమైన యెండలో మూడు దినములు యెండ బెట్టి చీలమన్ను జేసి పరాశక్తిని ధ్యానించి వొకపిడక పుటం వేసేది. ఈ తురుసు సున్నమౌను॥

ఈ సున్నము రసబద్ధకము జేసును, యీ సున్నమువలన 64 సరుకులున్ను సున్నమౌను, సరకులన్ని కట్టును॥

తాళక సింధూరము.

| | |
|---|---|
| తాళకం | పలం ౧ |

బానికెలో బెట్టి పొయ్యి మీద వుంచి దీపాగ్నిగా మంట వేస్తూ గాడి దెగడ పాకు రసముతో నాలుగు ఝాములు చురుకిచ్చి,

తర్వాత,

ఈ మూలిక నైనూరి పైన తాళకానికి కవచమిచ్చి శీలమన్ను జేసి కొద్ది శఘతగిలేటట్టు పుటం వేసేది. ఈ ప్రకారం మూడు మార్లు లఘుపుటములుగా జేసి,

తర్వాత,

పలచటి పెంకులో యిటికె రాయి పొడి బోసి దీని పైన తాళకం బెట్టి పైన పసురుబోసి పైన యిటికె పొడి బోసి పైన పెంకు మూసి శీలమన్ను జేసి యెండలో బెట్టి 5 పిడకలతో పుటం వేసేది. సింధూరించును॥



ఈ సింధూరము బియ్యపు గింజ ప్రమాణం తేనెలో పుచ్చుకొంటే మేహాతీయలు, ఉబ్బసములు, కఫజ్వరములు, రక్తకోశి, మేహవ్రణములు, మేహజ్వరములు మేహవాయువులు మొదలైనవి తీరును॥

అనుపాన లేహ్యములు చూర్ణములలో యిచ్చేది. రోగబలాబలము గుర్తెరిగి పత్యము బెట్టవలయును॥

ఉక్కు భస్మం.

| | |
|---|---|
| ఉక్కు పొడి | పలం ౫ |

తెల్లటి పింగాణిలో వుంచి పింగాణి నిండుగా తెల్లజిల్లేడి పాలు బోసి యిరువై దినములు యెండలో బెట్టేది. తెల్లపూచి సున్నమౌను. యీ సున్నాని సకల ప్రయోగములకున్ను వాడుకునేది॥

గంధక దీక్ష.

| | | | |
|---|---|---|---|
| పాదరసం | పలం ౬ | నెల్లికాయ గంధకం | పలం ౧౨ |

గంధకాన్ని కరిగించి రసాన్ని ద్వందించుకొనేది బాగు వలెనుండను రెండు పలాలు చిత్రమూలం పట్టపొడి జేసి చట్టిలో బోసి బొగ్గువలె వుండే రసగంధకాన్ని పైన వుంచి తిరుగాదీని పైన చిత్రమూల పొడి బోసి మంట వేసేది. యీ ప్రకారం పది మార్లు మంట వేసేది॥

ఈ పదిదీక్షలు చేసిన తర్వాత 10 పలాలు రసం కల్వములో వుంచి దీక్ష జేసిన మందు వొక పలి మెదు కల్వములో వేసి వెర్రిఅత్తిపాలు బోసి మర్దించి బిళ్ళ జేసి ప్రమిదెలో వుంచి శీలమట్టి జేసి శివపూజ, కాళిపూజ జేసి వొకటి చిన్నర పిడక పుటం వేసి ఎత్తుకొనేది. యీ గంధక దీక్షను సకల అవుషధములకు సాంగోపాంగ మెరిగి వుపయోగపరచుకొనేది॥

| | |
|---|---|
| కల్లుప్పు భస్మం | పలం ౫ |

పింగాణిలో వేసి మునగాకు రసం పావు సేరు, చనుబాలు పావు శేరు యీ రెండున్ను వుప్పులో బోసి యెండలో బెట్టేది. చుండిన తర్వాత ఆళాకు చనుపాలుతో కల్వములో వేసి మర్దించి బిళ్ళ జేసి పెంకులో బెట్టి సందు లేకుండా పైమూత మూసి శీలమన్ను జేసి యెండ బెట్టి కుక్కుటపుటం బెట్టేది. భస్మమౌను యీ భస్మమన్ని పనులకు వుపయోగించుకొనేది॥

### తురుశిగురునున్నం.

తురుశి పలం ౪

తేనెలో వొకదినంపూర వేసికడిగియెండనిచ్చి,

| | | | |
|---|---|---|---|
| సూరత్తుకర్పూరం | వరహాయెత్తు ౧ | తేనెగజులు | వరహాయెత్తు ౧ |
| పునుగు | పెద్దరూకయెత్తు | సవ్వీరం | ౧ |

నాలుగుసరుకులు చనబాలుబోసిమర్దించి పైనతురుశుగడ్డకుకవచమిచ్చిబాగాయెండనిచ్చి పాతచింతపండను,వి త్తనములువీనెలులేకుండా వొకచిన్నదుత్తలో వేసిచిన్నవాండ్లమూత్రము బోసిబాగాచుండిపోయేట్టుకాచుకొనిచుండినతర్వాతతురిశగడ్డనుఅందులోవుంచిపైమూతవుంచిశీలమన్నుఘట్టిగాజేసియెండనిచ్చిభైరవపూజ, దేవిపూజజేసి7పిడకలతోపుటంవేసేది. కడుంగారసున్నమౌను●

### పగడభస్మము.

పగడముబపలుకులుగాజేసిపుల్లటిపెరుగులోవొకదినంపూరనిచ్చి మరునటిదినంకడిగివేసియెండబెట్టివొకచట్టిలోవాకుడుసమూలంనలియగొట్టిచట్టిలోసగంబోసినీనిపైనపగడముబతునకలుబోసిపైనవాకుడు వేసిశీలమట్టిజేసి మూరెడుపుటంబెట్టెది.భస్మమగును●

యీభస్మమునేతిలోగాని, తేనెలోగానిపుచ్చుకొంటెదగ్గులుమానును●

వాకుడుచూర్ణములోపుచ్చుకొంటెమేహదగ్గులుమానును. తాళీశపత్రిచూర్ణములోపుచ్చుకొంటెవుష్ణములుహరించును. ఖండాద్రిచూర్ణములోపుచ్చుకొంటెవాంతులు,కడుపులోమంటలు, పిత్తవాయువులుమానును. ఇందుకుయిచ్చాపథ్యము●

### గరుడగంధకభస్మము.

గంధకాన్నికల్వమందుంచిదుష్టపాకురసముతోమర్దించిబిళ్ళజేసిప్రమిదెలోవుంచిఘట్టిగాశీలమన్నుజేసి రెండుపిడకలతోపుటంవేసేది. భస్మమౌను●



### మరిన్ని.

వడ్లమునుగ ఆకురసములో మర్దించిపుటంవేయనుభస్మమౌను●

### ఇంగ్లీక పతగం.

ఒకపలంయింగ్లీకముచానికెలోబెట్టివొకవీసెయెఱ్ఱగడ్డలనుదంచి రసముతీసుకొనివొకపలంసాంబ్రాణిపొడిజేసియెఱ్ఱగడ్డలరసములోకలిపిదానికెనపొయ్యిమీదనుంచినెమ్మదిగానిదానముగాచురుకిచ్చేది●

### ఆవల.

ఒకచిన్నదుత్తలోయిటికెరాయిపొడిబోసి అందుమీదవుప్పుబోసి దీనిమీదపైనయింగ్లీకముపలుకులుచేసివుప్పుమీదవుంచిపైనమూతమూసి ఘట్టిగాశీలమట్టిజేసిపొయ్యిమీదబెట్టినాలుగుఝాములుకమలాగ్నిగామంటవేసేది●

పైనమూతయందుపరంగించియుండును. అనుపానములలో యిచ్చినట్టైతెజన్నిజ్వరములు,మేహశల్లులు, మేహవ్రణములు,భగంధరములు, యీటిలుమొదలైనరోగములుహరించును. ఇచ్ఛాపథ్యము●

### తామ్రభస్మము.

తామ్రంచింతాకుపలచనంగా రేకులుగాగొట్టిపొగాకుసమూలందంచి రసంతీసి రేకులనుకాచికాచియిందులోముంచిముంచివొకపలం తామ్రరేకులకుఆరుపలములపొగాకురసంవొకదుత్తలోబోసి పైనరేకులనుమర్దించి పొయ్యిమీదవుంచిమంటవేసేది.రసముతోచుండినతర్వాతయెత్తుకొనివొకమిటివెళ్ళ పట్టుకట్టుకవలెమారిగొప్పవెలగకాయంతముద్దచేసియీముద్దనుమూసగాజేసితామ్రరేకులనువుంచికొంచముగాతురుశుపొడ వేసిమూసమూతమూసిశీలమట్టిఘట్టిగాజేసియేడుపిడకలతోపుటంవేసేదిభస్మమగును,సిద్ధము●

### వెండిభస్మము.

వెండినిపలచని రేకులుగాకొట్టించిపొగడపూలరసములో వెండిరేకులనుకొలిమినిప్పులోకాచికాచియిరువైవొకటసారిపొగడపూలరసములోవేసేది వెట్టయౌను●

### తర్వాత,

హేమమాక్షికముకుయింగ్లీకమునుచేర్చినిమ్మపులుసుతోమర్దించి వెండిరేకులకుపట్టించిపలచగావుండేప్రమిదెలోవుంచిశీలమన్ను జేసినలుబైపిడకలతో పుటంవేసేది॥చల్లారినతర్వాత తిరుగాపైనమందునుపూసి యిరువైఅయిదుపిడకలతోపుటంబెట్టేది,భస్మమగును॥

ఈవెండిభస్మమున అర్ధగురిగింజయెత్తుసున్నములో,నెయ్యిలోగాని పుచ్చుకొంటే॥ప్రమేహములు,శల్దిమేహములు,వృష్ణవాయువులు,బహుమూత్రములుమానును॥

తేనెతోపుచ్చుకొంటే మేహవాయువులు,హరించును, లేహ్యములుజేసిపుచ్చుకుంటే॥యింకాఅనేకరోగములుమానును॥

### స్వర్ణభస్మము.

స్వర్ణపురేకులనుకాతిరాయినినిమ్మపులుసుతోమర్దించి స్వర్ణపురేకులకుపట్టించికాచేది,ఈప్రకారం7మార్లుపట్టించికాచితేశుద్ధి,పెట్టయ్యాను॥

యీరేకునుయెర్రగావుండేమండ్లతోటకూరనూరియీముద్దలో స్వర్ణరేకులనుకవచపిచ్చియెండనిచ్చిశీలమన్నుజేసిగజపుటంవేసేది,భస్మమగును॥

### అన్నభేది సింధూరము.

అన్నభేదినికల్వమందుంచినిమ్మపులుసులో॥రెండుఝాములుమర్దనజేసిబిళ్ళజేసియెండబెట్టిప్రమిదెలోబెట్టిప్రమిదెమూసిశీలమన్నుజేసియెండనిచ్చి 30పిడకలతోపుటంవేసేది,తర్వాతదొండాకుపసురుతోవొకఝాముమర్దించి యెండబెట్టియీబిళ్ళనుప్రమిదెలోవుంచిశీలమన్నులిచ్చి 20పిడకలతోపుటంవేసేది, సింధూరించును॥

యీసింధూరమునుగురిగింజప్రమాణము అనుపానములయందుపుచ్చుకొంటెజ్వరములు,వాయువులనుహరించును,పాండువులనువాపునుహరించును.



### పాల్తుత్తభస్మము.

ఒకపలంపాల్తుత్తమునుకల్వములోవుంచి రుద్రజడఆకుపసురుతో మర్దించిబిళ్ళజేసియెండబెట్టిప్రమిదెలోబెట్టిశీలమన్నుజేసిఅయిదుపిడకలతోపుటంవేసేది.భస్మమౌను॥

### కదళీఫలభస్మము.

ఒకచిన్నదుత్తలోఅరటిపండ్లముక్కలనువేసినల్లేరురసముబోసి శీలజేసిగుంటత్రోవ్విమూరెడుపుటంవేసేది॥

7965

### రాతినారభస్మము.

రాతినార పలం ౧

కల్వములోవుంచితెల్లబూడిశఆకురసముతో రెండుఝాములుమర్దించి బిళ్లజేసియెండబెట్టి ప్రమిదెలోవుంచిశీలమట్టిజేసిపుటంవేసేది, యీప్రకారముమూడుపుటాలుబెట్టేది,భస్మీకరించును॥

ఈభస్మముచలవమిర్యాలుచూర్ణముచేసిచీనాచక్కెరకల్పుకొని యిందులోరాతినారభస్మమునుమిళితముచేసుకొనిపుచ్చుకొంటెనీరుచురుకులు, నీరుకట్టుప్రమేహము,వృష్ణములుతీరును॥

### ఉక్కుభస్మము.

ఉక్కుఆకురాయిపొడిగారాచుకొనితెల్లపింగాణిలోవుంచి పుల్లటిదానిమ్మపండ్లరసముబోసియెండలోవుంచేదిమూడుదినములుయెండలోబెట్టితే భస్మమవును॥

### తాళకభస్మము.

శుద్ధిజేసినపత్రతాళకాన్నికల్వములోవేసిమర్రితాలుతోమర్దించితర్వాతజముదుపాలుతోమర్దన,మెలితిరిగినబొంతజముదుపాలుతోమర్దన, తెల్లజిల్లేడిపాలుతోమర్దించిబిళ్ళజేసియెండబెట్టికొత్తచట్టిలోరావిచెక్కబూడిదెనాలుగువేళ్ళమందముగాపరచిదీనిమీదతాళకంబిళ్ళనుబెట్టిపైనరావిచక్కబూడిదనుబోసిపైనచట్టిమూసిశీలమట్టిఘట్టిగాచేసిపొయ్యిమీదవుంచినాలుగఝాములు మంటవేసిచల్లారినతర్వాతయెత్తుకొనేది,భస్మమవును॥

ఈభస్మమునకు గ్రంధులు, జ్వరములు, క్షయదగ్గు, వుబ్బసములు మొదలైనవాటికి వుపయోగపరచుకోనేది.

శంకుపాషాణభస్మము.

| | | | |
|---|---|---|---|
| శుద్ధిజేసిన శంకుపాషాణం | పలం ౪ | కోడిగుడ్ల పెంకులు | పలం ౪ |

ఇవి రెండున్ను కల్వములో వుంచి జిల్లేడికాయలలో పప్పుతీసి దంచిరసము తీసుకొని యీరసము విడిచి 6 ఝాములు మర్దన జేసి బిళ్ళ జేసి యెండబెట్టి పలచగా వుండె చిన్న ప్రమిదెలో బెట్టి పైన ప్రమిదె మూసి శీలమన్ను జేసి లఘుపుటం వేసేది, భస్మమవును.

ఈభస్మం బియ్యపుగింజ ప్రమాణం జీలకర చూర్ణము, తేనె వీటిలో అనుపానముగా పుచ్చుకొంటె చలిజ్వరములు, వరసజ్వరములు తీరును.

ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | వంకాయ | మునగకాయ |
| గోయ్యతోటకూర | తియ్యచారు | అన్నం. |

పులుసుపోగాకుకూడదు.

నాగభస్మము.

శుద్ధిజేసిననాగం పలం

చిన్నబిళ్ళగా తట్టీవెంపల్లెమనూరికవచమిచ్చి యిరువైపిడకలతో పుటం బెట్టేది యీప్రకారం మూడుమార్లు కవచమిచ్చి మూడుపుటాలు వేసేది, భస్మమవును, నెయ్యి, తేనెలో పుచ్చుకొంటె మేహం, గ్రంధి, బహుమూత్రము మూలరోగము యివి తీరును. ఇచ్ఛాపత్యము.

నాగసింధూరం.

| | | | |
|---|---|---|---|
| నాగం | పలం ౧ | వంగం | పలం ౧ |
| పాదరసం | ,, ౧ | తాళకం | ,, ౧ |

పాదరసం కల్వములో బెట్టి నాగం వంగం యీ రెంటిని కరిగించి పాదరసములో బోసేది వెట్టయాను, వంటబడిగానే తాళకం వేసి కాటుకవలె మర్దించేది



తాటికల్లు బోసి నాలుగు ఝాములు మర్దించి, గుంటగలగరాకురసముతో నాలుగు ఝాములు మర్దించి, బిళ్ళ జేసి యెండబెట్టి ప్రమిదెలో వుంచి శీలమట్టి ఘట్టిగా జేసి పదిపిడకలతో పుటం వేసేది.

కఫరిభస్మము.

కఫరి పలం ౧

కల్వములో వుంచి గాడిదెగడప ఆకురసము విడిచి మర్దించి బిళ్ళ తట్టి బాగా యెండబెట్టి పైన మూలికెను క్రిందు పైన పరచి శీలమట్టి జేసి 20 పిడకలతో పుటం బెట్టేది, భస్మమౌను.

తురిశిభస్మము.

సన్నకల్లేరు వేళ్ళు కాటుకవలె నూరి మూసగా జేసి తురుశుకు కవచమిచ్చి శీలమట్టి జేసి లఘుపుటం వేసేది.

ఈప్రకారం లఘుపుటములు మూడుపుటములు వేసిన తర్వాత యెత్తుకొని దిలంగా కవచము జేసి నాలుగో పుటం పెద్దపుటముగా వేసేది, భస్మమౌను.

తురుశిభస్మము.

తురుశు పలం ౧

తెల్లపూలు పూచే తెల్లటికాయలు కాచే వాకుడుచెట్టు సమూలం దంచి రసం తీసుకొని పావుశేరు రసము పోసి మర్దించి మైనపకాయవ బిళ్ళ చేసి మూడుదినములు యెండలో బెట్టి యెండిన తర్వాత ప్రమిదెలో వుంచి పైన ప్రమిదె మూసి ఘట్టిగా శీలమట్టి జేసి మూడున్నర పిడకలతో పుటం వేసేది, శివపూజ, దేవిపూజ జేసేది.

నల్లసీసభస్మము.

నల్లసీసము పలం ౨౪

కరిగించి కలబంద రసములో పోసేది, యీప్రకారం 11 మార్లు కరిగించి పోసి తేసుద్ది యగును, వెట్టయౌను.

## తర్వాత.

కరిగించికాలుపలంశుద్ధరసము వేసి తేవెట్టయానుకల్వమందుంచికలుబం దరసముపిడిచిమర్దించిబిళ్ళ జేసియెండించిప్రమిదెలొవుంచిశీలమన్ను జేసి యెండ బెట్టి25-లేక75పిడకలతొపురంబెట్టేది.

ఈప్రకారం8పురములు వేసి తేభస్మీకరించును.

## ఇందునతీరేవ్యాధులు.

శుక్లమేహం, తెల్లకుష్టువు,అనగా శ్వేతకుష్టువు,ఇవితీరును.ఇందుకు ఇచ్ఛాపత్యము.

## నల్లవంగ భస్మము.

నల్లసీసము    పలం ౧౦

పైనచెప్పినప్రకారముచాగుగాశుద్ధులుచేసిఘట్టిచట్టిలొ వేసికరిగించి అటికేమామిడిసమూలం వేసి యెనిమిదిఝాములుబాగామర్దించిరుద్దేది.

ఈప్రకారము యెనిమిదిఝాములుయీఅటికేమామిడిసమూలంఅప్పటప్పటికివంగంమీద వేస్తూరుద్దుతూకలియబెట్టుతూవచ్చేది,భస్మీకరించును.

## నాగభస్మము.

నవాచ్చారం    శేరు ౧

మెలితిరిగివుండెబొందజముడుపాలుబోసి8ఝాములుమర్దించియెండబెట్టీతిరుగాబొంతజముడుపాలుబోసిమర్దించేది.

ప్రతిపెడవకు 8ఝాములుమర్దనయీప్రకారంయెనినిదిమార్లు మర్దించి గుంటతైలముగాదించుకొనినాగాన్నికరిగించి11మార్లుబోసేది, నాగంశుద్ధియగును.

## ఆవల.

ఏదోషములులేకుండాకట్టును,కట్టిననాగాన్నిభస్మప్రకరణములు చేసుకొనేది.అవుషధములకుపుపయోగించుకొనేది.



## తెల్లతగర భస్మము.

తెల్లతగరం    పలం ౧౦

కరిగించి యిప్పనూనెలో యేడుమార్లు బోశేది. వుల్లటికెరుగులో 7 మార్లుశుద్ధి. పచ్చటిపూలు పూచే బొద్తి ఆకురసములో 7 మార్లుయీప్రకారం శుద్ధిజేసిచింతాకు దళముగా రేకుజేసి యెర్రగన్నేరువేళ్ళపట్టవకపీశెకాటుకవలెమర్దించి కవచమిచ్చి పురంవేశేది, బస్మీకరించును,

ఈభస్మం నెయ్యి. వెన్న వీటితో పుచ్చుకుంటె మూలరోగములు, మూలగ్రహణులు,మూలాతిసారములు,హరించును.

అనుపాన లేహ్యములు, చూర్ణములు, ఘృతములు. ఆనుదములు, యిట్టి అనుపానముల విశేషములతోపుచ్చుకుంటె మేహరోగములు, బహుమూత్రములుమధుమేహములు, వూష్ణ, అజీర్ణమాంధ్యములు తీరును.

## శ్వేతవంగ భస్మము.

నేరేడుచెట్టువేళ్ళపట్టనూరి టెంకాయంత ముద్దజేశి తగరము రెండుపలాలు రేకుగాతట్టి పైబట్టకవచమిచ్చిగజపురంవేశేది. యీప్రకారంమూడుపురాలు వేశేది. భస్మీకరించును.

అనుపానములు గూర్చి ఆయా వ్యాధులకు యేయేఅనుపానములో ఆయాఅనుపానములతో యిచ్చేది.

## వంగ భస్మము.

శుద్ధిజేసిన వంగమును తెల్లబోదతరం మర్దించి కవచమిచ్చి గజపురం, భస్మమౌను.

ఈభస్మం బియ్యపుగింజప్రమాణం పుచ్చుకుంటె శుద్ధిమేహం, మధుమేహంబహుమూత్రం, మేహవాతం, మూలరోగం. భగరంధ్రం, యిట్టి రోగములుమానునుతగిన పత్యము యెరిగి వుండవలెను.

## శుకపుష్ప ఘృతము.

మునగపూలు    పలం ౧౦౦

ఇరువై పళ్ళ జలములోవేశి అష్టభాగముగా కాచి యిందులోరెండు శేర్లుఆవునెయ్యిబోశి.

ఇందుకు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| లవంగపట్ట | పలం | ౧ | చల్వమిర్యాలు | పలం | ౧ |
| తెల్లగలిజేరువేరు | ,, | ౧ | పులిమిరివేరుపట్ట | ,, | ౧ |

ఇవి ఆవుపాలుతో నూరి పయిన నెయ్యిలోవేశి కాంచి వడియగట్టికొనిపూటకు పోకప్రమాణం రెండుపూటలున్ను మండలం దినములుపుచ్చుకునేది, చీనాచక్కెరతో అనుపానముగా పుచ్చుకునేది,

మేహవ్రాణములు, నీరుచురుకులు, నోటిపుండు యివిశాంతిపడునుఇచ్ఛాపత్యము.

చందనాది ఘృతము.

శ్రీగంధపుచక్క పలం ౮౦

నలియకొట్టి కుండలోవేశి యిరువై శేర్లు మంచిజలంబోశి అష్టభాగముగా కాచుకొని.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పొన్నగంటి ఆకురసం | పడి | \| | శొంఠి | పలం | \| |
| కాచాకురసం | ,, | \| | జాజికాయ | ,, | \| |
| బిల్వం ఆకురసం | ,, | \| | లవంగచక్క | ,, | \| |
| పైడితంగేడిపూలరసం | ,, | \| | యేలకులు | ,, | \| |
| చల్వమిర్యాలు | పలం | \| | | | |

ఈ రసములన్ని పయిన కషాయముబోశి వకపడి ఆవునెయ్యి అందులోబోశిపయిన దినుస్సులు చూర్ణముజేశి అందులోవేశి చీనాకలకండపదిపలాలు పొడిజేశివేశి ఘృత పాకముగా గాచి దించుకొని పూట వకటింటికి గచ్చకాయ ప్రమాణం రేపు మాపు రెండుపూటలున్ను అర్ధమండలం పుచ్చుకుంటె



మేహవ్రణములు, ప్రమేహములు, నోటిపుండు, తెలుపు రోగములు, కాళ్ళుచేతులు మంటలు, నాభిపుండు, నీరుచురుకులు, అంగదాహములు మొదలయినవిమానును, ఇందుకు పత్యములేదు, ఇచ్ఛాపత్యము.

సకల పిత్తములు పిత్తవాయువులకు చూర్ణము,

| | | |
|---|---|---|
| యేలకులు | శొంఠి | గసగసాలు |
| చల్వమిర్యాలు | సన్నపిప్పళ్ళు | సన్నలవంగచక్క |
| ద్రాక్షపండు | మిర్యాలు | ఖర్జూరపుకాయ |
| నెల్లికాయ | ధనియాలు | తాడికాయలు |
| జీలకర | అతిమధురం | రేలచక్క |

ఇదిదినుస్సు ౧-కి పలం | లెక్క

శ్రీగంధపుచక్కపొడి పలం ౭

ఇవి అన్ని చూర్ణించి యిందుకు సమం చీనాచక్కెర కల్పుకొని పూటవకటింటికి అరతులం చూర్ణము పుచ్చుకునేది.

పిత్తవాయువులు, కడుపులోమంట, యెక్కిళ్ళు, వాంతి యివి మానును, ఇచ్ఛాపత్యము.

బల్లలు గుల్మములకు కళింగాది పుప్పు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| యేటిపుచ్చకాయలరసం | శేరు | ౧ | గూటిపుప్పు | శేరు | ౪ |
| పెట్లుప్పు | పలం | \| | వెలిగారం | పలం | \| |
| గాజుప్పు | ,, | \| | కాంతం | ,, | \| |
| అట్లుప్పు | ,, | \| | పాదరసం | ,, | \| |
| చవిటిపుప్పు | ,, | \| | గంధకం | ,, | \| |
| పూనీరుప్పు | ,, | \| | జీలకర | వరహాయెత్తు | \| |

శుద్ధిజేసినవాళం వరహాయెత్తు ౨

ఇవి అన్ని చూర్ణించి వకచట్టిలోబోశి పయిన వుచ్చకాయల రస ముపోశి వుల్లటి యెనుముపెరుగు వకపావుశేరుబోశిపొయ్యిమీదబెట్టి సన్న మంటవేశి పాకముగా వండి దించుకొని పూటకు దమ్మిడియెత్తు వుప్పు, తాటిబెల్లములోగాని, మంచిబెల్లములోగాని మర్దించి వుండజేశి మ్రింగివేశేది, యీప్రకారము యెనిమిదిదినములు పుచ్చుకుంటె.

కడుపులోబల్లలు, నీరుబల్లలు, మాంసబల్లలు, వుదరబల్లలు, మహోదరములు, నీరుకట్టు శూలలు, రొమ్మునొప్పి, సూతికా వాయువు మొదలయినవి తీరును.

అండవాతములు, కాళ్ళుచేతులు వాపుతీరును, యిచ్చాపత్యము. వాతవస్తువులు కూడదు.

## వీర జయనీరు.

| | | | |
|---|---|---|---|
| పెట్లుప్పు | పలం ౧౦ | ముత్యపుచిప్పలసున్నము | పలం ౧౦ |
| సవ్వీరము | ,, ౧౦ | తాళకము | ,, ౧౦ |
| నెల్లికాయగంధకం | ,, ౧౦ | పూనీరుసున్నము. | వరహాయెత్తు ౪ |

ఇవి అన్ని పొడిజేసి వకపెద్ద దుత్తలోవేశి ౧౨ పళ్ళ నీళ్ళుబోశి పయిన బానెమూశి శీలజేసి నాలుగు ఝాములు మంటవేశి ద్రావకము దించుకునేది. యీజయనీరువలన సమస్త సరుకులు సున్నమౌను, సరుకలన్ని కట్టును యీజయనీరులోతురుశిని ముంచిముంచి పది దినములుయెండలోబెట్టి తెల్లగంటినవెళ్ళనూని తురిశికికవచమిచ్చి శీలమన్ను జేశి యెండబెట్టి ౩ పిడకలతో పుటంవేశేది, సున్నమౌను.

ఈ జయనీరులో యింగ్లీకము, తాళకము, శెంకుపాషాణము, సవ్వీరము, గంధకము మొదలయిన అరువయినాలుగు సరుకులున్న ముంచి యెండలో బెట్టుతూవస్తే సరుకులన్ని కట్టును, సున్నమౌను.

తురిశిసున్నము వరహాయెత్తు ౧

కలుబందపాలులోవేశి వకపలంయింగ్లీకంచానికెలోబెట్టి దీపాగ్ని మంటగావేస్తూ నాలుగు ఝాములు చురుకిచ్చితె యింగ్లీకముకట్టిమైనమౌ



ను, యీమైనంపెసలగింజ ప్రమాణము తేనెలో పుచ్చుకుంటె, జన్నిజ్వరములు, వాయువులు, వాతములుహరించును,

అరమండలం, కాలుమండలంగాని, మండలం దినములుగాని పుచ్చుకుంటె మేహవ్రణములు, మేహవాయువులు, కరిమేహములు, మేహపిత్తములు, గుల్మరోగములు, శూలలు, ప్రమేహములు మొదలైన రోగములుహరించి దేహారోగ్యముగలిగి దేహకాంతిగలుగును.

## ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| అరటిపువ్వు | లేతబెండకాయ | వంకాయపిందెలు |
| మేకమాంసం | కాచివరుగులు | వుస్తివరుగులు |
| ఆవుపాలు | ఆవుమజ్జిగ | నెల్లికాయపులుసు |
| యెండుచింతాకుపులుసు | పొన్నగంటికూర | కలగూర |
| నెయ్యి. | | |

ఇవి అనుకూలము పులుసుపోగాకుకూడదు.

## ఇంగ్లీక కట్టు.

| | |
|---|---|
| మనశిల | పలం ౧ |

ఈమనశిల కల్వములోవుంచినిమ్మపండ్లరసముతో మర్దించి వకపలం తురుశిని కవచమిచ్చి మూడుశీలమట్టిజేసి యెండనిచ్చి గుంజటిలోబొగ్గునిప్పులనుజేసియీ నిప్పలపైన పైనముందుబెట్టి విసనకర్రతోవిసిరేది. పొగ వచ్చును. పొగఅంతా పోయినతర్వాత ఆరనిచ్చి కవచమువిప్పిచూచి తెతురిశిని తెల్లగించియుండును, దీన్నియెత్తుకునిపింగానిలోవుంచితక్షణంవటాకుజముదుపాలుబోశి మొదటిదినంకలియబెట్టియెండలోవుంచేది. ఈప్రకారముమూడుదినములువుంచి తెమైనమౌను.

వకపలంవలాంద యింగ్లీకము చానికెలోబెట్టిపొయ్యిమీదబెట్టిపైన మైనంచురుకిచ్చేది. ఆరుఘడియలు చురుకిచ్చేది. చింతకట్టెలతోదీపమువలె మంటవేశేదియింగ్లీకంఘనీభవించికట్టును.

సకలమైనజ్వరవాయువులకు ప్రయోగించేది చిన్నశిశువులకు జముడుకాడలరసముతోగాని, చనుబాలతోగాని, వావిలాపురసముతోగాని. వులిమిరిచకరరసముతోగాని, వోమరసముతోగాని. నల్లతులశిరసము, కుక్కతోశిరసముయీరసములుయేదైనాపొంగించి యీమూలికెలుపిట్టుబెట్టిప్పరించుకునేది.

### ఇందులో.

ఇంగ్లీకకట్లును బియ్యపుగింజ ప్రమాణం చాది యిస్తే జ్వరములు మాంధ్యములు, అజీర్నములు, వుబ్బుమాంధ్యము, అజీర్న భేదులు, దోషగుణములు, ముకుతూవుండే మాంధ్యములు శూలమాంధ్యములు మొదలైనవిహరించిఆరోగ్యమౌను, మూడుదినములు ఆరుపూటలు యిచ్చేది.రోగబలాబలముచూచుకొని 8 పూటలుపదిపూటలువుపయోగించేది, పులుసులేనిపత్యముగావుంచేది.

అన్నం తిననిబిడ్డలకుతల్లి పత్యమువుంచవచ్చెను.

ఈఅవుషధము పెద్దవాండ్లకూడా పుచ్చుకొనవచ్చును. పైనచెప్పినరోగములుహరించును.

### నవాక్షార జయనీరు.

కాకిచిప్పలురెండు గంపలుతెచ్చి యివతల వాటినివుంచి పూనీరు వకకుండలోబోశి పూనీరు 10 పళ్లుబోశి 40 పళ్ళునీళ్ళుబోసి యీకాకిచిప్పలనుడోలాయంత్రముగాకట్టి ఆవిరివచ్చేవరకుఅందులోవుంచియెత్తుకునికల్వములోవుంచిపదిహేనుపలాలు పొడిజేసికల్వములోవుంచి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| దీక్షజేసినకళించి | పలం | ౧ | పునుగు | వరహామెత్తు | ౨ |
| వీరం | ,, | ౧ | కుురువంచు | ,, | ౨ |
| వెలిగారం | ,, | ౧ | పచ్చకర్పూరం | ,, | ౨ |
| క్షారం | ,, | ౧ | | | |

ఇవిఅన్ని సమముగాచేర్చి మర్దించి సన్నగావుండే పెంకులోబెట్టి చీలమన్నుజేసి లఘుపుటంవేశేది, సున్నమౌను.

ఈసున్నము పింగానిలో రెండుమూరలు వెడల్పుగలిగిన చానలోగానివుంచి జయనీరు దించుకొని యీజయనీరులోసకలసరుకును అద్దిఅద్ది



ముంచిముంచినిప్పలోవాడ్చితెసకల సరుకులుకట్టును యిందులోసకలసరుకులు షన్నములవును భస్మములవును.

### మహారాజమృగాంకం.

| | |
|---|---|
| స్వర్ణభస్మం | తాళకభస్మం |
| రజితభస్మం | లింగభస్మం |
| తామ్రభస్మం | మనశిలభస్మం |
| రసభస్మం | కధరిభస్మం |
| గంధకభస్మం. | |

ఇవిఅన్ని కల్వములోవుంచి స్వర్నగలగర రసముతో మర్దించి బిళ్ళజేసి పెంకునుంచిశీలమన్నుజేశి 9 పిడకలలోపుటంవేశేది.

అవుషధంతీసుకుని కల్వములోవుంచి చానిమ్మపూల రసముతో నాలుగుఝాములుమర్దన, నల్లతులశిఆకు రసముతోనాలుగు ఝాములుమర్దించి 2 వరహాలయెత్తు పునుగుపూశి లేపనంచేశి లఘువుగాకవచంజేశి వకటిన్నరపిడకపుటంవేశేది,

చనుబాలుతో మర్దించి కుప్పెలుగాజేసి వకబియ్యపుగింజ ప్రమాణముతేనెలో పుచ్చుకుంటెసకల రోగములునివారించును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| రేలచక్క | పలం | ౧ | సాలామిశిరి | పలం | ౧ |
| సుగంధపాలవేళ్లపలుపు | ,, | ౧ | తుంగముస్తెలు | ,, | ౧ |
| శ్రీగంధపుచక్కపొడి | ,, | ౧ | | | |

ఇవిఅన్ని చూర్నముజేశి వస్త్రకాళితముజేశి కాలుతులం చూర్నములోఅరబియ్యపుగింజయెత్తు తేనెబోశి రేపుమాపు రెండుపూటలు పుచ్చుకుంటెమండల దినములలో.

కరిమేహములు, మేహవ్రతములు, అనుపాన విశేషములలో మహత్తైనరోగములు హరించును.

పన్నీరుతో నాలుగుఝాములు మర్దించి బిళ్ళజేశి యెండనిచ్చి 20 పిడకలతో పుటంబెట్టి చిత్రమూలకషాయం, వట్టివేళ్ళకషాయముతో మర్దించి, వకవరహాయెత్తుకస్తూరిమిశ్రమముజేశి కుప్పెనకట్టిభద్రపరచుకునేది,

ఈమహారాజ మృగాంకుశమునకు శాస్త్రప్రసిద్ధి సకలవుషధముల కున్నుమిశ్రితముగా వుంచుంజేదివ్యాషధము. యిదిమహారాజమృగాకంయీ మృగాంకముఅనేక అనుపానములతోవాడుకునేది.

## స్వర్ణ భూపతి.

| | |
|---|---|
| రసభస్మం | తాంమ్రభస్మం |
| తాళకభస్మం | గంధకభస్మం |
| శిలాభస్మం | కఫరిభస్మం |
| నాభి | ఇంగ్లీకం |

ఇవి కల్వమందుంచి సుగంధపాలకషాయముతో వకఝాము. చిత్రమూలరసముతో వకఝాము, గాలిమిడివేళ్ళరసముతో వకఝాము మర్దిచికుప్పెగాజేసుకుని బియ్యపుగింజప్రమాణం తేనెలో పుచ్చుకుంటె జన్నిదోషములు, జ్వరములు. మేహజ్వరములు, మేహవాయువులు, శూలరోగములు, గుల్మరోగములుమొదలైనవ్యాధులు, నివారణమౌను, రోగబలాబలముచూచుకుని మూడుదినములుఅయిదుదినములువొకవారము యీప్రకారముగాపుచ్చుకునేది.

## ఇందుకుపత్యము:

| | | |
|---|---|---|
| కందిపప్పు | లేతవంకాయలు | మునగకాయలు |
| అత్తిపిందెలు | కందగడ్డ | నెయ్యి |
| ఆవుపాలు. | | |

సూక్ష్మముగా పులుసుచేర్చుకునేది. జ్వరం, జన్నివాతరోగములకు [illegible]మజ్జిగ కూడదు పొగాకు కూడదు.



## సంజీవి గుళిగె,

ఇవి దినుసు వకటింటికి వరహాయెత్తు ౨,

| | | |
|---|---|---|
| శుద్ధిజేసిననాభి | వెలిగారం | మిర్యాలు |
| తాళకం | నెరివిసం | తాడికాయ |
| పాదరసం | శొంఠి | గోరోజనం |
| గంధకం | పిప్పళ్ళు | పలుకుసాంబ్రాణి, |

ఇవిదినుసు 1-కి ౨ వరాలుయెత్తు,

శుద్ధిజేసిన నేపాళములు ౮ వరహాలయెత్తు వీటిని కల్వములో వుంచి కర్పూరవల్లి ఆకురసముతో నాలుగు ఝాములు మర్దన- అటికిమామిడి ఆకురసంతోనాలుగు ఝాములు మర్దన, అడ్డసరపు ఆకురసముతో నాలుగు ఝాములు మర్దన, బొక్కినాకు రసముతో నాలుగు ఝాములు మర్దన. స్వర్ణగలగర రసముతో నాలుగు ఝాములు మర్దన, నల్లతులశిరసముతో నాలుగు ఝాములు యీరసములతో మర్దించి పెసలగింజ,కందిగింజ ప్రమాణము మాత్రలుకట్టి తులశి ఆకువాడ్చిరసంతీసుకునియీరసములో వకమాత్రచాది పుచ్చుకుంటె బిడ్డలుకువచ్చే అళ్ళమాంద్యము, జ్వరము, జన్ని, వుబ్బసరోగము. వాయువులు మొదలయినవి, మానును,

## ఇందుకు పత్యము,

| | | |
|---|---|---|
| కొయ్యాతోటకూర | కందిపప్పు | వంకాయ (నేది, |
| మునగకాయ | మునగకూర | కొద్దిగాపులుసు చేర్చుకు |

## వెలిగార భస్మము,

వెలిగారము పలం ౧

అపామార్గం ఆకురసముతో పదిఘడియలు మర్దించి బిళ్ళజేశి యెండబెట్టిశీలమట్టిజేశి ౧౨ పిడకలతో పుటంవేశేది. భస్మమౌను,

ఈభస్మం రెండు అణాల రూకయెత్తుఅనగా పరకతులం యెత్తునీరుబెంకాయ నీళ్ళలోకలిపి పుచ్చుకుంటె,

నీరుచురుకులు, నీరుకట్టు, గుల్మరోగములుతీరును, యిచ్చాపత్యము పులుసుమిరపకాయ తొయ్యవలెను,

## మరిన్ని స్వర్ణ భస్మము,

అపరంజిబంగారము తులం ౧

నిప్పులో యెర్రగా కాచికాచి నరమూత్రములో పదిమార్లువేశి తర్వాతపొడిజేశి కల్వములోవేశి తెల్లజిల్లేడి పాలుబోశి బాగామర్దించిబిళ్ళజేశి యెండబెట్టిప్రమిదలోబెట్టి శీలమట్టిజేశి గుంటత్రొవ్వి ఘనపుటంవేశేది, భస్మమౌను,

ఈస్వర్ణ భస్మం బియ్యపుగింజ ప్రమాణము తేనెలో పుచ్చుకుంటె కఫవాతములు, మేహవాయులు, శరీరమునొప్పులు హరించును, వెన్నతో పుచ్చుకుంటె వ్రాణ్ణములు, పశిమి తెలుపురోగములు, దగ్గులు, మేహజ్వరములుహరించును,

| | | | |
|---|---|---|---|
| సాలామిశిరి | పలం ౧ | లవంగపట్ట | పలం ౧ |
| జాజికాయ | ౧ | ప్రత్తివిత్తులపప్పు | ౧ |
| జాపత్రి | ౧ | యేలకులు | ౧ |
| లవంగం | ౧ | గొలిమిడివిత్తునాలు | ౧ |
| గసగసాలు | ౧ | యిసుకబోలువిత్తులు | ౧ |
| తుత్తివిత్తులు | ౧ | రాలివిత్తునాలు | ౧ |
| మ్రరివిత్తులు | ౧ | నల్లతుమ్మవిత్తులు | ౧ |
| సజ్జావిత్తులు | ౧ | | |

ఇవి అన్ని చూర్ణముగాకొట్టి వకశేరు ఆవుపాలు వకపాత్రలో బోశిపొయ్యిమీదబెట్టి ౮ పలాలు చీనాచక్కెర పాల్లలోబోశి వకపలం అఫీని గరిటెలోకరగబెట్టి పాల్లలోబోశి పాకం వచ్చేసమయములోపయిన చూర్ణముబోశి కలియబెట్టుతూ నెయ్యి ౨ పలాలు తేనె ౨ పలాలు- పాకములోబోశి లేహ్యపక్వముగా దించుకొని. పూటకు నెల్లికాయ ప్రమాణములేహ్యములో స్వర్ణభస్మం రెండు బియ్యపుగింజల ప్రమాణం పుచ్చుకుంటె మిక్కిలి రక్తవృద్ధిగలిగి దేహమునకు బలమిచ్చును- అన్నివస్తువులు పుచ్చుకోవచ్చును- పులుసువర్జం,

## ఆమలక గంధక భస్మము,

నెల్లికాయ గంధకమును చిన్నమొగబిడ్డల మూత్రములో వకశారి శుద్ధి- రెండవసారి బూడిదెగుమ్మిడి రసములో శుద్ధి- మూడవసారి చెరుకు



పాలుతోశుద్ధిచేశేది- దీని శుద్ధిజేసే పద్ధతి యేలాగంటే వకచట్టిలోచిన్న మొగబిడ్డలమూత్రముబోశి చట్టికి వకగుడ్డ మూతగాగట్టి కుడ్డపయిన గంధకముబెట్టి పయినమరివకచట్టి మూత సందులేకుండా మూశి ఘట్టిగా శీలమన్నులుజేశి శీలమన్ను ఆరనిచ్చి గజానుని పూశించి గుంటత్రొవ్విగుంటలో యీ చట్టిని చక్కగా అమర్చిచట్టిమీద ౨౦ పెద్ద పిడకలుపేర్చిచిన్న పిడకలయితే ౧౦౦ పిడకలుపేర్చి పుటంవేశేది- గంధకము కాలి క్రింది చట్టిలోకి మణిమణులుగా దిగివుండును- యెత్తుకుని కడిగివేశియెండబెట్టేది.

ఈగంధమును కల్వములో వకపలం గంధకమువేశి నల్లటి కోడిపెట్టినగుడ్లు పగలగొట్టి అందులోవుండే పచ్చటి కరువు వారవేశి తెల్లటి కరువువకపింగానిలో వుంచుకొని పయిన కల్వములో గంధకముమీదబోశిచెయ్యివదలకుండామూడు దినములుమర్దించి తెల్లటి పింగానిలోవుంచియెండబెట్టేది- యీప్రకారము ఘనముగా యెండబెట్టితే భస్మీకరించును,

ఈగంధకభస్మము అర్థ గురిగింగయెత్తు తేనెతో పుచ్చుకుంటెమేహరోగములు- మేహవాయువులు- మానును .

మిర్యాల చూర్ణములో పుచ్చుకుంటె అండను యెక్కడందిగడం సహించనిపోటు యివి మానును.

పరంగిచక్క చూర్ణములో పుచ్చుకుంటె మేహవ్రణములు మానును- జిలకరలో పత్యరోగములు మానును- మరిన్ని చేరిన లేహ్యములో పుచ్చుకుంటెవీర్యస్తంభనమౌను.

ఈభస్మము తెల్లజిల్లేడిపాల్లలో కలిపి వకపలం కలాందయిగ్గికముచకు ర ఝాముకు చురుకిచ్చినట్టులయితేమయినమౌన

ఈ మైనము మిర్యాలు గింజప్రమాణము తేనెలో పుచ్చుకుంటె వాతవాయువులు- మేహవాయువులుహరించి ఆరోగ్యముగలుగును-ఇందుకుయిచ్చాపత్యము-

## కంచు భస్మము.

ఒకపలం కంచును పొడిజేసి మూసలోవేశి కాచికాచి పులి మజ్జిగలో మూడు మార్లు పోశేది. శుద్ధియౌను,

దీన్ని కల్వములోవుంచి కారం ఒకతూయెత్తు పెట్లుప్పు, సున్నం ఒకతూయెత్తు చేర్చినీలి ఆకు రసముతో మర్దించేది నాలుగు ఝాములు మర్దించి బిళ్ళజేశి యెండబెట్టి ప్రమిదెలోబెట్టి శీలమన్నుజేసి వరాహపుటం వేశేది. తిరుగా యెత్తుకుని కల్వములోవుంచి పైన ప్రకారం కారమున్ను, పెట్లుప్పు, సున్నమున్ను గూర్చిపయినమూలికె రసముతో నాలుగుఝాములు మర్దించి బిళ్ళజేసి ప్రమిదెనుంచి శీలజేసి యేబది పిడకలతో పుటంబెట్టేది. భస్మమౌను. నేతిలో పుచ్చుకుంటె క్షయరోగము, శ్వాసకాసలు, గ్రంధి. రాచపుండ్లుదీరును. ఇచ్ఛాపత్యము.

## అయ భస్మము.

ఒకపలం అయము పొడిజేసి అయము కల్వములోవుంచి నిమ్మపండ్ల రసానఒకదినము మర్దనజేసి బిళ్ళజేసి యెండబెట్టిప్రమిదెలోవుంచి శీలమన్నుజేసి ముప్పయి పిడకలతో పుటంవేశేది యెత్తుకుని కల్వములోవుంచి నేరేడుపట్ట రసముతో మర్దించేది మర్దనజేశేటప్పుడు ఒక వరహాలయెత్తు వెలిగారంవేసి కుప్పింటాకు రసంబోసి బాగామర్దించి బిళ్ళజేసి యెండనిచ్చి ప్రమిదెలోవుంచి పయిన ప్రమిదెమూసి శీలమట్టిజేశి యిరువయిదు పిడకలు పుటంబెట్టేది భస్మీకరించును.

ఈశ్వరిపూజార్చనలుచేసియీభస్మంనేతిలోఅర్ధగురిగింజ గురిగింజప్రమాణముపుచ్చుకుంటె దేహములోవుండేమేహరోగము తీరును. పాండురోగములు తీరును. చకెరలో పుచ్చుకుంటె విషనీరు, విషరోగములు పరుగెత్తిపోవును. ఇచ్ఛాపత్యము.

## మనశిల భస్మము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మనశిల | పలం | ౧ | అట్లుప్పు | పలం | ౧ |
| సహదేవివేళ్ళు | ,, | ౧ | యంద్రకాయపెంకులు | ,, | ౧ |

ఇవి అన్ని కల్వములోవేశి నిమ్మపండ్ల రసముతో మూడు ఝాములుమర్దించి, బిళ్ళజేశి యెండబెట్టి ప్రమిదెలోబెట్టి శీలమన్నుజేశి సకలభువన మాతయైన బాలాంబను పూజించి మయూర పుటంవేశేది. భస్మీకరించును.



ఈభస్మము నెయ్యితో బియ్యపుగింజప్రమాణము పుచ్చుకుంటెవుండ్లు మేహ్రావతములు, సవ్వాయిరోగములు, కంఠమువాపుహరించును.

తేనెలో పుచ్చుకుంటె పీనసరోగములు, నడివాయువులు, గుండెనొప్పి, శ్రోణితవాయువులుతీరును, చకెరతో పుచ్చుకుంటెకడుపులోవుండేబల్లలుతీరును,

| | | |
|---|---|---|
| ముడికందులుపప్పు | పెద్దచిక్కుడికాయలు | కొయ్యతోటకూర |
| లేతఅరటికచ్చకలు | మునగపిందెలు | వంగపిందెలు |

చారు,

ఇవి అనుకూలము మరేమికూడదు పులుసు, పొగాకుకూడదు, వేనీళ్లు పాహాము,

## లవణ భస్మము

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఇందుప్పు | పలం | ౧ | పటికారము | పలం | ౧ |
| పెట్లుప్పు | ,, | ౧ | కల్లుప్పు | ,, | ౧ |
| వెలిగారము | ,, | ౧ | | | |

ఇవిఅయిదుప్పులున్ను నిమ్మపండ్లరసముతో నాలుగుఝాములు మర్దించిబిళ్ళజేసి యెండబెట్టి పెద్దచానికెలోబెట్టిపైనమూసి శీలమన్నులిచ్చిపదిపిడకలతోపుటంబెట్టేది, యెత్తుకుని కల్వములోవుంచి కుప్పింటాకు రసముతో రెండుఝాములుమర్ధించిబిళ్ళజేసి అయిదుపిడకలతోపుటం,

ముల్లంగి రసముతో రెండు ఝాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదెలోబెట్టిఘట్టిశీలమన్నులిచ్చిపదిపిడకలతోపుటంబెట్టేది, భస్మమౌను,

ఈభస్మం 8 గురిగింజలయెత్తు తేనెతో పుచ్చుకుంటె గర్భవాయువులు, కడుపునొప్పులు. హరించును,

కళింగ్యాది చూర్ణములో పుచ్చుకుంటె సూతికావాయువులు, శూలలు, నీరుకట్టు. శరీరంనొప్పులు, కాళ్ళుచేతులుపోట్లు మొదలైనవి హరించి ఆరోగ్యముగలుగును,

కళింగ్యాది చూర్ణము,

పావరకాయలు నూరు కాయలుతరిగిన విత్తనములు తీసివేసియెండబెట్టిచూర్ణముచేశేది,

| | | | |
|---|---|---|---|
| శొంఠి | పలం ౫ | లవంగం | పలం ౧ |
| సన్నపిప్పళ్లు | ,, ౧ | కోష్టం | ,, ౧ |
| మిర్యాలు | ,, ౧ | తాళీశపత్రి | ,, ౧ |
| వోమం | ,, ౧ | జీలకర్ర | ,, ౧ |
| పసుపు | ,, ౧ | | |

ఇవిఅన్ని చూర్ణించి పైనచూర్ణములోకలిపి వకవరహాయెత్తుచూర్ణముగాని దేహబలాబలముచూచుకొని రెండువరహాలయెత్తు చూర్ణములోఅరవరహాయెత్తు లవణభస్మముంచుకొని దుమిడియెత్తు చీనాచక్కెర పుచ్చుకునేది, పైనచెప్పినసూతికావాయువులు మొదలైనవి మానునను.

ఇందుకుయిచ్చాపత్యము,

సూతికావాయువు, శూలలకు వాతపదార్ధములు కూడదు.

సూత భస్మము,

అయిదు పలాలుపాదరసం కల్వమందుంచి యిటికె రాయి పొడివేసివకఘడియసేపు మర్ధించినీళ్ళతోకడిగివేశేది,

తిరుగా,

పుప్పున్ను కరభూపమున్ను వేసి- రెండుఘంటలకాలం అయిదు ఘడియలుమర్దించి నీళ్లుబోసికడిగివేశేది,

కలబందరసముతో రెండుఘడియలు మర్దించి నీళ్లుబోసి బాగా కడిగివేశేది, శుద్ధియౌను,

ఈప్రకారము శుద్ధిజేసినపాదరసం వకపలం కల్వముపుంచి యర్రటిపుత్తరేణిరసముతో రెండు దినమైనమైన రసానికి కవచమిచ్చి లఘుపుటం వేయనను భస్మమౌను,



ఈభస్మము సకల అవుషధములతున్ను వాడుకునేది, ఈరసభస్మముబియ్యపుగింజ ప్రమాణము తాటిబెల్లములోగాని అక్కలకర్రనూరి శనగగింజప్రమాణముముద్దయెత్తుకొని కొద్దివల్లముగాజేసి యిందులో బియ్యపుగింజ ప్రమాణమురసభస్మముబెట్టిమూతమూసివుండగాజేసి అంగిటవేసి మ్రింగించేది. యీలాగునమూడు దినములు ఆరుపూటలు, అయిదు దినములు పదిపూటలుగాని యేడుదినములుగాని పుచ్చుకునేది, రోగముయొక్కబలాబలము చూచుకునియిచ్చేది,

మేహశల్దిరోగములు, మేహవ్రణములు, చెయ్యికాళ్లుపట్లు, వడిశగడ్లు, కదిమేహములు, మేహవెట్టలు, శూలలు, గుల్మరోగములు, పసిమితెలుపురోగములు, కంఠమాలలు- బఁగరంధ్రములుకుష్ఠరోగములు మొదలైనవిమానునను.

ఇందుకు పత్యము,

| | | |
|---|---|---|
| కందిపప్పు | లేతవంగపిందెలు | మునగపిందెలు |
| కొయ్యతోటకూర | పెద్దచిక్కుడికాయలు, | |

కొద్దిగా పులుసువేసినచారు- అన్నం- ఆవుపాలు- అన్నంపుచ్చుకునేది, వకవేళ నోరుపాకితే తుమ్మచెక్కపూటపట్టేది,

స్వర్ణసిందూరము.

వకపలం అపరంజి బంగారును పొడిజేసుకుని పూదీఫలరసముతో మర్దించేటప్పుడు నవాజారసున్నము- వెలిగారసున్నమున్ను-వకొక్క వరహాయెత్తుసున్నములు రెండువేసి నాలుగుజాములు మర్దించి.

నీలి ఆకురసమున్ను- జముడిపాలున్ను రెండున్ను కలిపి యీరసముచేతనాలుగు ఝాములుమర్దనజేసి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదెలోవుంచిశీలజేసిగణాధిపతిని పూజించి నెమలియెత్తు పుటంవేశేది. స్వర్ణంసింధూరమౌను,

ఈసింధూరముబియ్యపుగింజప్రమాణమునేతిలో పుచ్చుకుంటె పొండువులు- కుష్ఠువులు- శూలలు- కఫాలపోట్లుగలిగియుండడము- పీనసలుయీ

స్వర్ణసింధూరమును చూచినమాత్రాన పటాపంచలైపోవును తేనెలోపుచ్చుకుంటెబుద్ధిభేదనముతీరును- చక్కెరలోపుచ్చుకుంటె-పుండ్లు పొడలు-వంటుకాటు- వాంతులుతీరును వేడినీరుతోపుచ్చుకుంటె- రోగములన్నితీరును- చల్లనీళ్ళతోపుచ్చుకుంటె- భేదులు గుల్మరోగములుహరించును- వేడినీళ్ళలో జ్వరములుహరించును-

ఈసింధూరము కస్తూరితోమిశ్రమముచేసి పుచ్చుకుంటె- దేహము బంగారుకాంతిగా నుండును- యీప్రకారము వకసంవత్సరము పుచ్చుకుంటె- చావులేకుండా కాయసిద్ధిగలుగును-

ఇందుకుపథ్యము-

| | | |
|---|---|---|
| పచ్చపెసలపప్పు | కందిపప్పు | నెయ్యి |
| పాలు | పెరుగు | వంకాయ |
| మునగకాయ | చామగడ్డ | కందగడ్డ |
| మాంసం | ఉద్దుపప్పు- | |

కిచ్చిడిఅన్నం- పాలు అన్నం చక్కెర- గోధుమ- యివి అనుకూలము- మరేమికూడదు-చింతపండు- నూనెయివికూడదు- నిమ్మపులుసు- నెల్లికాయపులుసు యివిఅనుకూలముశయ్యాపత్యముకూడదు.

సువర్ణభస్మము,

| | | | | |
|---|---|---|---|---|
| స్వర్ణపురేకులు | | పలం ౧ | సవ్వీరం | వరహాలయెత్తు ౨ |
| పాదరసం | వరహాలయెత్తు | ౮ | మృదారుశింగి | ,, ౫ |
| నెల్లికాయగ్గంధకం | ,, | ౧౬ | | |

రసం, గంధకం, సవ్వీరం, మృదారుశింగినికల్వములోవుంచి నిమ్మపండ్లరసముతో నాలుగుఝాములు మర్దనచేసి దీన్నిమూడు భాగములుగాజేసి వకభాగము బంగారు రేకులకు పట్టించి సన్నటి పెంకులోబెట్టి శీలమన్నుజేసి వరాహపుటంవేసి యెత్తుకొని రెండవభాగము రేకులకు పట్టించి యెండబెట్టి ప్రమిదెలోవుంచి శీలమన్నుజేసివరాహపుటంవేసేది.



తిరుగా,

ఈభస్మము కల్వములోవుంచిమద్దిపట్టరసముతోమర్దించిపుటంవేసేది, మిక్కిలికారముకలిగిగురువైనది గావుండును. యీభస్మముబియ్యపుగింజప్రమాణముతేనెలోపుచ్చుకుంటెగుల్మరోగములు,పాండురోగములు,శూలరోగములు మేహనొప్పులుతీరును. నేతిలోపుచ్చుకుంటె,మూలరోగములు,భగరంధ్రములు, దురదలు,మేహవ్రణములుమానును.

జాజిపత్రిచూర్ణములోపుచ్చుకుంటె,మిక్కిలిధాతువృద్ధికలుగను.

జాజిపత్రిచూర్ణము.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | జాజిపత్రి | పలం | ౧ | 12 | తామరవిత్తులపప్పు | పలం | ౧ |
| 2 | జాజికాయ | ,, | ౧ | 13 | అతిమధురం | ,, | ౧ |
| 3 | చల్వమిర్యాలు | ,, | ౧ | 14 | గసగసాలు | ,, | ౧ |
| 4 | బాదంపప్పు | ,, | ౧ | 15 | గోరోజనం | ,, | ౧ |
| 5 | గొబ్బివిత్తులు | ,, | ౧ | 16 | కుంకుమపువ్వు | ,, | ౧ |
| 6 | సారిపప్పు | ,, | ౧ | 17 | పచ్చకర్పూరం | ,, | ౧ |
| 7 | మదనజడలవిత్తులు | ,, | ౧ | 18 | సాలామిశిరి | ,, | ౧ |
| 8 | రుద్రజడవిత్తులు | ,, | ౧ | 19 | రూమశక్తి | ,, | ౧ |
| 9 | చిర్రికూరవిత్తులు | ,, | ౧ | 20 | యేలకాయలోనివిత్తులు | ,, | ౧ |
| 01 | తులశివిత్తులు | ,, | ౧ | 21 | నల్లతుమ్మపిసును | ,, | ౧ |
| 11 | అత్తివిత్తులు | ,, | ౧ | | | | |

యివిఅన్నిచూర్ణముచేసివకపలంనల్లమందు దీనితోకూడామిశ్రమముజేసి రెండుపలాలుఆవుపాల్లలోఅరతులంయీచూర్ణము వేసిఅరతులంచీనాకలకండపొడివేసివకబియ్యపుగింజప్రమాణముస్వర్ణభస్మముకల్పుకుని రేపుమాపుమండలందినములుపుచ్చుకుంటె, మేహవృష్ణము ,నాభివ్రణము, దేహముచిక్కడం-లింగలేపనం లేకుండావుండడం,స్త్రీభ్రమత లేకుండానపుంసకత్వంగావుండడం, దేహమంచువాడుటన్నిబలహీనముగావుండడమున్ను యివిమొదలైనరోగములున్ను నపుంసకత్వమున్నునివారణమైశరీరమంచురక్తవృద్ధికలిగిమిక్కిలిధాతువృద్ధికలిగిబలముకలిగిశరీరము.బంగారుచాయగావుండును.

### ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| మేకమాంసము | నెయ్యి | ఆవుపాలు |
| ఉద్దుపప్పు | వడలు | పెసరపప్పు |

మొదలైనఆహారములుతృప్తిగాభుజింపవలెను.యితరజాడ్యములకుతగు మయినపత్యముగావుండవలెను.చింతపండుపులుసుమట్టముగా వేసుకోవలెను.

### శృంగిభస్మము.

దుప్పికొమ్మవకటిసెకొమ్మదెచ్చిఅంగుళప్రమాణముగాతునకలుజేసిఅ పామార్గమూలికెనుకవచముజేసిసిరులేకుండాయెండబెట్టిబాగాయెండినతర్వా తమూరెడుగుంటత్రొవ్విపిడకలతోపుతంబెట్టివిభస్మీకరించును.

ఈభస్మంగురిగింజయెత్తుతేనెలోపుచ్చుకుంటెవాయువులు, రొమ్మునొ ప్పులు, కడుపునొప్పులుహరించును.చక్కెరలోపుచ్చుకుంటెపిత్తవాయువులు దే హామండలినొప్పులుతీరును.యిందుకువాతవస్తువులుతప్పయిచ్చాపత్యము.

### తాళకభస్మము.

1 తాళకం పలం ౩

సున్నపురాళ్లలోవేసివకదినంపూరనిచ్చిపొయ్యిపైనవుంచికాచేది, మరు దినంమంచినీళ్ళనుకడిగతెమస్తుపోవునుయీప్రకారంమూడుదినములువండి మస్తు కడిగియెత్తునదేది.

తర్వాత,

గుడ్డకగట్టిడోలాయంత్రానసున్నపునీళ్ళనువండితర్వాతనిమ్మపులుసున వకఝాముఉండిబాగావుడకనిచ్చినీళ్లతోకడిగివేసేది.

| | | |
|---|---|---|
| పటికారము | పెట్లుప్పు | గానుగపిండి |

ఇవికాలుపలంచొప్పునమర్దించికల్లుప్పు, మోదుగచక్కలబూడిదెపైన వాటితోయివిఅంతానూరిరెండువుంటలుజేసిగంధకంపదివరహాయెత్తుపొడిజేసి వకపురంపిడతలోపరచిదీనిపైనగంధకంపొడిసగముపరచిదీనిమీద తాళకంరేకులు పరచిపైనగంధకముపొడిపరచియిందుపైనఆవుంటనువుంచిశీలమట్టిఘట్టిగాజేసి మూడుపిడకలపురంవేయును, దవళవర్ణముగావుండును.



### నవాక్షారద్రావకం.

| | | | | |
|---|---|---|---|---|
| నవాక్షారము | పలం | ౧౦ | కల్లుప్పు | పలం ౪ |
| గిదుమార్లుకాచినశూరేకారం | ,, | ౨ | ఇందుప్పు | ,, ౪ |
| పటికారం | ,, | ౨ | | |

ఇవిఅన్నిఅల్లపురసముతోవకఝాముమర్దించి తడిపొడిగావుండేటప్పుడు కుండలోవేసిబాగామూసిచుట్టుసందులేకుండామాషముతోశీలమన్నులుఘట్టిగా జేసిశివశక్తిధ్యానించిమిక్కిలిభక్తిగాఅమ్మవారికిన్ని-స్వామివారికిన్ని-గణాధి పతికిన్ని-ధూపదీపనైవేద్యములుచక్కగాసమర్పించి,యీకుండనుపొయ్యిమీదబె ట్టిబాగాద్రావకందించుకొనిబుడ్డిలోపోసుకొనిఘట్టిగాగ్లాసుకారుకువేసిభద్రం చేసివుంచుకునేది.

ఈద్రావకముచల్లనీరుతోపుచ్చుకుంటే,శూలలు,పాండువలు,నీరుకట్టు కల్లు,నీరుచురుకు,బల్లలుమొదలైనవిహరించును.

ఈద్రావకముఅల్లపురసముతోపుచ్చుకుంటెవాంతులు, పిత్తవాయువు లుమానును.సుగంధపాలవేళ్ళకషాయములోసేవిస్తేకడుపునొప్పులుమానును. పిత్తపాండువలు,మయికం,మూర్చలుమొదలైనరోగములుమానును.

| | | |
|---|---|---|
| అర్ద్రొండవేళ్ళు | గొలిమిడివేళ్ళు | గుంటగలగరవేళ్ళు |
| నాగుదోసవేళ్ళు | | |

నలియగొట్టికుండలోవేసిశేరునీళ్ళుబోసి, యిందులోమిర్యాలచూర్ణ ముకాలుపలంవేసిపొయ్యిమీదబెట్టి అష్టభాగముగాకాచి పలిమెదుకషాయము లోపైద్రావకంవేసిపుచ్చుకుంటె, మేహనంజులు,కడుపుబ్బరములు, కాళ్ళు చేతులుఅండంవాపులుహరించును.దేహారోగ్యమౌను.

రోగములుగుర్తెరిగిపైనచెప్పినప్రకారముపత్యముచేయవలెను.

### సోమద్రావకము.

| | |
|---|---|
| సోమం | పలం ౧౦౦ |

వకబానలోవేసిశుద్ధజలముపోసిఅయిదుదినములుపూరనిచ్చి నిత్యము న్నుకలియబెట్టుతూవచ్చేది, యీకారముచెయ్యిచ్చికలియబెట్టుతూ ఆకువదన

మ పొయ్యిమీద బెట్టి బానెమూసి చీల జేసి మంటవేసేది. పింగాణిబాలెగొట్టంమఖముతో వుంచి ద్రావకం దింపుకునేది. గణపతిపూజ, భైరవపూజ, ధూపదీపనైవేద్యములిచ్చి బాగాపూజించి బుడ్డికియెక్కించేది.

ఈ ద్రావకములో చల్లటినీళ్ళు బోసి యిచ్చినట్లయి తేజలుబులు, జ్వరములు, అజీర్ణములు, కడుపునొప్పులు, అజీర్ణభేదులు, వుష్ణవాయువులు మొదలైనవి హరించును.

మరిన్ని.

అజీర్ణమయినరోగము చాతపుట్టినవాంతులున్ను మానును. ఇచ్చాపత్యము.

కల్లుప్పు ద్రావకము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| కల్లుప్పు | పలం | ౪౦ | సైంధలవణం | పలం | ౧౦ |
| పటికి | ,, | ౨౦ | | | |

ఈదినుసులు కల్వములో వుంచి నిమ్మపండ్లరసుతో వకర్ఝాము మర్దించి మెంటలో వుంచి కొంచంతడివుండగానే వకకుండలో వేసి బానెమూసి ద్రావకం దించుకుని బుడ్డిలో వుంచుకునేది.

ఈ ద్రావకం చల్లనీళ్ళు వకపలిమెడునీళ్ళలో పదిచుక్కలు పోసి యిచ్చినట్లయితే.

ఇందునతీరే వ్యాధులు.

శూలలు, కడుపునొప్పులు, కంఠమందుకఫంకట్టడమున్ను మూత్రము బిగించడమున్ను మలబద్ధకములున్ను గుండెలయందు శూలించడమున్ను హరించును.

ఈ ప్రకారము రోగములుగు తైరిగి మూడుదినములు, ఆరుపూటలు పదిదినములు బలమయిన రోగములకు యిచ్చేది.

అల్లపురసములో యీ ద్రావకం పుచ్చుకుంటె పిత్తవాయువులు, పిత్తం, అరోచకములు మానును.

లఘుబిల్వాది లేహ్యము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| బిల్వవేళ్ళు | పలం | ౪౦ | సుగంధపాలవేళ్ళు | పలం | ౨ |
| వెలగవేళ్ళు | ,, | ౧౦ | పులుగుడువేళ్ళు | ,, | ౨ |
| సీమవట్టివేళ్ళు | ,, | ౫ | | | |



ఇవి అన్ని నలియగొట్టి వకపెద్దకుండలో వేసి రెండువళ్ళ శుద్ధజలము పోసి షోడశభాగము గా కషాయము దింపుకొని,

తర్వాత,

| | |
|---|---|
| గుంటగలగరరసం | నవటాకురసం |
| నేలవుశిరికెరసం | బిల్వఆకురసం |
| తుక్కెళ్ళాకురసం | దొండాకురసం |
| నూగుదోసాకురసం | కామంచిఆకురసం |
| బొక్కెనాకురసం | |

ఈరసములన్నియు పైకషాయములో బోసి గణాధిపతిపూజజేసి పొయ్యిమీద బెట్టి మంటవేసేది. మంటవేసే సమయములో.

| | | | | | |
|---|---|---|---|---|---|
| శొంఠి | వరహాయెత్తు | ౧ | పచ్చకర్పూరము | వరహాయెత్తు | ౧ |
| తెల్లమిర్యాలు | ,, | ౧ | యేలకులు | ,, | ౧ |
| నాగకేసరాలు | ,, | ౧ | జీలకర | ,, | ౧ |
| అతిమధురము | ,, | ౧ | గోరోజనము | ,, | ౧ |
| శ్రీగంధపుచెక్కపొడి | ,, | ౨ | జటామాంసి | ,, | ౧ |
| గసగసాలు | ,, | ౨ | పిప్పళ్ళు | ,, | ౧ |
| కుంకుమపువ్వు | ,, | ౧ | | | |

ఈదినుసులన్ని చూర్ణము చేసి వస్త్రకాళితము చేసుకొని గసాలు, కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, గోరోజనము యివి వేరుగ ఆవుపాలతో నూరుకొని కషాయంపసురులున్న పెద్దబాణలిలో బోసి వకటిన్నర సేరుచీనాచక్కెర అందులో బోసి పొయ్యిమీద వుంచి మంటవేసే పాకము చూచుకొని పైన చూర్ణము బోసి కలియబెట్టుతూ కుంకుమపువ్వు కలిసిన ముద్ద అందులో వేసి నెయ్యి పదిపలాలు, తేనె అయిదుపలాలు బోసి లేహ్యము చేసి పూటకు గొప్పకాయప్రమాణము రేపుమాపు పుచ్చుకునేది.

ఇందుకుతీరే వ్యాధులు.

అగ్నిమాంద్యము, అన్నద్వేషము, కడుపుబ్బరములు, పిత్తజ్వరము, పిత్తపాండువులు, పిత్తఅజీర్ణములు తీరును. ఇచ్చాపత్యము.

మేహవెట్ట, మేహవ్రణములు, కాళ్ళుచేతులుపట్లు మొదలైనవాటికి

పరింగ్యాదిలేహ్యము.

| | | | |
|---|---|---|---|
| ఆవుపాలులో శుద్ధిజేసిన పరంగిచెక్క | పలం ౧౫ | చిత్రమూలంవేరుపట్ట | పలం ౪ |
| పెన్నేరుగడ్డ | ,, ౪ | నేలగొలిమిడిసమూలం | ,, ౪ |
| సుగంధపాలవేళ్ళు | ,, ౪ | | |

ఇవి అన్నిదంచిచూర్ణముచేసివస్త్రకాళితముజేసి,

తర్వాత,

ఇవిదినుసు 1-కి కాలుపలం:

| | |
|---|---|
| శొంఠి | చల్వమిర్యాలు |
| సన్నపిప్పళ్ళు | జాజికాయ |
| మిర్యాలు | జాపత్రి |
| నెల్లికాయలు | లవంగాలు |
| తాజికాయలు | సన్నరాష్టం |
| అతిమధురం | వాయిలవంగాలు |
| తాళిశపత్రి | జటామాంసి |
| చంగల్వకోష్టం | కురాసాని |
| యేలకులు | |

ఈదినుసులన్నిచూర్ణముజేసివస్త్రకాళితంజేసిపైచూర్ణముతోకల్పుకోని.

తర్వాత,

వకబాణలిగానిచట్టిగాని పొయ్యిమీదబెట్టిచీనాచక్కెర 15 పలాలుపోసిపాకంబెట్టిఆపాకములోయీచూర్ణముబోసినెయ్యి 15 పలాలు, తేనె 10 పలాలుబోసిలేహ్యపాకముచేసుకునిగణపతిపూజజేసిపూటవకటింటికి నెల్లికాయప్రమాణంలేహ్యమురెండుపూటలున్ను అర్ధమండలం, వకమండలంపుచ్చుకునేది.



ఇందునతీరేవ్యాధులు.

మేహవాయువులు, కాళ్ళుచేతులుపట్లు, కీళ్ళునొప్పులు, నడుమనొప్పులు, మేహకురుపులు, సవాయిరోగములు, కొరుకురోగములు, కాకరోగములు, మూలరోగము, అంగలూటీలు, లింగపుట్టలు, యోనిపుట్ట, కరిమేహము, దురదరోగము, బల్లలు, వుదరబల్లలు, మహోదరము, పాండురోగము, గుల్మరోగము మొదలైనవితీరును.

ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | వంకాయ | మునగపిందెలు |
| పెద్దచిక్కుడికాయ | కందగడ్డ | మునగకూర |
| అత్తికాయ | కాచివరుగులు | వుస్తివరుగులు |
| నెల్లికాయవడియంపచ్చడి | రేగుపండ్లపచ్చడి | మెండుచింతాకు |
| లేతబెండకాయ | తొయ్యతోటకూర | కలవగూర |
| ఆవుపాలు | అన్నానికికంచితునెయ్యి | మేకనప్పంచులు |
| అభికారం | మేకమాంసం | కుందేలు |
| వుర్రుపిట్టలు | కోజు | |

ఇవిఅనుకూలములు పులుసుభజించవలెను. వకానొకరికిపిత్తశరీరమునకు పులుసుసూక్ష్మముగా వేసుకునేది. శయ్యాపత్యము కూడదు. పొగాకు కూడదు.

గోధుమరవ నేతిలో కాల్చినఅతిరసము యివిఅనుకూలము. వేడితీర్థము దాహమునకు యీలాగునపత్యము పుచ్చుకోనవలయును.

పిత్తవాయువులు, నోటనీరూరడం, పిత్తకఫం, కడుపు

వుబ్బరములువీటికిచూర్ణము.

| | |
|---|---|
| అల్లం | వీశె ౧ |

పైనచర్మం చెక్కివేసి శనగబేడలంవలెసన్నగాబిళ్ళలుగ కత్తిరించుకునినీడలో యెండబెట్టియెండినతర్వాత, దంచికాటుకవలెచూర్ణించి యీచూర్ణము పదిపలాలు.

ఇవిదినుసు 1కి వకతులం.

| | |
|---|---|
| శొంఠి | పిప్పళ్ళు |
| మిర్యాలు | కరక్కాయలు |
| నెల్లికాయలు | తాడియలు |
| జిలకర | ధనియాలు |
| అతిమధురం | లవంగపట్ట |
| లవంగాలు | యేలకులు |
| లవంగపత్రి | జాజికాయ |
| తాళిశపత్రి | జాపత్రి |
| జటామాంసి | మారేడివేళ్ళు |
| ద్రాక్ష | ఖర్జూరపుకాయ |

వెచ్చజేసిచూర్ణముజేసిపైనఅల్లపుచూర్ణముతోకూడాకల్పుకొని పూటవకటింటికికాలుతులంచూర్ణముపుచ్చుకొనేది, వ్యాధిబలముగావుంటేఅరతులంచూర్ణముచొప్పున రేపుమాపుపుచ్చుకొనేది. ఈప్రకారమురోగబలాబలము చూచుకొనిఅరమండలం, వకమండలందినములుపుచ్చుకుంటే,

ఇందునతీరేవ్యాధులు.

పిత్తవాయువులు,కడుపునపిత్తమంటలు, పిత్తవికారములు, నోటనీరు, గూడ్రింపులు,వెక్కిళ్ళు,వాంతి,చెవిపోటు,పిత్తవుష్ణముమీదబుట్టినతలనొప్పులు, రాత్రింబగలునోటవచ్చేపిత్తకఫము,పిత్తకామెలుజ,పిత్తపాండువులు మొదలైనవితీరును.

ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | పచ్చపెసలపప్పు | నెల్లికాయవూరగాయ |
| నిమ్మకాయ | కచ్చిలికాయవూరగాయ | బుడమదోసకాయపచ్చడి |
| మెంతులపులుసు | మజ్జిగపులుసు | అరటిపువ్వు |
| అత్తికాయ | రేగుచిగుళ్ళపచ్చడి | శీకాయాకుపచ్చడి |

పులిమజ్జిగే, మొదలైనవుపయోగించుకునేది.



పిత్తము పిత్తవాయువులకు.

| | | | |
|---|---|---|---|
| అల్లపురసం | పడి ౧ | పుదీనారసం | పడి |
| పుల్లదానిమ్మపండ్లరసం | ,, ౧ | పండ్లరసం | ,, |

ఇవివొకచట్టిలోబోసిచీనాచక్కెరపదిపలాలుపైనరసముజోసిపొయ్యి మీదవుంచిపాకంవచ్చేసమయమందు,

దినుసువకటింటికి 1 పలం.

| | |
|---|---|
| శొంఠి | పిప్పళ్ళు |
| మిరియాలు | జిలకర |
| దనియాలు | తాళిశపత్రి |
| సైంధవలవణం | |

చూర్ణించిపైనపాకంపదునులోవేసికలియబెట్టితేనెనాలుగుపలాలునెయ్యినాలుగుపలాలుబోసిపక్వముగాచేసుకొనిపూటకుగచ్చకాయప్రమాణంరేపుమాపుమండలం అనగా40దినములుపుచ్చుకొనేది.

ఇందుకుయిచ్చాపత్యము. పైనచెప్పినవ్యాధులునివారణమౌను.

కల్లుప్పుద్రావకము.

| | | | |
|---|---|---|---|
| కల్లుప్పు | పలం ౧౨ | అల్లపురసం | పలం ౨౦ |

ఇవి రెండున్నువొకపింగాణిలోబోసికలియబెట్టిపదిదినములుయెండలోబెట్టి,

ఆవల,

ఈవుప్పునువొకకుండలోబోసిబాలెమూసిముషములో శీలమన్నుజేసి కుండసందులుతెలియకుండాశీలమన్నుజేసియెండబెట్టిపొయ్యిమీదబెట్టిమంటవేసిపూర్వంవలెద్రావకందించుకొనేది.

ఈద్రావకమునీళ్ళలోగానియితరమైనఅనుపానములలోగాన5లేక7పూటలుపుచ్చుకొంటెశీతజ్వరం,గుల్మం,కడుపునొప్పి,అజీర్ణం మొదలగువ్యాధులు హరించును.యిచ్చాపత్యము.

## ఇంగ్లీకసింధూరము.

| | | | |
|---|---|---|---|
| నల్లసీసం | పలం 1 | పాదరసం | పలం 1 |

పాదరసము కల్వములో వుంచి నల్లసీసము కరిగించి పాదరసము పైన పోసే దిపోసి మర్దన జేసి తెసాడియ్యాను.

నిమ్మపండ్లరసము విడివిడి బాగా మర్దించినాక బెకడ్డిగా వుండే వలాంద యింగ్లీకము నాకపలంకడ్డి మీద పైన నూరిన రసము గాని లేపనం జేసి తర్వాత యినుముఠాపొడి పలం కాలు, నిమ్మపండ్లరసముతో మర్దించి యింగ్లీకము పైన లేపనం జేసి యెండబెట్టి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| నల్లికాయగంధకం | వరహాయెత్తు | ౨౪ | గౌరిపాషాణం | వరహాయెత్తు | ౨౪ |
| తాళకము | ,, | ౨౪ | పాల్తుత్తం | ,, | ౨౪ |
| మనశ్శిల | ,, | ౨౪ | కరియుప్పు | ,, | [illegible] |

ఈఆరు సరుకులు పొడి జేసినాక యినపడబ్బిలో సగము పొడబోసి యింగ్లీకముగడ్డ అందు పైన బెట్టి కోడిగుడ్ల తెల్లకరువు మునగబోసి అందుపైన ఆసగము పొడబోసి పైన యినుముతో జేసిన మూతమూసి ఘట్టిగ శీలమన్నుగా జేసి మోకాలు లోతు గుంటత్రొవ్వి పొట్టుబోసి సగం గుంటవరకు పొట్టుబోసి పొట్టుమీద సన్నటి నల్లటియిసుక బోసి మందుడబ్బి పైన బెట్టి తిరుగా నల్లటియిసుక బోసి పైన పొట్టుబోసి పుటము వేసేది, పుటము స్వాంగశీతలమైన తర్వాత డబ్బి యొక్క చీలమన్ను విప్పివేసి చూచితే యింగ్లీకము చాగా కట్టి సింధూరించి యుండును. ఈసింధూరము తేనెలో నలుబైదినములు రెండుమూడు అరకందిబేడ ప్రమాణం పుచ్చుకుంటె,

## ఇందునతీరే వ్యాధులు.

మేహములు 21న్ను, వాతరోగములున్ను, పిత్తరోగాలు 40న్ను, శ్లేష్మరోగములు 96న్ను-బహుమూత్రములు 6న్ను-మధుమేహములున్ను-అష్టగుల్మములున్ను, క్షారిమేహములున్ను-కాళీమేహములున్ను-గజచర్మరోగములున్ను- మేహవల్లి రోగములున్ను-సర్వాయిలు 18న్ని శూలాలున్ను, పాండువులు 6న్ను మొదలైనవి తీరును, యీసింధూరము యింగ్లీకగురువు యీదసిద్ధసిద్ధమతసిద్ధాంతులు వుపయోగపరచుతున్న సింధూరము.



## ఇందుకు పత్థ్యము.

| | | |
|---|---|---|
| ఆవుపాలు | చిరాకలకండ | చినాధకెరు |
| నెయ్యి | గోధుమరవ | పాలు |
| అన్నం | వులగము | పెసలు |
| పప్పు | కందిపప్పు | |

ఇవి పప్పు, బియ్యము, యిగరబెట్టి నెయ్యి బోసి కెచ్చిడి అన్నముగా పుచ్చుకునేది, వుప్పు, పులుసు, వెంగ, లాగిరివస్తువులు కూడదు, వజ్రదేహమౌను.

## అభ్రకభస్మం.

క్రిష్టాభ్రకము రేకలుగా వలిచి పుల్లటిసీళ్ళలో వేసి నలుబైదినముల వూరనిచ్చి యెత్తుకొని రోటిలో వేసి చూర్ణముగా దంచి అంశౌరరసాన రెండుదినములు తెల్లజిల్లేడి వేళ్లరసాన రెండు దివసములు మర్దించి బిళ్ళ జేసి మూకుటిలో బెట్టి యెండలో వుంచి యెండనిచ్చి యెండిన తర్వాత పైన మూకుడు మూసి శీలపట్టి చేసి యెంళ్ల బెట్టి గజంలోతు గజం వెడల్పు గుంటత్రొవ్వి సగం గుంటవరకు యేడుపిడకలు పరచి యీపిడకలమీద అవుషధం బెట్టి పైన గుంటనిండుగా యేడుపిడకలు వేసి పుటం వేసేది భస్మమౌను; యీభస్మం సకలవుషధములకు వుపయోగపరచుకునేది అరగురిగింజ ప్రమాణం వెన్న-నెయ్యి అనుపానంలో 7 లేక 9 పూటలు పుచ్చుకుంటే బహుమూత్రం, క్షయ మొదలు అయ్యి మేహవ్యాధులు గుణం అవును, యిచ్చాపథ్యం.

అండవాయువు, లింగఘోట్టి, పిత్తనీరువలన కాళ్ళువాపు,

మేహవ్రణములు మొదలైనవాటికి ఔషదము.

| | | | |
|---|---|---|---|
| రసకర్పూరము | పలం ౪ | లవంగాలు | పలం ౧ |

ఇవి రెండున్ను కల్వములో వుంచి కాలుపలం చిట్టాముదము పోసి నాలుగు ఝామలు మర్దించి, అరుగాము కాగాలు సేరుచిట్టాముదము పోసి నాకఝాము బాగా మర్దించినాక దినంరపవుతము లో వుంచి యెత్తుకొని భద్రపరచుకొనేది. రెండవదినము అర్ధగురిబెడు పుచ్చుకునేది, మూడవదినము మొదలుకొని కాలిబెడు యీప్రకారము నాలుగు మొగలు పుచ్చుకొనేది.

ఇందుకు తీరేవ్యాధులు.

కషాయ మొకటింటికి కాలు మండలం పుచ్చుకునేది. అండవాయువు, మేహవ్రణములు, వూర్ణవాయువులు, కొరుకుపుండ్లు, యోనివుట్టలు, గజ్జవ్రణములు, దురదలు, సవ్వాయిదద్దుర్లు మొదలైనవి తీరును.

రోగముయొక్క బలాబలము తెలుసుకొని పథ్యము పెట్టవలయును. రోగము బలముగా వున్న పక్షమునకు వుప్పు, పులుసు లేనిపథ్యము, రోగము స్వల్పమైతే యిచ్ఛాపథ్యము.

వాతపిత్త శ్లేష్మజ్వరములకు కషాయము.

ఇవి దినుసు ఒకటింటికి అరతులం.

| | |
|---|---|
| శొంఠి | మిర్యాలు |
| పిప్పళ్ళు | మోడి |
| సన్నరాష్ట్రం | చెంగల్వకోష్టము |
| శేవ్యము | గంటుబారంగి |
| వాయులవంగాలు | చేదుపొట్ల |
| దనియాలు | నేలవేము |
| పర్పాటకం | విష్ణుకాంతి |

ఇవి అన్నిరోటిలో వేసికొట్టి నాలుగుభాగములుగా జేసి ఒకభాగము కషాయము పెట్టి యిరువూటలున్ను పుచ్చుకునేది.

సన్నపిప్పళ్ళు వెచ్చజేసి చూర్ణము జేసి మాడయెత్తు చూర్ణము కషాయములో వేసి దంమిడియెత్తు తేనెబోసి పుచ్చుకునేది.

ఇందున తీరేవ్యాధులు.

వాతజ్వరము, పిత్తజ్వరము, శ్లేష్మజ్వరము, సీతళజ్వరములు తీరును.

ఇందుకు పథ్యము.

| | | |
|---|---|---|
| కందపప్పు | వంకాయ | మునగకాయ |
| గొయ్యతోటకూర | మిరియాలుచారు | |



ఇవి పుచ్చుకునేది, పులుసు సూక్ష్మముగా చేర్చుకునేది, మూడుదినములు ఆరువూటలుగాని బలువైనజ్వరాలకు పదిపూటలు అయిదుదినములు యిచ్చేది, అన్నవితము లేని పక్షమునకు గోధుమరవ గంజి యివ్వవచ్చును, అన్నము పునఃపాకము జేసి యిచ్చేది.

ఇంగ్లీకు మైనము.

| | | | |
|---|---|---|---|
| వలాందయింగ్లీకము | పలం ౧ | పలుకసాంబ్రాణి | పలం ౧ |
| ఆరతికర్పూరము | ,, ౧ | | |

ఇవి మూడున్ను కల్వములో వేసుకొని మైనమయ్యేవరకు మర్దించేది, యీ మైనము డబ్బియందుంచుకొని గురిగింజప్రమాణము మాత్ర పుచ్చుకుంటే వూర్ణవాయువు, బేదులు, అజీర్ణబేదులు, వాంతిబేదులు, జ్వరములు మొదలైనవి మానును, ఇచ్ఛాపథ్యం.

శిరోవాయు సకలపిత్తములకు తైలం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| లేతటెంకాయనీళ్ళు | పడి | ౧ | అగరుగంధపుచెక్క | వరహా | ౧| |
| ఆవుపాలు | ,, | ౧ | యేలకులు | ,, | ౧| |
| నువ్వులనూనె | ,, | ౧ | లవంగాలు | ,, | ౧| |
| అతిమధురం | వరహాయెత్తు | ౧| | వెలగపెళ్ళు | ,, | ౧| |
| కుంకుమపువ్వు | ,, | ౧| | తెల్లగడ్డలు | ,, | ౧| |
| చెంగల్వకోష్టం | ,, | ౧| | కటుకరోహిణి | ,, | ౧| |
| శ్రీగంధం | ,, | ౧| | సుగంధపాల | ,, | ౧| |
| జటామాంసి | ,, | ౧| | కట్టిగడ్డలు | ,, | ౧| |
| చంపకపుష్పం | ,, | ౧| | పునుగు | ,, | ౧| |
| జాజికాయ | ,, | ౧| | పచ్చకర్పూరం | ,, | ౧| |

ఈదినుసులన్నిటిని టెంకాయనీళ్ళతో మర్దించి పైన నూనెలో కలిపి పొయ్యిమీదవుంచి నెమ్మతిగా మంటవేసి పక్వముగా కాచి వడియగట్టుకొని జాడీలోగాని బుడ్డిలోగాని వుంచి కారుకు వేసి భద్రంజేసి పెట్టుకొని శిరస్సుమొదలుకొని పాదములవరకు రాచుకొని శీకాయతో స్నానంచేస్తూవచ్చేది.

ఇందుకు తీరెడివ్యాధులు.

కాకలు, దేహమంటలు, కండ్లమంటలు, కాళ్ళుచేతులుమంటలు, నేత్రరోగములు, నోటనీరు, రొమ్ములోమంటలు, శిరోవాయువులు, పిత్తవాయువులు, వికారములు, మేహరోగములు, నాభియందువూష్ణవాయువులు, నేత్రమబ్బులు మొదలైనరోగములు తీరును, కండ్లుచల్లబోను, దేహముచల్లనై కాంతికలుగును, వెన్నముకలుతుమ్మెదలవలెనల్లగించివుండును.

ఈ తైలము మండలం అనగా 40 దినములు స్నానము చేసినట్లైతే పైన జెప్పినవ్యాధులన్నీ మానును, తైలమునిగెటప్పుడు వాతపదార్థములు కూడదు.

ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | పెసలపప్పు | అల్లంపచ్చడి |
| కందగడ్డ | నానగపిండెలు | అరటిపిండెలు |
| రేగువడియములు | లేతబెండకాయ | కొయ్యతోటకూర |
| గోధుమనూక | చిర్రాచకూర | పాయసము |
| ఆవుపాలు | అత్తికాయ | కిచ్చిలికాయవూరకాయ |
| ఆవునెయ్యి | నెల్లికాయవడియము | |

ఈవస్తువులువుచ్చుకునేది, వేడినీరు చాపనముపుచ్చుకునేది, శయ్యాపత్యము కూడదు.

అస్థిగతజ్వరము, వూష్ణం, మేహం, ఆశ్మరి ములు వీటికిఘృతం.

ఇవిదినుసు 1కి పలం 1.

| | |
|---|---|
| పొన్నగంటివేళ్ళు | వెట్టివేరు |
| వెలగవేళ్ళు | గరికవేళ్ళు |
| చిత్రమూలవేళ్ళు | |

ఆవుపాలుతో మర్దించి రెండుపళ్ళు నెయ్యిలో కలిపి జాజికాయ, అతిమధురము నకేసరము కాకోలు పలం చొప్పున పొడిచేసి నెయ్యిలో కలిపి పక్వముగాకాచి.



వడియగట్టి కాలుగరిటె నెయ్యిపుచ్చుకునేది, పైనచెప్పినరోగములు మానును.

చిన్నబిడ్డలకునల్లగావుండేవారితో గూడినకరప్పాణి-వెట్టిగా

వుండేమొదలైనకరప్పాణి.

| | | | |
|---|---|---|---|
| చిత్రామూదము | పలం ౧౨ | బొక్కెనాకురసం | పలం ౧౨ |
| సొరకూరాకురసం | ,, ౮ | | |

వీటిరసములుదినుసువొకటికినపలాకు,

| | |
|---|---|
| వెలగఆకురసము | నల్లవుప్పిఆకురసం |
| అటికెమామిడిఆకురసం | బిల్వఆకురసం |
| గంగిరావిఆకురసం | గంగిరావికాయరసం |

ఇవిదినుసు 1కి 2 పలాలు.

| | |
|---|---|
| పెద్దమానివేరుచెక్క | అడవిచిక్కుడు |
| కన్నెకుమారి | సుగంధపాలవేళ్ళు |

ఇవిదినుసు 1కి 2 పలములు.

| | |
|---|---|
| తమలపాకుతొడిమెలు | బొంతజెముడుచిగుళ్ళు |
| కుప్పంటిఆకుచిగుళ్ళు | కుప్పింటివేళ్ళు |
| మారేడివేళ్ళు | తుమ్మఆకులు |

తర్వాత,

ఇవిదినుసు 1కి పల ౪.

| | |
|---|---|
| తాళిసపత్రి | లవంగం |
| భారంగి | చెంగల్వకోష్ఠం |
| అక్కలకర్ర | యేలకులు |
| అతిమధురం | నల్లజీలకర్ర |
| వెల్లిగడ్డలు | తాటిబెల్లంకాలుపలం |

ఇవిదినుసు 1కి వొకవరహాయెత్తు.

| | |
|---|---|
| జాపత్రి | జాజికాయ |
| కురాసానివోమం | |

అన్నిఆముదములో వేసికాచి పాకుపదంచూచుకొని దింపుకొని చిన్నబిడ్డలకు నాలుకయందు తడుపుతూవస్తే మాంద్యములు, కరప్పాణులు, గజ్జి, సొరి, వాయువురోగములుమానును.

స్త్రీలుగర్భము ధరించివుండేకాలములో మెల్లెగరిటెడు సగం ఆముదం పుచ్చుకుంటే ప్రసవించినతర్వాత బిడ్డకు మాంద్యకూనం, వాతం, వాయువులు మొదలైనవి రానేరదు.

ఇంకా పెద్దవారలున్న యీఅనుదం మంచి పెద్దగరిటె పుచ్చుకుంటూ దినం మార్చిదినం కాలుగరిటె పదిఅయిదుదినములు పుచ్చుకుంటే పూర్ణవాయువులు తీరును, మలబద్ధకములు హరించును, కాకరోగములు, శల్లిసంబంధనొప్పులు, గుల్మరోగములు మొదలైనవికృతరోగముల పొడలు, మొదలైనవిహరించును, వ్యాధిమెరిగిపత్యం.

చిన్నవయస్సుగలిగినబిడ్డలకుగలిగేవాతవాయువురోగము.

| | | | |
|---|---|---|---|
| శుద్ధముగచిట్టాముదము | శేరు ౧ | కాచియాకురసం | శేరు ౧ |

ఇవిదినుసు 1కి 5 పలాలు.

| | |
|---|---|
| గచ్చాకు | బుడ్డబెడుస |
| మిరపగుండ్రడ | మునగవేరుపట్ట |
| బిల్వం | వుప్పిఆకు |

ఇవిఅన్ని వేసికాచిదించుకొనివడియగట్టుకొని పూటపూటకుపుచ్చుకుంటే వాయువులు, మందవాయువులు, గర్భవాయువులుమానును, 7 లేక 9 పూటలు పుచ్చుకొనేది, యిచ్చాపత్యం.

చిన్నబిడ్డలకు మాంద్యమునకు.

| | | | |
|---|---|---|---|
| చిట్టాముదం | పలం ౧౦ | మునగవేరుపట్ట | పలం ౫ |

తెల్లపూలగసమాలు యివిఅన్నిసరిచించి పైనదానిలో వేసి బాగా నురికించి పొయ్యిమీదబెట్టి,



చిన్నబిడ్డలకుమాద్యం అజామోదం.

| | |
|---|---|
| అజామోదం | నిగుండి |
| కంటకములు | శొంఠి |
| పిప్పళ్ళు | మిర్యాలు |
| వే[illegible]లు | కురాసానివోమం |
| జీలకర | అతిమధురం |
| లవంగిచెక్క | సన్నరాష్ట్రం |
| దుంపరాష్ట్రం | కార్పోగబియ్యం |

ఇవిఅన్నిసమంవెచ్చజేసి చూర్ణముజేసియిస్తూవస్తే మాంద్యములు తీరును, యిస్తేసకలరోగములకుయిచ్చే యీశాస్త్రమందు చెప్పిన అనుపానముతో యిస్తే పైనచెప్పినప్రకారము రోగములన్నిమానును. ఇచ్ఛాపత్యం.

కాలాగ్నిరుద్రభైరవిరసం.

| | |
|---|---|
| పాదరసభస్మం | లోహభస్మం |
| వైక్రాంతభస్మం | స్వర్ణభస్మం |
| సరిగెవెండిభస్మం | ముత్యభస్మం |
| తాంమ్రభస్మం | కాంతిసింధూరం |

ఇవిఅన్నిసమభాగములుగాకూర్చి అల్లపురసముతో మూడుదినములుమర్దించేది, గుంటగలగరాకురసముతో మూడుదినములుమర్దనచేసి చిత్రమూలరసముతో మూడుదినములుమర్దనచేసిగురిగింజప్రమాణముతేనెలో 3 7 9 పూటలుయిచ్చేది.

మరిన్ని.

సన్నపిప్పళ్ళు వెచ్చజేసిచూర్ణించియీచూర్ణమున్ను తేనెమిశ్రమముచేసి పుచ్చుకుంటె,

ఇందుకు తీరేవ్యాధులు.

మూలరోగములు, అజీర్ణములు, అన్నద్వేషము, మేహజ్వరములు, అనుపానములలోయిస్తే గ్రహణిబేదులు, పాండువల్లు, విషపాండుజ్వరములు, మహావాతములు, తెలుపు, పశిమిరోగములు, మేహపొడలు, బహుమూత్రము, మధుమేహాము మొదలైనరోగములనుహరించి దేహారోగ్యముగలుగజేయును, దేహపుష్టిగలుగును, దేహముబంగారుచాయగావుండును.

ఇందుకు పత్యము లేదు,

గడుసైనవ్యాధులకు పత్యములుగు తెలిసి దేహబలాబలముచూచుకొని పత్యము చవలెను.

చింతామణిరసం,

ఈవస్తువులుదినుసు 1కిపలం|.

| | |
|---|---|
| శుద్ధిజేసినపత్రతాళకం | అయతామ్రమసింధూరం |
| సవ్వీరం. | రక్తమనుశిల |
| శంఖుపాషాణభస్మం | లవంగం |
| గౌరిపాషాణభస్మం | ఏలకలు |
| ఇంగ్లీకభస్మం | త్రిఫలాలు |
| పాదరసభస్మం | అగరుగంధపుచెక్క పొడి |
| అన్నభేది | దేవదారు |
| పటికారభస్మం | వోమం. |
| పాల్తుత్తభస్మం | చెంగల్వకోష్టం |
| పూనీరుసున్నం | నాగకేసరాలు |
| కల్లుప్పుభస్మం | విష్ణుక్రాంతం |
| వెలిగారభస్మం | కురాసానివోమం |
| ఇందుప్పు | కటుకరోహిణి |



| | |
|---|---|
| జాజికాయ | జాపత్రి |
| ద్రాక్ష | ఖర్జూరపుకాయ |
| అతిమధురం | తెల్లగడ్డలు |
| నవాచారం | త్రికటుకం |
| పచ్చకర్పూరం | శుద్ధిజేసినసేపాళపప్పు. |

ఈదినుసులలోశుద్ధిజేయవలసినవస్తువులుశుద్ధిజేసుకొని వెచ్చజేయవలసినసరుకులుబంగారుచాయగావేంచుకొని చూర్ణముచేసుకొని అన్నిసరుకులు ఒకటిగాచేర్చిపచ్చపూలుపూసేగుంటగలగరాకురసముతో 7దినములుమర్దించి వావిలాకురసముతో 7దినములుమర్దన, విష్ణుక్రాంతరసముతో 7దినములుమర్దన, నల్లతులశిరసముతో వొకదినముమర్దించి పెసలగింజప్రమాణముమాత్రలుజేసిడబ్బిలోవుంచుకొని, దేవిపూజ, శివపూజ, మహాగణపతిపూజజేసిమాషముతో చేసినవడలు, పప్పు, పరమాన్నము, వడపప్పు, పానకము, అన్నము మొదలైననైవేద్యములుసమర్పించిధూపదీపగంధపుష్పాక్షత కుంకుమమొదలైనవిన్నివామాచారపద్ధతిగామేళవాద్యములు జయజయశబ్దముఅమ్మవారినిపూజించి యీదివ్యౌషధముసిద్ధికావలెనని దేవినిధ్యానించి పెద్దలుపేదలకు అన్నదానముచేసివొకమాత్రయీదిగువకనుపరచినఅనుపానములలోయిచ్చేది, వెట్టరోగములకు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పచ్చకర్పూరం | వరహాయెత్తు | ౧ | పైడితంగేడిపూలు | వరహాయెత్తు | ౧ |
| చల్వమిర్యాలు | ,, | ౧ | సాలామిశిరి | ,, | ౧ |
| రాతిసార | ,, | ౧ | | | |

ఇవిఅన్నిచూర్ణముజేసియీచూర్ణములకుచినాకలకండపొడిసమముగానును చేసిపూటకువొకవరహాయెత్తుచూర్ణమువెత్తుకొనియీచూర్ణములో పైనచెప్పినమాత్రకల్పుకొనపుచ్చుకొనేది.

రక్తక్షయ, శ్వాసకాశలకు తామరపువ్వులకషాయములోయిచ్చేది, అండవాయువులకుపులుగుడుచెట్టుచూర్ణము, పెన్నేరుగడ్డచూర్ణము రెండుసమముచేర్చియీవాత్రతో అనుదినలొకలిపపుచ్చుకొనేది.

మరిన్ని.

శ్వాసకాశలకు గుంటగలగరాకురసములో యీమాత్రకలిపిపుచ్చుకునేది. పొరలుఫుండెకన్నులు, దుర్మాంసము పెరిగినకన్నులకు, యెర్రటిపటలము తెల్లటిపొరకంటిలో పూలుకన్నులు, మెరుపుకన్ను, దురదకన్ను, నీరుకారడం, గడ్డికన్ను యీలాటిరోగములకు గుంటగలగరాకురసముతో, నిమ్మపండ్లరసముతో వాకమాత్ర చాదికలికము వేస్తూవచ్చేది, తొంబైఆరు నేత్రరోగములు హరించును. మూలగ్రహణులకు చక్కెరతోగాని, అరటిపూలు దంచిరసం పిండుకొనిగాని త్రిఫలకషాయముతోగాని వాకమాత్ర పుచ్చుకునేది, కామిలాశోభరోగములకు ఆవు పంచితములో మాత్రలు యిచ్చేది, విషవాతమునకు వేపాకు, తాడికాయలు, మిర్యాలు, శొంఠి యివి చేర్చి యిందులో వాకమాత్ర మిశ్రపరచి యిచ్చేది. సుఖజన్నికి అల్లపురసములో యిచ్చేది, జ్వరదాహమునకు చక్కెరతో యిచ్చేది, అరువైనాలుగు విషములకు యీమాత్ర నిమ్మపండ్లరసాన చాదిపూసేది, తేలుకరచిన తావునకు వకమాత్ర నీళ్ళతో చాదివేసేది. కలికం వేసేది, లోజ్వరాలకు అనగా అస్థిగతజ్వరమునకు సెనగులలో యిచ్చేది. ఖరసన్నిజ్వరములకు బుడ్డకాకరికషాయములో యిచ్చేది, పిత్తశ్లేష్మమునకు అల్లపురసములో యివ్వవలెను, యెనభైనాలుగు వాయువులకు వావిలిచెక్కరసములో కఫాలకున్నం, గ్రంధి, శూలరోగములు కతిరసిషము, కొన్ని విషములు, నోటనీరుకారడం, వీటికి త్రికటుకచూర్ణములో యీమాత్ర మిళితము జేసియిచ్చేది.

పెట్లుప్పద్రావకం.

పటదీక్షలైన లేక అముదాదీక్షలైనా, తీరుమానించియుండే

| | | | |
|---|---|---|---|
| శూరేకారం | పలం ౧౦ | పటికారం | పలం ౫౦ |

ఇవి రెండున్ను నాక పెద్దబుత్తలో వేసిబాలెపుమీసి పొయ్యిమీద పెట్టిబాలి ద్రావకం దింపుకునేది, యీద్రావకము చల్లటినీళ్ళతోగాని, అల్లపురసములోగాని పదుమూడు చుక్కలు వేసి మూడుపూటలు లేక ఒకపూట యిచ్చేది.

ఇందువలన తీరే వ్యాధులు.

కడుపునొప్పులు, శూలలు, పిత్తవాయువులు, కడుపులో మంటలు, సెగకట్టు, మొదలైన వ్యాధులు తీరును, ఇందుకు యిచ్చాపథ్యము.



శంఖుద్రావకము.

| | | | |
|---|---|---|---|
| శూరేకారం | పలం ౧౦ | వుత్తరేణిపుప్పు | పలం ౧ |
| పటికారం | ,, ౧౦ | యవాక్షారం | ,, ౧ |
| శంఖభస్మం | ,, ౫ | వెలిగారం | ,, ౧ |
| గాజుప్పు | ,, ౧ | పలుకుసాంబ్రాణి | ,, ౧ |
| కరియుప్పు | ,, ౧ | అప్లాకారం | ,, ౧ |
| నవాక్షారం | ,, ౧ | ఆకుజెముడుపట్టతో తీసినపుప్పు | ,, ౧ |
| సజ్జాకారం | ,, ౧ | | |

ఇవి అన్నియు నిమ్మపండ్లరసములో మర్దించి, నాకకుండలో వేసిబాలెమూసి ద్రావకంతీసుకునేది, యీద్రావకము మిక్కిలికారముగలిగి వేగముగలదిగాను దునురూపాయియెత్తు 40 భాగములు చల్లనినీళ్లలో వేసి 1-2 పూటలు లేక 10 దినములు 3 పూటలు సేవించినపక్షమునకు.

ఇందువలన తీరే వ్యాధులు.

గుల్మములు, ప్లీహవ్యాధులు, బల్లలు, కడుపునొప్పులు, గొమ్మునొప్పులు, పిత్తశూలలు, రొమ్మునవునాసుకొనే రుద్రవాయువు, పిత్తప్రకారములు, మూత్రం కట్టుమూత్రద్వారనుంచి శుద్ధపడకము, మూత్రద్వారమునందు కల్లుబిగించుకొని కడుపుపుబ్బరములు యివి అన్నిపటాపంచలై పోవును.

అల్లపురసములో పదుమూడు చుక్కలు నీళ్ళుబోసి యీద్రావకం అయిదుచుక్కలు వేసిపుచ్చుకుంటే కడుపులో పిత్తవాయువుమంటలు, రొమ్ము సకంఠమందున కఫముకట్టడం, రుద్రవాయువు హరించును, యిచ్చాపథ్యము.

అష్టగుల్మములు, దశవాయువులకు, కాసశ్వాస, ప్లీహరోగము, నీరుగల్లి, మహోదరము, త్రిందికడుపువాపు, మందారకాశము, మాంసబల్ల 96 శ్లేష్మరోగములకున్న వెర్రిపుచ్చకాయరసములో యిచ్చేది.

ఈమూత్రనీళ్లలో కలిపి పాదములో పలపూసినడిస్తే నొప్పివుండనేరదు, బంగారుకెంపులో పైనవౌషధం పెట్టినట్టుగట్టితే శ్వాసములో ఫలస్తంభించును.

ఈఔషధముపథ్యముయిచ్ఛాపథ్యము. కొన్నివ్యాధులకుకఠినరోగములు, చెడుగుణముగలిగినరోగములకుమొండిరోగములకుబలమైనవ్యాధులకు తగుమైనపథ్యముపెట్టవలెను.

మరీచిద్రావకము.

| | | | |
|---|---|---|---|
| మిర్యాలు | వీశె ౧ | శొంఠి | పలం ౩ |
| సన్నరాష్ట్రం | పలం ౧ | | |

ఇవిఅన్నినలియగొట్టిపాకకుండలోవేసి 12 శేర్లు మంచిజలముపోసి అయిదుదినములువూరనిచ్చిపొయ్యిమీదవుంచిఅంబికాయంత్రముతో ద్రావకము దించుకునేది. అంబికాయంత్రము సగానాసారాయిచట్టి ద్వారా ద్రావకము దించుకునేది.

ఈద్రావకమువల్లటిసీళ్లలోపలిమెదుసీళ్లలో పదిబొట్లుద్రావకంవేసిపుచ్చుకుంటె తక్షణమేశీతళాన్నిహరించియాకలివిడళించిశరీరమువుష్ణముగలుగును. శీతలేకఫప్రూటలుపుచ్చుకున్న,

ఇందునతీరేవ్యాధులు.

కడుపునొప్పులు,జ్వరములు,రొమ్మునొప్పులు,వాతం,వాయువులు, కఫంకలిగించెవాయువులు,మూర్ఛవాయువులు,చలిజ్వరములు, దేహమాద్యంతమునొప్పులు,మందము,అజీర్ణములు,మాంద్యగుణములు,చెవిపోటు, అజీర్ణభేదులు,మందబేదులు,కడుపుబ్బగములుమొదలైనవియీచెప్పినరోగములకు పెద్దవాండ్లకు, చిన్నవాండ్లకువుపయోగించుకునేది,యిందుకుయిచ్ఛాపథ్యము.

సహదేవి రసాయనము.

| | | | |
|---|---|---|---|
| గోలిమిడిఆకురసం | వీశె । | ఆవుపాలు | శేరు ॥ |
| సన్నపల్లేరాకురసం | ,, । | నెయ్యి | పలం ౮ |
| కామంచిఆకురసం | ,, । | చీనాచక్కెర | ,, ౮ |



తర్వాత.

ఇవిదినుసు 1కి 5 వరహాలయెత్తు అనగా అరపలం.

| | |
|---|---|
| అతిమధురం | ఏలకులు |
| అశ్వగంధివేరు | పోసనిత్తినాలు |
| తామరవిత్తులపప్పు | పిప్పళ్లు |
| శ్రీగంధపుచక్కపొడి | తుంగముస్తెలు |
| కాశినివిత్తులు | మునగవిత్తులు |
| అమృతసంజీవితీగె | |

ఇవిఅన్నిచూర్ణించిపైనరసములోవేసిపాకమువచ్చేవరకుకనిష్ఠాగ్నికముగాకాచినెయ్యివిడిపించిరసాయనపక్వముగాదించుకొనిచిన్నపొన్నకాయప్రమాణం రేపుమాపుమండలంఅనగా 40 దినములుపుచ్చుకుంటె,

ఇందున తీరేవ్యాధులు.

ప్రమేహము,మూత్రకృచ్ఛ్రలు,వృషణబేదులు, వముకలోత్తు సెకాకలు రక్తకుసుమరోగములు,పురాతనజ్వరములుతీరును.

ఇందుకుపథ్యము.

| | | |
|---|---|---|
| పచ్చపెసలపప్పు | కందిపప్పు | ఉద్దుపప్పువడలు |
| మేకమాంసం | ఆవునెయ్యి | ఆవుపాలు |
| ఆవుపెరుగు | గోధుమపిండిపదార్థము | |

అరటిపూతమొదలైనతీపుపదార్థములుపుచ్చుకునేది,పులుసువర్జం.

చిత్రమూలరసాయనం.

ఇవిదినుసు 1కి 10 పలాల.

| | |
|---|---|
| చిత్రమూలపువేరుపట్ట | రసమూలము |
| నొండవేరు | కానుగవేరు |
| పొన్నవేరు | మునగవేరుపట్ట |

| | |
|---|---|
| తెల్లగలిజేరివేరు | అటికమామిడివేరు |
| కరివేపాకుపీనెలు | |

కలశమందు 14 శేరులనీళ్ళుబోసియీవేళ్ళు అన్ని చిన్నముక్కలుగా కొట్టి వసహారుషోడశభాగముగా కాచియిందులో 30 పలలు తాటిబెల్లము, నేతి అర్ధ శేరువిడిపించీ పాగుపదముచూచుకొని,

ఇందులో,

ఇవిదినుసు 1 కి 2 పలాలు.

| | |
|---|---|
| త్రికటుకం | ఇందుప్పు |
| జిలకర | వోమం |
| ఇంగువ | పొట్టుతీసిన తెల్లగెడ్డలు |

అన్నిపొడిజేసిపైనపాకములో వేసికలియబెట్టి పూటకువకటింగ ౨ వర హాయెత్తుకాలుమండలం అనగా 10 దినములు పుచ్చుకుంటె,

ఇందుకుతీరేవ్యాధులు.

గుండెనొప్పులు, రక్తరోగము, శోఫలు, పాండువలు, అన్నిమూత్రద్యము లు, ప్లీహవ్యాధులు, వాయువు, వాంతులు, దోషములు యివితీరును, యిందుకుయి చ్చాపత్యము.

గంధకరసాయనం.

శుద్ధిజేసిననెల్లికాయగంధకంపలం 6.

ఇవిదినుసు 1 కిపలం అనగా ౨౪ వరహాయెత్తు.

| | |
|---|---|
| శొంఠి | మిర్యాలు |
| పిప్పళ్ళు | తెగరపత్తులు |
| చిత్రమూలం | కారిబోగబిస్యాం |

ఇవి చూర్ణించి యీమాణమున్ను పైనగంధకం, పొడివేసీ యివిరెం డున్ను నొకటిగా కలుపుకొని మొత్తిపుంచి యీచూర్ణము వరహాయెత్తు



చూర్ణమునుగంధకచూర్ణము వకొకటివకవరహాయెత్తుచొప్పున, ఇందు లోచకెరకల్పుకొని పుచ్చుకునేది.

మరిన్ని.

చకెర పదిహేను పలాలు పాకముచేశి యీపాకములో గంధక చూర్ణము పైన వస్తువులచూర్ణముబోశి పాకంవరలో నెయ్యి 2 పలాలు, తేనె రెండుపలాలుగూర్చి పుచ్చుకుంటె.

ఇందున తీరేవ్యాధులు.

మేహవ్రణములు, అంగలూటీలు, లింగపుట్టలు, కరిమేహం, గజ్జి, దురద లు, కొరుకు, సవ్వాయిలు, వూష్ణం మొదలైనవిన్ని గ్రహణీభేదులునుతీరును.

ఇందుకు పత్యము.

పాలుఅన్నము యివిపుచ్చుకునేది. మేకమాంసం పుచ్చుకోవచ్చును.

పరంగపట్ట రసాయనము.

| | | | |
|---|---|---|---|
| పరంగిచకర | పలం ౬ | నల్లవుప్పివేరుపట్ట | పలం ౩ |
| శొంటి | | పిప్పళ్ళు | |
| మిర్యాలు | | వోమం | |
| వాయిలవంగాలు | | జిలకర్ర | |
| నల్లజిలకర్ర | | తెల్లవుప్పివేరుపట్ట | |

ఇవిదినుస్సు 1-కి కాలుపలంవంతున

ఇవిఅన్ని చూర్ణించి వస్త్రఘాళితంజేశి చకెర 5 పలాలు పాత్ర లోవేశిపాకంచేశేటప్పుడు పైనచూర్ణముబోశి నెయ్యి 5 పలాలు, తేనె ప ది పలాలుబోశి రసాయన పక్వంచూచి దించుకొని పూటకు పొన్నకాయ ప్రమాణం పుచ్చుకునేది. వూష్ణవాయువులు, నొప్పులు మొదలైనవితీరును. ఇందుకు ఇచ్చాపత్యము.

మేహదగ్గులు, ఉబ్బసములకు, పిప్పల్యాది రసాయనము.

శుద్ధిజేసినసన్నపిప్పళ్లు-పలం ౪-ధనియాలుపలం-౧-అడ్డసరపువేళ్లు-ప లం ౨-జిలకర్రపలం౧- నాగుదోసవేళ్లుపలం ౨-అతిమధురంపలం౧- దుష్టపస వేళ్లుపలం ౨- సన్నరాష్ఠంపలం౧- చిత్రమూలపలం౧-లవంగంపలం౧- శొం ఠిపలం౧ - జాజికాయపలం|- మిర్యాలుపలం౧- జాపత్రిపలం| - తాళిశప త్రిపలం| - యేలకులుపలం| - చంగల్వకోష్టంపలం౧ - లవంగపట్టపలం|-

ఈవస్తువులు వేంచవలసినవి వేయించి అన్నివకటిగాకొట్టి చూర్ణముచేసి వస్త్రఘూళితముచేసి తర్వాత చీనాచక్కెర పదిపలాలు, చట్టిలోబోసి ఆవుపాలు రెండుశేలబోసి పాకముగాకలియబెట్టేది. పాకంవచ్చేటప్పుడు పైనచూర్ణము పాకములోబోశి కలియబెట్టుతూ ఆసమయమందు నెయ్యివకశేరు; తేనె రెండుశేలబోశి రసాయన పక్వముగావండిదించుకొని గణపతిపూజజేశి పూటవకటింటికి నెల్లికాయ ప్రమాణం లేహ్యముపుచ్చుకునేది. రేపుమాపు పుచ్చుకొనేది కాలుమండలం, అర్థమండలం, మండలం దినములు పుచ్చుకునేది.

ఈరసాయనముతోకూడా పగడసున్నము, ముత్యభస్మము మిళితపరచుకొని పుచ్చుకునేది.

ఇందున తీరేవ్యాధులు.

వాతపిత్తక్షయలు, మేహక్షయలు, పాండుక్షయలు రక్తక్షయలు, వృష్ణంమీద కలిగినదగ్గులు, కఫక్షయలు, ఉబ్బసములు మొదలైనవి తీరును.

ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | లేతవంకాయ | కందగడ్డ |
| మునగకాయ | కొయ్యతోటకూర | అత్తికాయ |
| కలకూర | మేకమాంసం | మేకవుంప్పంచులు |
| పురక్కట్టలు | కౌజు | కుందేటిమాంసం |
| అరటిపువ్వు | పెద్దచిక్కుడికాయ | ఆవుపాలు |

పందకాచిననీరకాయ నీరువత్తినపొట్లకాయకూర ఆవునెయ్యి

యుక్తాయుక్తము చూచుకొని ఆవుమజ్జిగె, వేడినీరుదాహాము యివి అనుకూలము యీపదార్థముచేర్చుకొనవలెను. పులుసుకూడదు. పిత్తదేహాలకుపాతచింతాకు, నెల్లివడియము పాతకిచ్చిడికాయపూరగాయ ఇవిచేర్చుకోవచ్చును. పోగాకు కూడదు. పైనచెప్పినరోగములుతీరును. లాహిరి వస్తువులుకూడదు.

మోహాంతక రసాయనం.

| | | | |
|---|---|---|---|
| శుద్ధిజేశిన పరంగిచక్క వస్త్రఘూళితం జేశినచూర్ణము. | పలం ౧౫ | సుగంధపాలసలుపు | పలం ౫ |



| | | | |
|---|---|---|---|
| పెన్నేరుగడ్డ శుద్ధిజేశినది | ,, ౫ | కన్నెకుమారిగడ్డ | ,, ౫ |
| భూచక్రగడ్డ | ,, ౫ | | |

ఇవిఅన్ని చూర్ణించి వస్త్రఘూలితంచేశి పరంగిచక్క చూర్ణముతో కల్పుకొని.

తర్వాత.

ఇవి దినుస్సు 1 క 1 పలం.

| | |
|---|---|
| అతిమధురము | అక్కలకర్ర |
| భారంగి | సన్నరాష్టం |
| తాళిశపత్రి | లవంగం |
| యేలకులు | జాజికాయ |
| జాపత్రి | నాగకేసరాలు |
| లవంగపట్ట | జటామాంసి |
| తక్కోలం | తామరగడ్డ |
| యెర్ర అల్లిగడ్డలు | శ్రీగంధపుచక్క |
| వట్టివేళ్ళు | త్రికటుకం |
| త్రిఫలాలు | శెవ్యం |
| గజపిప్పళ్ళు | వెలగవేళ్ళు. |

ఇవి దినుస్సు 1 కి 1 పలం వంతున.

అన్నిచూర్ణముజేశివస్త్రఘూళితంచేశి పైనచూర్ణములో కల్పుకొని.

ఇవి దినుస్సు 1-కి ౭ పలం.

| | |
|---|---|
| ఖర్జూరపుకాయ | ద్రాక్ష |
| బాదంపప్పు | సారపప్పు |
| గసగసాలు. | |

ఇవి అన్ని ఆవుపాలతో నూరుకొని ముద్దజేసుకొని,

తర్వాత.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పచ్చకర్పూరము | వరహా | ౨౪ | అపరంజిబంగారువరవరేకులు | | ౨౪ |
| కుంకుమపువ్వు | ,, | ౨౪ | మలాంవెండిరేకులు | ,, | ౨౪ |
| గోరోజనం | ,, | ౨౪ | కాంతసింధూరము | ,, | ౨౪ |
| అయసింధూరము | ,, | ౨౪ | యేలకుకాయలలోనిపిత్తనములు | | ౨౪ |

వకపాత్రలో రెండుపళ్ళుపాలు వకపడి పన్నీరున్నుబోశి యిందులో శీనాకలకండ వకవీశెవేశి పొయ్యిమీదవుంచి పాగుపదములో పైన చూర్ణముబోశి.

| | |
|---|---|
| ద్రాక్ష | గసగసాలు |
| ఖర్జూరము | కుంకుమపువ్వు |

ఈనాలుగు సరుకులున్ను నూరి ముద్దవేశి కలియబెట్టుతూ ఆవల పచ్చకర్పూరము మొదలైన బంగారురేకులు నెయ్యిలో కరిగించి రసాయన పాకములోబోశి నెయ్యి అగవీశె, తేనె ముక్కాలువీశెబోశి యుక్తమైన పాకముజూచి దింపుకొని శివశక్తిపూజజేశి పూటకు నెల్లికాయ ప్రమాణం రసాయనం రేపుమాపు మండలందినములు పుచ్చుకునేది.

ఇందున తీరేవ్యాధులు.

మేహములు 21-న్ని, మేహవాయువులున్ను, మేహజ్వరములున్ను, మేహపిత్తవాయువులు, అస్తిగతజ్వరములున్ను, మాంసగతజ్వరములున్ను అంగదాహములున్ను, చేతులుకాళ్లుమంటలున్ను, కపాలపూర్ణములున్ను, అతిసారములున్ను, గ్రహణిభేదులు, మేహక్షయలున్ను, వ్రణములున్ను, కుష్ఠువలున్ను, శరిమేహములున్ను, మేహపొడలున్ను, శూలలున్ను, గుల్మములున్ను, బల్లలున్ను మొదలైనమేహజాడ్యములన్ని పటాపంచలైపోవును.

యీమేహాంతక రసాయనం దేహజాడ్యములను హరించి దేహదృఢము గలుగజేశి రక్తవృద్ధి దేహకాంతి గలుగజేసును. ఇందుకు యిచ్ఛాపత్యము.

దీపాగ్ని చూర్ణము.

దిరిశనము, నేలదిరిశనము, సమూలము, తంగేడువేళ్ళపట్ట సమంఫోడిజేసి

| | |
|---|---|
| వామం | ఇందుప్పు |
| జీలకర్ర | నల్లజీలకర్ర |
| ఇంగువ | కరకాయలు |

సమముగా యివివెచ్చజేశి చూర్ణముజేశి పైనచూర్ణములోకలుపుకొని తేనెలోగాని, నేతిలోగానిపుచ్చుకుంటె వాతములుహరించును. ఆకలి గలుగును ఇచ్ఛాపత్యము.



గంధక చూర్ణము.

శుద్ధిజేసిన నెల్లికాయగంధకం పలం ౩

శొంటి, పిప్పళ్ళు, మిర్యాలు యివిమూడున్ను వెచ్చజేసి చూర్ణముజేశినది మూడుపలాలు.

గుంటగలగరచూర్ణము పలం ౩

ఇవిమూడున్ను వకటిగాకల్పుకొని పూటకు వకటింగాలు వరహాయెత్తుచూర్ణము రెండుపూటలున్ను పుచ్చుకుంటూవస్తే నేతిలోగాని, తేనెలోగాని మూడువేళ్ళపట్ట చూర్ణము పుచ్చుకుంటె, ధాతువృద్ధిగలుగును, వాతములు, వాయువులుహరించును. ఇచ్ఛాపత్యము, వాతపదార్థములుకూడదు, వాయువులు మొదలైనవ్యాధులను హరించును.

తాళీశపత్రి లేహ్యము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| తాళీశపత్రి | పలం | ౨ | యేలకులు | వరహాలయెత్తు | ౨ |
| మిర్యాలు | ,, | ౨ | నాగకేసరాలు | ,, | ౨ |
| పిప్పళ్ళు | ,, | ౨ | లవంగపత్రి | ,, | ౨ |
| మోడి | ,, | ౩ | వెలగవేళ్ళు | ,, | ౨ |
| సొంటి | ,, | ౩ | బెల్లం | పలం | ౩౦ |

వస్తువులన్ని చూర్ణముజేశి బెల్లం పాకపదముగా కాచి యీచూర్ణము ఆపాకములోవేశి నెయ్యి రెండుపలాలు, తేనెమూడుపలాలుబోశి లేహ్య పక్వంగాజేసుకొని పూటవకటింటికి పొన్నకాయ ప్రమాణంయిరుపూటలున్ను పుచ్చుకుంటె,

ఇందుకు తీరేవ్యాధులు.

పాండువులు, గ్రహణిరోగములు, అస్తిజ్వరములు, గజ్జిపుండ్లు, శ్వాసకాసలు, వుబ్బసరోగములు, రొమ్మునొప్పులు, కఫజాడ్యములునివారణమౌను.

ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| కందిపప్పు | పచ్చపెసలపప్పు | కందగడ్డ |
| కెండలంగడ్డ | పెద్దచిక్కుడికాయ | మేకమాంసం |
| నెయ్యి | పాలు | |

మజ్జిగమొదలైనవిచేర్చుకొనవలెను. ఇచ్ఛాపత్యము.

చిత్రాముట్టి ఘృతం.

ఇవి దినుస్సు 1-కి 8 పలం.

| | |
|---|---|
| చిత్రాముట్టి | చిర్రికూర |
| తిప్పతీగె | తుంగముస్తెలు |
| అశ్వగంధి | ముండ్లముష్టి |
| వాకుడు | సుగంధపాలవేళ్లు |
| పసుపు | |

దినుస్సు 1-కి 8 పలములు

చూర్ణముచేశి పది శేర్ల నీళ్లుబోశి వకపడికషాయముగాకాచియిందులో వకటిన్నరశేరు ఆవుపాలు కషాయములోబోశి 30 పలాలు నెయ్యిబోశి నువ్వులనూనె ముక్కాలు శేరుబోశి,

తర్వాత.

ఇవి దినుస్సు 1-కి 3 వరహాయెత్తు.

| | |
|---|---|
| కోష్టం | అతిమధురం |
| లవంగం | జీలకర్ర |
| వాయిలవంగాలు | తెల్లబాయిలు |
| సైంధవలవణం | శొంఠి |
| నల్లజీలకర్ర | మిర్యాలు, |
| పిప్పళ్లు | |

ఇందులో.

| | |
|---|---|
| ఉగ్గుపప్పు | గుంటగలగరరసం |
| నీరుగొబ్బి ఆకురసం | |

ఇవి దినుస్సువకటింటికిముక్కాలు శేరుపోశికాచేది, పాకంసమయమందు,

త్రికటుకం- యేలకులు- ఖర్జూరం- చందనం- అశ్వగంధి- వుప్పివేళ్లు- ఇప్పపూలు- జాపత్రి- ద్రాక్ష-లవంగాలు- లవంగపత్రి- అతిమధురం-సన్ననాగకేసరాలు- వెలగవేళ్లు- పిప్పళ్లు,

ఇవి అన్నిచూర్ణించివేశికలియబెట్టి లేహ్యపక్వముజేశిపూటకుగచ్చకాయ ప్రమాణం మండలంపుచ్చుకునేది.



ఇత్యాపథ్యం,

మేహవాయువులకు పుష్పమణి మాత్రలు,

కుంకుమపువ్వు-వరహా-౨- గోరోజనం-౪- పచ్చకర్పూరం-3- చల్వమిర్యాలు-౨- చంగల్వకోష్టం-౧- సన్నపిప్పళ్లు-౧- శొంఠి-౧- మిర్యాలు-౧ అక్కలకర్ర-౧- చిత్రమూలంవేరుపట్ట-౨- సుగంధపాలవటువు-౨- తెల్లతెగడవేరుపట్ట-౨- గొలిమిడివేళ్ళు-౨- నేలతాటిగడ్డలు-౨-అతిమధురం-౨-మునగవేరుచక్క-౨- కోపురసకర్పూరం-౨-రససింధూరము-౨- వలాందయింగ్లికము-౨- కాంతసింధూరం-౨,

ముందు యీవస్తువులన్ని కల్వములోవుంచి స్వర్ణగలగర రసముతో నాలుగుఝాములుమర్దన,

మరిన్ని,

| | | | |
|---|---|---|---|
| చిత్రమూలం | పల. ౹ | మిర్యాలు | పలం౹ |
| తెల్లచాడిశచక్క | ,, ౹ | | |

ఈమూడున్ను నలియకొట్టి కషాయముబెట్టి యీకషాయముతోవ కఝాము మర్దనజేశి కుంకుడుకాయప్రమాణం మాత్రలుజేశి పీడనుయెండించి వకమాత్రపెడిజేశి చక్కెరతోకల్పుకుని పుచ్చుకుంటె, మేహజ్వరములు, మేహవాయువులు, మేహనొప్పులు, మేహశల్దులు, మేహపొడలు, మలబద్ధకములు, యిదిన్నిగాక కొన్నిజాడ్యములుహరించును, తేనెతోపుచ్చుకొనవచ్చును, రేపుమాపు కాలుమండలం,అర్ధమండలం దినములుపుచ్చుకునేది, రోగబలాబలముగూతెలిగి పుచ్చుకునే, ఇందుకు యిచ్ఛాపథ్యము.

స్త్రీలు యింటికి దూరమయ్యేటప్పుడు కడుపునొప్పిగలిగినవారికి,

| | | | |
|---|---|---|---|
| తాటిబెల్లం | పలం ౧౨ | పుల్లటిపెరుగు | పలం౪ |
| కళింగఫలములరసం | ,, | | |

ఇవి వకచట్టిలోబోశి బెల్లంకరిగించిపొయ్యిమీదబెట్టి వాగుపదంగా కాచేది, పాకముజూచి,

ఇవి దినుస్సు 1-కి 1పలం,

వెలిగారం- సూరేకారం-గాజుప్పు- పటికారం- జీలకర్ర-సౌవర్చలం- నవాసారం- సైంధవలవణం- ఇంగువ- కాంతపురాయి,

ఇవి అన్నిపొడిజేశి పైనమందులోవేశి,

ఇవి దినుస్సు 1-కిటి 1 పలం,

తర్వాత,

| | | | |
|---|---|---|---|
| తెల్లగడ్డలు | పలం౪ | తెల్లజిల్లేడిపాలు | పలం౪ |
| మునగవేరుచక్కి | ౪ | నేపాళం | వరహాయెత్తు౩ |

ఇవి అన్ని కాటుకవలె మర్దనజేశి అన్ని పైన మందులోమిశ్రమ మయ్యేటట్టుజేశిలేహ్యపక్వముగావండి గొంటువక్క ప్రమాణం పుచ్చుకుంటూవస్తే,

ఇందుకుతీరేవ్యాధులు,

ముట్టుకుట్టు, సూతకవాయువులు, కురుకువాయువులు, కడుపునొప్పులు, శరీరంనొప్పులు, సూతికా, జ్వరములు, నడుమునొప్పులు మొదలైనవి హరించిఆరోగ్యము గలుగును.

ఇందుకు ఇచ్చాపత్యము,

దినములు మించినవ్యాధిగా మొండిరోగములుగావున్నపక్షమువారి దేహబలాబలము జూచి పత్యముంచవలయును,

ఇందుకు పత్యము,

| | | |
|---|---|---|
| కందులు | మునగకాయ | మునగకూర |
| వంగిపిందెలు | దురదకంద | కొయ్యాతోటకూర |
| వుస్తికాయలు | ఆవుపాలు | కిచ్చిలికాయవూరకాయ |
| అల్లంవూరకాయ | కందిపచ్చటి | అటుకులవడియం |

ఇవిపుచ్చుకునేది, కొద్దిగాపులుసుచేర్చుకునేది, పిత్తశరీరవస్తువులకు నెల్లికాయవడియం, రేగుపండ్లపచ్చడి, పగటిపూట, ఆవునుజ్జిగ, పులిచింతాకుపచ్చడి; యిట్టివస్తువులుచేర్చుకొనవచ్చును,

మేహకారకం, మేహవ్రణములకు కానుగఘృతం,

| | | | |
|---|---|---|---|
| కానుగపాలు | పడి౪ | శుద్ధిజేశినవాళిం | వరహా౩ |
| టెంకాయపాలు | ౪ | కోవురసకర్పూరము | ౧ |
| ఆవుపాలు | ౪ | | |

వాళమున్ను, రసకర్పూరమున్ను కాటుకవలెమర్దించిపైనపాల్లలోకలిపిపొయ్యిమీదవుంచి మంటవేశి పాకపదంగా కాచిదించుకొని యేడుదినము యేడుదినములుగానిపుచ్చుకునేది,



ఈఘృతము వలన మేహవ్రణములు. ఆరును. మేహకారకము, మేహవాయువు, నోటిపుండు, నాభివ్రణము, నీరుచురుకులు, పశిమి, తెలుపురోగము కొరుకుజాడ్యము, మేహవెట్ట మొదలైనవిహానును. ఈనెయ్యిపుచ్చుకునేటి పులుసుమజ్జించి.

| | | |
|---|---|---|
| వేంచినవుప్పు | తియ్యాకందిపప్పు | చారు |
| వంకాయపిందెలు | మునగకాయ | తియ్యతోటకూర |
| వేనీళ్ళఅన్నం | ఆవుపాలు | |

ఇవిమట్టుకు పుచ్చుకునేది.

పూర మైనము.

| | | | |
|---|---|---|---|
| రసకర్పూరము | వరహా ౧ | మిర్యాలు | వరహా ౧ |
| ఇంగ్లీకం | ,, ౧ | తాటిబెల్లం | ,, ౧ |
| లవంగాలు | ,, ౧ | | |

ఈఅయిదు సరుకులున్ను కల్వమందు మర్దనజేశేది. కొద్దిగాతేనెవిడిపించి రెండు ఝాములు మర్దనజేశి డబ్బిలో వుంచుకునేది.

ఈమైనము మిర్యాలు ప్రమాణము రేపుమాపు అయిదు దినములు మొదలుకొని తొమ్మిది దినములవరకు రోగబలముజూచి వాడవలెను. నిదానముజూచివాడవలెను.

ఇందుకు పత్యములేదు.

మేహశూల, మేహగ్రంథులు, పొత్రము, అండవాయువు పుండ్లుమొదలైనవితీరును. వేంచినవుప్పు చేర్చుకునేది.

ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| నెయ్యి | ఆవుపాలు | మేకమాంసం |
| తియ్యాకందిపప్పుచారు | వంకాయపిందెలు | మునగపిందెలు |
| లేతబెండకాయ. | | |

గోధుమపదార్థములుచక్కెర మొదలైనవి పులుసుకూడదు.

వడిశగడ్డలుకు చూర్ణము.

| | |
|---|---|
| పరంగిచెక్క | పలం ౧౦ |

ఇవి దినుస్సు 1-కి 1 పలం.

లవంగాలు- జాపత్రి- జాజికాయ- శొంఠి- మిర్యాలు- పిప్పళ్ళు- కరకాయ- నెల్లికాయ- తాండ్రకాయ- చిత్రమూలం- తెల్లతెగడవేళ్లు- నల్లవుప్పి వేరుచక్క- సన్నరాష్ట్రం- జిలకర- నల్లజిలకర- పెన్నేరుగడ్డ- వోమం- వషాలకంగినీలు- భాపంచీలు- సీరుడిపిత్తులపప్పు.

ఇవిఅన్ని కొట్టి చూర్ణముజేసి యిందుకు సమంగా చక్కెర కల్పుకొనితొమ్మిది దినములు పత్యము లేకుండా పుచ్చుకుంటె, పది దినములకువడిశగడ్డలు, మేహవ్రణము, కొరుకు, పళిమి, తెలుపురోగముకంటికికనుబడకుండా పరుగెత్తును. కఠిన పత్యముగా వుంటె పుచ్చుకుంటె త్వరలోనివారణమౌనని తెలిశేది.

కోడాసుడి మాత్రలు,

శొంఠి- పిప్పళ్ళు- మిర్యాలు- కరకాయలు- నెల్లికాయ- తాడికాయలు- నల్లజిలకర- కటుకరోహిణి- చిత్రమూలం- ఇందుప్పు- ఇంగ్లీకం-వెలిగారం- నెల్లికాయగంధకం- పత్రతాళకం- మనశిల- నాభి- ఆరతికర్పూరం- పాదరసం- శుద్ధిజేసిన నేపాళపప్పు- చిట్టాముదంపప్పు.

దినుస్సు 1-కి 1 తులం.

నేపాళపప్పు పలం ౪ ఆముదపప్పు తులం ౪.

వీటిలో వెలిగారం రసగంధకాదులను వొక్కొకటి శుద్ధిజేసుకొని నాలుకులు తీశివేశి శుద్ధిజేసిన నేపాళపప్పు చూర్ణము జేయవలశినదినుస్సులుచూర్ణముజేశి రసగంధక తాళకాదులను ముందుగా కాటుకవలెనూరుకొని తర్వాత కడమవస్తువులనుకూర్చి నీలిఆకురసముతో నాలుగు ఝాములు మర్దించి, ఆవల గుంటగలగర ఆకుపసరుతో ఆరు ఝాములుమర్దన నిమ్మపులుసుతో మూడుఝాములుమర్దననల్లతులశి ఆకు రసముతో వకఝాము మర్దనజేశి మిర్యాలు ప్రమాణముమాత్రలుజేశి భద్రపరచి.

ఈమాత్ర గుల్మరోగములకు, మజ్జిగలో యిచ్చేది,
శ్రోణిత వాతమునకు, బచ్చలికూర రసము యిచ్చేది.
రక్తభేదికి, జాజికాయ చూర్ణములో యిచ్చేది,
ధాతువృద్ధికి, దొండాకు రసములో యిచ్చేది,



గ్రహణిభేదులకు, ఆవునేతిలో యిచ్చే,
కడుపుబ్బరమునకు, వకమాత్ర ఆవునేతిలో యిచ్చేది,
ప్రమేహములకు, నిర్గుండి రసములో యీమాత్రలు యిచ్చేది,
మేహప్రమెయములకు, వకమాత్ర ఆవుపాలుతో గాని మేకపాలుతొ గానియిచ్చేది.
శ్వాసకాశదీపనాసకం, తగరాకు రసములో యిచ్చేది,
అతిమూష్టనకు, చింతపిత్తుల రసముతొ యిచ్చేది,
దేహము చిక్కినందుకు, యీమాత్ర తేనెలో యిచ్చేది,
కంతం మూసుకున్నందుకు, రొమ్మమూసు కున్నందుకు, రొమ్ములో భారంగలిగినా వకమాత్ర శొంఠి, పిప్పళ్లు,మిర్యాలుపొడిలోయిచ్చేది,
ముఖవశీకరానకు, ప్రత్తి ఆకురసములో గాని తాంబూలములో గానియిచ్చేది.
గుల్మరోగము, శూలరోగములకు, మునగ రసముతో యిచ్చేది,మునగరసముతో నెయ్యిచేర్చి యిచ్చేది.
ద్వందవ్యాధులకు, కొత్తమెలుగ,వస,నెయ్యివీటిలోయిచ్చేది.
ఉష్ణములకు,చక్కెర, జిలకరవీటిలో యిచ్చేది.
అతితాహమునకు,జిలకర్రలో వకమాత్ర యిచ్చేది.
దగ్గులకు, త్రికటుకముతో వకమాత్ర యిచ్చేది.
పిత్తభ్రమకు, పంచదారతో యిచ్చేది.
నీరుడు రోగానికి, సుగంధపాల కషాయములో యిచ్చేది.
వాతజ్వరానిక, వావిలాకు రసాన యిచ్చేది.
పిత్తజ్వరానికి, వకమాత్ర సొంటికషాయములో యిచ్చేది.
శ్లేష్మజ్వరానికి, త్రికటుకం, అల్లపు రసములో యిచ్చేది.
వాతజ్వరానికి, ధనియాలు కషాయములో గాని, శొంఠికషాయములో గానియిచ్చేది,
గ్రహణిభేదులకు, యెనుము పెరుగులో యిచ్చేది.
జ్వరమున్ను, శరీరంనొప్పులకు గుంటగలగర రసములో యిచ్చేది. కలికమున్ను వేశేది, శిరోభారములు దిగును.
భేదులకు, గిట్టిగడ్డల రసముతో యిచ్చేది.

అండవాతజ్వరానకు,గచ్చాకు రసములోయిచ్చేది. వాయువులకుచక్కెరలో యిచ్చేది.

భోగానికి, సాంబ్రాణి ఆకురసములో యిచ్చేది.

సన్నిపాతజ్వానకు, ఉమ్మెత్తాకు రసములో యిచ్చేది.

దీపనానికి, వేడినీళ్ళలో యిచ్చేది.

మూలవాయువులకు, ముల్లంగి రసములో యిచ్చేది.

వాపులకు, వసకరుకునీళ్ళతో యిచ్చేది.

వండుకడికిపొడలుకు, నిమ్మపండ్లరసములో యిచ్చేది,

సకల పురుగు కాటులకు, గోమయాలో నెమరెక్క కరుకుచేర్చివక మాత్ర కలిపి కాటుకు తడివేది లోపలికిన్నియిచ్చేది.

అల్లపు రసముతో కలకంవేశి చూచితె పాతాళ అంజనుపారును.

పిశాచికి, కలికంవేస్తే పారివేళ్ళును.

మంచినూనెలో కలిపకలికంవేస్తె కంటిలో పూలుతీరును.

మూలాని యీఔషధము ఆసనములో తడివేది.

మర్రివిత్తనముల చూర్ణములోయిస్తె బిడ్డలకలుగును.

పాము విషానకు, కాటులోరాచేది.

తేలు విషానకు, కాటులోరాచి నిప్పుశెఘ చూపించేది.

ఈవిధమైన అనుపాన విశేషములుగు తైరిగి రోగముల అంతు తెలుసుకొనిఅవుషధము యిస్తె దేవుని కృపవలన సుగుణమౌను.

ధాతువృద్ధి లేహ్యము.

| | | | |
|---|---|---|---|
| మాదీఫలరసము | శేరు ౩ | వెలగపండ్లరసము | శేరు ౪ |
| పుల్లదానిమ్మపండ్లరసము | ,, ౧ | బిల్వపండ్లరసం | ,, ౪ |
| తీపుదానిపండ్లరసము | ,, ౪ | | |

ఈ రసములన్ని వకపాత్రలోబోశి దీనిలో 15 పలాలు పీనాకల కండపొడిజేసివేశి.

తర్వాత.

| | | | |
|---|---|---|---|
| యామస్త్రకి | పలం ౧ | శొంఠి | పలం ౪ |
| కుంకుమపువ్వు | ,, ౪ | సాలామిసిరి | ,, ౪ |
| అతిమధురం | ,, ౪ | జటామాంసి | ,, ౪ |



| | | | |
|---|---|---|---|
| మొగలుతీసిన లవంగాలు | ,, ౪ | ద్రాక్షు | ,, ౪ |
| వెదురుప్పు | ,, ౪ | బాదంపప్పు | ,, ౪ |
| అగరుగంధపుచెక్కపొడి | ,, ౪ | తిప్పచెక్క | ,, ౪ |
| లవంగపట్ట | ,, ౪ | చల్వమిర్యాలు | ,,అర |

ఈ వస్తువులు వేరెవేరె చూర్ణము జేసుకొనిపైనపాత్రపొయ్యిమీద బెట్టిమంటవేశేది. పాకమువచ్చేటప్పుడు యీచూర్ణము వేశి పాకముగా కలియబెట్టుతూ మూడుతులాలు వలాం వెండిరేకులువేశి కరిగిన తర్వాత నెయ్యినాలుగుపలాలు, తేనెమూడుపలాలుపోశి లేహ్యపాకముగాజేశిపూటకుఅరతులం లేహ్యము పుచ్చుకునేది. రేపుమాపుయీప్రకారంపుచ్చుకుంటూ వస్తె చిక్కిపోయినదేహానికి బలముగలుగును ధాతువుపుష్టియిచ్చును. పేగులువుండే ఆహారసంచి, బలముయిచ్చి వాయువు, తలనొప్పి, గుండెనొప్పి, మూలాధారవుష్ణము, అజీర్ణముభేదులు హరించును. దేహముచల్లబడిరక్తవృద్ధిగలుగును.

ఇందుకుపత్యము.

| | | |
|---|---|---|
| మేకమాంసము | పుద్దుపప్పువడలు | పాలు |
| నెయ్యి | వెన్న | గోధుమరొట్టి |

అయము మొదలైనవి పుచ్చుకునేది. ఇచ్ఛాపత్యము

గుల్మరోగకుక్షారము.

| | | | |
|---|---|---|---|
| 5 కాపులుకాంచిన శూరేకారవుప్పు | పలం ౧ | గాజుప్పు | పలం ౧ |
| ఇందుప్పు | ,, ౧ | లాగారుప్పు | ,, ౧ |
| కరియుప్పు | ,, ౧ | వెలిగారం | ,, ౧ |

వీటిని చిన్నతునకలుగాజేశివకచిన్న పిడతలోవేశి తెల్లజిల్లేడిపాలు మునగబోశి పెంకుమూశి అయిదు ఘట్టిశీలమన్నులిచ్చి యెండబెట్టిఅరగజపుటంవేశియెత్తుకొని తురిశి అరపలంచేర్చి దొండాకు రసముతో మర్దించివిళ్ళజేశి ప్రమిదెలోవుంచి ఘట్టిశీలమట్టిజేశి యెనిమిదిపిడకల పుటంవేశేది.

ఈవిధమైన పుటములు యేడు పుటములు వకొక్కపుటానికి రెండేశిపిడకలు హెచ్చించేది.

తర్వాత.

గాడిదె గడపాకురసముతో మూడు పుటములు, బొవ్వాయికాయి పాలుతో రెండుపుటాలు వేశియెత్తుకుని గుల్మరోగములకు అగ్నిమాంధ్యము కడుపునొప్పులు మూతకవాయువులకు, నీరుబల్లలు, వీటికితగిన అనుపానములలో యిస్తె నివారణమౌను. బుద్ధిమంతులైన పండితులు పలవిధమైనరోగముల కుపయోగింతురు.

శీతళమువలన కలిగె మొరజ్వరమునకు దుష్టపాకురసం దుగ్గాణియెత్తులోపలికి యిచ్చేది. జ్వరంవచ్చేముందుయిచ్చేది.

రక్తపీనసకము.

ముక్కులోనుంచి నెత్తురుపడేదానికి గంగిరావి కాయలుదెచ్చిపగలగొట్టిఅందులోని విత్తనములు పదహారు విత్తనమునుయెత్తుకొనిమూడు మిరపగింజలనరికి అందులోవేశి కాడిబోశి గుడ్డనువుంచి పొట్లంగట్టిమూడు చుక్కలు ముక్కులోపిండేది. యీప్రకారం యేడుపరియాయములు పిండేది, పత్యముగా వుండేదివుప్పు, పులుసుపొగాకుకూడదు. రక్తపీనసు హరించును.

వస్తువులకు యిరుగుడు.

| | |
|---|---|
| అభినికి | యిగురుడు |
| శొంఠి | |

అనగా.

నల్లమందు తిన్నందుకు శొంఠికషాయముగాని శొంటిపొడిగాని పుచ్చుకుంటేనల్లమందుగుణం విరిగిపోవును.

| | |
|---|---|
| తాళకానకు | యిరుగుడు |
| సున్నము | గన్నెరుకు. |

నువ్వులనూనెకు కరక్కాయల కషాయము స్త్రీలు, పురుషులకు, స్త్రీలకు పెట్టుమందులకు బూడిదె గుమ్మిడికాలేహ్యము.

| | |
|---|---|
| జముడు | తంగేడు, |

మాంసం అధికముగా తిన్నందుకు తెల్లబాయలు,మిర్యాలు, పూరమాత్రలువుప్పు, యిరుగుడు, యర్రగడ్డలు, తెల్లగడ్డలు, పసుపునకు,జిలర్రి, పులుసునకుయిరుగుడు వుప్పు.



ఉమ్మెత్తకు ఇరుగుడు, దామరాకురసం, లేకపిచ్చిగుంట్లగలగర ముష్టికి నేరెడులేక మొగిలిచెండ్లరసం, జిల్లేడిపాలుకు, నెయ్యి, సీలిరసం.

జిల్లేడిఆకులకు, వుప్పిపండ్లు.

యెలికెపాషాణనుకు, కాకరాకు, మిర్యాలు.

యేడువిధముల గోరింటకు, తాడికాయలు.

నువ్వులకు, చక్కెర.

కంబగడ్డలుకు, నల్లతమలపాకులరసం.

జముడుపాలుకు, ఆకుజముడురసం,

కల్లుకు, ఇరుగు, తంగేడిరసం.

గురిగింజలకు, నెయ్యి, ఆవునెయ్యి.

బొంతజముడుకు, కరక్కాయవిత్తులు, జిలకర్ర, ధనియాలు ఇవిమూడుకలిశిన కషాయము.

మనశిలకు, సుయమిరుగుడు.

మామిడికాయకు, ఇరుగుడు, వుప్పిడిబియ్యము.

మాజీంతిన్నందుకు, ఇరుగుడు, వంగకషాయము, లేదానెయ్యి, లేదావాంతికి ఇచ్చేది.

మిర్యాలు, లేదా, టెంకాయ.

రసకర్పూరానకు మంచినూనెకు, తెల్లగలిజేరురసం.

వస్తువుల ఇరుగుడు.

అరటిపండ్లకు, ఇరుగుడు, రసకర్పూరం, మిర్యాలు.

అరటిపండ్లకు, ఇరుగుడు, నల్లేరు.

మంచిబెల్లముకు, యెనుముపెరుగు.

బెల్లంబాగునకు ఇరుగుడు, వుప్పు, పులిమజ్జిగ.

సారాయికి, ఇరుగుడు, నిమ్మపులుసు, అరటిపట్టరసం, యర్రగడ్డలరసం తెగడకు, తెల్లతుమ్మ.

సున్నముకు, నూనె, తిప్పతీగె. పసుపు.

టెంకాయ మెక్కువ తిన్నందుకు, వుప్పిడిబియ్యం, మిర్యాలు.

తేనెకు, ఇరుగుడు, శుద్ధజయం.

పాదరసానికి, గంధకము, నల్లవుమెత్తం, వామిటి.

*

వక తాంబూలమునకు, వుప్పు, చింతపులుసు, పులిమజ్జిగ.

చెవిలో జోరీగజొచ్చితే, గెంటినాకురసం.

పెట్టు మండులకు, కాకరాకురసం, టెంకాయపాలు.

బంగిఆకురసం, నిమ్మపులుసు, యర్రగడ్డలరసం.

నవపాషాణాదులకు, నీలి, ప్రత్తి, మిర్యాలు, కాకరాకు, చిర్రికూర.

గంధకానకు ఇరుగుడు, చెరుకుపాలు, పెండ్లిగుమ్మిడి.

పనసపండ్లు భక్షించినందుకు, నెయ్యి, లేకరసకర్పూరమాత్ర.

కోడ్లను భక్షించినందుకు. పుల్లటిపెరుగు, నిమ్మపులుసు.

పాయసంమునకు, నీరుమజ్జిగ, వేనీళ్ళదాహం.

ఈప్రకారముగా ఇరుగుడు వస్తువులు తెలుసుకుంటె వుపయోగకరమగునది,

## వుబ్బసముదగ్గులకు.

మిర్యాలు 7 పొట్టుతీసిన తెల్లపాయలు 4 దుష్టపాకురసముతో మర్దించిచిట్టాముదములో కలిపి ఇచ్చేది. కఫం తెగును దగ్గుహరించును.

## సౌకార సున్నము.

7 మార్లుకాంచినపెట్లుప్పు పలం ౨ సీమసౌకారం పలం రెండున్నర అంతదాణమరాకు రసముతో వకఝాము మర్దించి బిళ్ళజేశి ఎండబెట్టిచట్టిలోవుంచి మంటవేశేది, సున్నమౌను.

ఈసున్నాన్ని ఉత్తరేణి పసురుతోమదిణించి వకపలంతురుకుగడ్డకు కవచమిచ్చి యెండబెట్టి రెండువేళ్ళుయెత్తు ఇనుకపరచి యీతురుకుబెట్టి ౫ పిడకలతో పుటంవేశేది. సున్నమౌను. దీనివలనసకలసరుకులుకట్టును, ఔషధములకు వాడుకునేది.

## తాళక భస్మము.

పత్రతాళకం పలం ౧

ముండ్లతోటకూరాకు రసములో వకదినం వూరవేశి చిత్రమూలరసములోవకదినం వూరనిచ్చితర్వాత యెర్రబచ్చలి ఆకునూరికవచమిచ్చి శీలజేశి పదిపిడకలతోపుటం. యెత్తుకుని తిరుగా యెర్రబచ్చలి కవచమిచ్చి పుటంవేశేది. భస్మమౌను. గోబివర్ణముగా వుండును,



ఈభస్మం తేనెలో కందిబేడ ప్రమాణం పుచ్చుకుంటె మేహవర్ధి, మేహవ్రణములు, జ్వరములు హరించును. యిందుకుఇచ్ఛాపత్యము.

## రక్తకాసమునకు.

అత్తిపండ్లు పితికినవిత్తులు పంల ౨ చిల్లవిత్తనాలు పలం ౧

వీటిని బంగారు ఛాయగా వేంచుకొని చూర్ణించి వస్త్రఘూలితం జేసిమూడువేళ్ళతో పట్టినంతచూర్ణము తేనెతో కలుపుకొని పుచ్చుకునేది. వాతపదార్ధములుకూడదు. రక్తకాశములు మానును.

## వెకిళ్ళకం.

నెమలిరెక్కకాల్చినభస్మమున్ను, కటుకరోహిణికాల్చినభస్మమున్ను రెండున్నుకలుపుకొని తేనులోకలుపుకొని పుచ్చుకునేది. యెక్కిళ్లుమానును,

## వోమ లేహ్యము.

వోమం పలం ౧౦

పయిపొట్టు తీసివేశి బాగారుద్దివేశి బియ్యముగా జేసుకున్నవోమం కాటువలెపొడిజేసి.

లవంగం, యేలకులు, శొంటి, మిర్యాలు, సన్నపిప్పళ్లు.

ఇవిదినుస్సు-1-కి ౪ పలం

వేచ్చజేశి చూర్ణముజేశిపయినవోమచూర్ణముతో కలుపుకొని తాటికలకండపదిపలాలు పాకుజేసి యీవోమచూర్ణము అందులోబోశి నెయ్యి రెండుపలాలు, తేనె రెండుపలాలు పాకములోపోశి లేహ్యముగా జేసికునిపూటకుగచ్చకాయప్రమాణం పుచ్చుకుంటె, అజీర్ణములు, వాయువులు, మందములు-అజీర్ణభేదులు, వీటినిహరించిదీవనముకలుగజేసును, పెద్దవాండ్లుమొదలుకొనిబాలులుచిన్నబిడ్డలుకూడాపుచ్చుకునేది. ఇచ్ఛాపత్యము.

## నీలకంఠ చూర్ణము.

| | | | |
|---|---|---|---|
| ఇంగువ | వరహా ౧| | తెల్లతెగడవేరు | వరహా ౦.౧| |
| చంగల్వకోష్టం | ,, ౧౦ | | |

ఈవిదంచి చూర్ణముచేశి వస్త్రఘూలితంజేసి తాడికాయప్రమాణముచూర్ణము నేతిలోపుచ్చుకుంటె,

ఇందున తీరేవ్యాధులు,

దగ్గులు, పయిశ్వాసము, అగ్నిమాంధ్యము, క్షయరోగము, గుల్మము జన్నివాతము, అరోచకము. యివితీరును,

సకల వ్రాణ్ణవాయువులకు దాడిమ్మచూర్ణము,

దానిమ్మపండ్లపెంకులు, మామిడిపప్పు, జిలకర్ర, జాజికాయ, జాపత్రి, త్రికటుకం, జటామాంసి, ప్రత్తివిత్తులపప్పు, నెల్లికాయ వరుగులు, కోడిశపాల, చింతవిత్తులబొబ్బర, అతివస, పచ్చపూలుపూచేబొద్ది, కురాసానివోమం, మారేడిపప్పు, వెలగబంక.

ఇవిఅన్ని సమభాగముగాతూచుకొని వెచ్చజేసిచూర్ణముజేశి వస్త్రఘాళితంజేసిమూడువేళ్ళుపట్టినంతచూర్ణము తేనెలో నేతిలోపుచ్చుకుంటె,

ఇందున తీరేవ్యాధులు.

జలగ్రహణి, రక్తగ్రహణి, అజీర్ణభేదులు, వ్రాణ్ణవాయువుభేదులు, ఆసనంపోటు, మూలవాయువు, మూలకాకలు, ఆసనంమంట, మందాగ్ని ఇవి తీరును, ఇందుకు పత్యము,

అత్తికాయ, వంగపిందెలు, అరిటికచ్చికలు, అరటిపువ్వు, మెంతికూర, మెంతుపులుసు, మామిడిముట్టెలపులుసు, గసాలపచ్చడి, పచ్చపెసలపప్పు, ఇవి అనుకూలము.

భ్రిహ్మమునిమాత్ర ఖిల్లాడికి.

శుద్ధిజేశినజీడివిత్తులు పలం ౧౦- చిత్రమూలం ౧- పరంగిచెక్క-౧ తెల్లవుప్పవేరు, ౧- పెన్నేరుగడ్డ, ౧- తెల్లవెంపలి, ౧- పులిమిరిచెక్క, ౧- నల్లజిలకర్ర, ౧- కస్తూరిపసుపు, ౧- గజపిప్పళ్లు పలం, ౧-సన్నపిప్పళ్ళు, ౧- కరక్కాయలు, ౧- భావంచీలు, ౧- చంగల్వకోష్టం, ౧- యెండుగొబ్బిర, ౨- తాటిబెల్లం, ౫-నువ్వులు, ౫- రసకర్పూరము, వరహా ౫,

ఈదినుసులన్ని చూర్ణముజేశిజీడిగింజలు శుద్ధిజేసుకుని ముందుగా రోటిలోవేశిదంచిగొబ్బిరవేశిదంచితర్వాత నువ్వులువేశి బాగాదంచితర్వాతచూర్ణమువేశి బాగాకాటుకవలెదంచి ఆవలతాటిబెల్లంవేశిబాగాదంచి రసకర్పూరాన్ని కల్వములోవుంచికాటుకవలెపొడిజేశి యిందులోవేశి కలియబెట్టితూగడ్డపారతో బాగా దంచి యావత్తుసరుకులుఅన్ని కలిసి మిశ్రమమైమైనమయ్యేవరుకుపాగాదంచిభల్లాతకి చేసుకొని వకమండలందినములు,



రెండుపూటలున్నుపుచ్చుకునేది.

ఇందున తీరేవ్యాధులు,

కుష్టువులు, గ్రంథులు, వడిశగడ్డలు, శూలలు, గుల్మరోగములు, కడుపునొప్పులు, వాతశూలలు సూచికావాయువు. మేహరోగములు, ఇవిఅన్ని తీరును

ఇందుకు పత్యము.

పులుసు, పొగాకుతోశివేశేది. స్త్రీపత్యంవుండవలెను, కడమయిచ్చాపత్యము,

మణిమంత్ర చూర్ణము,

| | | | |
|---|---|---|---|
| ఇందుప్పు | వరహాయెత్తు ౧। | వోమం. | వరహాయెత్తు ౮ |
| జిలకర్ర | ,, ౨౪ | పిప్పళ్లు | ,, ౨౦ |
| శొంటి | ,, ౫ | | |

ఇవిఅన్నివకటిగాచేర్చి యిన్నిటికి కరక్కాయలు సమముగాకూర్చి చూర్ణముజేశి వస్త్రఘాలితంజేశి క్రొత్తపిడతలోబోశి పూటకు మూడువేళ్లుపట్టేచూర్ణము వేనీళ్లుతోపుచ్చుకుంటె, మలజలములుబాగావిసర్జనమౌను. వాయువులు, వాతములు, వ్రాణ్ణవాయువులు హరించును, ఇచ్ఛాపత్యము.

కర్కటశృంగి చూర్ణము.

కర్కటశృంగి, పిప్పళ్ళు, తాడికాయ, జటామాంసి, పంచలవణములు, గంటుభారంగి, కరక్కాయ, కోష్టం, శొంఠి.

ఇవిఅన్ని చూర్ణించి వేనీళ్ళతోపుచ్చుకుంటెదగ్గులు, ముక్కుయందునీరుకారడమున్నుమందము, మందవాయువులుతీరును. యిచ్ఛాపత్యము.

దేవతాళి లేహ్యము,

| | | | |
|---|---|---|---|
| దేవదాళిరసం | శేరు ౧ | తేనె | శేరు ౧ |
| నెల్లికాయలరసం | ,, ౧ | పసుపుపూలరసం | ,, । |
| మంచినెయ్యి | ,, ౧ | | |

చీవాచకెక్కరముకొక్కలుపడి కూర్చిపొయ్యిమీదపెట్టిమంటవేశిలేహ్యపక్వముగావండి గొంటువకక్కప్రమాణం వకమండలందినములు పుచ్చుకుంటె మేహరోగములు, కుష్టురోగములున్ను తీరును,

మూలరోగములకు వరాహనెయ్యి,

| | | | |
|---|---|---|---|
| వరరాహనెయ్యి | శేరు ౨ | వజ్రవల్లిరసం | శేరు [illegible] |
| యెర్రగడ్డలరసం | ,, ౧ | | |

| | | | |
|---|---|---|---|
| వోమం | | నవటాకు | |
| అత్తిచెక్క | | దినుసు 1-కి దుగ్గానియెత్తు. | |
| సతకుప్ప | అరవీశె ౧ | మిర్యాలు | అరవీశె ౧ |

ఉత్తరేణిచిగుళ్ళు వకపడి కెడు నూరినముద్దపయిన నెయ్యిలో అన్నివస్తువులు కలియజేశి పొయ్యిమీదవుంచి కాచిపక్వముగా ఘృతం కాచుకొని దినమున్ను అర్ధనవటాకు పుచ్చుకుంటూవస్తే రక్తమూలం చీముమూలం వ్రణమూలం ఆసనంపోటు, లోమూలము యివితీరును, ఇచ్ఛాపత్యము,

రోగరాజఘృతం,

ఆవునెయ్యి, పడి, ౮- ఆవుపాలు, ౧- లేతటెంకాయనీళ్లు, ౮-ఖర్జూరపుపండు, పలం, ౫- ద్రాక్షపండు, ౩- దోసవిత్తులు, ౩- చంపకపువ్వు, వరహా, ౭- నాగుదోసవేళ్లు, పలం, ౫- చిర్రికూర, ౩- అతిమధురం, పలం, ౨- చంగల్వకోష్టం, ౨- యేలకులు, ౨- లవంగాలు, ౨- జిలకర్ర, ౨- అమృతవల్లిగడ్డ, ౫- నేలతాటిగడ్డలు, ౫- పొన్నగంటి, ౩-సుగంధపాలవేరు, ౩-

ఇవిఅన్ని కాటుకవలెమర్దనచేశి 8 పళ్ళనీళ్లుబోశి అష్టభాగముగా కాచిపయిన నేతిలో వేశి ఘృతపక్వముగా కాచిదించుకొని వడియగట్టి వినాయకపూజ జేశిగరిటెడుపుచ్చుకుంటె సకల మేహములుతీరును, క్షయరోగములుతీరును, ఇచ్ఛాపత్యము,

చిన్నబిడ్డలుకు మాంధ్యనూనె,

| | | | |
|---|---|---|---|
| చిట్టాముదము | పడి ౧ | తులశిఆకురసం | పడి ౧ |
| ధూతులశిరసం | అరవీశె ౧ | గుంటగలగరాకురసం | అరవీశె ౧ |
| మాజిపత్రిరసం | ,, ౧ | బిల్వపత్రిరసం | ,, ౧ |
| యర్రగడ్డలరసం | ,, ౧ | | |

ఈరసములన్ని ఆముదములో బోశి,

| | | | |
|---|---|---|---|
| పిప్పళ్లు | వరహాలయెత్తు ౨ | మిర్యాలు | వరహాలయెత్తు ౨ |
| శొంఠి | ,, ౨ | | |

ఈదినుసులు చూర్ణముజేశిపయిన ఆముదములో వేశి వకపలం తేనెబోశికలియబట్టి మైనపక్వముగా కాచితల్లిబిడ్డకుసాంతి, గ్రహశాంతిచేయించి రెండువరహాలయెత్తు వముదం, శిశువుకు తాగించేది. అయిదు నెలలబిడ్డకు అయిదుదినములు రేపుమాపుయిచ్చేది,



ఈప్రకారము ప్రాయము తెలుసుకొని దినములు లెక్కించుకొని యిచ్చేది, సంవత్సరంపిల్లకాయకు మండలందినములు యిప్పించేది, పైశ్వాస, దగ్గు, రొమ్ము మొదలుకొని కంఠము, నోరు, పుడుకె త్తివుండడం, శోషకలిగివుండడం, కడుపుబ్బడము, పాలుకుడువకుండావుండడం, ముఖంగబ్బుకలిగివుండడం, యీలాగునవుండెశూలిగణములు అన్ని మాని ఆరోగ్యముగలుగును, శిశువుబాగా వర్ధిల్లును,

నల్లవుప్పిఆకు, మిర్యాలున్ను, కాటుకవలెమర్దించి పెద్దనెల్లికాయప్రమాణము మూడుదినములు ఆరుపూటలుపుచ్చుకుంటె కడుపునొప్పలు, శూలముట్టుకుట్టుమానును, పత్యం; పులుసుకూడదు,

శిశువుజన్మించిన దినం మొదలుకొని 3 నెలలు, వకసంవత్సరం మొదలుకొని, మూడు సంవత్సరములవరకు, మాంధ్యము, మూడుసంవత్సరములు మొదలుకొని 16 సంవత్సరములు వరకుగణం, గనుక యింతప్రాయమువరకు యేమిరోగమువచ్చినా పయిన చెప్పిన రోగ అంశములని తెలుసుకునేది.

ఇందుకు ఔషధము.

| | | | |
|---|---|---|---|
| చిట్టాముదము | పలం ౧౦ | లవంగపట్ట | వరహాయెత్తు ౧ |
| గంగరావికాయలరసం | ,, ౧౦ | తెల్లగెగడవేరు | ,, ౧ |
| యర్రకాంచాకురసం | ,, ౧౦ | యేలకులు | ,, ౧ |
| గంగారావిపువ్వులరసం | ,, ౧౦ | నల్లవుప్పివేరుచెక్క | ,, ౧ |
| మంచికలబందరసం | ,, ౫ | | |

ఈదినుసులు చూర్ణముజేశి ఆముదములో వేశి పసుర్లుబోశి ఆముదము పొయ్యిమీదబెట్టి మైనపక్వముగా కాచి వడియగట్టుకొని అడుగుమష్టు భద్రంచేసుకునేది. ఈఆముదము దుడ్డుయెత్తు రేపుమాపుయిచ్చేది.

ఇందుకు పత్యము.

| | | |
|---|---|---|
| ఆవాలు | నూనె | అవిశాకు |
| గుమ్మిడికాయ | | |

మాంసాదులు కూడదు.

పులవలుకూడదు, యెనుముపాలుకూడదు, నెయ్యికూడదు, యేడమవస్తువులన్ని పుచ్చుకొనవచ్చును.

పైనచెప్పినమష్టుశిశువులకు కరపాణి, శొరి, గజ్జిపుండ్లు మొదలైన వాటికిపూశేది. మానును.

యోనియందు రక్తంపడేవారికి.

జిమ్మిఆకు పిటికెళ్ళు ౩ నిమ్మపండ్లు పండ్లు ౪

ఇవిరెండువస్తువులురోటిలోవేశి దంచియీరసముపిండుకొని పావుశేరు రసంత్రాగించేది. రక్తంనిలుచును.

పత్యము.

మజ్జిగ,అన్నం పుచ్చుకునేది.

తెల్లకుసుమ యెర్రకుసుమ రోగమునకు.

చిటిపాలవేరున్ను,వెల్లుల్లిపాయలు యేడున్ను, మిర్యాలుయేడున్ను కాటుకవలెనూరి నవటాకుమజ్జిగెలోకలిపియిచ్చేది,యీప్రకారము మూడు దినములుయిచ్చేది.

ఇందుకు పత్యము.

మజ్జిగ, అన్నము పుచ్చుకునేది.

చెలిది వాయువులకు.

| | | | |
|---|---|---|---|
| రసకర్పూరము | పలం 1 | అకర్కలకర్ర | పలం 1 |
| హోమం | ,, 1 | కటుకరోహిణి | ,, 1 |
| తాళకం శుద్ధిజేశినది | ,, 1 | మిర్యాలు | ,, 4 |
| రససింధూరము | ,, 1 | నల్లమందు | ,, 1 |
| శుద్ధిజేశిన మనశిల | ,, 1 | | |

ఈతొమ్మిదిదినుస్సులు కల్వములోవుంచి నేలవుశిరికె, వేళ్ళకషాయముతో వకఝాముమర్దన,మునగపూలరసముతో రెండుఝాములుమర్దన,నల్లతులసిరసముతో రెండుఝాములుమర్దనచేశి గురిగింజ ప్రమాణంమాత్రలు జేశి వుంచేది.

ఇందుకు అనుపానములు.

పిప్పళ్ళు లవంగములు.

వెచ్చజేశి చూర్ణముజేశి దంమిడియెత్తు చూర్ణములో యీమాత్ర వకటిపొడిజేశి చూర్ణములో మిశ్రమముజేశి కొద్దితేనెవిడిచి పుచ్చుకునేది. ఈప్రకారము అయిదు దినములు పదిపూటలు వ్యాధి బలముచూచి పది దినములు యిరువై దినములు పుచ్చుకునేది.



ఇందున తీరేవ్యాధులు.

చెలిదిరోగములు,పశిమి, తెలుపురోగములు,అంగలూటీలు,కుష్టురోగములు,మరదలు,మేహవ్రణములు,చెలిదివాయువులుమానును.

పత్యము.

| | | |
|---|---|---|
| పులుసు | కందిపప్పు | మునగకాయ |
| బెండకాయ | అరటిపూత | కొన్యాతోటకూర |
| కందగడ్డ | పెందలం | ఆవుమజ్జిగ |
| ఆవునెయ్యి | పాలు | నిమ్మకాయపూరకాయ. |

మరిన్ని.

మేకమాంసము,పుప్పంచులు తినేవారికియివి అనుకూలము,శయ్యాపత్యము కూడదు,సారాయి,బంగిపత్రి మొదలైన నిషావస్తువుల కూడదు. చుట్టముక్క,పొడియివి అనుకూలము. దేహారోగ్యముగలిగి దేహకాంతిగలుగును.

మేహవెట్టలకు.

| | | | |
|---|---|---|---|
| పొన్నగంటిఆకురసం | శేరు 1 | బిల్వ ఆకురసం | శేరు 1 |
| నేలవుశిరికెరసం | ,, 1 | తంగేడిపూలరసం | ,, 1 |
| వట్టివేళ్ళకషాయం | ,, 1 | శ్రీగంధపుచెక్కకషాయం | ,, 1 |
| మారేడివేళ్ళకషాయం | ,, 1 | ముల్లంగిగడ్డలరసం | ,, 1 |
| కాచియాకురసం | ,, 1 | | |

ఈరసములన్ని వకచట్టిలోబోశి ఆవునెయ్యి వకవీశెబోశి పొయ్యిమీదబెట్టి కాచేటప్పుడు.

| | | | |
|---|---|---|---|
| చల్వమిర్యాలు | పలం 1 | జీలకర్ర | పలం 1 |
| అతిమధురం | ,, 1 | రుద్రజడవిత్తులు | ,, 1 |
| ధనియాలు | ,, 1 | సాలామిసిరి | ,, 1 |
| కోష్టం | ,, 1 | లవంగములు | ,, 1 |
| జాజికాయ | ,, 1 | కుంకుమపువ్వు | ,, 1 |
| జాపత్రి | ,, 1 | పచ్చకర్పూరము | ,, 1 |
| పైడితంగేడిపట్ట | ,, 1 | నల్లతుమ్మవిత్తులు | ,, 1 |
| యేలకులు. | ,, 1 | | |

ఇవి అన్ని చూర్ణించి పైన నెయ్యిలో వేశి అయిదుపలాలు చీనాకలకండపొడి వేశి పావుశేరుపన్నీరు, అర్ధశేరు ఆవుపాలున్ను బోశి పాకపదం చూచి కాచివించుకొని యీ నెయ్యి పూటకువకతులం చొప్పున రెండుపూటలున్ను పుచ్చుకుంటె మేహవెట్టలు, దేహమంటలు, శరీరవ్రూష్ణములు, నీరుచురుకులు, చేతులు, కాళ్లుమంటలుతీరును, దేహంచల్లబడును. మికిలి సుఖంగలుగును.

మేహ వెట్టకు.

| | | | |
|---|---|---|---|
| మంచినెయ్యి | పడి ౧ | కాంచాకురసం | పడి ౧ |
| నిమ్మపండ్లరసం | ,, ౪ | యఱ్రగడ్డలరసం | ,, ౪ |

ఇవిఅన్ని వకపాత్రలోబోశి పొయ్యిమీదబెట్టి మంటవేశేది.

| | | | |
|---|---|---|---|
| అతిమధురం | పలం ౧ | తంగేడియిగుళ్ళు | పలం ౧ |
| తంగేడిచకర | ,, ౧ | గసగసాలు | ,, ౧ |

ఇవి అన్ని కాటుకవలెనూరి పయినమందులోవేసి కలియబెట్టుతూ వండేది. అడుగు మయినపక్వముజూచి నెయ్యిని దించుకొని పూటకువకతులం చొప్పునపుచ్చుకునేది. **20** దినములు పుచ్చుకునేది.

ఇందున తీరేవ్యాధులు.

మేహవెట్టలు మేహవ్రూష్ణములు నోటిపుండ్లు నాభియందుండేవ్రణములు నీరుచురుకులు అతిదాహము చేతులుకాళ్ళుమంటలు దేహశోషలు మానును. **40** దినములు పుచ్చుకుంటె మికిలి ఆరోగ్యము గలుగును.

కుసుమరోగానికి ఘృతము.

మామిడిచకరరసము పడి 1. సున్నపురాళ్ళ తేటనీరు నవటాకు చీనాచకెర **10** పలాలు. నెయ్యి **10** పలాలు యివిఅన్ని పాత్రలోవేసి పొయ్యిమీదవుంచిఘృతముగావండి పూటకు వకపలం పుచ్చుకునేది. ఇచ్ఛాపత్యము చెలివి వస్తువులుకూడదు.

మేహవెట్టలుకు.

| | | | |
|---|---|---|---|
| రాతినార | పలం ౧ | జీలకఱ్ర | పలం ౪ |

ఇవి రెండున్ను దంచివస్త్రఘాళితముచేసియిందునచీనాచకెర 3 పలం కలుపుకొనియేనుగపల్లేరురసముతో అరతులంచూర్ణముపుచ్చుకునేది ఈప్రకారముమూడుదినములు గాని ఐదుదినములు గానిపుచ్చుకునేది. ఇచ్ఛాపత్యం.



మరిన్ని.

ఉప్పిఆకులు ౧౧. మిర్యాలు ౭. పొట్టుతీసిన తెల్లబాయలు ౫. యివిమూడున్ను కాటుకవలెనూరి ఆళావు ఆవుపాల్లలోకలిపి పుచ్చుకునేది. మూడుదినములు పుచ్చుకునేది, ఇచ్ఛాపత్యము.

రక్తప్రమేహములకు చూర్ణము.

| | |
|---|---|
| అతిమధురం | లవంగచకర |
| జీలకఱ్ర | నల్లజీలకఱ్ర |
| శతకుప్పి | సోంపు. |

ఇవిదినుస్సు 1కి వకటింకాలుపలం.

| | | | |
|---|---|---|---|
| ధనియాలు | పలం ౧ | చీనాకలకండ | పలం 3 |

ఇవిఅన్ని చూర్ణముచేశి మూడువేళ్ళతో చూర్ణముయెత్తుకొని నిమ్మపండ్లరసముతో పది దినములు పుచ్చుకునేది.

ఇందునతీరేవ్యాధులు,

రక్తప్రమేహములు, చీముపడేప్రమేహములు, మానును, ఇందుకు యిచ్ఛాపత్యము,

రససింధూరము,

పాదరసం కల్వములోవుంచి పసుపు పొడివేశి మర్దించి కడిగివేశి,

| | |
|---|---|
| నల్లవుమెత్తాకు | కరిభూపం |
| కాకరాకురసం | |

వీటితోమర్దించి శుద్ధిజేసుకుని,

| | |
|---|---|
| మైల్‌తుత్తం | పలం ౮ |

తేనెలోమూడుదినములువూరవేశి ఆవలకడిగియెత్తుకొనియెండబెట్టి యీతురుశును కల్వందుంచి కాకరాకురసముతోమర్దించి నాలుగుఝాములుమర్దించిమూసజేశి పైనశుద్ధిజేశిన పాదరసమున్ను, పుళిగరజై రెండున్ను మర్దించిముద్దజేశితురుశుమూసలో యీరసాన్నివుంచి పుట్టమున్ను గోనె

రాతిసున్నము యీమూడున్ను కాటుకవలెమర్దించి తురుసుమీద కవచంజేశి యెండబెట్టి నాలుగుపళ్ళవడ్లపొట్టులోపుఠంవేశేసి, శివశక్తిపూజజేశికవచంవిప్పియీసింధూరమును సీసాలోభద్రంచేశేది, ఈసింధూరముబియ్యెపుగింజంతసఘము తేనెలోపుచ్చుకుంటె సకల రోగములున్నుహరించి వజ్రదేహమౌను,

మూత్రం కట్టినందుకు,

చిల్లగింజలుపొడిజేశిలేతటెంకాయరంధ్రముజేశియీపొడిఅందులోబోశివకరాత్రిఅంతాపూరనిచ్చి ప్రొద్దునదంతధావనంచేసుకునియీటెంకాయనీరుపుచ్చుకునేది, ఈప్రకారముమూడుదినములు పుచ్చుకుంటె, నీరుకట్టునివారణమైమూత్రం బాగాదిగును, ఇచ్చాపత్యము,

ముప్పసున్నము,

| | | | |
|---|---|---|---|
| పూనీరు | పలం ౨౨ | నెల్లికాయగంధకము | పలం ౮ |
| సవ్వీరము | ౨౦ | రక్తమనశిల | ౮ |
| మైల్‌తుత్తం | ౮ | జయరసం | ౮ |
| శుద్ధిజేసిననాగం | ౮ | | |

ఈ సరుకులన్నికల్వములోవుంచినిమ్మపండ్లరసాననాలుగుఝాములుమర్దించిపింగానిలోవుంచి రాత్రికాలముమంచులోబెట్టేది, జయనీరుదిగును, సూర్యోదయమునకు ముందుగానేలేచి పింగానిలో దిగివుండేనీరునుయెత్తుకొని బుడ్డిలోపోశి రాతికారుకు ఘట్టిగావేశేది.

జయనీరుపింగానిమూలయింటిలోబెట్టి గాలితగలకుండాపైనమూశిరెండవదినమురాత్రి తిరుగామంచులోబెట్టేది. ప్రొద్దుపొడవక ముందుగానేపింగానిలోదిగివుండే జయనీరునుబుడ్డిలోవంచుకునేది. ఈప్రకారముగా అయిదు ఆరుదినములు మంచులోబెట్టి దిగినజయనీరంతా గ్లాసుబుడ్డిలోకినింపుకొనిగ్లాసుకారకువేశి వుంచుకుని,



ఈజయనీరులోసవ్వీరాన్ని ముంచిముంచియెండలోబెట్టుతూవస్తేసవ్వీరము కట్టును. యళకాన్ని ముంచిముంచి యెండలోబెట్టితే తాళకం తెలుపౌను.

వలాందలింగము యీజయనీరులో చురుకిచ్చేది వలాంద యింగ్లీకము వకపలిమెదుదెచ్చి చానికెలోవుంచి పైన జయనీరుతో ౮ ఝాములు చురుకిచ్చితే కట్టిమైనమౌను.

ఈమైనం పెసలబేడప్రమాణం తేనెలోపుచ్చుకుంటె, అంత్యకాలమందు కంఠమందుకట్టిన కఫాన్ని ఖండించును, మహోదరములు, గుల్మరోగములు, బల్లలు, కఠినశూలలు, పక్షవాయువులు మొదలైనరోగములు హరించును, కఫరోగములుహరించును, యీజయనీరువలన సకల సరుకులుకట్టును.

ముప్పసున్నము.

మాఖ, ఫాల్గుణమాసములయందు చౌటిభూములయందు తెల్లగాశూరేకారంవతు దూదివలెనేపుట్టును, దీనికి పూనీరుఅనిపేరు, పూనీరుఅనగా చవిటిపూత యిది చవిటిభూములయందు పండును,

| | | | |
|---|---|---|---|
| ఈ పూనీరుసున్నము | పళ్లు ౮ | రాళ్ళసున్నము | పళ్లు ౮ |

ఇవి రెండున్ను వకబానలోవేశి చిన్నపిల్లవాండ్లమూత్రముపదహారుపళ్లుపోశి కలియబెట్టి మూడుదినములుపూరనిచ్చి తేటవంచుకొని పొయ్యిమీదబెట్టి కాచేది, నెమ్మదిగా మంటవేస్తూ అడుగుమాడకుండా కాచేది, వుప్పయౌను,

ఈ వుప్పనుయెత్తుకొని తిరుగా అమురిలోకలిపి పొయ్యిమీదబెట్టి నిదానంగా మంటవేస్తూ వుప్పమాడకుండా కుండఅడుగు మాడకుండా జాగ్రతగా కాచేది, వుప్పయౌను, యీవుప్పను వకచుత్తలోవేశితిరుగా చిన్నవాండ్లఅమురిబోశి మూడుదినములు వూరనిచ్చి తేటవంచుకొని పొయ్యిమీదవుంచికాచేసి, వుప్పయౌను, యీప్రకారము అయిదుసార్లుకాచేది,దివ్యమైన వుప్పయౌను,

ఈ పుష్పను తెల్లటి పింగానిలోబెట్టి వకదినమంతా యెండలోవుంచేది, బాగాయెండిన తర్వాత దీన్ని కల్వములోవుంచి నిమ్మపండ్లరసముతో వకఝామమర్దించి బిళ్ళజేశి నీడలో యెండనిచ్చి ప్రమిదెలోవుంచి పైనప్రమిదెను చక్కగాఅమర్చి పైనశీలమట్టిజేశి **10** పిడకలతో పుఠంవేశేది,గురువౌను,

యీగురుసున్నాన్ని దేవిసన్నిధీవుంచి సకలోపచారములుగా ధూపదీపనైవేద్యములుమాషపూప, శాఖాన్న,చిత్రాన్న, పాయసాన్నములు నైవేద్యములిచ్చి త్రిపురాంబను బాగాధ్యానించి పూజించి గణపతిపూజ, భైరవపూజ, శివపూజ, సిద్ధస్వాములైనఅగస్త్యాది మొదలైన ఋషులపూజజేశి బ్రాహ్మణసమర్పనంజేశి జంగమార్చనజేశి ముప్పసున్నాన్ని యెత్తుకొని భద్రంజేశేది.

యీపుష్పసున్నము సకలసరుకులున్ను చంపును, సకలలోహముల కు యిది ఆదిగురు యీసున్నము వలన సకల వుపసరములున్ను సకల పాషాణవర్గములున్ను, సకల పుష్పలున్ను, సకల లోహములున్ను కట్టును, సింధూరములౌను, భస్మములౌను, సున్నములౌను, సకల సరుకులు మైనమౌను, రసాన్ని కట్టును, సకలపనుల కుపయోగించును,

| | | | |
|---|---|---|---|
| పాదరసం | పలం ౧ | నెల్లికాయగంధకం | పలం ౧ |
| కట్టినాగం | ౧ | అపరంజి బంగారము | ౧ |

ఇవి నాలుగున్ను కల్వములోవేశి నిమ్మపండ్లరసముతోనాలుగుఝాములు మర్దించేది, మర్దించేటప్పుడు యీముప్పసున్నము వకవరహాయెత్తువేశి 4 ఝాములుమర్దించి గంగాజల కుప్పెకెక్కించి వాలుకాయంత్రములోబెట్టి యెనిమిదిఝాములు మంటవేశేది, యీమంటవేయడం దీదాగ్నిగాకమలాగ్నిగా గాఢాగ్నిగావేశేది,

అగ్ని చల్లార్చి రెండవ దినమందు కుప్పెను బాలాంబ సన్నిధిన్ని పూజార్చనలుజేసి పెద్దలుకు పేదసాధువులకు భోజన తాంబూలాదులుసమర్పించి కుప్పెనుపగలగొట్టి చూచితే సింధూరించి.యుండును, ఈసింధూ



రము వలన సకలరోగనివారణమౌను. ఈసింధూరమువక బియ్యపుగింజప్రమాణం తేనెలోపుచ్చుకుంటెకాయ సిద్ధిగలుగును,

నేతిలో పుచ్చుకుంటె, కుష్ఠురోగములు, మూలరోగములు.మేహజాడ్యములు, కరిమేహము, కాళమేహము, శ్వేతకుష్టవలు, మధుమేహము,శల్యగతమేహములు, బహుమూత్రములు, మూత్రకృచ్ఛ్రలు, మేహవ్రణములు, అంగలూటీలు భగరంధ్రములు, మేహవ్రణములు, మేహతాపము, మేహజ్వరములు, ప్రమేహములు, మేహవాయువులు, రుద్రవాయువులు, డమరకవాయువులు, ఆనందవాయువులు మొదలైనవి హరించి దివ్య దేహమౌను, కాయసిద్ధి. మండలందినములుపుచ్చుకునేది.

| | | | |
|---|---|---|---|
| పైనజెప్పిన ముప్పసున్నం | పలం ౧ | దశదీక్షలుజేశినపెట్లుప్పు | పలం ౧ |
| శుద్ధిజేసిన పాదరసం | ,, ౧ | నవాక్షారం | ,, ౧ |
| సవ్వీరం | ,, ౧ | | |

ఈ అయిదు సరుకులున్ను కల్వములోవేశి కోడిగుడ్ల తెల్లజన,తెల్లజిల్లేడిపాలు రెండున్ను వకపింగానిలోబోశిబాగాచిలికి యెండలోవకదినంవుంచి పైన సరకులలోబోశినాలుగు ఝాములు మర్దించి బిళ్ళచేసి యెండబెట్టి ప్రమిదెలోబెట్టి పైనమూశి శీలలు ఘట్టిగాజేసి అయిదు పిడకలతో పుఠంవేశేది, సున్నమౌను. యీసున్నముకల్వలోవుంచి.

| | | | |
|---|---|---|---|
| పూరం | పలం ౪ | వీరం | పలం ౪ |

అందులోకలిపి పైన అండకర్రువు తెల్లజిల్లేడిపాలు కలిశిన దానితో నాలుగుఝాములు మర్దించి బిళ్ళజేశి బాగా యెండలో యెండనిచ్చి ప్రమిదెలోవుంచి శీలమట్టిజేసి **6** పిడకలతో పుఠంవేశేది. సున్నమౌను.

ఈ సున్నము కల్వమందుంచి అర్కక్షీరము, అండకరువు గలిశిన దానితోమర్దించేది, నాలుగు ఝాములు మర్దించేది. మర్దించేటప్పుడు పైన సున్నముతోకూడా,

| | | | |
|---|---|---|---|
| వీరం | వరహాలయెత్తు ౨ | పునుగు | వరహాలయెత్తు ౨ |
| పూరం | ,, ౨ | కురువందు | ,, ౧ |
| పచ్చకర్పూరం | ,, ౨ | | |

ఈఅయిదు సరుకులు పయిన సున్నముతోచేర్చి అండకరువుతో బాగామర్దించి బిళ్ళ జేసి యెండబెట్టి బాగా యెండిన తర్వాత యీబిళ్ళను మంచి ప్రమిదెలోబెట్టి సందులేకుండా చక్కగా పయిన ప్రమిదె అమర్చి సందులేకుండా ఘనమైన శీలమట్టిజేసి యెండనిచ్చి సివశక్తిపూజ, గణపతి పూజజేసి దూపదీపార్చనలు మంగళహారతులు మొదలయినవి అమ్మవారికి సమర్పించి పది పిడకలతో పుటంవేశేది కడుంగార ముప్ప సున్నమౌను,

ఈకడుంగారమయిన ముప్పసున్నమువలన నవలోహములౌను, సమస్త సరుకులున్నమౌను. యీమహాముప్ప గురువని తెలిశేది.

తిప్పచక్కెర బహుమంచిది న్యాయముగా శాస్త్రపద్ధతి తప్పకుండాచేసినతిప్పచక్కెర, దీనికి అమృతచక్కెర అనున్ను తిప్పతీగెకు, అమృతవల్లి అనిన్ని ద్రావిద, సంస్కృత, ఆంధ్ర యిత్యాదిభాషలో ప్రసిద్ధిజెందినది,

ఈ తిప్పచక్కెరలో, అశ్వగంధి చూర్ణముకలిపి పుచ్చుకుంటె, అస్థిగతజ్వరములు మానును,

తిప్పచక్కెరలో వజ్రవల్లిచూర్ణము మిళితంజేసి పుచ్చుకుంటె,వుబ్బసరోగములు, కంఠమందు పిల్లికూతలు, యీరోగమువలన గలిగినవుష్ణవాయువులు, శూలను మొదలయినవి హరించును,

ఈ తీరున వస్తువులో క్షయకులాంతకము, మహారాజమృగాంకము నవరత్న చింతామణి, పూర్ణచంద్రోదయ మేహాంతకము, వసంతకుసుమకరము మొదలయిన ఘనౌషధములు,

వకబియ్యపుగింజ ప్రమాణము పైన చూర్ణములో మిశ్రమముజేసి అందులో తేనె, నెయ్యి, లేక వెన్న, లేక యితరవస్తువుల ధృతులు మిశ్రమము పరచి పుచ్చుకుంటె, సకల మేహములు, సకలకష్టువులు, సకలమధుమేహములు, గ్రంధులు, కరిమేహములు, శ్వేతపాండువులు, సకల రోగములున్ను తీరును, రోగము లెరిగిపథ్యము బెట్టవలెను,



తాళకాన్ని యీద్రావకములో ముంచి ముంచి పదిదినములు యెండలోవుంచితే తెలుపుయౌను, యీ తాళకాన్ని మోదుగపూలు రసముతో మర్దించి యీపూలు కవచమిచ్చి శీలమన్ను ఘట్టిగాజేసి పుటించితే భస్మీకరించును,

మనశిలను యీద్రావకములో ముంచి ముంచి పది దినములు యెండనువుంచితే వెలవెలబారి తెల్లవర్ణముగా వుండును,

యీ మనశిలను తెల్ల గొటనవేరు కవచమిచ్చి అయిదుపిడకలపుటము భస్మమగును,

పాదరసాన్ని యీద్రావకము విడిచి ౮ ఝాములు మర్దనజేసితే మయినమౌను, యీ మయినము నల్లవుమెత్తం రసముతో మర్దించితేరసం కక్కడం నిలుచును యిదిబిళ్ళజేసి యెండించి కవచమిచ్చి లఘుపుటం వేశేది భస్మీకరించును,

నెల్లిగంధకాన్ని, ద్రావకముతో నూరి బిళ్ళజేసి రత్నపురుస్తో కవచమిచ్చి అరపిడకపుటం, తెలుసుకొని సకల సరుకులు యీ ద్రావకముతో భస్మములుచేసుకునేది,

మహా ద్రావకము,

| | | | | | |
|---|---|---|---|---|---|
| పూనీరువుప్ప | పలం | ౧ | యవాక్షారము | పలం | ౧ |
| గాజుప్ప | ,, | ౧ | సజ్జాకారము | ,, | ౧ |
| అటుకులుప్ప | ,, | ౧ | అపామార్గంవుప్ప | ,, | ౧ |
| పెట్లుప్ప | ,, | ౧ | ముండ్లతోటకూరవుప్ప | ,, | ౧ |
| పటికారము | ,, | ౧ | సముద్రనురుగు | ,, | ౧ |
| నవాక్షారము | ,, | ౧ | అండసున్నము | ,, | ౧ |

యీ వుప్ప సరుకులన్ని వకటిగా కలిపి. చిన్న బాండువులోవేసి బాగామూసిబాతే యంత్రములో ద్రావకము దించుకునేది. యీద్రావకము వ

క పింగానిలోకొద్దిగావేసి తురుసిని ముంచి ముంచియెండలోపది దినములు వుంచితే సున్నమగును,

అభ్రిక సింధూరము,

అభ్రికమునవనీతముజేసినది పలం ౧౦

దీన్ని తెల్లజిల్లేడివేళ్ళ రసాన నాలుగు ఝాములు మర్దించి బిళ్ళ జేసి బానికెలోవుంచి పైనమూసి ఘట్టిగాశీలమన్ను జేసి **50** పిడకలపుఠం, యీప్రకారమె జిల్లేడివేళ్ళ రసాన **25** మార్లు మర్దించి **25** పుఠాలువేశేది, కొద్దిగా యెఱ్ఱగించును,

ఆవల దీన్ని యెత్తుకొని చిత్రమూలరసముతో **3** పుఠములుసింధూరించును యీ సింధూరము బహుమూత్రములకు, మధుమేహములకు, మేహవెట్టలుకు, యిచ్చేది, తగిన అనుపానములలో యిచ్చేది, సమస్తరోగ నివారణమవును,

శిల్పిరోగములకు,

| | |
|---|---|
| సీమరాతినార | శిలాశత్తు |
| పగడము | |

ఇవి సమభాగములు నిమ్మపులుసుతో మర్దించి బిళ్ళజేసి యెండించి ప్రమిదెలోవుంచి **20** పిడకలు పుఠం, ఆవల దీన్ని వుత్తరేణి ఆకురసాన మర్దించి పయిన వతుపుఠం వేశేది, తర్వాత నేలవుసిరికె రసాన మర్దన పుఠంవేశేది, బాగుగాభస్మీకరించును,

| | | | | | |
|---|---|---|---|---|---|
| చలువమిర్యాలు | పలం | ౨ | జాజికాయ | పలం | ౪ |
| యేలకులు | ,, | ౨ | అతిమధురం | ,, | ౪ |
| లవంగపట్ట | ,, | ౪ | | | |

ఇవి అన్ని చూర్ణించి పయినభస్మం రెండు గురిగింజలయెత్తుకలిపి పుచ్చుకునేది, చురుకువెట్ట, తెలుపు, పసిమియివితీరును, ఇచ్చాపత్యము,



ఈదినుసులు ౧కి- కాల్‌పలం.

| | | |
|---|---|---|
| ముత్యపు | వెండిభస్మం | త్రిలోహం |
| చూరు | రత్నభస్మం | పచ్చకర్పూరం |
| కుందనం | అభ్రికసింధూరం | |

ఇవి అన్నికూర్చి చనుబాలుతో నాలుగుఝాములు చేపపిచ్చుతో నాలుగుఝాములు మేకపిచ్చుతో నాలుగుఝాములు జముడుపాలుతో నాలుగుఝాములు యీప్రకారము తప్పకుండా మర్దించి కుప్పెలు కట్టి సకలజన్ని విషదోషములకు మహావాయువులకు బియ్యపుగింజ ప్రమాణము తేనెలో లేదా నీళ్ళలో యిచ్చేది హరించును.

రుద్ర ప్రతాపరసం.

ఈదినుసులు ౧కి- ౫ వరాలయెత్తు.

| | | |
|---|---|---|
| నెరివిషం | గౌరి | పాదరసం |
| తాళకం | కార్మ్కిల్ పాషాణం | మెలికపాషాణం |
| సర్వీరపాషాణం | గంధకం | శంకు నాభి |

ఇవి అన్నిశుద్ధిజేసి కల్వములోవుంచి జముడుపాలతో నాలుగుజాములు మర్దన నల్లవావిలి రసముతో నాలుగుజాములు కాకరాకు రసము నాలుగుజాములు ప్రత్తిఆకురసం నాలుగుజాములు నీలివేళ్ళకషాయము నాలుగుజాములు అడవిచిక్కుడిరసముతో నాలుగుజాములు యీరసములతో మర్దించి బిళ్లజేసి యెండబెట్టి ప్రమిదలోవుంచి పైనమూసి ఘట్టిశీలమన్ను జేసి యెండించి అయిదుపిడకలతో పుఠం భస్మము.

ఈభస్మముతో పగడములు, నేలతాటిగడ్డలు దినుసున కొక్కటి ౫ వరహాలయెత్తు శేలపూలు ౧౦ వరహాలయెత్తు పొడిజేసి యీ వస్తువులన్నిచూర్ణించి పైనపాకములోబోసి నెయ్యి, తేనె, విడచి కలియబెట్టి లేహ్యము పక్వముగాచేసి దించుకొని పూటకు పొన్నకాయ ప్రమాణము రేపుమాపు పుచ్చుకునేది.

ఇందున తీరేవ్యాధులు.

మేహము. మూత్రకృచ్ఛ్రము, మంటలు, శల్యగతమేహములు మొదలైనవి తీరును. రక్తపైత్యములుతీరును.

ఇందులో.— స్వర్ణభస్మం, రజితభస్మము, మాక్షికభస్మం, ఈ భస్మములలో యేదైనా పైన లేహ్యమునుగూర్చి పుచ్చుకునేది.

రసకర్పూరం రససింధూరం ఇంగిలీకం తాళకం.

ఈనాలుగు శరుకులున్ను కల్వమందుంచి మిరపగుండ్ర రసముతో నాలుగుజాములు మర్దించి ఆఫల పచ్చపూవులు పూసే గుంటగలకరాకు రసములో మర్దించి, తర్వాత నేలగొలిమిడి రసములో చేకొణతి ఆకు రసముతో మర్దన యీప్రకారముగా ౪ జాములు యెంచి మర్దించి బిళ్లజేసి యెండలో బెట్టి తర్వాత పెంకులో బెట్టి ఘట్టిశీలజేసి తిరుగా యెండించి ఈశ్వరధ్యానము జేసి ధూపదీపనైవేద్యమిచ్చి పండ్రెండు పిడకలతో పుటం వేశేది. కవచమిచ్చివిప్పి యెత్తుకొని యీఔషధం బియ్యపుగింజప్రమాణం తేనెలో పుచ్చుకుంటె సకల మహా వాయువులుతీరును.

పెసలభేదప్రమాణం చనుబాలులో పుచ్చుకుంటె చిన్నబిడ్డలకు గర్భవాయువులుతీరును. ఇదే ఆండ్ర తైలములో పుచ్చుకుంటె చిన్నబిడ్డలకు అగ్నిమాంధ్యం బిడ్డలరోగములన్నితీరును. కశిమి కొరుకు సవాయి ఈరోగముగలవారలకు రెండుగురిగింజలప్రమాణము తాటిబెల్లములో మిళితపరచి పుచ్చుకుంటె అవినివారణమౌను.

చక్కెరలో పుచ్చుకుంటె తొమ్మునొప్పులు పిత్తవాయువులునివారణమౌను. వెన్నలో పుచ్చుకుంటె వ్రాణములు శమించును. త్రికటుకచూర్ణములో శరీరనొప్పులుతీరును. అతిమధుర చూర్ణములో పుచ్చుకుంటె పిత్తభ్రమలు తీరును, త్రిఫలకషాయములో ముఖరోగములు హరించును. బిల్వాదిలేహ్యములో పిత్తపాండువులు దేహము తెలుపుమారును, శక్తివృద్ధిగలుగును,

ఇందుకుపత్యము.— పులుసు, కందిపప్పు, ములగకాయ, బెండకాయ, అరటిపూత, కొయ్యతోటకూర.

రౌద్రరసము ఆయుర్వేదమందు దీనికి రుద్రరసమనిపేరు.

శుద్ధిజేశిన నెల్లికాయగంధకం తులం ౧. శుద్ధియెలికెపాషాణంతులం౧.

పొంగించిశుద్ధియైన వెలిగారం తులం ౧. శుద్ధిజేశిన నాభి తులం౧.

యెలికె పాషాణాన్ని ఆత్మజలముతో వుడికించి దీనితో మూడా...



న్నినస్తువలు కల్వములో వుంచి నిమ్మపండ్లరసాన ౫ జాములు మర్దనజేశి మిరపగింజప్రమాణము మాత్రలుజేశి యీఔషధము చలిజ్వరములకు విషజ్వరములకు సన్నిపాతకజ్వరములకు జ్వరవాయువులకు యిచ్చేది.

తాళిశపత్రి యేలకులు లవంగం

అక్కలకర్ర చేకొణతివేరుపట్ట

ఇదిదినుసు ౧కి- వకతులం.

చెప్పిన చూర్ణముచేశి దంమిడియెత్తు చూర్ణములో వకమాత్రపొడిచేశి కల్పుకొని కొద్ది తేనెవిడిచి మిశ్రమము జేశి పుచ్చుకునేది,

మూడుపూటలు బలమై వృద్ధికరమైవుండె జ్వరవాయువులకుమించి పోతూవుండె సన్నిపాతకదోషములకు దినం వకటింటికి ౩ డు నాలుగుపరియాయములు వుపయోగించేది.

సన్నిపాతభైరవం వీరభద్రకలికం వీటిలో యేదైనా కలికం వేశేది. గంజియిచ్చేది పులుసువర్జం,

## జ్వరాంకుశము.

ఇంగిలీకం వరహాలయెత్తు ౨౺ గాడిదెపాలు ఆళాకు, 3

వక పీంగాణిలోపోశి భాగాశుద్ధిజేశిన శెంకుపాషాణం రెండువరహాలయెత్తు పైన పాలులోకలిపి యీకలిపినపాలు యింగిలీకానికి చురుకుయిచ్చేది. చట్టిలో యిసుకబోశి చట్టిపొయ్యిమీద బెట్టి పైన చిన్నపీంగాణిబెట్టి సన్నగామంటవేశేది. వక్కొక్కబొట్టుగా చురుకిచ్చేది. ఇంగిలీకము కట్టును తేనెలో బియ్యపుగింజలో నాలుగవభాగముచాది ౩ డుపూటలు యిచ్చేది. మిర్యాలుకషాయములో యిచ్చేది జ్వరములుహరించును, పులుసుతోశివేశేది.

ఇందుకు పత్యము.

కందిపప్పు, తియ్యచారు తియ్యటివంకబద్దలు, పుస్తివరుగులు కాచివరుగులు, ములగకాయ, లేతబెండకాయ, గోదుమరవ.

గంజి యివి యిచ్చేది, ఆవుపాలు అన్నము పుచ్చుకోనేది.

చలిజ్వరములకు! బలువైనజ్వరములకు బియ్యపుగింజ ప్రమాణముయిచ్చేది, సన్నిపాతకదోషజ్వరాలకు మొగలింగ చక్కెరసం మున

గచెక్కరసముతోగాని యిచ్చేది, జ్వరమునిలిచిన 3 డవదినం ఆముదం అంటుకొని స్నానముచేశి పుల్సు వస్తువులు చేర్చుకోనేది, మాంసాదులు వాడుకవారలు మేకమాంసముచేర్చుకొనేది, కోడిమాంసము యెట్టి ఔషధములకున్ను కూడదు పుత్రుపిట్టలు కౌజు కుందేలి పావురము వుడుముయీమాంసాదులు పత్యముచేశేవారలకు అనుకూలము కోడిమాంసముకూడదు.

మలబద్ధ నివారణి.

నేలతంగేడు, కరక్కాయపిందెలు, ద్రాక్ష, జీలకర్ర, మిర్యాలు.

ఇవిదినుసు ౧కి ౬పలాలు,

లవంగం పలం ౧ ధనియాలు పలం ౪

జాపత్రి పలం ౧ పైడితంగేడిపూలు ,, ౨

ఇవి అన్ని చూర్ణముచేశి తేనెకాంచి యీ చూర్ణమువేశి పిశికి లేహ్యముగ్గాజేశి రాత్రికాలమందు కాలుతులం పుచ్చుకునేది వాయువు వాతములు వూష్ణవాయువులు హరించి మలబద్ధకము నివారణమౌను ఇచ్ఛాపత్యము,

ఖండాద్రి రసకట్టు,

అల్లపురసం పడి ౧ ఇందుప్పు తులం ౧

గంధకద్రావకం తులం ౧ వుత్తరేణివుప్పు ,, ౧

లాగురువుప్పు ,, ౧ వెదురుప్పు ,, ౧

ఇవి పొడిజేశి బుడ్డిలోవేశి యెండలోవుంచి యెనిమిదో భాగము పుచ్చుకొనేది,

తీరే వ్యాధులు,

అజీర్ణభేది. మందము. వాంతి. వెక్కిళ్ళు. వాంతిబేది. కడుపులోమంట. అరోచకము, దాహము యివితీరును,

పుదీనా రసకట్టు.

పుదీనారసం. అల్లపురసం, చెరుకురసం, పులుపు దానిమ్మపళ్లరసం. నిమ్మపండ్లరసం. అన్నిసమముగాకూర్చి,

ఇందు వరహాలయెత్తు ౧ కుంకుమపువ్వు పలం ౧

శృంగిభస్మము మిళితపరచి సూర్యపుటానవుంచి కాలు రూపాయయెత్తు పుచ్చుకునేది,

వాంతి, వెక్కిళ్లు, దాహముతీరును, వాంతిబేధిగలిగినవారలకు ఇచ్చేది,



ఔషధములు, కషాయము,

చూర్ణము లేహ్యములకు చేర్చేవస్తువుల పేళ్లు.

పంచమూలమనగా, మారేడివేరు దుండిలపువేరు గుమ్మిడివేరు కలిగొట్టివేరు కూరనెల్లివేరు. ఇవిగురుపంచ మూలములు.

లఘుపంచ మూలములు.

చిన్నములక, పెద్దములక, కోలపొన్న, పొన్న, పల్లేరు వేళ్ళు. ఇవి లఘుపంచ మూలములు.

దశమూలముల పేళ్లు.

చిన్నములక, పెద్దములక. నక్కతోకపొన్న, ఘుయ్యాకుపొన్న, పల్లేరు, మారేడు, కూరనెల్లి. గుమ్మడు, దుండిల్లము, కలిగొట్టు, ఇవి దశమూలములు,

త్రికటుక మనగా,

శొంఠి, పిప్పళ్ళు, మిర్యాలు.

త్రిఫలము మనగా,

కరక్కాయ, నెల్లికాయ, తాడికాయ.

రెండు మిర్యాలనగా,

మిర్యాలు. తెల్లమిర్యాలు,

రెండుపిప్పళ్లు పేళ్లు.

సన్నపిప్పళ్ళు, గజపిప్పళ్లు.

పంచకోల కషాయము అనగా,

శొంఠి, చవ్యము, మోడి, పిప్పళ్ళు, చిత్రమూలము.

ఈపదములు శాస్త్రములలో అచ్చటచ్చట గూఢముగా వచ్చును గనుక వివరముగా తెలునుకొనుటకై వాటివాటిని వివరించి వ్రాయడమైనది,

సోబె పొడలు.

కుసుంబాపువ్వు, తేనెలోమర్దించి పూశేది.

తులశిఆకు, నిమ్మపండు పులుసున మర్దించి పూశేది

రేవల్‌చిన్ని, నిమ్మపులుసున మర్దించి పూశేది

పైడితంగేడివేరు, గంధముతీశిపూశేది

కానుకవేరు, మంచినీరుతో గంధముతీసి పూశేది,

నాగమల్లి వేరు, నిమ్మపులుసున మర్దించి పూసేది

మరిన్ని.—పొడపత్రి వేరు పలం ౩, యేలకులు పలం ౧, జిలకఱ్ఱ పలం ౩. వీటిని నిమ్మపండ్లరసములో రెండుజాములు కాటుకవలె మర్దించి యీముద్దను వకపాత్రతో వుంచి దిన దినమున్ను దేహానికిపూశి నలుగుబెట్టుకొని సాయంకాలము స్నానము జేశేది,

ఈప్రకారముచేశితే వొళ్ళుదురదలు పొడలు శొరి గజ్జి మూగతీట యివిహరించును, ఇచ్ఛాపత్యము,

వంకాయ, పెసలు, శెనగలు, మత్స్యములుకూడదు,

గజ్జి పుండ్లు దురదలు,

నీరుడివిత్తులపప్పు పలం ౨. ఆరతికర్పూరం పలం ౧, యేలకులు పలం ౨, వీటిని నిమ్మపులుసుతోగాని పులిమజ్జిగతోగాని మర్దించి దేహమునకుపూసుకొని నలుగుబెట్టుకొని స్నానము జేస్తువుంటె గజ్జి పుండ్లు దురదలు మానును,

సకల వ్రణములకు పెళాస్త్రీ,

ఇనుముపాత్రలో పాతనెయ్యి ౮ పలాలున్ను తేనె మైనం ౨ పలాలున్ను చేర్చి కరిగించి యీకరుగు ముఖములో,

గంగసింధూరం తులం ౮ నూనె పలం ౨

ఇవిదినుసు ౧కి-తులం ౪ రసకర్పూరము, కర్పూరం, ఇంగిలీకం, సాంబ్రాణి, ముదార్శింగి. ఇవిఅన్నిపొడిచేశి పైన పాత్రలో వేశియినుము ఆయుధముతో బాగాకలియబెట్టి పాకం చక్కగాచూచి దీని పెళాస్త్రిలాగా సకలగడ్డలుకు పైనవేస్తే పగిలి బాధలుతీరి ఆరిపోవును.

వ్రణములకు పెళాస్త్రీ.

మంచినూనె ౩ పలాలు చట్టిలోబోసి పొయ్యిమీద బెట్టి మరగుతేస్తు అందులో గంగసింధూరం వకపలము వేశి కలియబెట్టుతూ,

పురసకర్పూర వరహా ౨ తెల్లకాచు వరహా ౧

లీకం ,, ౧ పలుకుసాంబ్రాణి ,, ౧

రససింధూరం ,, ౧

ఇవిఅన్ని పొడిచేశి వేశి కలియబెట్టుతూ పెళాస్త్రీ పక్వంజూచి



దింపుకొని డబ్బిలోవుంచుకొని గడ్డలుకు కురుపులకు సకల వ్రణములకు గుడ్డకుపట్టించి నిప్పుసెగ జూపించి వేశేది వ్రణములుమానును,

గుగ్గిల పెళాస్త్రీ,

గుగ్గిలం పలం ౨ పలుకులుగాజేశి చట్టిలోవుంచి నువ్వులనూనె కొద్దికొద్దిగా పోస్తు కలియబెట్టుతూ వచ్చేది పాకపదము చూచుకొని

ముదార్శింగి పలం ౪, గంగసింధూరం పలం ౧ రసకర్పూరం పలం ౧ ఇవిపొడిచేశి పైన నూనెలోవేశి కలియబెట్టుతూ వచ్చేది అప్పటప్పటికి నూనెపోస్తు పెళాస్త్రి పక్వముచూచి దించుకొని గుడ్డకు పట్టించి సకలవ్రణములకు వేశేది మానును,

మరవక పెళాస్త్రీ,

తెల్లగుగ్గిలం పలం ౩ మంచినూనె పలం ౧ ఇవిచట్టిలోవుంచిపొయ్యిమీదబెట్టి వండేటప్పుడు పాకముచూచుకొని కొద్ది కొద్దిగా బొట్టు బొట్టుగా నూనెపోస్తున్న,

రససింధూరం ఇంగిలీకం

రసకర్పూరం పాలతుత్తం,

దినుసు ౧కి- వరహాయెత్తు

ఇవిచూర్ణించి పైన పాకములో వేశి బాగా కలియబెట్టుతూ నూనెపోస్తున్న పెళాస్త్రిపక్వము కనిబెట్టి దించుకొని డబ్బిలో వుంచుకునేది సకలమైన వ్రణములకు గడ్డకుపూశివేస్తే వ్రణములుమానును.

మరియొక పెళాస్త్రి.

రసం వరా ౨ కాల్చినకోడిగుడ్ల పెంకులభస్మం వర ౨

మైలతుత్తం ,, ౨ పచ్చగావుండే మైనం ,, ౮

పాలతుత్తం ,, ౨ తెల్లగుగ్గిలం ,, ౧౨

ఈసరుకులన్ని పొడిజేసుకొని మైనముకరిగి మంచినూనెబోశి పైసరుకుల చూర్ణముబోశి పక్వముగా పెళాస్త్రిమాడకుండా జాగ్రతగా పెళాస్త్రిని మృదుపక్వముగాజేశి కల్వములోవేశి కొంకాయనూనెబోశి బాగామర్దించి వేడినీళ్లుబోశి వంచివేశేది. నీరంతావంచివేశి తడిలేకుండాచేశి డబ్బిలోవుంచుకునేది సకలవ్రణములకున్ను వేశేదిమానును.

వంగసింధూర పెళాస్త్రి

| | |
|---|---|
| వ్రంగసింధూరం పలం ౧ | ముదార్ శింగి పలం ౪ |
| రసకర్పూరం ,, ౧ | నువ్వులనూనె ,, ౩ |

పొయ్యిమీదబెట్టి మంటవేస్తు పైనవస్తువులు కాటుకవలె నూరి నూనలోవేశి పెళాస్త్రిపక్వముగావండి దించుకునేది పెళాస్త్రి స అపువర్ణము తిరిగేవరకు కలియబెట్టుతూ వుండేది పక్వమైనతర్వాత డబ్బిలోవుంచుకొని గడ్డకు చరిమి పుండ్లకువేస్తువచ్చేది.

అగస్త్యుల సకలవిధ కొళంబు.

| | |
|---|---|
| శుద్ధిజేశినపాదరసం | మైల్ తుత్తం |
| నెల్లికాయగంధకం | మనోశిల |
| శుద్ధిజేశిన శెంకుపాషాణం | ఇంగువ |
| పాముదొండగెడ్డ | వేపపప్పు |
| నాగవల్లివేరుపట్ట | |

ఇవి దినుసు ౧కి- పలం ౧

శుద్ధిజేశిన నేపాళపప్పు పలం ౧

ఇవికల్వములోవేశి తెల్లజిల్లేడి పాలులో రెండుజాములమర్దన వేపనూనెతో ౪ జాములుమర్ది౦చి డబ్బిలోవుంచుకొని సర్ప విషములకు గురువగింజ ప్రమాణము తాటిబెల్లములో పొదిగియిచ్చేది వేపనూనెలో పెసలబేడప్రమాణముచాది కలికంవేశేది సర్పవిషముచాత పల్లుకిట్టుకొని-రొమ్ముఅడచుకొని కండ్లున్ను పెదవులున్ను నల్లగించి వున్నవారికి వుపాయముగా యినుముమొదలైన ఆయుధములతో నోరుతెరపించి యీఔషధము గురిగింజప్రమాణము వేపనూనెలోగాని నీళ్ళలోగాని కలిపిగొంతులోపోశేది సాంతియాను భేదియాను కలికంవేశేది సర్వవిషములు దిగును మూడుదినములు పులుసులేని పత్యముంచేది.

పిచ్చినక్కకుపిచ్చికుక్క కరచినందుకు మనిషికాటుకు యెలికకాటుకు పందికుక్కకాటుకు తేళ్ళు మండ్రగబ్బ మొదలైన విషజంతువుల కాటుకు యీమందు గురిగింజప్రమాణము మూడుదినములు తాటిబెల్లములో యిచ్చి పులుసులేని పత్యముబెట్టవలెను తేళ్ళు మండ్రగబ్బ



కరిచితే కరిచినతావులో సకలవిష కొళంబుకాటులోరాచి నిప్పుశెగచూపించేది. సకల విషములు దిగును. హరించును.

తేళ్ళు, మండ్రగబ్బలు కరిచితే కాటులో రాయవలెను లోపలికి యివ్వకూడదు. పిచ్చినక్క, పిచ్చికుక్క, యెలికె పందికుక్క యివి కరిచినా సర్పములు, తట్టపురుగులు యివి కరిచితే యీమందు కాటులోరాయవలెను, లోపలికియివ్వవలెను యిట్టివారలకు చక్కగాచికిత్స చాయవలెను.

శెంకుపాషాణం సలం ౧

చానికెలోవుంచి పొయ్యిమీదబెట్టి సన్నమంటవేస్తూ గాడిద గడపరసంతో నాలుగు జాములు చురుకిచ్చేది. జిల్లేడిపాలుతో నాలుగు జాములు చురికిచ్చి భద్రంజేశివుంచి తేళ్ళు మండ్రగబ్బలు కరిచినవాండ్లకు నీళ్ళలోచాది తక్షణమే విషముహరించును.

నాగవల్లివేరు బాగా ముదిరినవేరు ఆదివారము అమావాస్యగాని లేక అమృతసిద్ధయోగమందుగాని ముదిరిన తెల్లజిల్లేడివేరుగాని ముష్టివేరుగాని వూడగవేరు చక్కగాని ఆకాశగరుడ గడ్డగాని విషముయెక్కినవారలకు కొంచము నమలించి తినిపించితె సకలవిషములుహరించును, విషముమించి స్మృతిదప్పిన పక్షమందు పైనచెప్పిన క్రియలు నీళ్ళలోచాది నోరుతెరిపించి గొంతులో పోశేది. ఆరోగ్యమవును.

జ్వరదోషములు పుట్టినప్పుడు నాలుకయందు ముండ్లు గలిగియుండు నాలుక తడిలేక యుండును క్షణక్షణే మిక్కిలి దాహము గలిగి అంతకంతకు సన్నిపాతకము దోషములు హెచ్చును.

ఇందుకు గండౌషధము.

ఇవి దినుసు ౧ కి- వరహాయెత్తు.

| | | |
|---|---|---|
| అపరంజి బంగారు | వెండిపొడి | పగడములు |
| ముత్యములు | కుంకుమపువ్వు | గోరోజనము |
| కస్తూరి | అతిమధురము | అక్కలకర్ర |
| సన్నరాష్ట్రం | దుప్పికొమ్ము | మోదుగవిత్తులు |
| జటామాంసి | ఏలకులు | చల్వమిరియాలు |

లవంగపత్రి బిల్వకాయ పెంకులు చంగల్వకోష్టం
లవంగాలు శొంఠి రససింధూరము
ద్రాక్ష అపామార్గండ వేరు

వీటిని చనుబాలులో మర్దించి నాలుగుజాములు మర్దించి తేనెతో వకజాము మర్దించి కరాటానవుంచి. జ్వరదోషము. సమస్త దోషములు సన్నిపాతకములు సంభవించిన కాలమందు నాలుకయందు బాగా మర్దించేది పుక్కిలించుకొని ద్రవ మ్రింగుమని చెప్పేది.

సకల గుల్మములకున్ను ద్రావకం

ఉత్తరేణి సమూలం ద్రాక్షతీగెసమూలం
యర్రగాముండ్లతోట గుంటగలగర ,,
కూర సమూలం బ్రహ్మదండి ,,
దుష్టపుచెట్టు ,, నేలగోలిమిడి ,,
చిత్రమూల ,, భూంతజముడు ,,

ఇవి అన్ని వేరే వేరేకాల్చి బూడిదె చేసుకొని మూలికె వకటింటికి 3 డేశిపల్లు బూడిదె కొలిచి తొమ్మిదిమూలికెలభస్మము వేరే వేరేకుండలో బోశి పదిపళ్ళ జలముబోశి అయిదు దినములు కలియబెట్టుతూ వుంచి తర్వాత తేటవంచుకొని కాచేది. వుప్పు యౌను. యీప్రకారము ప్రత్యేకముగా ఉప్పను తీసుకుని యీవుప్పున్ను దీనితోకూడా.

దినుస్సు ౧కి - ౨ పలాలు.

పెట్లుప్పు సైంధలవణం పటికారం
గాజుప్పు పూనీరుప్పు

ఇవి అన్ని కల్వములోవుంచి మల్లిఆకురసముతో వకఝామము మర్దించి యెండనిచ్చి కొంచము పదునువుండగానే కుండలో వేశి బోర్లమూశి శీలమట్టిజేశి పొయ్యిమీద బెట్టి ద్రావకం దించుకొని వినాయకుని పూజించి సుగంధపాలవేళ్ళ కషాయములో ౨౦ చుక్కలు వేశియిస్తే, గొమ్ములోప్పులు, శూలలు పైత్యరోగములు, నీరుకట్టు శుద్ధకట్టు. లింగస్థానమందు దుర్మాంసము పెరిగి తొందరజేశేదిన్ని యీవత్తుమానును.



ఇందుకు పత్యము,

కందిపప్పు వంకాయ మునగకాయ
పెద్దచిక్కుడిపిందెలు కందగడ్డలురెండు పులుసు పొగాకు
ఇవి అన్ని అనుకూలము యితరపదార్థములుకూడదు.

సకల పైత్యములకు తైలం.

బాగాముదిరిన తుమ్మచక్క పలం ౮

రోటిలోవేశి నలియగొట్టి ౮ వళ్ళు శుద్ధజలముపోశి అష్టభాగముగా కాచి యీకషాయములో వకపడి నువ్వులనూనెబోశి 3 శేర్లు ఆవుపాలుబోశి కాచేది. కాచేటప్పుడు.

ఇందులో.

ఇవి దినుస్సు ౧కి - వకటింకాలు వరహాయెత్తు.

మంజిష్టి జాజికాయ కిచ్చిలిగడ్డ
లవంగాలు అతిమధురం చంగల్వకోష్టం
కర్పూరం తక్కోలం గంధపుచెక్కపొడి

వీటిని పాలుతో మర్దించి నూనెలోవేశి తైల పక్వముగా కాచి స్నానములుచేయుచుంటె పిత్తరోగములు హరించును.

ఇంగిలీక మైనము.

శుద్ధిజేశిన యింగిలీకం వరహా ౧౦ అరతికర్పూరం వరహా ౪
పలుకుసాంబ్రాణి వరహా ౪

ఇవి 3 న్ను కల్వములోవేశి వకఝాము మర్దనజేశేది. మైనమౌను. యీమైనము గురిగింజలయెత్తు హోమం లేహ్యములోచేర్చి పుచ్చుకుంటె తక్షణము వాంతి భేదులు నిలుచును. మరిన్ని, అజీర్ణము కడుపు వుబ్బరములు హరించును.

ఉక్కు సున్నము,

ఉక్కుపొడి పలం ౪

పింగానిలోవుంచి తెల్లజిల్లేడిపాలు మునగబోసి ౨౦ దినములు యెండలోబెట్టేది. తెల్లగా పూసును ప్రమిదలోవుంచి శీలమన్నుజేశి ౧౦౦ పిడకలతో పుటం బెట్టేది, సున్నమౌను,

ఈసున్నము బియ్యపుగింజ ప్రమాణము తేనెలోపుచ్చుకుంటె; మేహాంజులు; పిత్తపాండువలు; అతిసారభేదులు, శూలనొప్పులు, అస్తిగతజ్వరములు మొదలయినవి తీరును, మరిన్ని శ్వేతకుష్టువులు తీరును, యిచ్ఛాపత్యము,

గంధక తైలము,

| | | | | | |
|---|---|---|---|---|---|
| నెల్లికాయగంధకం | పలం | ౫ | పత్రతాళకం | వరహా | ౩ ౪ |
| నవాచ్ఛారం | ,, | ౪ | పాదరసం | ,, | ౨ |
| ౫-మార్లుకాచిన పెట్లుప్పు | ,, | ౪ | సవ్వీరం | ,, | ౧-౪ |

వీటిని కల్వమందుంచి ౧-౨౪ పలం ఆవునెయ్యిబోశి నాలుగుఝాములు మర్దించి బెత్తెడు వెడల్పు మూరెడు పొడుగున మల్లుశెల్లా గుడ్డనువుంచి పేలికెలుగా చేసుకొని పైన గంధకమును పూశి వకదుత్తఅడుగున నాలుగుఅయిదు రంధ్రములు వేశి ఆరంధ్రమునకు టెంకాయ నారగాని పుక్కుతంతులుగాని జానకిక్కిగ్రుచ్చి పైన మాతమూశి శీలజేశి గుంటత్రొవ్వి అడుగున ఖీంగానివుంచి దుత్తబెట్టి పైనపిడకలు వేశి నిప్పువేశేది గుంట తైలము దిగును,

ఈతైలము దమ్మిడియెత్తు చక్కెరలో ౨౦ బొట్లు ౧౫ బొట్లు తైలం వేశి పుచ్చుకోనేది రేపుమాపు ౧౦ దినములు వ్యాధిబలముచూచుకొని ౧౫-౨౦ దినములు పుచ్చుకునేది,

తీరే వ్యాధులు,

మేహవ్రణములు, గజ్జి, కరిమేహములు; మూలరోగములు, నాభిలోవుండు సవ్వాయురోగము, తొరుకురోగము, నోటిపుండు, నారకము; భగంధరము, లూటీలు, యోనిపుట్ట మొదలయిన రోగములుతీరును;

పత్యము,

| | | |
|---|---|---|
| కందిపప్పు | పచ్చపెసలపప్పు | మేకమాంసము |
| బీరకాయ | సొరకాయ | పెరుగు |
| మజ్జిగ | నెయ్యి | |

బాగా భోజనము జేయవలెను, పులుసు,సూక్ష్మముగా వేసుకొనవలెను, ఇచ్ఛాపత్యము.



తాళక కట్టు,

| | | | | | |
|---|---|---|---|---|---|
| శుద్ధిజేసిన తాళకము | పలం | ౨ | నెల్లికాయగంధకము | పలం | ౧ |
| మనశిల | ,, | ౧ | రసకర్పూరము | ,, | |

ఈవస్తువులుకల్వములో పొడిజేశి వకచిన్నబుడ్డిగాని గంగాజలకుప్పెలోగాని పోశి వకచట్టిలో యిసుకబోశి యీకుప్పెను ఆ యిసుకలో గ్రుచ్చి కుప్పెకు కంఠమువరకు యిసుకబోశి పొయ్యిమీదవుంచి వకజాము వరకు మంట వేశేది రాతికారకుతో కుప్పెనోరుమూశి పొయ్యిమీదవుంచి మంట వేశి చల్లారిన తర్వాత దించుకొని కుప్పెపగలగొట్టి లోన ఘట్టిపడివుండే మందును తీసుకుని రెండు బియ్యపుగింజలప్రమాణము తేనెలోగాని, త్రికటుక చూర్ణములోగాని యిచ్చినట్లులయితే జ్వరములు, దోషములు, క్షయదగ్గులు హరించును. ఇందుకుపత్యము పులుసు కూడదు.

ఇంగిలీక కట్టు,

ఇంగిలీకం పలం ౨ కోపురసకర్పూరం పలం ౧ గంధకం పలం ౧

ఇవిమూడున్ను పొడిజేశి కాశికుప్పెకు యెక్కించి శీలజేసి పైన ప్రకారం చట్టిలోవుంచి కంఠమువరకు యిసుకబోసి పొయ్యిమీదబెట్టి వకఝాముమండి చల్లార్చి తీసుకుని కుప్పెపగలగొట్టి అందులోవున్న ఔషధము తీసుకుని అర్ధగురిగింజప్రమాణము తేనెలోగాని పైనచెప్పిన ప్రకారము గానిపుచ్చుకుంటె, వాయువులు, వాతములు. జ్వరములు హరించును, రోగబలాబలము కొద్దిపత్యము బెట్టవలెను.

నేపాళములు కలిసిన మందును పుచ్చుకుంటె యెక్కువ భేదులైతే ౨ పలంపస, వకపాత్రలోవేసి మాడ్చి మసిజేశి రెండుశేర్లు నీళ్ళుబోసి అర్ధశేరుగాకాచి గుంటకుగంటకు ఆనవటాకు కషాయం త్రాగించేది, భేదులు నిలుచును, శెంకు మొదలయిన పాషాణములు గలిసిన ఔషధములవల్ల ముఖంకాళ్లు, పూచినట్లుగా వాపుజూపితే,

ఇందుకు శాంతి.

నీలివేళ్ళు, మిర్యాలు నలియగొట్టి కషాయంబెట్టి యిచ్చేది,
చిర్రికూర వేళ్లు, మిర్యాలు కషాయము యిచ్చేది.
ప్రత్తివేళ్ళు, కషాయము యిచ్చేది,

లేదా. వాంతికి యిచ్చేది నివారించును,

రసవర్గములు. పుచ్చుకుంటె వకానొకరికి నోరుపొక్కినా, పుండు అయినా యిందుకు పటికారభస్మము నీళ్ళలోవేశి పుక్కిలించేది. లేదా లోపలికి పుచ్చుకునేది,

సవ్వీరము మొదలయిన వాటివలన దేహవ్రూష్ణములుగలిగితే నారికేళ తైలంపుచ్చుకునేది, నారికేళ తైలము, స్నానముచేశేది,

జాతి లింగకట్టు.

వలాంద యింగిలీకము పలం ౫

వకటేగెడ్డగాతెచ్చి చానికెలోవుంచి నిమ్మపండ్ల రసముతో నాలుగుఝాములు చురుకిచ్చేది. వుప్పిపండ్లరసముతో నాలుగు జాములు మంచికలబంద పాలుతో నాలుగు జాములు, దుష్టుపాకురసముతో నాలుగుజాములు, యీప్రకారము చురుకిచ్చేది, కట్టును, యీకట్టును తేనెలో. కషాయముల అనుపానములలో ఇచ్చేది. జ్వరము, మందములు. అజీర్నములు, వాతములు, వాయువులు హరించును,

మహారస కట్టు.

ఇవి వినుస్సు ౧కి- ౫వరహాలయెత్తు,

| | | |
|---|---|---|
| పాదరసం | గంధకం | ఇంగిలీకం |
| రసకర్పూరం | యఱ్రటిరత్నములు | ముత్యములు |
| పగడములు | తాళకం | శెంకు |
| బంగారము | రజితము | |

యఱ్రటి చిత్రమూలం సమూలం దంచి రసం పిండుకుని పైన సరుకులు కల్వములోవుంచి యీరసముతో ౨జాములుమర్దించి గాజుకుప్పెకెక్కించి వాలుకా యంత్రములో త్రేతాగ్నిగా నాలుగు జాములువండి యెత్తుకుని కల్వములోవుంచి,

కస్తూరి వరహా ౨ పచ్చకర్పూరం వరహా ౨
గోరోజనం ,, ౨

కల్వములోవేసి చనుబాలులో చిత్రమూలరసముతో మర్దించికుప్పెగాజేసి వుంచుకొని సకలరోగములకున్ను అనుపానములతో యిచ్చేది.



నవాక్షార జయనీరు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| పెట్లుప్పు | పలం | ౨౦ | కరియుప్పు | పలం | ౨౪ |
| నవాచ్చారం | ,, | ౨౦ | పటికారం | ,, | ౨౦ |
| గవ్వసున్నం | ,, | ౨౦ | తురుశు | ,, | ౨౮ |

ఈఆరు సరుకులున్ను మర్దించికొత్తచట్టిలోవుంచి పొయిమీద బెట్టి మంటవేశేది సున్నమాను యీసున్నాన్ని పింగానిలో వుంచి మందులోబెట్టేది జయనీరు దిగును, మిక్కిలికారము గలిగివుండును.

కల్వములోకల్లుప్పు ౫ పలాలువుంచి యీ జయనీరుతో నాలుగు ఝాములు మర్దించి బిళ్ళజేసి పుఠంవేశేది, యీప్రకారము అయిదుమార్లు పుఠంవేశేది వుప్పుకట్టును,

| | | | | | |
|---|---|---|---|---|---|
| కట్టినవుప్పు | పలం | ౧ | అపరంజిబంగారుపొడి | పలం | ౧ |
| పాదరసం | పలం | ౧ | సరిగెవెండి | పలం | ౧ |
| గంధకం | పలం | ౧ | | | |

ఇవి పొడిజేసి కల్వములోమర్ది పొడిజేసి కాశికుప్పె కెక్కించి వాలుకా యంత్రములో ౮ ఝాములువండి దించుకొని కుప్పె పగలగొట్టి ఘట్టిగావుండె మందును యెత్తుకునేది ఘట్టిగావుండును బియ్యపుగింజప్రమాణము తేనెలోపుచ్చుకుంటె. సకలరోగములునివారించును.

అయకట్టు,

| | | | | | |
|---|---|---|---|---|---|
| వుప్పుకట్టు | పలం | ౧ | గంధకం | పలం | ౧ |
| ఇనుమురాపొడి | ,, | ౧ | తాళకం | ,, | 1 |
| సరిగెవెండి | ,, | ౧ | మనశిల | ,, | 1 |
| పాదరసం | ,, | ౧ | | | |

ఇవిఅన్ని కల్వములోవుంచి కలబంద రసముతో మర్దించి పొడీపొడిగాజేశి గంగాజలము కుప్పెకెక్కించి వాలుకా యంత్రములో జాములువండి స్వాంగ శీతలాన తీసుకుని కుప్పెపగలగొట్టిలోపలవున్న మందు యెత్తుకునేది ఘట్టిగా వజ్రమువలె వుండును ఈకుప్పెను తేనెరిగింజెత్తు పుచ్చుకుంటె సకలజన్నులు సకలవాయువులు మేహావాతములు మొదలయినవి మానును.

కాంత రజితకట్టు,

| | | | | | |
|---|---|---|---|---|---|
| వుప్పుకట్టు | పలం | ౧ | మనశిల | పలం | ౧ |
| కాంతం | ,, | ౧ | ఇంగిలీకం | ,, | ౧ |
| రసం | ,, | ౧ | శెంకుభస్మం | ,, | ౧ |
| నెల్లికాయగంధకం | ,, | ౧ | | | |

ఇవిఅన్నియు గాడిదెకడప ఆకురసంతో 3 జాములు మర్దన జేశి యెండబెట్టి ఈపొడిని గంగాజల కుప్పెకెక్కించి వాలుకా యంత్రములో ౬ జాములువండి సాంగ శీతలానదించుకొని కుప్పెలో మందునుయెత్తుకొని రెండు బియ్యపు గింజలప్రమాణము తేనెలోచాది పుచ్చుకుంటె విషపాండుజ్వరాలు మేహనంజులు వుదరవాయువులు గుల్మరోగములు క్షయరోగములు మొదలయినవి హరించును మిక్కిలి ధాతువృద్ధి కలుగునూ.

చండమార్తాండరసము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉప్పుకట్టు | పలం | । | గంధకం | పలం | । |
| శెంకుపాషాణం | ,, | । | తాళకభస్మం | ,, | । |
| గౌరిభస్మం | ,, | । | ముదార్శింగి | ,, | । |
| కాంతసింధూరం | ,, | । | రసభస్మం | ,, | । |

ఇవి అన్ని కల్వంలో యొకటిగామర్దించి కాళికుప్పెకు యెక్కించి వాలుకాయంత్రాన నాలుగుజాములువండి చల్లార్చి కుప్పె పగలకొట్టి అందులోవుండె ఔషధంయెత్తుకొని బియ్యములోసగం ప్రమాణం తేనెలోపుచ్చుకోనేది చనుపాలు త్రికటుక కషాయంలో పుచ్చుకుంటే విషదోషములు సన్నిపాతజ్వరములు సప్తజ్వ[illegible]ములు హరించును.

వ్యాసప్రోక్త వైద్యశాస్త్రము.

సంపూర్ణము

---

7965 –

7965

END OF
TITLE